తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com

WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-1-2019 సోమవారం సంపుటి : 24 సంచిక : 339 పేజీలు :16 వెల : 6.50

శబరిమలకు వెళ్లివస్తూ..

అనంత లోకాలకు



తమిళనాడులోని పుదుక్కోట్టై వద్ద ఆదివారం ప్రమాదానికి గురైన వాహనం

తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

ఆపదలు తొలగి బంగారు భవిష్యత్తునివ్వమని వేడుకుంటూ 41 రోజుల పాటు కఠిన దీక్ష చేసి ఇరుముడి కట్టి స్వామి దర్శనానికి వెళ్లిన వారిని దారికాచి మృత్యువు కబళించింది. దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తారనుకున్న తమ కుటుంబ సభ్యులు మృత్యువాత పడ్డారని తెలుసుకున్న భార్య, పిల్లలు, బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

10 మంది మెదక్ అయ్యప్ప భక్తుల మృతి

పలువురికి తీవ్ర గాయాలు

మిన్నంటిన కుటుంబసభ్యుల రోదనలు

ప్రమాదంపై సిఎం కెసిఆర్, హరీష్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి

హైదరాబాద్ / మెదక్, జనవరి6 ప్రభాతవార్త: తమిళనాడులోని పుదకొట్టైవద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం ఖాజీపేట, మంతూర్ గ్రామాలకు చెందిన 16 మంది అయ్యప్ప భక్తులు వెళ్తున్న వ్యాన్ ఎదురుగా వస్తున్న కంటేయినర్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో 10మంది అయ్యప్ప భక్తులు మృతి చెందారు. ఘటనా స్థలంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, పుదుకొట్టై ప్రభుత్వ ఆసుపత్రిలో ముగ్గురు ప్రాణాలు విడిచారు. ≫2



వాహనంలో ఇరుక్కుపోయిన డ్రైవర్ మృతదేహం




సాధారణ స్థాయికి ఉష్ణోగ్రతలు

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి చేరుకుంటున్నాయి. రాష్ట్రంలోని రామగుండం, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో మినహా మిగిలిన చోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఈ 3 జిల్లాల్లో మాత్రం కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. మిగిలిన జిల్లాల్లో పది రోజుల కిందట ఉన్న ఉష్ణోగ్రతలు రికార్డ య్యాయి. అత్యల్ప ఉష్ణోగ్రతలతో గజగజలాడిన ఆదిలాబాద్ జిల్లాల్లో సాధారణ పరిస్థితి నెలకొంది. గడచిన 24 గంటల్లో గరిష్ట ఉష్ణోగ్రత 31 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 11 డిగ్రీలుగా నమోదయ్యాయి. తెలంగాణలో ఆగ్నేయ దిక్కు నుండి, ఆంధ్రప్రదేశ్‌లో ఈశాన్య దిశ నుండి చలిగాలులు వీస్తున్నాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం అధికారి రాజారావు వెల్లడించారు. తెలంగాణలో ఆదివారం నుండి మూడు రోజుల వరకూ పొడి వాతావరణం ఉంటుందని, చలి తీవ్రత చాలా వరకూ తగ్గుతుందని పేర్కొన్నారు.

మళ్లీ కాల్పుల కలకలం

అమెరికాలో సాయికృష్ణకు బుల్లెట్ గాయాలు

మిచిగాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మానుకోట వాసి



సాయికృష్ణ (ఫైల్)

ప్రభాతవార్త ప్రతినిధి - వరంగల్: అమెరికాలో మళ్లీ కాల్పుల కలకలం చెలరేగింది. నిన్న మొన్నటి ఘటనలు మరువకముందే మళ్లీ అమెరికాలోని మిచిగాన్ రాష్ట్రంలో జరిగిన ఓ దుండగుడి కాల్పుల్లో ఉమ్మడి ఓరుగల్లు పరిధిలోని మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన పూస సాయికృష్ణ (26) తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నట్లు సమాచారం అందింది. దీంతో మానుకోటలోని ఆయన కుటుంబ సభ్యులు ఆదివారం శోకసంద్రంలో మునిగిపోయారు. మహబూబాబాద్‌లోని గోపాలస్వామి ఆలయం వీధిలో నివసించే పూస ఎల్లయ్య-శైలజ దంపతులకు ప్రథమ కుమారుడైన సాయికృష్ణ నాలుగేళ్ల క్రితం 2015లో లారెల్స్ టెక్ యూనివర్సిటిలో ఎంఎస్ ఎలక్ట్రికల్ విద్యకోసం అమెరికా వెళ్లాడు. అక్కడ మిచిగాన్‌లోని విశ్వవిద్యాలయంలో ఎంఎస్ పూర్తి చేసుకుని ఉద్యోగం కోసం యత్నిస్తున్నాడు. మధ్యలో తన జీవనోపాధి కోసం తాత్కాలికంగా ఓ కంపెనీలో పని చేస్తూ కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలో అమెరికా కాలమానం ప్రకారం 3వ తేదీ అర్థరాత్రి 11-30 గంటల ప్రాంతంలో నైట్ డ్యూటీకి వెళ్లి తిరిగి వస్తుండగా.. ఓ దుండగుడు అడ్డుపడి అకస్మాత్తుగా సాయికృష్ణపై కాల్పులు జరపడంతో తీవ్రంగా గాయపడినట్లు సమాచారం అందింది. ఈ విషయాన్ని భారత కాలమానం ప్రకారం ఆదివారం ఇక్కడ కుటుంబ సభ్యులకు సమాచారం అందడంతో వారు కుమారుడి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేస్తున్నారు. ఈ ఘటనలో సాయికృష్ణ కింది దవడతో పాటు ≫2

గాంధీ భవన్‌లో ముష్టిఘాతాలు

కిషన్‌పై సర్వే సత్యనారాయణ దాడి 15లో

నామినేషన్లు షురూ

పంచాయతీ ఎన్నికలకు కీలక ఘట్టం

అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు

12732 పంచాయతీల్లో 113370 వార్డులకు ఎన్నికలు



హైదరాబాద్, జనవరి 6 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన కీలక ఘట్టం నేటి నుంచి మొదలు కానుంది. మూడు విడతలుగా జరిగే ఎన్నికలలో మొదటి విడతకు సంబంధించిన నోటిఫికేషన్, నామినేషన్ల ప్రక్రియ మొదలు కానుంది. ఇప్పటికే పంచాయితీ ఎన్నిలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. సోమవారం ఉదయం రిటర్నింగ్ అధికారులు నోటిఫికేషన్ జారీ చేస్తారు. అనంతరం నామినేషన్ల ప్రక్రియ మొదలు కానుంది. పంచాయితీ ఎన్నికలకు సంబంధించి జిల్లాల్లో రిటర్నింగ్ అధికారులు నోటిఫికేషన్ ఉదయం జరీ చేస్తారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,732 గ్రామ పంచాయితీలలో 1,13,370 వార్డులకు సంబంధించిన ఎన్నికలు జరుగుతున్నాయి. అందులో భాగంగా తొలి విడత ఎన్నికలకు సంబంధించి సోమవారం నోటిఫికేషన్ జారీ చేస్తారు. 21న తేదిన పోలింగ్ జరుగుతుంది. రెండో విడత 11న నోటిఫికేషన్ జారీ చేస్తారు. 25న పోలింగ్ ఉండనుంది. చివరగా మూడవ విడత 16న నోటిఫికేషన్ 30న పోలింగ్‌తో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది.
మొదటి విడత పోలింగ్‌లో భాగంగా 4,480 గ్రామపంచాయితీలలో 39,832 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారులు సర్వం సిద్ధం చేశారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఈనెల 7వ తేది ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 10న సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లను పరిశీలించనున్నారు. ఆ తరువాత అర్హులైన అభ్యర్థుల జాబితాలను ప్రకటించనున్నారు. 11న సాయంత్రం 5గంటల వరకు నామినేషన్ల పై అప్పీలళ్లు స్వీకరించి, 12న వాటిని పరిష్కరించనున్నారు. నామినేషన్ల ఉపసంహారణకు ఈనెల 13వ తేది మధ్యాహ్నం 3గంటలతో ముగియనుంది. నామినేషన్ల ఉపసంహారణ అనంతరం బరిలో నిలిచిన తుది అభ్యర్థుల జాబితాలను రిటర్నింగ్ అధికారులు ప్రకటిస్తారు. 21వ తేదిన ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు తొలి విడత పోలింగ్ జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 2గంటల నుంచి లెక్కింపు ప్రారంభించి అప్పటికప్పుడు ఫలితాలను ప్రకటిస్తారు. ఫలితాలు ప్రకటించిన అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక జరపనున్నారు. తొలివిడలతో 39 ≫2

సర్పంచ్, ఉప సర్పంచ్‌లుగా పలువురు ఏకగ్రీవం

హైదరాబాద్, జనవరి 6 ప్రభాతవార్త: రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కాకుండానే గ్రామపంచాయితీలలో సర్పంచ్, ఉప సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారు. ఏకగ్రీవం అయిన పంచాయితీలకు రూ.10లక్షల ప్రోత్సాహకాలు అందనున్నాయి. వరంగల్ అర్బన్ జిల్లా ఎల్కతుర్తి మండలం శాంతినగర్‌లో సర ్పంచ్‌గా బాసాని వేలాంగిణి మేరిని, వార్డు సభ్యులుగా కొమ్మారెడ్డి ఆనంద్‌రెడ్డి, సింగారెడ్డి జ్యోతి,గోపు జోజిరెడ్డి, బాసాని ≫2

కరెంట్ తీగలే... యమపాశాలు

అన్నదాతల ప్రాణాలు తీస్తున్న విద్యుత్

నిర్లక్ష్యంలో అధికార గణం



ట్రాన్స్‌ఫార్మర్‌పై మరణించిన రైతు (వృత్తంలో)

విద్యుత్ వైర్లు కిందికి వేలాడడంతో పాటు విద్యుత్ సిబ్బంది సకాలంలో స్పందించకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడి దిక్కులేక రైతులే స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఎక్కి మరమ్మతు పనులు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. విద్యుత్ షాక్ తగిలి ప్రతీ ఏటా 400 మంది రైతులు మృత్యువాత పడుతున్నారు.

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త: 'మంచిర్యాల జిల్లాలోని వేములపల్లి మండలం ముల్కలపేట్‌లోని పొలంలో విద్యుత్ షాక్ తగిలి ఆదివారం చిన్నగొండ రమణ, గొండె సురేందర్, భీంరావ్ అనే రైతులు మృతి చెందారు. బోరు పైప్ లేపుతుండగా పైన ఉన్న కరెంట్ వైరు బోరుపైపునకు తగిలి విద్యుత్ సరఫరా అయ్యింది. దీంతో ఆ రైతులు షాక్ కొట్టిఇ ముగ్గురూ అక్కడిక్కడే మృతి చెందారు. వేలాడుతున్న కరెంటు వైరును పైకి లేపాలని పలుసార్లు విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకువచ్చినా దాని పట్ల నిర్లక్ష్యం చూపించార్ను. 'నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండల కేంద్రంలో సాంబయ్య (60) నీరు పెట్టేందుకు పొలానికి వెళ్లాడు. అయితే కరెంట్ రాని కారణంగా మోటార్ ఆడ లేదు. అంతకుముందు ట్రాన్స్‌ఫార మ్ర్ వద్ద తీగలు ఊడిపడ్డాయి. హెల్పర్‌కు ఫోన్ చేస్తే ఇప్పుడు రావడం కుదరని చెప్పడంతో తానే సరిచేయాలని ట్రాన్స్‌ఫార్మర్ పైకి ఎక్కాడు. దీంతో ప్రమాదవశాత్తూ కరెంట్ షాక్ కొట్టడంతో ఆ రైతు అక్కడిక్కడే మృతి చెందాడ్ను. 'జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండలం నీలహళ్లిలో విద్యుదాఘాతంతో బజారప్ప (35) అనే రైతు మృతి చెందాడు. పొలంలోని మిరప పంటకు నీరు పెడుతుండగా విద్యుత్ షాక్ గురై చనిపోయాడు. విద్యుత్ తీగలు కిందికి వేళాడుతున్నాయని, వాటిని సరిచేయాలని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తెచ్చినా వాటిని పట్టించుకోలేదు. చివరకు వాటితోనే ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింద్ని. 'నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన రైతు కరసాల వెంకట్‌రెడ్డి (51) ఎప్పటిలాగే గ్రామ శివార్లలో తనకున్న వ్యవసాయ బావి వద్దకు ద్విచక్ర వాహనంపై వెళ్లి వస్తున్నాడు. మార్గమధ్యలో 11కెవి విద్యుత్ వైర్లు కిందకు సాగడంతో వెంకటరెడ్డి వాటిని గమనించకుండా వాహనాన్ని పోనిచ్చాడు. దీంతో వైర్లు వెంకట్‌రెడ్డి మెడకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందాడ్ను. ఇటీవల జరిగిన సంఘటనల్లో ఇవి కొన్ని మాత్రమే. హుజూర్‌నగర్ మండలంలోని అమరవరం గ్రామంలో జిట్టబోయిన సైదులు (46) ≫2

సహకార ఎన్నికలకు 17న నోటిఫికేషన్!

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పిఏసీఎస్)కు ఎన్నికలను నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈనెల 17వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రాష్ట్ర సహకార శాఖ సిద్ధమవుతోంది. ప్రస్తుతం పంచాయితీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఫిబ్రవరి రెండో వారంలో సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని దాదాపు ఒక నిర్ణయానికి వచ్చింది. రాష్ట్రంలోని 906 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఉండగా, వాటన్నింటికీ ఒకే రోజు ఎన్నికలను నిర్వహించాలని సహకార శాఖ అధికారులు భావిస్తున్నారు. అదే రోజున ఓట్ల లెక్కింపును కూడాపూర్తి చేయనుంది. ఎన్నికైన నూతన కమిటీని ప్రకటించిన తదుపరి రాష్ట్రంలోని 9 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు (డిసిసిబి), 9 జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలు (డిసిఎంఎస్), తెలంగాణ రాష్ట్ర సహకార బ్యాంకు (టిఎస్‌స్కాబ్)లకు ఎన్నికలను పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది. పిఏసిఎస్‌ల పాలకవర్గాల పదవీ కాలం 2018 జనవరి, ఫిబ్రవరిల్లో ముగిశాయి. అప్పటి నుండి అవిపర్సన్ ఇన్‌ఛార్జిల పాలనలో కొనసాగుతున్నాయి. మరోపక్క ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సం ఘాలకు సంబంధించిన ఓటర్లజాబితాల, ఎన్నికలనిర్వహణ ఏర్పాట్లన్నీ చివరిదశకు చేరుకున్నాయి. పిఏసిఎస్‌ల నుండి ఓటర్ల జాబితాలు అధికారులకు అందాయి. మొత్తం ఓటర్ల సంఖ్య 20.05 లక్షల మంది ఉన్నారని అధికారవర్గాలు అంచనా వేశాయి.



తప్పు మీదే.. కాదు మీదే!

రాఫెల్‌పై నిర్మలా సీతారామన్.. రాహుల్ గాంధీల ట్విట్టర్ వార్ 3లో



కెటిఆర్‌కు హార్వర్డ్ ఆహ్వానం

హైదరాబాద్, జనవరి 6 ప్రభాతవార్త: హార్వర్డ్ యూనవర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే హార్వర్డ్ ఇండియా వార్షిక కాన్ఫరెన్సుకి హాజరు కావాల్సిందిగా టిఆర్‌ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కె.తారకరామారావుకి ఆహ్వానం వచ్చింది. ఫిబ్రవరి 16, 17 తేదీలలో అమెరికాలో మసాచుసెట్స్‌లో జరగనున్న ఈ సమావేశంలో వివిధ దేశాలకు చెందిన ప్రముఖ వ్యక్తులు హాజరు కానున్నారు. సమకాలీన భారతదేశం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లు, వివిధ అభివృద్ధి అంశాలపై రెండు రోజుల పాటు ఈ ≫2



న్యూఢిల్లీలో ఆదివారం టెక్స్‌టైల్ ఎగ్జిబిషన్ ప్రత్యేక సంచికను విడుదల చేస్తున్న కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ

నామినేషన్లు షురూ

రెవెన్యూ డివిజన్లు, 197 మండలాల పరిధిలో పంచాయితీ ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల ఖర్చుకు పరిమితి విధించారు. 5000 జనాభా దాటిన పంచాయితీలు అయితే సర్పంచ్ అభ్యర్థులు రూ.2,50,000 మించి ఖర్చు చేయరాదు. 5000 జనాభా కంటే తక్కువ ఉన్న గ్రామపంచాయితీలలో రూ.1,50,000 నిర్ణయించారు. వార్డు సభ్యులు వ్యయానికి సంబంధించి ఐదు వేల జనాభా దాటిన పంచాయితీలు అయితే రూ.50వేలు, ఐదు వేల కంటే తక్కువ ఉంటే రూ.30వేల వరకు ఖర్చు చేసుకునే అవకాశం ఉంది. పరిమితికి మించి ఖర్చు చేస్తే పదవి కోల్పోవాల్సి వస్తుంది. పంచాయితీలలో సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సంబంధించిన ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. సర్పంచ్‌లుగా పోటీ చేసిన అభ్యర్థులు జనరల్ రూ.2000, రిజర్వు కేటగిరి ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యర్థులు అయితే రూ.1000, వార్డు సభ్యులు సభ్యులు జనరల్ అయితే రూ.500, రిజర్వు ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యర్థులు రూ.250 చెల్లించాల్సి ఉంటుంది.



మహబూబాబాద్‌లో ఆందోళనలో సాయికృష్ణ కుటుంబ సభ్యులు

మళ్లీ కాల్పుల కలకలం

భుజంలోకి బుల్లెట్ గాయాలైనట్లు కుటుంబ సభ్యులు వెలుగుతున్నారు. అంతేకాకుండా వేటికి కూడా గాయాలయ్యాయని, చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడించారు.

ఉపాధ్యాయ కుటుంబం నుంచి అమెరికాకు...

కురవి మండలం లింగ్యాతండాలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న ఎల్లయ్య కుమారుడి పరిస్థితి తెలియగానే కుప్పకూలాడు. స్వామి అయ్యప్ప మాల వేసిన ఆయన భార్య శైలజతో కలిసి తెలిసిన వారందరికి తన కుమారుడి పరిస్థితిని తెలుసుకునేందుకు తల్లడిల్లుతున్నారు. సాయికృష్ణ చెల్లె మౌనిక హైదరాబాద్‌లో ఎంటెక్ చదువుతోంది. మౌనికతో పాటు మరో బంధువు ఉపేందర్ ఆదివారం రాత్రి ప్రభుత్వ ప్రతినిధితో మాట్లాడుతూ సాయికృష్ణ ఆది నుంచి విద్యలో చురుకుగా ఉండేవాడని.. అమెరికాలో నాలుగేళ్లుగా విద్యకోసం వెళ్లి ఉన్నత డిగ్రీ సాధించాడని చెప్పారు. 10వ తరగతి వరకు మానుకోటలోనే చదివిన సాయికృష్ణ ఇంటర్ విజయవాడలో చదవిన అనంతరం హైదరాబాద్‌లోని కేఎస్ఐటిలో బిటెక్ పూర్తి చేసుకున్నాడు. 2015లో ఎంఎస్ విద్య కోసం అమెరికా వెళ్లిన సాయికృష్ణ ఈ దారుణానికి గురికావడం విషాదంగా మారింది. సాయికృష్ణకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు తమకు అమెరికా వెళ్లేల చేయూత నివ్వాలని తల్లిదండ్రులు ఎల్లయ్య – శైలజ, చెల్లె మౌనిక తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కెటిఆర్‌కు హార్వర్డ్ ఆహ్వానం

సమావేశంలో చర్చించనున్నారు. సుమారు వెయ్యి మంది విద్యావేత్తలు, విద్యార్థులు, యువ వృత్తి నిపుణులు హాజరు కానున్న ఈ సమావేశానికి హాజరు కావాలలని కెటిఆర్‌కి ఆహ్వానం లభించింది. ఇండియా ఎట్ ఇన్‌ఫ్లెక్షన్ పాయింట్ అనే థీమ్ ఆధారంగా సాగనున్న ఈ సమావేశంలో ప్రత్యేక వక్తగా హాజరై ప్రసంగించాల్సిండిగా కెటిఆర్ యూనవర్సిటీ వార్షిక సదస్సు నిర్వాహకులు కోరారు.

పలువురు ఏకగ్రీవం

మేరీలమ్మలను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం చాకలి గుడిసెలు గ్రామంలో టీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్, ఉప సర్పంచ్‌లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్‌గా పూజిత, ఉప సర్పంచ్‌గా సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జగిత్యాల జిల్లా కథలపూర్ మండలం రాజారాం తండా సర్పంచ్‌గా లోడియా సరిత, ఉప సర్పంచ్‌గా ఇస్లావత్ చంద్రునాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజన్న సిరిసిల్లా జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బుగ్గ రాజేశ్వర్ తండా సర్పంచ్ నహో పాలకుర్తి ఎన్నిక ఏకగ్రీవం చేశారు. గ్రామసర్పంచ్‌గా అజ్మీరా తిరుపతి నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వారం - వర్జ్యం

7-1-2019 సోమవారం
శ్రీ విళంబినామ సంవత్సరం, దక్షిణాయణం, మార్గశిరమాసం, శుక్లపక్షం
పాడ్యమి ఉ. 9.18
ఉత్తరాషాఢ రా. 08.37
వ. రా. 1.07-2.56వ
రా. ఉ. 7.30-9.00
యమ ఉ. 10.30-12.00

వార్తాఫలం

మేషం: చక్కని వ్యాపారం, ఆదాయం వివరీతంగా ఉంటుంది. షేర్ మార్కెట్ వారికి లాభాలు.

వృషభం: ఈ రోజు చేయు పనులు ఫలిస్తాయి. దూర సంచారములు చేస్తారు. ప్రభుత్వ అధికారుల కలయిక.

మిథునం: ఈ రోజు అన్ని రంగాలవారికి పరిస్థితులు అనుకూలిస్తాయి. శుభాలు పొందుతారు.

కర్కాటకం: చక్కని వ్యాపారం జరిగి ఆదాయం వివరీతంగా ఉంటుంది. షేర్ మార్కెట్ వార్కి లాభాలు.

సింహం: అన్ని రంగాలవారికి సాధారణ ధన ప్రాప్తి. నూతక స్త్రీ కలయికలు ఉంటాయి.

కన్య: చక్కని వ్యాపారం జరిగి ఆదాయం వివరీతంగా ఉంటుంది. షేర్ మార్కెట్ వారికి లాభాలు.

తుల: చేపట్టిన కార్యాలు విజయవంతమౌతాయి. ధన లాభం అన్నింటా పొందుతారు.

వృశ్చిక: చక్కని వ్యాపారం జరిగి ఆదాయం వివరీతంగా ఉంటుంది. షేర్ మార్కెట్‌వారికి లాభాలు.

ధనస్సు: మీరు చేపట్టిన కార్యాలు విజయవంతమౌతాయి. ధన లాభం పొందుతారు.

మకరం: చక్కని వ్యాపారం జరిగి ఆదాయం వివరీతంగా ఉంటుంది. షేర్ మార్కెట్‌వారికి లాభాలు.

కుంభం: మీరు చేపట్టిన కార్యాలు విజయవంల మౌతాయి. ధన లాభం అన్నింటా పొందుతారు.

మీనం: కుటుంబమునందు కళ్యాణఘడియల ఆలోచనలు మెండుగానుంటాయి. ఫలించును.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



తమిళనాడులోని పుదుక్కోటై వద్ద ఆదివారం జరిగిన ప్రమాదంలో చెల్లాచెదురుగా పడి ఉన్న మృతదేహాలు



చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

అనంత లోకాలకు

అయ్యప్ప భక్తులంతా ఏపి 20టిడి 6809 వాహనంలో ప్రయాణం చేస్తున్నారు. మొత్తం 16 మందిలో 10 మంది భక్తులు మృతి చెందారు. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానికులు దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న తమిళనాడు ఆరోగ్యశాఖ మంత్రి విజయభాస్కర్ మృతదేశాలను స్వస్థలాలకు పంపించే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మెదక్ జిల్లా కలెక్టర్ ధర్మారెడ్డి ప్రమాద వివరాలను పుదుకొట్టై కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అయ్యప్ప భక్తులు ఈనెల 2న అభ్యప్ప దర్వనం కోసం శబరిమల వెళ్లారు. రామేశ్వరం నుంచి శబరిమల వెళ్తుండగా ఈ ప్రమదం జరిగింది.

కబలించిన మృత్యువు

మోక్షం లభిస్తుందని కష్టాలు పోయి ఆపదలు తొలగి బంగారు భవిష్యత్తు నివ్వమని వేడుకుంటూ 41 రోజుల పాటు కఠిన దీక్ష చేసి ఇరుముడి కట్టి స్వామి దర్శనానికి వెళ్లిన వారిని దారికాచిన మృత్యువు కబలించడంతో వారి కుటుంబాల్లో వేదన వర్ణనాతీతంగా మారింది. మెదక్ జిల్లాలోని నర్సాపూర్ మండల పరిధిలోని చిన్న చింతకుంట, రెడ్డిపల్లి, ఖాజీపేట, మంతూర్ గ్రామాలకు చెందిన 15 మంది 41 రోజుల పాటు అయ్యప్ప మాల వేసుకొని దీక్షచేసి స్వామి దర్శనానికి శబరిమలై వెళ్లి తిరుగు ప్రయాణంలో తమిళనాడులోని పుదుక్కొట్టే వద్ద జరిగిన భారీ రోడ్డు ప్రమాదంలో 7గురు అక్కడికక్కడే మృతిచెందగా మరో ముగ్గురు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లు తెలుస్తోంది. మిగతా ఆరుగురు తీవ్ర గాయాల పాలై పుదుక్కొట్టే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం మధ్యాహ్న సమయంలో తమిళనాడులో జరిగిన ఈ సంఘటన దావనంలా వ్యాపించడంతో జిల్లాలోని అయ్యప ్వస్వామి భక్తులతో పా టు నర్సాపూర్ మండల పరిధిలోని గ్రామాల్లోనూ విషాదచాయలు అలుముకున్నాయి. దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తారనుకున్న తమ కుటుంబ సభ్యులు మృత్యువాత పడ్డారని తెలుసుకున్న భార్య, పిల్లలు, బందుమిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. సూదూర ప్రాంతంలో జరిగిన ప్రమాద వివరాలు తెలియరాక తమ వారు క్షతగాత్రుల్లో ఉన్నారా లేదా మృతిచెందారా అన్న సమాచారం కోసం ఆయా గ్రామాలు నర్సాపూర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్‌కు పెద్దఎత్తున చేరుకున్నారు. అప్పటి వరకు ఏం జరిగిందో తెలియని వారంతా పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్న మహిళలు, చిన్నారుల రోదనలు చూసి కంటతడి పెట్టుకున్నారు. ప్రమాద స ంఘటన వివరాలు తెలుసుకొని స్థానిక ఎంఎల్ఏ మదన్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి క్షతగాత్రులతో పాటు మృతదేహాలను తరలించేందుకు ఏర్పాట్లను చేశారు. అప్పటికే రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ ధర్మారెడ్డి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. క్షతగాత్రులతోపాటు మృతులను తరలి ంచేందుకు స్థానిక తహశీల్దార్ భిక్షపతి, సిఐ సైదులు, జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షులు మురలీ యాదవ్‌లు తమిళనాడు వెళ్లారు.

మృతుల వివరాలిలా ఉన్నాయి...

జిల్లాలోని నర్సాపూర్ మండలప రిధిలోని చిన్న చింతకుంట ,రెడ్డిపల్లి, ఖాజీపేట, మంతూర్ గ్రామాల నుంచి 16 మంది ఈనెల 29న కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి భయలుదేరి వెళ్లారు. ఈ క్రమంలో శబరిమలలో దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో తమిళనాడులోని పుదుక్కొట్టే వద్ద భారీ కంటైనర్‌ను ఢీకొని ప్రమాదానాకి గురై మృత్యువాత పడ్డారు. ప్రమాదస్థాయి తీవ్రంగా ఉండడంతో వాహనం నుజ్జునుజ్జయి 7గురు అక్కడికక్కడే మృతిచెందగా మరో ముగ్గురు ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించారు. వీరిలో చిన్నచింతకుంట గ్రామానికి చెందిన ప్రవీన్ (21), సురేష్ (22) రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబర్ పేట కృష్ణగౌడ్ (33) నక్క అంజనేయులు (40) ఖాజీపేట గ్రామానికి చెందిన బోయిని కుమార్ (22) జుర్రు మహేష్ (24) నాగరాజుగౌడ్ (35) భూమాగౌడ్ (25) మంతూర్ గ్రామానికి చెందిన అయ్యన్నగారి శ్యామ్ (24) శివప్రసాద్(23)లు ఉన్నారు. ఇందులో నలుగురు వివాహం కానివారుండగా మిగతా వారికి భార్య పిల్లలున్నారు. జుర్రు మహేష్‌కు ఇటీవలే వివాహం జరిగి భార్య గర్భవతిగా ఉండడంతో మహేష్ మృతిచెందాడన్న వార్త వారిని మరింత విషాదంలోకి నెట్టింది. వీరితో పాటు వెళ్లిన శ్రీశైలం, రాజు, కృష్ణ, వెంకటేశ్, రమేష్, సాయిలు తీవ్ర గాయాలపాలు కాగా అక్కడే ఉన్న ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారు. మరో రెండు రోజుల్లో యాత్ర ముగించుకొని ఇంటికి చేరుకుంటారన్న తరుణంలో తిరిగిరాని లోకాలకు వెళ్లారన్న వార్త అటుకుటుంబ సభ్యులతో పాటు గ్రామాల్లో విషాదచాయలు అలుముకున్నాయి.

సిఎం సంతాపం

పుడకొట్టై వద్ద జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో అయ్యప్ప భక్తులు మృతి చెందడంపై టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆక్షాంక్షించారు. గాయపడిన వారికి మంచి వైద్యం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన హారీష్‌రావు

తమిళనాడులో జరిగిన మెదక్ జిల్లా అయ్యప్ప భక్తుల ప్రమాదంపై మాజీ మంత్రి హారీష్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా హాజీపూర్‌కు చెందిన పది మంది అయ్యప్ప భక్తులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని పుదుకొట్టై కలెక్టర్ గణేష్‌ను ఫోన్‌లో కారరు. మృత దేహాలను వారి స్వస్థలాకు పంపేలా తక్షణమే ఏర్పాటు చేయాలని మెదక్ కలెక్టర్‌ను కోరారు. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించిన హారీష్‌రావు, ఈ ప్రమాదం దురదుష్టకరమని, భక్తులు ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉడాలని సూచించారు.

వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి

తమిళనాడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపి ప్రతిపక్షనాయకుడు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆయన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆక్షాంక్షించారు.

పోలవరం గిన్నెస్ రికార్డు

రికార్డు స్థాయిలో కాంక్రీటు పనులు



ఆదివారం పోలవరం ప్రాజెక్టు కాంక్రీటు పనులు జరుగుతున్న దృశ్యం

అమరావతి,జనవరి6,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అనేక అవాంతరాలు ఎదురైనా కేంద్రం సహకరించక పోయినా పోలవరం ప్రాజెక్టుకు జాతీయహోదా లభించినా కేంద్ర సాయం గడువులో అందకపోయినా రాష్ట్రప్రభుత్వం నిధులను వెచ్చించి నిర్మాణంలో ఈ ప్రాజెక్టుకు ప్రపంచస్థాయిలో రికార్డు నమోదు కావడానికి గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ప్రతినిధులు ఆదివారం పనులను పరిశీలిస్తున్నారు.స్పీల్ ఛానల్‌లో రికార్డు స్థాయిలో కాంక్రిట్ వేసేందుకు చేపట్టిన 24గంటల పనులు ఆదివారం ఉదయం 8గంటలకు ముగియనున్నాయి.ఈ పనులు నిరాటంకంగా కొనసాగుతున్నాయి.గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డులో నమోదుచేయడానికి ప్రతినిధి విశ్వనాథ్ పనులను పరిశీలిస్తున్నారు.ప్రపంచంలో ఇప్పటివరకు దుబాయ్‌లోని ఒక ప్రాజెక్టు వరల్డు రికార్డుకు నోచుకొంది.

యమపాశాలు

తన పొలంలో దున్నుతుండగా కరెంట్ వైర్లు తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. గద్వాల్ జిల్లా ఆరగిద్ద పంచాయితీ పరిధిలోని శంకర్‌నగర్‌లో రైతు బోయ కుర్తిప్పల నాగన్న (45) పత్తి పొలంలో హై టెన్షన్ విద్యుత్ వైర్లు తెగి పడి ఉండడం గమనించకుండా తొక్కడంతో విద్యుదాఘానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. బాన్సువాడ మండలంలోని జకోరా శివారులో రైతు నాయని వెంకట్ (45),జుక్కల్ మండలం గుండెనెమ్లి గ్రామానికి చెందిన రైతు గైని విఠల్ (40), మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండలంలోని జంగరాయి గ్రామానికి చెందిన గడ్డం సత్తెయ్య (48) అనే రైతు..ఇలా ప్రతీ రోజూ ఎక్కడో చోట రైతులు విద్యుత్ షాక్‌కు గురైమరణించడం సర్వసాధారణమైయ్యింది.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అత్యధిక మంది రైతులు ప్రాణాలు కోల్పోతున్నారు.

విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారుతోంది. ట్రాన్స్‌కోలో కొత్త సాంకేతిక పరిజ్ఞానం వచ్చినా క్షేత్రస్థాయిలో ఇంకా పాత విద్యుత్ తీగలు ఆలాగే ఉండడంతోపాటు, వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించకపోవడం, ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయడం వంటి వాటితో తరచూ ప్రమాదాలు కొనసాగుతూ ఏటా వందల మంది అన్నదాతలు మృతి చెందుతున్నారు. విద్యుత్ తీగలు యమపాశాలై రైతులను కాటేస్తున్నాయి. స్తంభాలపై నాణ్యత లేని విద్యుత్ నిరోధకాలు ఉన్నట్టుండి విరిగిపోవడం, వైర్లు కిందికి వేలాడడం, విద్యుత్ కనెక్షన్ల కోసం నాసిరకం పరికరాలను వినియోగించడంతోపాటు క్షేత్రస్థాయిలో విద్యుత్ సిబ్బంది సకాలంలో స్పందించకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడి దిక్కులేక రైతులే స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఎక్కి మరమ్మతు పనులు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈనేపథ్యంలో విద్యుత్ షాక్ తగిలి ప్రతీ ఏటా 400 మంది రైతులు మృత్యువాత పడుతున్నారు. 2016-17లో 678 మంది, 2017-18లో 725 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారిక అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో 11 కేవీ ఏబీ స్విచ్‌ల కారణంగా బలైన వారి సంఖ్య 43 కాగా, విద్యుత్ శాఖ వైఫల్యాలతో మరణించినవారి సంఖ్య 86 మంది కావడం గమనార్హం. ఈ ప్రమాదాలకు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా పలువురు ఆరోపిస్తున్నారు. స్థానికంగా నివాసం ఉండని అధికారులు తప్పుడు ఆదేశాలు ఇవ్వడం, పనులను పర్యవేక్షించకపోవడం, ప్రైవేటు కార్మికులపై ఆధారపడడం ప్రమాదాలకు ముఖ్యకారణమని అంటున్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా ఉన్నతాధికారులు వాటికి నివారణ చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విజిలెన్స్ నివేదికలు అందుతున్నా అలసత్వంతో ఉన్న సిబ్బందిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. కొన్ని చోట్ల విద్యుత్ వైర్లు తెగిపడినా, సరఫరాలో అంతరాయం కలిగినా బాగు చేసేందుకు సంస్థ సిబ్బంది నిర్లక్ష్యం చూపతుండడంట ప్రైవేటు వ్యక్తులే దిక్కవుతున్నారు. స్వల్ప నైపుణ్యంతో తాత్కాలికంగా చర్యలు చేపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేసే ఎన్పీడీసీఎల్ పరిధిలో అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలోని మెదక్, మహబూబ్‌నగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో అత్యధికంగా రైతులు విద్యుత్ షాక్‌కు మృతి చెందారు. ఈ విద్యుత్ ప్రమాద మరణాల్లో దాదాపు సగానికిపైగా ఆ శాఖాపరమైన లోపాల కారణంగానే సంభవిస్తున్నాయనేది సంబంధిత అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. విద్యుత్ సరఫరా పరికరాలు విఫలం కావడం, తగిన నిర్వహణ లేకపోవడం, విద్యుత్ తీగలు కిందికి వేలాడుతుండడం, తెగిపడడం, ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ లేకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఏటా వానాకాలం సీజనుకు ముందే వ్యవసాయ విద్యుత్ సరఫరాలో లోపాలను గుర్తించి సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉన్నా క్షేత్రస్థాయిలో అటువంటి ప్రయత్నాలు ఏవీ జరగడం లేదు. దీంతో వ్యవసాయ భూముల్లో విద్యుత్ షాక్‌తో రైతన్నలు బలికావడం నిత్యకృత్యమైంది. గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తిన సమయాల్లో విద్యుత్ అధకారులు, సిబ్బంది సకాలంలో స్పందించడం లేదు. క్షేత్ర స్థాయిలో పనిచేసే లైన్‌మెన్లు, ఆయన కింద పనిచేసే వారు విద్యుత్ స్తంభాలు ఎక్కి మరమ్మతు పనులు చేయడం దాదాపు మానేశారు. గ్రామాల్లో మరమ్మతు పనుల కోసం లైన్‌మెన్లు అనధికారికంగా ఒక ప్రైవేటు సహాయకుడిని నియమించుకుని బాధ్యతలను అతడికి అప్పగిస్తున్నారు. వీరు కూడా సకాలంలో రాకపోవడంతో ప్రైవేటు వ్యక్తులతో మరమ్మతు పనులను చేయించుకోవాల్సి వస్తోంది. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదాల తీవ్రత పెరిగిపోతోందని అంటున్నారు. విద్యుత్ సిబ్బంది రాకపోవడం, ప్రైవేటు వ్యక్తులు కూడా అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో రైతులే ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు ఎక్కి మరమ మ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే షాక్‌కు గురై ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలపై ప్రాణాలు కోల్పోతున్నారు. కాగా ఈఆర్‌సి ఆదేశాల మేరకు సబ్‌స్టేషన్ల నుండి ట్రాన్స్‌ఫార్మర్లకు విద్యుత్ సరఫరా చేసే లైన్లలో ఫేజ్‌తోపాటు న్యూట్రియల్ లైన్ తప్పనిసరిగా ఉండాలి. అయితే ఖర్చులు తగ్గించుకునేందుకు డిస్కంలు న్యూట్రియల్ లైన్లను వేడం మానేశాయి. ప్రత్యమ్నాయంగా ట్రాన్స్‌ఫార్మర్ల వద్దే ఎర్తింగ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇదే రాష్ట్రంలో అత్యధిక విద్యుత్ షాక్‌లకు కారణమవుతున్నాయి. ఎర్తింగ్ లోపాలు, నిర్వహణ సరిగా లేకపోవడంతో విద్యుత్ షాక్ ఘటనలు పదే పదే పునరావృతం అవుతున్నాయి. పొలాలకు సమీపంలో లైన్లు లేకపోవడంతో రైతులు సొంత డబ్బును కట్టి స్తంభాలపై లైన్లు వేసుకుని కనెక్షన్లు తీసుకుంటునా న్నరు. అదేవిధంగా విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నా వాటిని విద్యుత్ శాఖ పట్టించుకోవడం లేదు. గాలి వానలకు అ తీగలు తెగి పడుతూ అవి రైతుల పాలిట యమపాశాలుగా తయారవుతున్నాయి. కాగా విద్యుత్ శాఖేతర వ్యక్తులు విద్యుత్ షాక్‌తో మరణిస్తే 5 లక్షల రూపాయల మేర ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) డిస్కంలను ఆదేశించింది. అయితే ఈ పరిహారాన్ని కూడా విద్యుత్ షాక్‌తో మరణించిన రైతులకు చెల్లించడం లేదు. దక్షిణ డిస్కం పరిధిలోని ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల్లో ఐదేళ్లలో 570 మంది రైతులు మృత్యువాత పడితే కేవలం 120 మందికి మాత్రమే పరిహారం ఇచ్చి చేతులు దులుపుకొన్నారు. ఏదో ఒక సాకుచూపి మృతి చెందిన రైతుల కుటుంబాలకు పరిహారం ఇవ్వకుండా విద్యుత్ శాఖ అధికారులు ఎగ్గొడుతున్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
Draw No:186 DrawDate on:06/01/19

SINGAM SERIES
1st Prize Rs.50.000/- 587905
2nd Prize Rs.7.000/- 53281
3rd Prize Rs.3.500/-
06211 22484 22632 23798 44781
54357 54628 58299 76648 81266
4th Prize Rs.200/-
0085 1162 1286 3054 3575 4754 5288
7618 7864 9042
5th Prize Rs.100/-
0299 0549 0585 0762 2890 3186 5394
5429 8095 9881
6th Prize Rs.50/-
0087 1479 3051 4416 5969 7787 8982
0088 1613 3085 4758 6172 7873 9030
0195 1655 3194 4825 6450 7912 9114
0286 1686 3252 4841 6642 7916 9138
0514 1714 3278 4997 6794 7977 9176
0598 1772 3376 5008 7036 8055 9219
0790 1971 3443 5156 7069 8236 9240
0796 2151 3716 5171 7112 8250 9400
0822 2226 3738 5216 7204 8291 9437
0901 2281 3742 5362 7344 8429 9458
0902 2319 3764 5374 7375 8844
0931 2390 3782 5437 7468 8872
1238 2411 4133 5597 7533 8878
1271 2739 4280 5598 7693 8890
1476 3024 4343 5960 7706 8971

KUIL SERIES
1st Prize Rs.50.000/- 662013
2nd Prize Rs.7.000/- 98582
3rd Prize Rs.3.500/-
02104 04327 07379 16259 19968
28241 32166 66060 90636 93326
4th Prize Rs.200/-
1529 1930 2058 2714 3580 3651 4224
4674 5133 6215
5th Prize Rs.100/-
2043 3190 3453 3978 4294 4577 6387
7403 7658 8368
6th Prize Rs.50/-
0217 1571 3346 4777 6334 7890 9214
0509 1725 3406 5006 6461 8014 9415
0522 1738 3440 5120 6638 8019 9460
0530 2014 3897 5267 6868 8078 9511
0566 2051 3898 5302 7214 8324 9573
0590 2103 4006 5342 7395 8341 9600
0620 2155 4196 5506 7412 8438 9702
0771 2443 4210 5728 7428 8448 9714
0824 2548 4211 5747 7510 8549 9836
0859 2640 4329 5979 7543 8723 9858
1058 2685 4352 6040 7556 8821
1200 2703 4447 6072 7591 8823
1340 2735 4455 6103 7785 8948
1486 3092 4557 6128 7795 8953
1530 3304 4664 6223 7862 8965

ROSA DEER SILVER SUNDAY
Draw No:186 DrawDate on:06/01/19

ROSA SERIES
1st Prize Rs.50.000/- 526127
2nd Prize Rs.7.000/- 42416
3rd Prize Rs.3.500/-
03294 11347 20910 31664 41658
46652 62656 63300 68679 81217
4th Prize Rs.200/-
0010 1401 1505 1942 4136 4356 4477
5494 6302 6848
5th Prize Rs.100/-
1342 1783 2917 2938 4782 5952 7776
8938 9306 9469
6th Prize Rs.50/-
0029 1475 3335 5063 6412 7973 9289
0054 1502 3766 5116 6602 7997 9739
0163 1564 3911 5268 6647 8004 9746
0250 1578 3973 5601 6758 8007 9772
0290 1665 4130 5611 6863 8179 9797
0448 1711 4176 5715 6911 8305 9899
0450 1829 4278 5758 6976 8319 9929
0454 1891 4288 5897 7005 8337 9931
0481 2035 4339 5951 7034 8346 9980
0960 2107 4439 5987 7104 8458 9994
0977 2274 4494 6012 7137 8508
1071 2307 4706 6020 7287 8524
1195 2354 4896 6054 7392 8875
1210 2381 4964 6092 7442 8889
1299 3183 4993 6324 7761 8994

DEER SERIES
1st Prize Rs.50.000/- 142637
2nd Prize Rs.7.000/- 03307
3rd Prize Rs.3.500/-
04309 20322 46144 47655 73879
74436 78252 80404 80549 86382
4th Prize Rs.200/-
0569 2482 3972 4594 5045 5880 6000
8135 8286 9379
5th Prize Rs.100/-
0311 2185 2553 2706 2881 3858 3944
7053 7159 7831
6th Prize Rs.50/-
0105 1516 2754 4561 5524 6940 9246
0262 1582 2805 4699 5548 7070 9339
0369 1603 2879 4738 5772 7253 9416
0402 1623 2949 4799 5907 7297 9420
0462 1631 3079 4817 6126 7326 9570
0570 1858 3083 4833 6140 7604 9629
0659 1911 3132 4855 6160 7609 9681
0779 1947 3147 4973 6390 7744 9773
0891 1973 3213 5069 6420 7767 9782
1018 2050 3510 5099 6436 8124 9837
1163 2145 3594 5100 6472 8278
1288 2249 4079 5109 6504 8431
1411 2476 4423 5177 6521 8897
1462 2488 4543 5178 6695 8957
1513 2624 4550 5475 6919 9213

THANGAM NALLANERAM EFFORT SUNDAY
Draw No:186 DrawDate on:06/01/19

THANGAM SERIES
1st Prize Rs.50.000/- 999333
2nd Prize Rs.7.000/- 24743
3rd Prize Rs.3.500/-
05837 23791 32922 68259 74993
81625 87305 91099 93389 99891
4th Prize Rs.200/-
0070 1381 2521 4883 6701 7097 7632
8263 8395 9610
5th Prize Rs.100/-
1584 1887 2297 4049 4124 5410 6743
7139 8541 8977
6th Prize Rs.50/-
0046 1577 2429 4657 6120 7699 8947
0100 1720 2452 4822 6191 7749 8959
0130 1740 2509 4938 6258 7908 9107
0443 1766 2516 5018 6473 7909 9151
0511 2011 2551 5174 6568 7920 9194
0680 2025 2717 5251 6625 8064 9395
0703 2203 2742 5303 6769 8101 9450
0912 2244 2821 5402 6934 8142 9712
0982 2251 2905 5536 7101 8233 9804
1090 2256 3266 5627 7180 8306 9816
1224 2330 3267 5785 7419 8599
1280 2340 3497 5799 7426 8609
1403 2352 3810 5873 7453 8626
1426 2353 4268 5923 7512 8682
1446 2377 4483 6100 7683 8712

NALLANERAM SERIES
1st Prize Rs.50.000/- 551319
2nd Prize Rs.7.000/- 82420
3rd Prize Rs.3.500/-
07750 27200 33419 36538 45925
56188 64248 80112 91974 95656
4th Prize Rs.200/-
0407 1586 1648 2222 3098 3362 3605
8333 8414 9618
5th Prize Rs.100/-
0525 1730 2048 2613 3471 5005 5209
7803 8528 9234
6th Prize Rs.50/-
0203 1431 2778 4095 5625 7572 9131
0287 1436 2830 4182 5767 7624 9371
0339 1672 2989 4355 5835 7715 9412
0393 1691 3121 4372 5876 7972 9490
0428 1731 3241 4396 6046 8132 9605
0539 2218 3251 4429 6316 8385 9613
0642 2221 3332 4461 6339 8449 9731
0706 2394 3426 4516 6374 8493 9733
0735 2448 3455 4534 6460 8514 9922
0784 2460 3640 4721 6598 8546 9979
0801 2472 3689 5029 6706 8641
0810 2610 3836 5098 6871 8881
0905 2747 4028 5338 6999 9001
0946 2749 4071 5457 7032 9026
1216 2752 4087 5590 7295 9037

KUMARAN VISHNU THUNDER SUNDAY
Draw No:186 DrawDate on:06/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50.000/- 252331
2nd Prize Rs.7.000/- 07660
3rd Prize Rs.3.500/-
02044 14357 24566 30326 35091
36285 65753 92496 94698 96907
4th Prize Rs.200/-
1228 2108 3039 4012 4417 5476 5745
8794 9499 9830
5th Prize Rs.100/-
0274 2510 4797 6200 6539 6577 7158
7230 7271 7694
6th Prize Rs.50/-
0098 1060 2648 4102 6427 7438 9155
0101 1355 2650 4262 6546 7508 9344
0117 1356 2699 4450 6699 7539 9367
0146 1494 2764 4647 6860 7597 9439
0288 1557 2910 4661 6888 7601 9497
0370 1575 3071 4818 6921 7631 9728
0385 1583 3130 5188 6975 7637 9734
0396 1790 3284 5193 7009 7896 9856
0409 1907 3481 5337 7142 8308 9888
0460 2007 3680 5354 7176 8461 9902
0542 2067 3773 5424 7181 8464
0577 2078 3789 5941 7274 8506
0600 2189 3922 6055 7340 8665
0664 2263 4005 6117 7361 8901
0932 2327 4046 6262 7377 9144

VISHNU SERIES
1st Prize Rs.50.000/- 463846
2nd Prize Rs.7.000/- 25817
3rd Prize Rs.3.500/-
12506 13894 26815 29166 31697
34089 77898 84020 88286 95262
4th Prize Rs.200/-
0165 0517 0987 3032 3245 5459 5472
6203 7410 9879
5th Prize Rs.100/-
0571 1259 3299 3341 4444 6806 6835
7963 9009 9835
6th Prize Rs.50/-
0124 1445 3269 4840 6610 7827 8988
0138 1590 3467 4848 6624 7928 9201
0167 1622 3512 5071 6630 7943 9305
0256 1745 3600 5170 6709 7996 9417
0295 1781 3901 5239 6778 8276 9438
0403 1809 4088 5414 6892 8284 9449
0420 1825 4231 5553 7035 8417 9467
0478 2282 4285 5579 7167 8503 9520
0548 2336 4287 5885 7269 8654 9571
0582 2348 4314 5934 7380 8717 9670
0737 2462 4571 6292 7436 8734
0861 2969 4592 6502 7695 8802
0898 2981 4667 6537 7757 8819
1007 3159 4684 6547 7770 8920
1049 3174 4746 6556 7805 8956

SWARNALAXMI RUBY SUNDAY
Draw No:186 DrawDate on:06/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50.000/- 289640
2nd Prize Rs.7.000/- 90002
3rd Prize Rs.3.500/-
02470 14225 18829 22046 31290
59485 75315 78598 90768 94898
4th Prize Rs.200/-
0008 2122 2567 2710 3974 4832 5263
5568 6837 9242
5th Prize Rs.100/-
2115 2341 2716 3169 3200 4068 4490
5353 7037 8939
6th Prize Rs.50/-
0140 1221 2276 3880 5038 7467 9139
0390 1251 2304 3893 5491 7607 9192
0601 1361 2433 4219 5658 7614 9359
0676 1371 2434 4229 5763 7714 9363
0701 1499 2558 4331 5786 7848 9492
0747 1508 2740 4392 6069 7915 9561
0843 1641 2769 4476 6157 8003 9619
0903 1699 2817 4497 6158 8106 9691
0928 1754 2935 4529 6409 8322 9866
0991 1776 3077 4585 6565 8489 9942

1001 1888 3517 4656 7045 8646
1055 2099 3547 4752 7062 8706
1143 2201 3697 4847 7234 8825
1145 2267 3783 4909 7237 8854
1146 2272 3830 5033 7357 8874

జీరో నుంచి దేశపాలన స్థాయికి ఎదిగాం

- బిజెపి కార్యకర్తలను తక్కువ అంచనా వేయకండి
- ప్రజలతో సత్సంబంధాలతో బిజెపిని బలోపేతం చేయాలి
- కర్నూలుజిల్లా బిజెపి కార్యకర్తలతో ప్రధాని విడియో కాన్ఫరెన్స్



ప్రధాని నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కావూరి, సోము వీర్రాజు, కార్యకర్తలు

ఎమ్మిగనూరు, జనవరి 6, ప్రభాతవార్త: బిజెపిని, పార్టీ కార్యకర్తలను తక్కువ అంచనా వేయకండి, వారంతా భరతమాత ముద్దుబిడ్డలు, దేనికి భయపడరు, పార్టీని వారే కాపాడుకుంటారు, వారి జోలికి వస్తే ఎవరినైనా వదిలి పెట్టరు అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం చేశారు. ఆదివారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లోని కుర్ణికళ్యాణ మంటపంలో నా బూత్ శక్తి వంతమైన బూత్" పేరుతో కర్నూలు పార్లమెంట్‌కు చెందిన బూత్ ఇంచార్జిలు, కన్వీనర్లు, కమిటీ అధ్యక్షులు, మండలాల అధ్యక్షులతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఎంఎల్‌సి సోమువీర్రాజు, మాజీ కేంద్రమంత్రి కావూరి సాంబశివరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూలు పేరును ప్రధానమంత్రి ఉచ్ఛరించిన సందర్భంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు హరీష్‌బాబు మాట్లాడుతూ నాయకులను ప్రధానమంత్రికి పరిచయం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి 2014లో కేంద్రంలో అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోది నాయకత్వంలో కర్నూలు జిల్లా రూపురేఖలు మారుతున్నాయన్నారు. ప్రపంచంలో ఎక్కడలేని విధంగా 1200 మెగావాట్లు ప్రాజెక్టు ఏర్పాటు, వెనుకబడిన జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తూ ఇతర దేశాలకు జిల్లా ఖ్యాతిని నిలుపటం, కర్నూలు నుంచి అమరావతికి నాలుగురోడ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వటం, ప్రధానమంత్రి అవాజ్‌యోజన్ ద్వారా 46వేలు ఇళ్లు మంజూరు చేయటంతోపాటు విద్యాసంస్థలు, పరిశ్రమలు తదితర వాటిని జిల్లాకు అందించిన ప్రధానమంత్రి నరేంద్రమోది నాయకత్వంలో జిల్లా అభివృద్ధి దిశలో పరుగులు తీస్తుందని వివరించారు. అనంతరం నందవరం గ్రామానికి చెందిన కార్యకర్త శివ ప్రధానమంత్రితో మాట్లాడుతూ గతంలో గ్రామంలోని కట్టెపుల్లలు తీసుకువచ్చి వంటలు చేసుకోవటం, ఊరిబయట, పొలాల్లో బహిర్భుమికి వెళ్లటం, వీది దీపాలు లేక చీకట్లు ఉండటం వంటి వాటి మధ్య జీవనం సాగి ంచే వారమని, అయితే బిజెపి అధికారంలోకి రాగానే పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని వివరించారు. తమతోపాటు గ్రామంలో అనేక ఇళ్లలో గ్యాస్ సిలెండర్లు వచ్చాయని, ఆడపిల్లల ఆత్మగౌరవం కాపాడేందుకు వ్యక్తిగత మరుగుదొడ్లు స్వచ్ఛభారత్ ద్వారా నిర్మాణం చేయించారని, ఎల్ఇడి బల్బులు ఇచ్చారని, గృహాలను నిర్మాణం చేయిస్తున్నారని అనేక కార్యక్రమాలు, పథకాలు మీ హయాంలో జరుగుతున్నందుకు బిజెపి కార్యకర్తగా గర్వపడుతున్నానని తెలిపారు. అలాగే కేంద్రం ద్వారా విడుదల చేసిన నిధులు, పథకాలు, పార్టీ చేపట్టే కార్యక్రమాలను మీడియా ద్వారా ప్రచారం రావటం లేదని ఆరోపణలు చేశారు. దీనిపై ప్రధానమంత్రి నరేంద్రమోది జోక్యం చేసుకుని మీలాంటి సామాన్య కార్యకర్తతో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. పేదప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వం ఏర్పడిందని, గతంలో అనేక రాష్ట్రాల్లో జీరోస్థాయిలో వున్న బిజెపి గత ఎన్నికల్లో ఘనవిజయం సాధించి దేశపరిపాలన చేసేస్థాయికి ఎదిగిందని గుర్తు చేశారు. కాబట్టి బిజెపి చేపడుతున్న పథకాలు, కార్యక్రమాలు, రాష్ట్రానికి కేటాయిస్తున్న నిధులు, గ్రామాల్లో చేపడుతున్న పథకాల్లో కేం ద్రం అందిస్తున్న నిధులు, వాటాల గురించి పదిమంది వున్నచోటకు వెళ్లి ప్రతి బూత్‌కమిటీ సభ్యుడు ప్రచారం చేయాలని ప్రధానమంత్రి మోది పిలుపునిచ్చారు. మీడియా ప్రచారం చేయక పోయినా వారితో సఖ్యతో ఉంటు గ్రామాల్లో తిరుగుతు, ప్రచారం చేస్తూ, ప్రచారకర్తలుగా ఎదగాలని, చేసినవి ప్రజలకు చెప్పాలని ప్రధానమంత్రి సూచించారు. మీ అందరి సహకారంతో రానున్న ఎన్నికల్లో బిజెపి మరోసారి విజయం సాధిస్తుందని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు, ఎమ్మిగనూరు కన్వీనర్ కెఆర్ మురహరిరెడ్డి, రాష్ట్రనాయకులు సందడి సుధాకర్, రంగస్వామి, వహాబ్, కర్నూలు పార్లమెంట్ బూత్‌కమిటీ ఇ ంచార్జ్‌లు, కన్వీనర్లు కోట్ల హరిచక్రపాణిరెడ్డి, మురహరిరెడ్డి, ప్రేమ్‌కుమార్, రంగస్వామి, శ్రీరాములు, బంగారి, సత్యనారాయణరెడ్డి, రంగాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తప్పు మీదే.. కాదు మీదే

రాఫెల్‌పై నిర్మలాసీతారామన్, రాహుల్ ట్విట్టర్ వార్



న్యూఢిల్లీ, జనవరి 6: రాఫెల్ ఒప్పందంపై పార్లమెంటు సాక్షిగా అసత్యాలు వల్లెవేసిన రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ తక్షణమే రాజీనామా చేయాలని ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్‌గాంధీ డిమాండ్‌చేసారు. ఒక అబద్ధం చెబితే దాన్ని కప్పిపుచ్చుకునేందుకు మరిన్ని అవాస్తవాలు వల్లెవేసారని, నిర్మలాసీతారామన్ గుర్తుంచుకోవాలని రాహుల్ వెల్లడించారు. రాఫెల్ ఒప్పందంపై ప్రధానిని సమర్థించేందుకు పార్లమెంటులో ఆమె ఎంతోకష్టపడ్డారని ఎద్దేవాచేసారు. అయితే ఆమె తక్షణమే రాజీనామా చేయాల్సిందేనని కోరారు. ప్రభుత్వం హిందూస్థాన్ ఏరోనాటిక్స్‌కు లక్షకోట్ల విలువైన ఆర్డర్లు ఇచ్చినట్లు పార్లమెంటులో డాక్యుమెంట్లు చూపించాలని లేదా రాజీనామా చేయాలని రక్షణ మంత్రిపై రాహుల్ ట్వీట్ విసిరారు. లోక్‌సభలో నిర్మలా సీతారామన్ ప్రకటించిన లక్షకోట్ల ఆర్డర్లకోసం హాల్ ఎదురుచూస్తోందని ఎద్దేవాచేసారు. తమకు ఒక్క ఆర్డర్‌కూడా రాలేదని, రూపాయి కూడా కంపెనీకి విడుదకాలేదని హెచ్‌యుఎల్‌కు చెందిన సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నట్లు ఆంగ్లపత్రిక ఒకటి ప్రధాన వ్యాసాన్ని ప్రచురించింది. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ ప్రభుత్వ ఆర్డర్లపై లోక్‌సభలో తానుచేసిన ప్రకటనపై రాహుల్‌గాంధీ దేశప్రజలను తప్పుదారిపట్టిస్తున్నారని రక్షణమంత్రి నిర్మలా సీతారామన్ ఆరోపించారు. హిందూస్థాన్ ఆర్డర్లపై ఆంగ్లపత్రిక కథనం పూర్తిగా చదవాలని రాహుల్‌కు చురకలువేసారు. హిందూస్థాన్ ఏరోనాటిక్స్‌కు లక్షకోట్ల ఆర్డర్లు ఇచ్చే ప్రక్రియ మాత్రమే జరుగుతున్నదని తాను చెప్పానని గుర్తు చేసారు. హెచ్ఎఎల్ ఇప్పటికే 26570-.8 కోట్ల ఆర్డర్లపై సంతకాలు చేసిందని, మరో రూ.73 వేల కోట్ల కాంట్రాక్టులు రానున్నాయని మాత్రమే చెప్పానని అన్నారు. రాహుల్ గాంధీ దేశప్రజలకు క్షమాపణలు చెప్పాలని, లోక్‌సభనుంచే ప్రకటించాని రక్షణమంత్రి డిమాండ్ చేసారు. రాహుల్‌గాంధీ తన ట్విట్టర్ హ్యాండిల్‌పై ఎన్‌డిఎ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ అధీనంలోని హిందూస్థాన్ ఏరోనాటిక్స్‌కు ఎంతమాత్రం సహకరించడంలేదని ఆరోపించారు. లోక్‌సభలో రక్షణమంత్రి హాల్‌కు ఇచ్చిన ఆర్డర్ల తాలూకు డాక్యుమెంట్లను లోక్‌సభలో ప్రవేశపెట్టాలని లేదా తక్షణమే రాజీనామా చేయాలన్న వ్యాఖ్యలపై ఇరువురి మధ్య ట్విట్టర్‌వేదికగా వాగ్యుద్ధం వాడివేడిగా కొనసాగింది.

ఫార్మా లారస్ యూనిట్1లో ప్రమాదం

◆ ఆరుగురికి తీవ్రంగా, నలుగురికి స్వల్పంగా గాయాలు

పరవాడ (విశాఖపట్నం), జనవరి 6, ప్రభాతవార్త : ఫార్మా లారస్ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగి 6గురు ఉద్యోగులకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే ఆదివారం సాయింత్రం 6గంటల సమయంలో ఫార్మాసిటిలో గల లారస్ యూనిట్1లో ఎఫిలెంట్ సంప్ వద్ద శుభ్రపర్చడానికి సర్వీస్ ఇంజనీర్, మరో 5గురు కార్మికులు అక్కడకు చేరుకుని పని చేస్తుండగా సంప్‌లో శుభ్రం చేయగా మిగిలిన ఉన్న రశాయనాల్లో ఒతి_డి ఎర్పడి ఒక్క సారిగా చిన్న పాటి మంటలు ఎగిసి పడ్డాయి. వెంటనే సమీపంలో ఉద్యోగులు అక్కడకు చేరుకుని మంటలును ఆర్పి వేసారు. దింతో అక్కడ ఉన్న పని చేస్తున్న వారిలో కిమిడి సత్యనారాయణ, గేదెల సురేష్‌లకు మంట ధాటికి గాయాలు అవడంతో వారి ని హుటాహుటిన గాజువాకలో ఒక ప్రవెట్ అసుపత్రికి తరలించారు. అక్కడే ఉన్న మరో 4గురు ఉద్యోగులు భత్తుల శేఖర్, పెద్దాడ గోవిందరావు, సక్కురు పవన్‌కుమార్, ఎన్‌యం ప్రసాద్‌లకు చిన్నచిన్న గాయాలు కావడంతో వారికి కూడా అసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం వార్త తెల్సిన వెంటనే స్థానిక సిఐ స్వామినాయుడు సిబ్బందితో చేరుకుని అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదంపై కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

రబీపై కమ్ముకున్న కరవు మేఘాలు

- ప్రత్యామ్నాయంలో వ్యవసాయ శాఖ దారుణ వైఫల్యం
- జిల్లాలో తీవ్ర వర్షాభావం



వర్షాభావంతో దెబ్బతిన్న పంటలు

సంగారెడ్డి,ప్రభాతవార్త ప్రతినిధి: రైతును కాలం కాటేసింది. తీవ్ర వర్షాబావ పరిస్థితులు వ్యవసాయాన్ని కుదేల్లు చేశాయి. ప్రస్తుతం రబీ కీలకమైన దశలో ఉండగా పంటల సాగు ఏ మాత్రం పెరగడం లేదు. చెరువులు, బావులు, బోర్లు జలాశయాల్లో నీరు అడగంటి పోవడం తో పరిస్థితి దయనీయంగా మారింది. సర్కార్ లెక్కల ప్రకారమే ఉమ్మడి జిల్లాల్లో వర్షాబావం నెలకొందని ప్రభుత్వమే వెల్లడించింది. దీంతో రబీ సాగు విస్తీర్ణం పడిపోయింది. రబీలో అన్ని పంటల సాదారణ విస్తీర్ణం వేల ఎకరాలు కాగా ఇప్పటి వరకు ప్రాథమిక దశలోనే ఉంది. జిల్లాలో పంటల సాగు విస్తీర్ణం 2 శాతం లోపు ఉండడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మరో వైపు ఉమ్మడి జిల్లాల్లో మొక్క జొన్న పంటకు కత్తెర పురుగు తీవ్ర నష్టం చేస్తుందని రైతలు వాపోతున్నారు.

రైతులపట్ల కనికరం చూపని బ్యాంకులు: రబీ పంటల పరిస్థితి ఈవిధంగా ఉంటే, మరో వైపు రైతులను ఆదుకోవాల్సిన బ్యాంకులు పట్టించుకోవడం లేదు. వ్యవసాయ ఋణాలు ఇవ్వకుండా నానా సాకులు చూపుతున్నారు. పైపెచ్చు ప్రభుత్వం ఋణమాఫీ ప్రకటించడంతో వీలున్నంత మేర, రైతులకు కొత్త ఋణాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రబీకి అవసరమైన ఎరువులు, విత్తనాలు, సాగు ఖర్చు కోసం ప్రైవేటుగా అప్పులు చేయాల్సి వస్తుంది. రైతు బంధు కింద ప్రభుత్వం సొమ్ము ఇస్తున్న, కౌలు రైతులు మాత్రం ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థులను ఆశ్రయించక తప్పడం లేదు. జిల్లాలో దాదాపు పది వేల మంది కౌలు రైతులు వడ్డీ వ్యాపారస్థుల వద్దే అప్పులు చేస్తున్నారు. కొన్ని చోట్ల ఖాతా నంబర్లలో సమస్యల కారణంగా దాదాపు వేలమంది రైతుల ఖాతాల్లోకి సొమ్ము చేరలేదు. అలాగే కొత్త రబీలో అర్హులైన వేల మంది ఇప్పటికి రైతు బంధు సొమ్ము చేరలేదు. చాలమంది రైతులు సాధా రణంగా పంట ఋణాలు రెన్యూవల్ చేసుకుంటారు. దీన్ని సాకుగా తీసుకుని పాత వాటికి వడ్డీలు కట్టాలని కొన్నిచోట్ల రేపుమాపు అంటూ, మరికొన్ని చోట్ల అన్నదాతలను బ్యాంకులు తిప్పుకుంటున్నాయి.

ప్రణాళిక పై నిర్లక్ష్యం: రబీ పరిస్థితి ఆశాజనకంగా లేదని వ్యావసాయశాఖ వర్గాలే చెప్పుతున్నాయి. బోర్లు, బావు లు, చెరువుల్లో నీళ్ల అడుగంటడంతో వరి అనుకున్నంత మేరకు సాగయ్యేపరిస్థితి లేదని చెప్పుతున్నారు. అయితే రబీలో వర్షాభావం నెలకొంటే వరిసాగయ్యే పరిస్థితి లేకుంటే అందుకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి. సాదారణంగా రబీలో వరి సాగు కానిచోట్ల ఆరుతడి పంటలే వేస్తారు. మినుములు, నువ్వులు, జొన్నలు సాగుచేస్తారు. కాని అదనపు విత్తనాల సరఫరాపై వ్యవసాయశాఖ దృష్టి సారించక పోవడంవల్లే ఈ సమస్యలు ఎదురయ్యాయి. కేవలం రబీలో అవసరమయ్యే విత్తనాలకే పరిమితమయ్యారు. కాని వర్షాబావంనెలకొంటే ఏమిచేయాలన్నదానిపై ఇప్పటి వరకు ఒక సమావేశం కూడా నిర్వహించక పోవడం రైతులపట్ల అధికారులకు ఉన్న నిర్లక్ష్యాన్ని తెలుపుతోంది.

పంట బీమాకు దూరమైన అన్నదాత: ప్రదాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద పంటల బీమా ప్రీమియం చెల్లించే గడువు డిసెంబర్ 31తో ముగిసింది. ఇందులో వరి ప్రధాన పంటగా ఉంది. అయితే బ్యాంకులు ఋణాలు సరిగా ఇవ్వక పోవడంతో చాలామంది రైతులు భీమా పరిధి లోకి రాలేదు. ఋణంఇచ్చే సమయంలోనే పంట నుబట్టి ప్రీమియాన్ని బ్యాంకులు మినహాయించు కుంటాయి. ఈసారి దీన్ని తప్పనిసరి చేశారు. మీ-సేవా కేంద్రాల ద్వారా చెల్లింపులపై చాలామంది అన్నదాతలకు అవగాహన లేదు. రైతుల్లో చైతన్యం తీసుకురావడంతో వ్యవసాయశాఖ అత్యంత దారుణంగా విఫలమైందనేది సుస్పష్టం. ఫలితంగా ప్రకృతి విపత్తుతో నష్టం వస్తే రైతు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఇన్‌పుట్ సబ్సిడీని అమలు చేయకపోవడంతో రైతులు అప్పుల పాలు కావాల్సివస్తుంది.

ఖరీప్ పంట నష్టాన్ని కేంద్రానికి పంపలేదని రైతు సంఘాల ఆవేదన: ఈ ఏడాది ఖరీప్‌లో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వేల ఎకరాల్లో వివిధ పంటకు సకాలంలో నీరందక ఎండి పోవడంతో నష్టం వాటిల్లినట్లు ఏకంగా వ్యవసాయ శాఖే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాయి. ఇందులో ప్రధాన పంటలైన కందులు, మొక్కజొన్న, వరి, పత్తి, పెసర, జొన్నలు, మినుములు, సోయాబీన్ వంటివి ఉన్నాయి. ఎండల తీవ్రత, వర్షాభావం, గులాబీ పురుగుకారణంగా పత్తి దిగుబడి పడిపోయినట్లు అదికార వర్గాలు పేర్కొన్నారు. ఇంత నష్టం జరిగినా, కేంద్రానికి నివేదిక ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దం కాక పోవడంపై రైతు సంఘాల నాయకులు విమర్శిస్తు న్నారు. నివేదిక ఇస్తే రాష్ట్రంలో వ్యవసాయ పరిస్థితి బాగో లేదన్న చర్చ జరుగుతుంది, దీనివల్ల ప్రతిపక్షాలు అనవసర రాద్దాంతం చేస్తాయని ప్రభుత్వం భావిస్తున్న ట్లు రైతు సంఘాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. కేంద్రానికి నివేదిక ఇచ్చుంటే కనీసం కొంత మేరకైన రైతు లకు పరిహారం అందేఅవకాశం ఉండేదని అధికారులు, రైతు సంఘాలు అంటున్నాయి.

మేనిఫెస్టో కమిటీకి చైర్మన్‌గా రాజ్‌నాథ్‌సింగ్

పబ్లిసిటీ కమిటీకి అరుణ్‌జైట్లీ

న్యూఢిల్లీ, జనవరి 6: కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వచ్చే సార్వత్రిక ఎన్నికలకోసం బిజెపి మేనిఫెస్టోకమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రచార ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలకు భారతీయ జనతాపార్టీ ఇప్పటినుంచే సర్వహంగులు సమకూర్చుకునేందుకు విస్తృత స్థాయిలో కసరత్తులుచేస్తోంది. ఇప్పటినుంచే వివిధ విభాగాలకు ఇన్‌ఛార్జిలను నియమిస్తోంది. బిజెపి అధ్యక్షుడు అమిత్‌షా సార్వత్రిక ఎన్నికలకోసం మొత్తం 17 గ్రూపులను ఏర్పాటుచేసారు. న్యాయశాఖ మంత్రి రవిశంకర్‌ప్రసాద్ మీడియా ప్యానెల్‌ను పర్యవేక్షిస్తారు. షానవాజ్ హుస్సేన్, మీనాక్షిలేఃః వంటి ఇతర పార్టీ నేతలు కూడా ఈ ప్యానెల్‌లో ఉంటారు. రవాణా మంత్రి నితిన్ గడ్కరీ సోషలమీడియా ప్యానెల్‌కు నాయకత్వం వహిస్తారు. అలాగే వలంటీర్ల సంఘాలను సైతం పర్యవేక్షిస్తారు. ఇక ఎన్నికల ప్రచారానికి సమాచారాన్ని సేకరించి ఎప్పటికప్పుడు ర్యాలీలు, ప్రముఖుల బహిరంగసభలకు తాజా సమాచారాన్ని సేకరించి అందించే విభాగానికి విదేశాంగ మంత్రి సుష్మస్వరాజ్ నాయకత్వం వహిస్తారు. లోక్‌సభ ఎన్నికల ఇన్‌ఛార్జిగా ఐదు రాష్ట్రాలకు ఉత్తరప్రదేశ్‌ను కూడా అప్పగిస్తూ కేంద్ర ఆరోగ్యమంత్రి జెపి నడ్డాకు అప్పగించిన అమిత్‌షా, ఢిల్లీని రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్‌కు అప్పగించారు. లోక్‌సభ ఎన్నికలు ఈ ఏడాది ఏప్రిల్ లేదా మేనెలల్లో జరుగుతాయి.

ఇకెబనా మొక్కల ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన బుర్రా వెంకటేశం

హైదరాబాద్, జనవరి6: ఒకేబాణ ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్‌ను బేగం పేటలోని ఐటిసి కాకతీయ హోటల్‌లో తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం ప్రారంభించారు. రూట్స్ అండ్ షూట్స్ పేరిట అరుదైన మొక్కల కళాకృతులను ఇకే బాణ ఇంటర్నేషనల్ సంస్థ సభ్యులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను తెలం గాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ జనరల్ శ్రీనివాస్‌రావుతో పాటు బుర్రా వెంకటేశం సందర్శిం చారు.

అసదుద్దీన్ ఓవైసితో మేకపాటి గౌతమ్‌రెడ్డి భేటీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: హైదరాబాద్, జనవరి6:నెల్లూరు జిల్లా ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి మజ్లీస్ అధినేత అసదుద్దీన్ ఓవైసిను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి మధ్య ఆంధ్రప్రదేశ్ తాజా రాజకీయ పరిణామాలపై ఆసక్తికరమైన చర్చజరిగినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో టిడిపికి వ్యతిరేకంగా వ్యవహరించే క్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్‌కు ఎంఐఎం మద్దతు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

మజ్లీస్ పార్టీ ప్రోటెం స్పీకర్ ముందు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయను : టి.రాజాసింగ్‌లోథా

◆ మజ్లిస్ స్పీకర్ ఉంటే అసెంబ్లీకి వెళ్లను

గోషామహల్, జనవరి6 ప్రభాతవార్త : చార్మినార్ మజ్లీస్‌పార్టీ శాసనసభ్యులు ముంతాజ్‌ఖాన్ ప్రొటెం స్పీకర్‌గా ఉంటే ఆయన ముందు తాను శాసన సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేయనని గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఎకైక శాసనసభ్యులు టి.రాజాసింగ్‌లోథా ప్రకటించారు. మజ్లీస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేనను ప్రొటెం స్పీకర్‌గా నియమించడం దారుణమన్నారు. నిజాం వారసులుగా ఉన్నమజ్లీస్ పార్టీ ఎమ్మెల్యేకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఎలా ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తారని రాజాసింగ్‌లోథా ఒక ప్రకటనలో ప్రశ్నించారు. సంక్రాంతి తర్వాత కొత్త అసెంబ్లీలో కొత్త ప్రభుత్వంతో ప్రొటెం స్పీకర్ ముంతాజ్‌ఖాన్ ముందు ప్రమాణ స్వీకరం చేయకపోవడంతోపాటు అసెంబ్లీకి కూడా వెళ్లనని ఆయన తెలిపారు. హిందువుల వ్యతిరేకపార్టీ అయిన మజ్లీస్ పార్టీకి ప్రొటెం స్పీకర్ ఇవ్వడం మజ్లీస్ పార్టీతో కెసిఆర్ దోస్తాన చేయడం ద్వారా తెలంగాణ అభివృద్ధికి ఏమాత్రం జరగదని ఆయన తెలిపారు.

ఐదు రాష్ట్రాల్లో బిజెపికే అనుకూలం

◆ అయితే సీట్లసంఖ్య తగ్గుతాయన్న సర్వే



న్యూఢిల్లీ, జనవరి 6: సార్వత్రిక ఎన్నికలకు మరెంతో కాలం లేదు. సమీపిస్తున్న తరుణం లో ఇప్పటికే అన్ని పార్టీలు ఎన్నికలకు తమతమ అజెండాలతో సిద్ధం అవుతు న్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికే తన ఎన్నికల ర్యాలీలను షురూ చేసారు. యుపిలో మాయావతి ఆధ్వర్యంలోని బిఎస్‌పి, అఃలేష్‌యాదవ్‌పార్టీ ఎస్‌పిలు ఎన్నికల టైప్‌కు వచ్చాయి. బీహార్‌లో బిజెపి, జెడియు పొత్తులు కుదిరాయి. ఇక్కడ 40 స్థానాలకుగాను రెండుపార్టీలు 17 చొప్పున పోటీచేస్తామని, మిగిలినవి ఇతర మిత్రపక్షాలకు ఇస్తామంటున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న దశలో బిజెపి మళ్లీ అధికారంలోనికివస్తుందా విపక్షాలన్నీ ఏకమైకాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారా అన్న పరిస్థితులపై మూడోకూటమి చక్రం తిప్పుతుందా అన్న చర్చ సాగుతున్నది ఈనేపథ్యంలో ఇండియా టివి సిఎన్ఎక్స్ అభిప్రాయసర్వేలో బిజెపికే మొగ్గు కనిపించింది. బీహార్, మహారాష్ట్ర, జార్ఖండ్, గోవా, ఉత్తరప్రదేశ్‌లలో ఇపుడు ఎన్నికలు జరిగితే పలితాలు కమలనాధులకు సానుకూలంగా ఉన్నాయి. యుపిలో 80 సీట్లకుగాను బిజెపికి 40 సీట్లు, బిఎస్‌పికి 15, ఎస్‌పికి 15 వస్తాయి. కాంగ్రెస్‌కు రెండుసీట్లే వస్తాయని అంచనావేసింది. ఓట్ల వాటా కూడా బిజెపికి 37శాతం, బిఎస్‌పికి పది, ఎస్‌పీకి 23శాతం, కాంగ్రెస్ పార్టీకి పదిశాతం, ఇతరులకు 11శాతం ఉంటాయని అంచనావేసింది. ఇక బీహార్‌లో మొత్తం 27 సీట్లు గెలుస్తుందని వెల్లడించింది. బిజెపి 13, జెడియు 11, కాంగ్రెస్‌రెండు, ఆర్‌జెడి పదిసీట్లు ఉంటాయనిఅంచనా. ఇతరులు నాలుగుసీట్లు గెలుచుకుంటారని తేల్చింది. ఎన్‌డిఎకు 27 సీట్లువస్తుంటేమహాకూటమికి 13సీట్లే వస్తాయి. బిజెపికి 22శాతం, కాంగ్రెస్‌కు 8శాతం, ఆర్‌జెడికి 25శాతం జెడియుకుఇ 20శాతం ఇతరులకు 25శాతం ఓట్లు లభిస్తాయని అంచనావేసింది. ఇక మహారాష్ట్రలోని 48స్థానాల్లో బిజెపికి 22, కాంగ్రెస్‌కు తొమ్మిది, శివసేన 8, ఎన్సీపి తొమ్మిదిస్థానాల్లో గెలుస్తుందని సర్వే వెల్లడించింది. ఓట్ల పరంగా బిజెపికి 28, కాంగ్రెస్‌కు 19, శివసేనకు 18శాతం, ఎన్‌సిపికి 18శాతం, ఇతరులతకు 17శాతం వాటా ఉంటుందని తేల్చింది. 2014లో బిజెపి 23సీట్లు గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇక జార్ఖండ్ గోవాల్లోకూడా బిజెపికే గాలివీస్తోంది. జార్ఖండ్‌లో 14సీట్లకుగాను బిజెపికి ఏడు, కాంగ్రెస్‌కు రెండు, జార్ఖండ్‌ముక్తిమోర్చాకు నాలుగు,జార్ఖండ్ వికాస్‌మోర్చాకు ఒకసీటు వస్తుందని ప్రీపోల్‌సర్వే తెలిపింది. 2014లో బిజెపి 12స్థానాలు గెలుచుకుంటే కాంగ్రెస్ ఒక్కసీటుకూడా గెలవేలుద. ఇక గోవాలో రెండుసీట్లు ఉంటే కాంగ్రెస్ బిజెపిలు చెరొకస్థానం గెలుస్తాయని ప్రకటించింది. ఓట్లశాతంపరంగా బిజెపి 49 శాతం, కాంగ్రెస్ పార్టీకి 43 శాతం, ఇతరులకు ఎనిమిదిశాతం ఓట్లు రానున్నాయి. మొత్తంగా ఈఐదు రాష్ట్రాల్లో కలిసి బిజెపికే ఎక్కువ సీట్లు వస్తాయని తేల్చింది. కానీ గతంలో కంటే సీట్లు తగ్గనున్నాయి. ఒక యుపిలోనే 71 సీట్లు గెలిస్తే ఇపుడు ఐదు రాష్ట్రాల్లో కలిపి 83కుపైగా మాత్రమే సీట్లు వస్తాయని సర్వేలో తేలింది.

ఆధార్‌తో డ్రైవింగ్‌లైసెన్స్ అనుసంధానం

◆ నకిలీలను కట్టడి చేయడమే ప్రధాన లక్ష్యం

న్యూఢిల్లీ, జనవరి 6: కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆధార్‌డ్రైవింగ్‌లైసెన్స్ లింకింగ్‌ను తప్పనిసరిచేస్తోందని కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకం ప్రసాద్ పేర్కొన్నారు. దీనివల్లప్రమాదాలు జరిగినప్పటికీ తప్పించుకోలేని పరిస్థితి ఉంటుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం ప్రమాదానికి కారకుడైన వ్యక్తి ఆస్థలంనుంచి పరారవుతున్నాడని, డూప్లికేట్ లైసెనుసను పొందుతూ యధేచ్ఛగా కొనసాగుతున్నాడని ఇకపై అలా జరగకుండా ఉండేందుకే తాము ఆధార్‌ను అనుసంధానంచేస్తున్నట్లు వెల్లడించారు. ఆధార్ లింకేజ్‌తో మీరు పేరు మార్చుకోవచ్చని, అయితే బయోమెట్రిక్స్‌నున మార్చుకోలేరని, ఐరిస్ లేదా చేతివేలిముద్రలు ఎవ్వరూ మార్చలేరని కేంద్ర మంత్రి వివరించారు. డూప్లికేట్‌లైసెన్సుకు వెళ్లేసమయంలో వ్యవస్థ మొత్తం అప్పటికే ఒక లైసెన్సు ఉందని స్పష్టంచేస్తుందని అన్నారు. ఆధార్ అనుసంధానం వల్ల ఎలాంటి నకిలీలకు తావుండదని కేంద్రమంత్రి పేర్కొన్నారు. భారత్ అమలుచేస్తున్న డిజిటల్ ఇండియా పథకంపై మంత్రి మాట్లాడుతూ గ్రామీణ,పట్టణ ప్రాంతాల వ్యత్యాసాన్ని భర్తీచేసిందని అన్నారు. డిజిటల్‌ప్రొఫైల్‌పరంగాచూస్తే దేశంలో 123 కోట్ల ఆధార్‌కార్డులున్నాయని, 121కోట్ల మొబైల్‌ఫోన్లు, 44.6 కోట్ల స్మార్ట్‌ఫోన్లు, 56 కోట్ల ఇంటర్నెట్ వినియోగదారులున్నారని, ఇకామర్స్ రంగంలో 51శాతం వృద్ధి ఉన్నదని అన్నారు. ఇక డిజిటల్ చెల్లింపుల లావాదేవీలు దేశంలో గత ఏడాది 2070 కోట్లమేర జరిగాయని అన్నారు. లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో 106వ సైన్స్‌కాంగ్రెస్ సదస్సులో కీలక ఉపన్యాసం చేసిన ప్రసాద్ డిజిటల్‌రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు తెస్తోందన్నారు. ఎల్పియు ఛాన్సలర్ అశోక్ మిట్టల్, పంజాబ్ బిజెపి అధ్యక్షుడు శ్వైత్ మాలిక్, ఫాగ్వారా ఎమ్మెల్యే సోంప్రకాష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వార్త

స్వార్థంతో కూడిన ప్రతి పని గమ్యాన్ని చేరడానికి అంతరాయం కలిగిస్తుంది.
- సెసిల్

-ఖలీల్ బిల్లింగ్

అమెరికా, చైనా మధ్య పెరుగుతున్న పోటీ!


ప్రపంచంలో రెండు అగ్రరాజ్యాల మధ్య ఇప్పుడు వాణిజ్యయుద్ధాల నుంచి అణురంగం వరకు అటునుంచి ఆయుధ సామగ్రి వరకూ పోటాపోటీ ఉత్పత్తులు వినియోగం జరుగుతున్నాయి. నిన్న మొన్నటి వరకు అణుబాంబు ఉందని సవాల్‌చేసిన ఉత్తరకొరియాను దారికితెచ్చుకుని ఉత్తర దక్షిణకొరియాలతో సావాసం పెంపొందించుకున్న అమెరికా ఇప్పుడు చైనాకు సవాల్ ఇవ్వాలని చూస్తున్నా డ్రాగన్ అధినేతలు అందుకు ధీటైన సవాళ్లే విసురుతున్నారు. తాజాగా ప్రయోగిస్తున్న ఆయుధ పాటవాలు ఇప్పుడు రెండుదేశాలకు సవాల్‌గా నిలిస్తే ప్రపంచ దేశాలను కలవరపరుస్తున్నాయి. ఈ పరిణామాలు ఎటుదారి తీస్తాయోనని నిత్యం ఉత్కంఠతో గమనిస్తున్నాయి. అమెరికా ప్రయోగించిన మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్ అనే బాంబుకు ధీటుగా చైనా కూడా అంతటి సామర్థ్యం కలిగిన బాంబును రూపొందించినట్లు తెలుస్తోంది. హెచ్-6కె అనే బాంబర్ సాయంతో ఈ శక్తివంతమైన బాంబును పరీక్షించినట్లు చైనా మీడియా గ్లోబల్‌టైమ్స్ వెల్లడించింది. చైనా అమ్ములపొదిలో అత్యంత శక్తివంతమైన బాంబుచేరిందని ఆదేశ అగ్రనేతలను ప్రశంసలతో ముంచెత్తింది. చైనా పాలకులు ఈ బాంబుకు కూడా 'మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్' అని పేరుపెట్టారు. చైనా రక్షణ సంస్థ ఎన్‌ఒఆర్‌ఎన్‌సిఒ ఈబాంబు అణుబాంబులకు ప్రత్యామ్నాయంగా పనిచేస్తుందని ధృవీకరించింది. ఈ బాంబును వినియోగించడం ద్వారా అత్యధిక విధ్వంసాన్ని సృష్టించవచ్చని సైతం చైనా స్పష్టంచేసింది. తన ట్విట్టర్ ఖాతాలో బాంబు శక్తిని సైతం చూచాయగా వివరించింది. అమెరికా చేస్తున్న హెచ్చరికలకు ధీటుగా తమ వద్ద కూడా అంతకుమించిన శక్తివంతమైన బాంబులున్నాయని సంకేతాలు ప్రపంచదేశాలకు పంపించింది. హెచ్-6కె అనే ఈ బాంబర్‌ద్వారా ప్రయోగించిన ఈ బాంబు అమెరికా రూపొందించిన బాంబుకంటే పరిమాణంలో అత్యంత చిన్నదైనదని, తేలికైనదని, మోసుకెళ్లేందుకు పెద్ద పెద్ద ఎయిర్‌క్రాఫ్ట్‌లు అవసరం లేదని కితాబునిచ్చింది. ఇక ఆఫ్ఘనిస్తాన్‌లో అల్లకల్లోలం సృష్టిస్తున్న ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు అమెరికా సైన్యం గత ఏడాది జిబియు-43/బి అనే బాంబును ప్రయోగించింది. ఈ బాంబుకే మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్ అని పేరుపెట్టుకుంది. ఈ క్రమంలో చైనాకూడా కొత్తగా కనిపెట్టి ఉత్పత్తిచేసిన కొత్త బాంబుకు అదేపేరుపెట్టి అగ్రరాజ్యానికి సవాళ్లు విసిరింది. ఇక అమెరికాకు ఉప్పునిప్పుగా ఉన్న శత్రుదేశం రష్యాకూడా ఫాదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్ పేరిట మరో కొత్తబాంబును తయారుచేసి త్వరలోనే వినియోగిస్తామని ప్రకటించి ప్రకంపనలు సృష్టించింది. ఈ బాంబు పరిమాణంలో పెద్దసైజులో ఉందని, థర్మోబరిక్ అయినీ బాంబు గ్యాస్‌ను వినియోగించుకుంటూ పెద్దపెద్ద ఫైర్‌బాల్స్ విసరడం ద్వారా గురిపెట్టిన లక్ష్యాలను ధ్వంసం చేస్తుందని రష్యా ప్రకటించి ప్రపంచదేశాలను మరోసారి విస్మయపరిచింది. అమెరికా,రష్యాలు తయారుచేసిన బాంబులతరహాలో తమ బాంబు థర్మోబరిక్ బాంబు కాదని చైనాకు చెందిన గ్లోబల్‌టైమ్స్ విశ్లేషించింది. ప్రస్తుతం ఈ మూడుదేశాలు అటు అణుపరంగాను, ఇటు ఇతర రసాయన బాంబుల తయారీలోను ఒకరికొకరు పోటీపడుతున్నాయి. ప్రపంచ దేశాలను శాసించాలన్న లక్ష్యంతో ముందు అమెరికా, చైనాలు పోటీపడుతున్నట్లు ఈ వాతావరణం స్పష్టం అవుతున్నది. ఇప్పటికే సరిహద్దుల్లో చొరబాట్లు, ఆయా చిన్న దేశాలను తమ దారికి తెచ్చుకునే ఆధిపత్య ధోరణులతో చైనా మరింత దూకుడుగా వెళుతున్న సంగతి తెలిసిందే. దారికి రాని రాజ్యాలను పొరుగున ఉన్న దేశాలతో మైత్రీబంధం పటిష్టం చేసుకుని ఆదేశంపై ప్రయోగాలు ప్రారంభించే కుట్రలకుసైతం ఒడిగడుతున్నది. ఈ నేపథ్యంలో ఇప్పుడు తాజాగా రూపొందించిన శక్తివంతమైన బాంబులు ఎందుకోసమని ప్రపంచ విధ్వంసానికా అని పౌరసమాజం ప్రశ్నిస్తోంది. ఇప్పటికే భూటాన్ సరిహద్దుల్లోని డోక్లాం వద్ద ఏర్పడిన ప్రతిష్టంభనను భారత్ భూటాన్‌లు ఇప్పటికీ మరిచిపోలేదు. ఇక అరుణాచల్‌ప్రదేశ్‌లో తరచూ సైనిక చొరబాట్లు జరుగుతూనే ఉన్నాయి. అలాగే పాకిస్తాన్‌తో దోస్తీద్వారా ఉపగ్రహాలను సైతం ప్రయోగించడం, ఆర్థిక కారిడార్ పేరిట పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రాజెక్టులు చేపట్టడం, రవాణా కారిడార్‌ను పాకిస్తాన్‌లోని బెలూచిస్తాన్‌లో ఉన్న గ్వదర్ ఓడరేవును తమ దేశంలో ఉన్న ప్రధాన ఓడరేవుకు అనుసంధానం చేసుకోవడం, దక్షిణచైనా సముద్రజలాలు మావేనంటూ తీరప్రాంత దేశాలపై పెత్తనం చేసేందుకు అక్కడ యుద్ధనౌకలను స్థావరంగా నిలపడం వంటి చర్యలతో తరచూ చిన్న దేశాలకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇపుడు తాజాగా అమెరికాతో జరుగుతున్న ట్రేడ్‌వార్ కేవలం రెండు అగ్రదేశాల మీదనే ప్రభావం పడుతుందని చెప్పలేం. ప్రపంచ దేశాల వాణిజ్యంపై ప్రభావం చూపిస్తుందని ఖచ్చితంగా చెప్పగలం. రెండుదేశాలు ఒకరికొకరు పోటీపడి వివిధ విభాగాల ఉత్పత్తులపై సుమారు వెయ్యికోట్ల డాలర్ల వరకు సుంకాలు వసూలు చేయడాన్ని చూస్తే ఉత్పత్తులపై పెరిగే సుంకాల ప్రభావం చివరకు వినియోగదారునిపైనే పడుతుందని ఈ రెండు దేశాలు గుర్తించడంలేదు. ఆదిశగా ఆలోచించడం మానేసి ఇప్పుడు ఒకరికొకరు పోటీపడి శక్తివంతమైన బాంబులు తయారీకి ఉపక్రమించడం వల్ల భవిష్యత్తులో విధ్వంసకర యుద్ధపరిస్థితులు నెలకొంటాయన్న అనుమానాలు ఈ రెండు దేశాల వైఖరివల్ల మరింత బలపడుతున్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

మామూళ్లు దక్కనందునే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలుపై ఒప్పందాన్ని ఖరారు చేయలేదు.



నిర్మలా సీతారామన్
రక్షణశాఖ మంత్రి

దేశంలో పెట్టుబడులు తగ్గాయి. దీనిపై ప్రధానితోపాటు ఆర్థిక మంత్రి సమాధానం ఇవ్వాలి. ఒకరికి పరిపాలన చేతకాదు. మరొకరికి ఆర్థిక వ్యవస్థ అర్థం కాదు.



రాహుల్ గాంధీ
కాంగ్రెస్ అధ్యక్షుడు

ప్రజావాక్కు



అవినీతిరహిత పాలన

తెలంగాణాలో విపక్షం బలహీనంగా ఉండటంవలనే టిఆర్‌ఎస్ ఎన్నికలలో ఘన విజయం సాధించిందనుకోవడం పొరపాటు. కొత్త రాష్ట్రమైన గత నాలుగేళ్లలో మొత్తం దేశం ప్రశంసించేలా తెలంగాణ నిలదొక్కుకుందనడంలో ఎలాంటి సందేహం లేదు. కొత్త ప్రజాసంక్షేమ పథకాలు, అవినీతిరహిత పాలన, రాజకీయంగా రాష్ట్రాన్ని సుస్థిరపరచడం, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సాగుతున్నాయనే భావన ప్రజలలో కలిగించడం, రెండు బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం వంటి అంశాలు ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పెంచాయి. విపక్షాలు సతం అవకాశవాద కూటమితో కలవడం, సీట్ల సర్దుబాటులో అలసత్వం, కూటమికి బలమైన నాయకుడు లేకపోవడం వంటివి కూడా టిఆర్‌ఎస్‌కు కలిసొచ్చాయి.

- సి.ప్రతాప్, శ్రీకాకుళం

మధ్యాహ్నభోజన పథకంలో లోపాలు

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రచార్భాటంతో మధ్యాహ్నభోజన పథకం అద్భుతంగా సాగుతోందని ప్రకటిస్తుండగా, క్షేత్రస్థాయిలో పరిస్థితులుమాత్రం భిన్నంగాఉన్నాయి. మధ్యాహ్న భోజన పథకం కేవలం మొక్కుబడిగా సాగుతోంది. ఈ పథకం అమలులో అధికారుల నిర్లిప్త, నిర్లక్ష్య వైఖరి, భారీగా అవినీతి,పర్యవేక్షణాలోపాలు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తున్నాయి. సింహభాగం పాఠశాలలో అవసరమైన సిబ్బంది, వంటశాలలు కొరవడుతుండగా సకాలంలో నిధులు విడుదల కావడం లేదని గుత్తదారులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు సకాలంలో నాణ్యతాపరంగా మంచి భోజనం లభించడం లేదు. పోషకాలు ఉండటం లేదు. చాలా సందర్భాల్లో బియ్యంలో రాళ్లు, పురుగులు వస్తున్నాయి. మీడియాలో వార్తలు వస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

నిజాయితీ గెలిపించలేదు

మాటల మాంత్రికులు, జనాకర్షణగలవారు, ఆర్థిక పరిపుష్టిగలవారే రాజకీయాలలో రాణిస్తున్నారు. అధికారంలోకి వస్తున్నారు. ఇవేవీ లేని నిజాయితీపరులకి మాత్రం అధికార పదవులు ఎండమావిగానే మిగిలిపోతున్నాయి. వారి నిజాయితీ వారినెప్పటికీ అధికారంలోకి తీసుకురాలేకపోతోంది. తరతరాలుగా అర్థబలం, అంగబలం ఉన్న వారికి రాజ్యాధికారం దక్కుతోంది.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎన్నికల ఫలితాలు ఓ కనువిప్పు

ప్రజాస్వామ్య వ్యవస్థలో విలువలు, నిబద్ధత, ప్రజాసంక్షేమానికి కట్టుబడిన రాజకీయ పార్టీలు మనగలుగుతాయి. ఇందుకు తెలంగాణాలో ఇటీవల జరిగిన ఎన్నికలే రుజువు. ఆనాడు తెలంగాణ ఉద్యమానికి తిలోదకాలిచ్చిన తెలుగుదేశం, కాంగ్రెస్, సిపిఐల కూటమి మట్టి కరిచింది. మహాకూటమికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీ చేతులు కాల్చుకుంది. దీనివల్ల అవకాశ వాద, అవినీతికర ఎన్నికల పొత్తులు ఫలించవనే సంగతి ఈ ఎన్నికల్లో తేటతెల్లమయింది. రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రసమితి ఒంటరిగా పోటీ చేసి అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించింది. గత ఎన్నికల్లో సాధించిన స్థానాల కంటే ఎక్కువ స్థానాలు గెలుచుకుని టిఆర్‌ఎస్ బలీయమైన రాజకీయ పార్టీగా ఎదిగిన నేపథ్యంలో తెలుగుదేశం, కాంగ్రెస్ తదితర రాజకీయ పార్టీలు తమ లోపాలపై దృష్టి సారించాలి.

-పసునూరి శ్రీనివాస్, జగిత్యాలజిల్లా

నిరుద్యోగులను ఆదుకోండి

నిరుద్యోగ సమస్య నానాటికీ పెరుగుతోంది. కేవలం కాలేజీలు పాఠశాలల వల్ల డిగ్రీలు, పిజిలు వస్తాయి తప్ప ఉద్యోగాలు రావు. ఉద్యోగార్థులు లక్షల్లో ఉన్నారు. కానీ ఉద్యోగాలు వందల్లో ఉన్నాయి. వాటికి పోటీపడేవాళ్లూ ఎక్కువే. అవి కూడా ఎలక్షన్‌ల ముందు నోటిఫికేషన్‌లు వస్తాయి. ప్రజల కష్టాలు రాజకీయ పాలకులకు గుర్తుకువచ్చేది ఎన్నికల ముందే. ఉద్యోగాలు లేని యువతకు స్వయం ఉపాధి మార్గాలు ప్రభుత్వం కలుగచేయాలి. యువతకు నిరుద్యోగభృతి చెల్లిస్తున్నామని ప్రభుత్వం అంటుంది. కానీ ఆ భృతి వల్ల యువత బతకలేరు. వారికంటూ ఒక ఉపాధి ఉంటేనే వారు భవిష్యత్తులో మనగలుగుతారు.కావున ప్రభుత్వం నిరుద్యోగభృతిని తొలగించి యువత వారి సామర్థ్యాన్ని బట్టి ఉద్యోగాలు కల్పించాలి.

-కె.శశిధర్, విశాఖపట్నం

ప్లాస్టిక్ ప్రమాదకరం

వాతావరణ కాలుష్యానికి ప్రథమకారణంగా జటిల సమస్య ముఖ్యంగా ప్లాస్టిక్, పాలిథిన్ కవర్సు వాడకం అని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే తేల్చిచెప్పింది. మరి ఉత్పత్తి సంస్థలకు అడ్డుకట్ట ఎందుకు వేయకూడదు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి జనపనార సంచులను వాడటం మొదలుపెట్టాలి. ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా జనపనారసంచుల తయారీనిపెంచి, మార్కెట్లోకి తీసుకురావాలి.

-కొవ్వూరు వెంకటేశ్వర ప్రసాదరావు, ప్రకాశంజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

సంక్షేమమే కాంగ్రెస్ పార్టీకి 'ఊతం'!

కాంగ్రెస్ పార్టీ ఇండియాలో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి దాదాపు 48 సంవత్సరాలు పాలనను సాగించింది. ఆనాటి స్వాతంత్ర్యోద్యమం నుంచి నేర్చుకొన్న ప్రజాసంక్షేమ పాలనను సాగించి దేశాన్ని అన్ని విధాలుగా ముందుకు నడిపించిందంటే అతిశయోక్తి కాదేమో! ఎందుకంటే స్వాతంత్ర్యం వచ్చేనాటికి బ్రిటిష్ ప్రభుత్వ విధానాలు అన్ని కూడా ఆదాయం, రెవెన్యూ పెంచుకొని దేశంలో శాంతిభద్రతలు నెలకొల్పి వనరులను దోచు కొని అభివృద్ధి చెందింది. అందుకు కారణం దేశంలో ప్రజల మధ్య సామరస్యం, సహజీవనం, సెక్యులర్ భావాలు కలిగిన కాంగ్రెస్ పార్టీ పాలన వలననే సాధ్యమైంది. అందుకు గాంధీజీ దూరదృష్టి వలన భారత్‌కు జవహర్‌లాల్ నెహ్రూ మొదటి ప్రధాని అయ్యారు. అదే పటేల్‌ను ప్రధానిని చేసుంటే భారత్ ఐక్యంగా నిలిచేది కాదు. అంతేగాక సెక్యులర్ వాదాన్ని, సోషలిస్టు భావాలను అలవర్చుకొనేది కాదు.

డాక్టర్ ఆసయ్య,ఐఐఎస్

ఏ దేశంలోనైన ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల జీవన స్థాయిని పెంచడానికి కృషి చేస్తాయి. లేనియెడల ఆ ప్రభుత్వాన్ని గద్దెదించడం సహజంగా జరుగుతుంది. ఈ నేపథ్యాన్ని ప్రొఫెసర్ గార్నర్ సంక్షేమ రాజ్య సిద్ధాంతాన్ని ప్రతిపాదించగా లండన్‌లో లేబర్ పార్టీ వాటిని అమలు చేసి చాలా కాలం పరిపాలన సాగించింది. అదే రీతిలో కాంగ్రెస్ పార్టీ ఇండియాలో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి దాదాపు 48 సంవత్సరాలు పాలనను సాగించింది. ఆనాటి స్వాతంత్ర్యోద్యమం నుంచి నేర్చుకొన్న ప్రజాసంక్షేమ పాలనను సాగించి దేశాన్ని అన్ని విధాలుగా ముందుకు నడిపించిందంటే అతిశయోక్తి కాదేమో! ఎందుకంటే స్వాతంత్ర్యం వచ్చేనాటికి బ్రిటిష్ ప్రభుత్వ విధానాలు అన్ని కూడా ఆదాయం, రెవెన్యూ పెంచుకొని దేశంలో శాంతిభద్రతలు నెలకొల్పి వనరులను దోచుకొని అభివృద్ధి చెందింది. అందుకు కారణం దేశంలో ప్రజల మధ్య సామరస్యం, సహజీవనం, సెక్యులర్ భావాలు కలిగిన కాంగ్రెస్ పార్టీ పాలన వలననే సాధ్యమైంది. అందుకు గాంధీజీ దూరదృష్టి వలన భారత్‌కు జవహర్‌లాల్ నెహ్రూ మొదటి ప్రధాని అయ్యారు. అదే పటేల్‌ను ప్రధానిని చేసుంటే భారత్ ఐక్యంగా నిలిచేది కాదు. అంతేగాక సెక్యులర్ వాదాన్ని, సోషలిస్టు భావాలను అలవర్చుకొనేది కాదు. సర్దార్ పటేల్ భూస్వామ్య వ్యవస్థ నుండి వచ్చినవారు, సంకుచిత భావాలు కలిగి మత మౌఢ్యానికి చెందిన హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయంసేవక్‌కు చెందినవారు. అది గ్రహించిన గాంధీజీయే విశ్వవ్యాప్త భావాలు కలిగిన, పశ్చిమ దేశాల విద్యావంతుడు, సెక్యులర్ భావాలు కలిగి మత మౌఢ్యం లేని రెండోతరం ధనవంతుడైన, కాశ్మీరు చిత్‌పవన్ పండితులకు చెందిన వంశం నుండి వచ్చిన జవహర్‌లాల్ నెహ్రూను ప్రధానిగా చేసారు.ఏకత్వం కావాలంటే మంచి ఐడియాలజీ సంక్షేమం వైపు నడిపించగల వ్యక్తిగా నెహ్రూను ప్రధానికి ఎంపిక చేశారు గాంధీజీ. గాంధీజీ ఆశించిన భారతదేశాన్ని నిర్మించుటకు ప్రయత్నించి నెహ్రూ సఫలీకృతుడైనాడని చెప్పవచ్చు. నెహ్రూ ఆక్స్‌ఫర్డ్ స్కూలు విద్యార్థి. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటిక్స్‌లో చదువుకొని విశాల భావాలు కలిగి ప్రజాస్వామ్య ప్రభుత్వం, లిబరల్ దృక్పథాలకు ఆద్యుడైన హెరాల్డ్ లాస్కీ వద్ద నేర్చుకొన్న ఆదర్శ విధానాలను ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 1950-1964 వరకు ఈ దేశాన్ని సరైన మార్గంలో పెట్టాడు. అంతేగాక మన దేశం అప్పుడే స్వాతంత్ర్యం పొంది నడక ప్రారంభించిన సమయంలో ఇండియాలోనున్న కులం, మతం, ప్రాంతీయత అంటకుండా నూతన అవుట్ లుక్‌తో దేశానికి కావాలసిన పాలన వ్యవస్థలను సక్రమంగా నడిపించి రాజ్యాంగ బద్ధమైన పాలనకు పునాదులు వేశాడు. ఆనాడే ఇండియాకు కావలసిన అవసరాలను తీర్చేందుకు మన దేశ జనాభా అధికంగా పెరగకుండా మొట్టమొదటిసారిగా 'కుటుంబ నియంత్రణ విధానాన్ని ప్రారంభించారు. అందరికి 'ఆహారం' దొరకాలంటే ముందు 'నీటి వినియోగం'లోకి తెచ్చే బాక్రానంగల్ ప్రాజెక్టు, నాగార్జున సాగర్ ప్రాజెక్టులను నిర్మించడానికి పూనుకున్నాడు. నిర్మాణ రంగం పరిశ్రమలకు కావలసిన ఇనుము-ఉక్కు కర్మాగారాలను రష్యా, జర్మనీల సహాయంతో నిర్మించాడు. విద్యుత్ అవసరాల కోసం అణువిద్యుత్ కమిషన్ ఏర్పాటు చేశారు. ఇండస్ట్రియల్ కౌన్సిల్ పరిశోధన సంస్థలను స్థాపించి పరిశ్రమలు, పరిశోధన శాస్త్రీయతకు అధిక ప్రాధాన్యతనిచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. మతం, విద్యా, వ్యవసాయం తదితర విషయాలకు ప్రత్యేక వ్యవస్థలను నెలకొల్పింది కాంగ్రెస్ ప్రభుత్వం. 1956లో ఇండియన్ వ్యవసాయ పరిశోధన సంస్థలను ఐసిఎఆర్ నెలకొల్పారు. 'గ్రోమోర్', 'గరీబీ హటావో' నినాదాలను, 'జై కిసాన్.. జై జవాన్' నినాదాలతో కాంగ్రెస్ ప్రభుత్వాలు దేశానికి కావలసిన అవసరాలను తీర్చేందుకు వివిధ పథకాలను ప్రారంభించి విదేశాలతో పొత్తు పెట్టుకొన్న ప్రచ్ఛన్న యుద్ధం(కోల్డ్ వార్) కు దూరంగా ఉండి దేశాన్ని ప్రగతిపథంలో పెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం తనను తాను తటస్థ దేశంగా అలీనోద్యమాన్ని పాటిస్తూ సమతౌల్యాన్ని పాటించి రష్యాకు, అమెరికా సమదూరం పాటించి దేశ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వాలు నడిచాయి. 1977 వరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలకు ప్రత్యామ్నాయం ఏర్పడకపోవడంతోకాంగ్రెస్ పార్టీయే అటు కేంద్రంలోను ఇటు రాష్ట్రాలలోను కాంగ్రెస్ ప్రభుత్వాలు నడిచాయి. మరో విషయం ఏమంటే విద్యా విధానంలో ఇంగ్లీషును మీడియంగాను, లింక్ భాషగా చేసి మెకాలే విద్యా విధానం అనుసరించి కొనసాగించడం వలన నేడు ప్రపంచంలో 'అతిపెద్ద మానవ వనరులు'న్న దేశంగా పరిణమిల్లుతుంది. మన దేశపు నిపుణులు, విద్యావేత్తలు నేడు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడానికి కారణం మనం "ఇంగ్లీషు" భాషను మీడియంగా పెట్టుకొనడం వలననేది వాస్తవం. ఆనాడు ప్రధాని నెహ్రూ విద్యావేత్తయైన మౌలానా ఆజాద్‌ను విద్యా శాఖా మంత్రిగా ఎంచుకోవడం వలన మన విద్యా విధానంలో మత సాహిత్యం చొప్పించబడలేదు. సెక్యులర్ భావాలు ప్రచారం అయ్యాయి. స్కూలు స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు ఇంగ్లీషు భాష, ప్రాంతీయ భాషలు, హిందీ భాషలుగా పెట్టి దేశాన్ని ముందుకు నడిపించారు. విద్యావంతులైనవారు ఏ దేశంలోనైన తమ జ్ఞానాన్ని అందించే స్థాయిలో ఉండడానికి కారణం ఆనాటి విద్యా విధానం ప్రధాన కారణం అని చెప్పక తప్పదు. ఇందుకు కృషి చేసింది కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలే. అదే విధంగా దేశంలో ఆకలిచావులను నిరోధించేందుకు కొలొంబో ప్రణాళికలో చేరి అమెరికా తదితర దేశాల నుండి ఎఫ్ఎఓ ఆహారవ్యవసాయ పరిశోధన సంస్థ సభ్యత్వంతో దేశాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దారు. దేశ ప్రజలు కూడా ఆ లౌకిక భావాలను అలవర్చుకొని అదే భావాలతో సామరస్యం, ఐక్యత, ఏకీకరణతో ముందుకు నడిచి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మద్దతునిచ్చారు. ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా 'భిన్నత్వంలో ఏకత్వం'గా కలిసి మెలిసి నడిచారు. కాంగ్రెస్ పార్టీయే అందుకు పునాదులు వేసింది. గాంధీని చిరస్మరణీయుడ్ని చేయడం ఆయన 'గ్రామ స్వరాజ్యం' నినాదాన్ని ముందుకు నడిపించింది. నెహ్రూ ప్రధాని కాకుండే మహాత్మా గాంధీని కూడా ఎవరు గుర్తుంచుకొనేవారు కారు. గాంధీజీకి అంత ప్రాముఖ్యత రావడానికి కారణం ప్రధాని నెహ్రూ. నెహ్రూ ప్రధాన పాత్రనిచ్చింది ఇందిరాగాంధీ. నెహ్రూ, గాంధీ కుటుంబ వారసత్వం పేరుతో కాంగ్రెస్ పార్టీకి దేశం ప్రజలు మద్దతునిచ్చారు. దాదాపు 40 సంవత్సరాలుస్వతంత్ర్య భారతంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయ పార్టీలు ఎదగలేదు. కమ్యూనిస్టు పార్టీలు ఎదిగినా అవి కేవలం పేదలు, కార్మికుల పార్టీగా ఉన్నాయే తప్ప ప్రభుత్వాన్ని దేశ స్థాయిలో ఏర్పాటు చేసే స్థాయికి ఎదగలేదు. ఎందుకంటే కమ్యనిస్టు పార్టీ అధికారంలో ఉన్న రష్యా, చైనాలను కాంగ్రెస్ పార్టీ అనుసరించడమే. కాంగ్రెస్‌కు ప్రతిపక్షంగా ఏ పార్టీ ఎదగలేదు. అయినా కాంగ్రెస్ పాలన ప్రజల బతుకులను మెరుగుపరచటానికిప్రయత్నించింది. కానీ నియంతృత్వ ధోరణులకు పోలేదు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ అంటే ఒక పార్టీ కాదు అన్ని పార్టీలకు, గ్రూపులకు వర్గాలకు నిలయం.కాంగ్రెస్‌లోనే రైటిస్టు, లెఫ్టిస్టులు, సెంటరిస్టులు, పిడివాదులు ఉండి మతవాదాన్ని రేకెత్తకుండా చూసారని చెప్పవచ్చు. 1975లో సంజయ్‌గాంధీ నుండి కాంగ్రెస్‌ను విడిపించేందుకే అత్యవసర పరిస్థితి విధించింది. అదే కాంగ్రెస్ పార్టీ ప్రజల మద్దతు కోల్పోయేందుకు దోహదపడింది. అదే జనతా పార్టీ ప్రయోగం ప్రతిపక్ష పార్టీలను ఏకం చేసి ప్రత్యామ్నాయ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరచుటకు శక్తి పుంజుకొంది. ఆ ప్రయోగంలో జనతా పాలన దేశ ఐక్యత, లౌకికత్వానికి భంగం వాటిల్లకుండా పాలన సాగింది. కాంగ్రెస్ తిరిగి అధికారం చేజిక్కించుకొని 1980 నుండి 1989 వరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే సాగింది. అభివృద్ధితో దేశం ముందుకు నడిచింది. అత్యయిక పరిస్థితిలోనే ప్రాంతీయ పార్టీలు పురుడు పోసుకొన్నాయి. ఎన్.సి.పి, బిజెపి, లోక్‌దళ్, జనతా పార్టీ ఏర్పడి 1998లో ఏకమై కాంగ్రెస్ పార్టీ మద్దతుతోనే 1989-90 మధ్య కాలంలో సంకీర్ణ ప్రభుత్వాలు 1998, 1999 ఎన్నికలలో భార తీయ జనతా పార్టీ ప్రభుత్వాలు ఇతరుల మద్దతుతోనే నడిచా యి. ఈ కాలంలో అణిగిమణి వున్న మతవాద పార్టీలు శివసేన పార్టీ, ప్రాంతీయ పార్టీ బిజెడి, కమ్యూనిస్టులు కాంగ్రెస్‌కు వ్యతి రేకంగా బిజెపికి మద్దతునిచ్చాయి. అందులో సి.పి.ఐ. పార్టీ అధికారాన్ని పంచుకొన్నాయి. కానీ బేసిక్ పాలసీ విధానాలలో పెద్దగా మార్పులు లేవు. లౌకిక వాదంతో దేశ ప్రయోజనాలను దృష్టిలోఉంచుకొని పాలన సాగించాయి. కానీ 1991లో కాంగ్రెస్ మైనారిటీ ప్రభుత్వం పివి నరసింహారావు నాయకత్వం ప్రధాన మార్పులు 1) సంస్కరణలు 2) సమాచార విప్లవం దేశాన్ని నడిపించాయి. అదే సమయంలో బాబ్రీ మసీదు కూల్చివేతతో హిందూమతం ఆధిక్యత పొందగా బిజెపి దాన్ని పేటర్‌నైజ్ చేసుకుంది. ఆ దశలోని బిజెపి పార్టీ గుజరాత్‌లో నిలదొక్కు కుంది. చివరకు 2014 ఎన్నికలలో బిజెపి అధికారానికి మూడోసారి వచ్చి తమ ఎజెండాను హిందుత్వ రాష్ట్రీయ స్వయంసేవక్ మద్దతుతో అధికారం చేపట్టి 45 సంవత్సరాలు నిలిచిన రాజ్యాంగ వ్యవస్థలను బలహీనపరచి కాంగ్రెస్ పార్టీని అధికారంకు దూరం చేయాలనే ముక్త్ కాంగ్రెస్ నినాదం ఇచ్చి దేశ స్థితిని అమెరికాకు, చైనాకు తాకట్టు పెట్టడానికి తయారయింది. కానీ మొన్న మూడు రాష్ట్రాల ఓటమితో తమ స్థితి అర్థమయింది. ●

సామాన్యుడికి సామాజిక న్యాయం అందేనా?

జలీల్‌ఖాన్

భారత రాజ్యాంగం ఉదాత్త లక్ష్యాలతో సామాజిక న్యాయం అంతిమ లక్ష్యంగా రూపొందింది. సమాజం ఆనాటికి ఎంతో వెనుకబడి ఉన్నప్పటికీ మేధావులు, రాజకీయవేత్తలు, జాతీయోద్యమనాయకులు, మానవతావాదులు, సామాజిక శాస్త్రవేత్తలు ఎంతో ఉన్నతంగా, ఉదాత్తంగా మానవ సమాజ పరిణామం గురించి, సమస్త ప్రజల అభివృద్ధి గురించి జీవన ప్రమాణాల గురించి ఆలోచించి రాజ్యాంగంలో పొందుపరిచారు. 1935 భారత ప్రభుత్వం చట్టం ద్వారా భారత రాజ్యాంగానికి ప్రాతిపదిక ఏర్పాటు చేశారు. భారత రాజ్యాంగ సభను ఎన్నుకున్నారు. రాజ్యాంగ సభ అధ్యక్షుడిగా బాబా రాజేంద్రప్రసాద్ ఉన్నారు.రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా డా॥.బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన చేశారు. రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26న ఆమోదించింది. రాజ్యాంగం ప్రజల ఆశలను, అభిరుచులను ప్రతిబింబిస్తూ వారి అభివృద్ధిని కాంక్షిస్తూ పరిరక్షిస్తుంది. భిన్నమతాల వారు ఒకే జాతీయ భావాన్ని కలిగి ఉండే భిన్నత్వంలో ఏకత్వాన్ని రాజ్యాంగం సాధించింది. భారత రాజ్యాంగం భారత్‌ను సామ్యవాద లౌకికరాజ్యంగా నిర్వచించింది. లౌకికరాజ్యం అంటే ప్రభుత్వం అధికారికంగా ఏ మతాన్ని తన మతంగా గుర్తించకపోవడం. రాజ్యాంగంలో ఆరు ప్రాథమిక హక్కులున్నాయి. సమానత్వపు హక్కు, స్వేచ్ఛస్వాతంత్ర్యపు హక్కు- ఆర్టికల్ 19 నుంచి 22 వరకు, అణచివేతను, దోపిడీని నిరోధించే హక్కు- ఆర్టికల్ 23 నుండి 24 వరకు, ఇష్టమైన మతాన్ని కలిగి ఉండే హక్కు ఆర్టికల్ 25 నుంచి 28 వరకు, విద్య, సాంస్కృతిక హక్కు - ఆర్టికల్ 29 నుండి 30వరకు, అత్యవసర స్థితిలో పొందే హక్కులు - ఆర్టికల్ 32,33,34లున్నాయి. రాజ్యాంగ ప్రవేశిక జాతీయ సూత్రాలను, ఆశయాలను, లక్ష్యాలను వివరిస్తుంది. తొలుత ఆస్తి హక్కు రాజ్యాంగ హక్కుగా ఉండేది. ఆర్టికల్ 19-31 వరకు ఉన్నవాటి నుంచి ఆస్తి హక్కును 44వ సవరణ ద్వారా 1978లో ప్రాథమిక హక్కుల నుండి తొలగించారు. సామాజిక అసమానతలను తగ్గించడానికి తీవ్రంగా కృషి చేయడం భారత రాజ్యాంగ ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. మౌలిక వసతుల కల్పన పేరిట చేసిన పనంతా సామాజిక సమానతలను మరింత పెంచింది. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలకు, లక్ష్యాలకు, వాటి అమలుకు కోర్టులకు వెళ్లి కోరే అవకాశం లేదు. కోర్టులకు వెళ్లి కోరే అవకాశాలను కొన్ని విషయాలోన్నైనా కల్పించడం నేటి అవసరం. అప్పుడే సామాజిక అసమానతలను తగ్గించే కృషి వేగవంతమవుతుంది. మానవ వనరులు అభివృద్ధిపరచడం, షరతులుగా సామాజిక, టెక్నాలజీ, సైన్స్‌ల అభివృద్ధి సాగుతుంది. సామాజిక న్యాయం లేకుండా ప్రాథమిక హక్కులు అర్థం లేనివని సుప్రీంకోర్టు ఒక సందర్భంలో స్పష్టం చేసింది. ఆర్టికల్ 15 ద్వారా మత, జాతి, కులం, లైంగిక లేదా పుట్టిన ప్రదేశం పేరిట వివక్షలను నిషేధిస్తుంది. ఆర్టికల్ 16 ద్వారా పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ అవకాశాల్లో సమాన అవకాశాలను కల్పిస్తుంది. ఆర్టికల్17 ద్వారా అంటరానితనాన్ని నిర్మూలిస్తుంది. ఆర్టికల్ 23 ద్వారా బలవంతపు (వెట్టి)చాకిరీని, మానవుల అక్రమ రవాణాలను నిషేధిస్తుంది. ఆర్టికల్ 24 ద్వారా 14ఏళ్ల లోపు పిల్లలను ఫ్యాక్టరీలలో ఇతరత్రా పని చేయించడాన్ని నిషేధిస్తుంది. ఆర్టికల్ 37 ద్వారా ఆదేశిక సూత్రాలనుఅమలు జరుపుతుంది.. ఆర్టికల్ 38 ద్వారా రాజ్యం ప్రజల సంక్షేమాన్ని సామాజిక క్రమతను, సమానత్వాన్ని పొందడానికి కృషి చేస్తుంది. ఆర్టికల్ 39 ద్వారా రాష్ట్రాల ద్వారా ఆదేశిక సూత్రాలను అమలు జరుపుతుంది. ఆర్టికల్ 39(ఎ) ద్వారా సమన్యాయం, ఉచిత న్యాయసహాయం అందిస్తుంది. ఆర్టికల్ 41ద్వారా పనిచేసేహక్కు, విద్యను పొందే హక్కు, సహాయం పొందే హక్కు, ఆర్టికల్ 46 ద్వారా షెడ్యూల్ట్ కులాల, షెడ్యూల్ట్ తెగల, బలహీనవర్గాల విద్య, ఆర్థిక అవసరాలను తీర్చుతుంది. ఆర్టికల్ 47 ద్వారా రాజ్యం జీవన ప్రమాణాలను, ప్రజారోగ్యాన్ని,అభివృద్ధిపరచడానికి పౌష్టికాహారాన్ని అందించడాన్ని రాష్ట్రాల కర్తవ్యంగా నిర్దేశిస్తుంది. ఆర్టికల్ 330 ద్వారా ఆయా సామాజిక వర్గాలైన ఎస్సీ,ఎస్టీలకు రాజకీయ రక్షణ కల్పించారు. ఆర్టికల్ 332 ద్వారా రాష్ట్ర శాసనసభల్లో షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు రిజర్వేషన్లు కల్పించారు. ఆర్టికల్ 243 (టి) ద్వారా మున్సిపాలిటీలలో పై విధంగానే రిజర్వేషన్లు కల్పించారు. ఆర్టికల్338 ద్వారా షెడ్యూల్డ్ కులాల హక్కుల రక్షణకు జాతీయ కమిషన్ ఏర్పడింది. 111(ఎ) ఆర్టికల్ 340 ద్వారా ఇతర వెనుబడికన తరగతుల (ఒబిసి) స్థితిగతుల గురించి పరిశీలించే కమిషన్ ఏర్పడింది. ఆర్టికల్ 41 ద్వారా అంగవికలురుకు, వృద్ధులకు రక్షణకు, పనిహక్కు కల్పించారు. విద్యావంతులు, మేధావులు అందరికి సామాజిక న్యాయం కోసమే మన రాజ్యాంగాన్ని రచించారు. ●



వార్తల్లోని వ్యక్తి

నవ్యాంధ్ర చీఫ్ జస్టిస్- కొన్ని విశేషాలు

డాక్టర్ తుర్లపాటి కుటుంబ రావు
("పద్మశ్రీ" అవార్డు గ్రహీత)

ఎట్టకేలకు నవ్యాంధ్రప్రదేశ్ హైకోర్టు మొన్న జనవరి 1వ తేదీన ఆవిర్భవించింది. ఆంధ్ర రాష్ట్రానికి ఇది ఒక విధంగా మూడవ హైకోర్టు కింద లెక్క! ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి 1953 అక్టోబర్ 1వ తేదీన ఆంధ్రరాష్ట్రం విడివడి, ప్రత్యేక రాష్ట్రంగా అవతరించగా, దాని హైకోర్టు 1954 జులై 5వ తేదీన గుంటూరులో ఆవిర్భవించింది. ఆ తరువాత తెలంగాణాతో కూడిన ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు గుంటూరులోని హైకోర్టు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో భాగమైనది. ఇప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలుగా చీలడంతో, హైకోర్టు తిరిగి నవ్యాంధ్రప్రదేశ్‌లో అవతరించింది!
కాగా, 1954 జులైలో జరిగిన గుంటూరు హైకోర్టు ప్రారంభోత్సవంలో పాల్గొనే అవకాశం నాకు కలిగింది. ఆ హైకోర్టు గుంటూరుకు రావడానికి ప్రధాన కారకులు 'గుంటూరు కేసరి' బిరుదాంకితులు, ప్రముఖ న్యాయవాది అయిన నడింపల్లి లక్ష్మీ నరసింహారావు.

ముగ్గురు చీఫ్ జస్టిస్‌లు, ఒకే కుటుంబం

ఆ ప్రారంభోత్సవంలో రెండు విశేషాలున్నాయి. ఆ సభకు మూడు రాష్ట్రాల ప్రధాన న్యాయమూర్తులు మైసూరు హైకోర్టు చీఫ్ జస్టిస్ పాకాల వెంకట రమణరావు, మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిస్ పాకాల వెంకట రాజమన్నార్, ఆంధ్రరాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కోకాసుబ్బారావు హాజరైనారు. అయితే, అందులో పెద్ద విశేషం లేదు కాని, ఆ ముగ్గురు ప్రధాన న్యాయమూర్తులు ఒకే కుటుంబానికి చెందిన వారు కావడమే విశేషం. జస్టిస్ రమణరావుకు జస్టిస్ రాజమన్నార్ కుమారుడు, జస్టిస్ కోకా సుబ్బారావు అల్లుడు!
ఆ సభకు ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం, న్యాయశాఖ మంత్రి తెన్నేటి విశ్వనాథం, ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ప్రభృతులు హాజరైనారు. మొన్న నవ్యాంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఇతర మంత్రులు హాజరైనారు. గుంటూరు హైకోర్టును అప్పటి కేంద్ర న్యాయ,హోమ్‌శాఖ మంత్రి డాక్టర్ కైలాసనాథ కట్జూ ప్రారంభిస్తే, మొన్నటి నవ్యాంధ్ర హైకోర్టును సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎన్.వి.రమణ ప్రారంభించారు.

ఒక అపశ్రుతి

గుంటూరు సభలో ఒక అపశ్రుతి కూడా దొర్లింది! అప్పటి ఆంధ్ర ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి మాట్లాడుతూ 'ఈ హైకోర్టు న్యాయానికి నీళ్లొదిలి పారేస్తుందని ఆశిస్తున్నా'నని అర్థం వచ్చేట్టుగా ఇంగ్లీషులో అనేసరికి ఆ న్యాయమూర్తులు, అసంఖ్యాకంగా వచ్చిన న్యాయవాదులు విస్తుపోయారు! సంజీవరెడ్డి 'ఐ హోప్ దిస్ హైకోర్టు విల్‌డిస్పెన్స్ విత్ జస్టిస్' అని అన్నారు. 'డిస్పెన్స్' అన్నమాట తరువాత 'విత్'ను చేర్చడం వల్ల దురర్థం వచ్చింది. 'విత్' లేకుండా ఆయన ' ఐ హోప్ దిస్ హైకోర్టు విత్ డిస్పెన్స్ జస్టిస్' అని వుంటే 'ఈ హైకోర్టు న్యాయాన్ని అందరికీ సమంగా పంచగలదని ఆశిస్తున్నాను' అన్న అర్థం వచ్చేది. 'న్యాయ'స్థానం అన్నమాటకు పూర్తిగా వ్యతిరేకార్థం వచ్చేసరికి ఆ ఉదంతం చాలాకాలం చర్చనీయాంశమైంది.

తండ్రికి తగిన తనయుడు

మొన్నటి నవ్యాంధ్రప్రదేశ్ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి సి.ప్రవీణ్‌కుమార్ తండ్రి పద్మనాభరెడ్డికి తగిన తనయుడు. వామపక్షభావాలు కల పద్మనాభరెడ్డి న్యాయవాదిగా పేదకక్షిదారుల నుంచి ఫీజు తీసుకునేవారు కాదు. క్రిమినల్ లాయర్ అయిన ఆయన 60వేలకుపైగా కేసులలో వాదించారు. ప్రవీణ్‌కుమార్ కూడా క్రిమినల్ లాయర్‌గా మంచిపేరు గడించారు. గతరెండు దశాబ్దాలలో ఆయన దాఖలు చేసినన్ని క్రిమినల్ కేసులు మరెవ్వరు దాఖలు చేసివుండరు. ఆయన కూడా తండ్రివలెనే సౌమ్యుడుగా పేరు తెచ్చుకున్నారు. కొంతకాలమైన తరువాత ఆయనే 'పర్మనెంట్' అవుతారేమో చూడాలి. అనంతపురం జిల్లాకు చెందిన జస్టిస్ చాగరి ప్రవీణ్‌కుమార్ వయస్సు58 సంవత్సరాలు. ●



అందానికి మెరుగు అందుబాటులో...

మనం ఆరోగ్యం గురించి ఎంత శ్రద్ధ తీసుకున్నా పెరుగుతున్న కాలుష్యరీత్యా, వాతావరణం పరిస్థితుల దృష్ట్యా మన ముఖంలో చాలా మార్పులు వస్తున్నాయి. అందులో మహిళలకు త్వరగా ప్రభావం చూపుతుంది. ప్రతిదానికీ బ్యూటీపార్లర్లకు వెళ్లలేని చాలామంది ఉన్నారు. ఇంటి సామగ్రితో మీ ముఖాన్ని కూడా మృదువుగా మలచుకోవటానికి కొన్ని చిట్కాలు మీకోసం.

మోచేతులు, కాళ్ల నునుపుకోసం

సాధారణంగా మోచేతులు, కాళ్లు గరుకుగా ఉంటాయి. రెండు అరటిపళ్లలో రెండు టేబుల్‌స్పూన్ల పంచదారని కలిపి ఈ మిశ్రమాన్ని పైన చెప్పిన శరీర భాగాల మీద రాస్తే ఆ భాగాలు నునుపుగానూ మంచి రంగుకి మారతాయి.

అందమైన చేతులకోసం

రెండు అరటిపళ్ల నిమ్మరసం, రెండు స్పూన్ల ఓట్‌మీల్ ఇవన్నీ కలిపి చేతులకు రాయాలి. ఒక క్రమపద్ధతిలో ఈ మిశ్రమంతో చేతులకు మర్దనా చేయాలి.

జుట్టుపొష్టికత కోసం

మూడు అరటిపళ్లు తీసుకుని ఒక గుడ్డుని, రెండు స్పూన్ల శీకాయపొడి కలిపి జుట్టుకి బాగా పట్టించి అరగంటపాటు అలాగే ఉంచి తరువాత షాంపూతో తలస్నానం చేయాలి.

బంగాళాదుంపతో

సగం బంగాళాదుంప తురుములో నిమ్మరసం, ఒక టేబుల్‌స్పూన్ చైనా మట్టిని కలిపి మెత్తగా పేస్ట్‌లా తయారుచేసి దీనిని ముఖానికి రాసుకుని ఇరవై నిముషాల అనంతరం చల్లని నీటితో కడిగేయాలి.

బంగాళాదుంప రసంతో ముఖసౌందర్యం

పచ్చిబంగాళాదుంపని తురిమి దాని నుంచి రసాన్ని తీయాలి. ఒక నిమ్మకాయ రసాన్ని ఇందులో కలపాలి. ఈ మిశ్రమాన్ని దూదితో మొహమంతా పట్టించాలి. మొహం శుభ్రంగా ఆరేదాక ఆగి అనంతరం కడిగేయాలి.

జిడ్డు ముఖానికి టమాటాతో

టమాటా రసాన్ని ముఖానికి రాసుకుని ఆరేవరకు ఆగి తరువాత కడిగేస్తే ముఖానికి ఉన్న జిడ్డు తొలగుతుంది.

మృదుత్వాన్ని తెచ్చే టమాట

ఒక టేబుల్‌స్పూన్ ముల్తానీమట్టి, ఒక నిమ్మకాయ రసం, సగం టమాట ఈ మూడింటిని మిశ్రమం చేసి ముఖానికి రాసుకుంటే జిడ్డు తగ్గి ముఖం మృదువుగా మారుతుంది.

బొప్పాయితో స్వచ్ఛత

పావుభాగం బొప్పాయి కాయని మెత్తగా నూరి దీనితో ముఖానికి మసాజ్ చేయడం ద్వారా ముఖంపై ఉన్న మృతకణాలు, మట్టితొలగి, మృదువుగా స్వచ్ఛంగా మారుతుంది.

కమిలిన చర్మానికి బొప్పాయితో

ఒక టేబుల్‌స్పూన్ తాజామీగడ, ఒక టేబుల్‌స్పూన్ పంచదార, కాయలో పావుభాగం బొప్పాయి తీసుకుని మెత్తగా నూరి దీనిని ఫ్రిజ్‌లో ఉంచి గడ్డకట్టనివ్వాలి. ఈ మిశ్రమాన్ని ఒక స్పూన్ తీసుకుని ముఖానికి బాగా మర్దనా చేయాలి. ఇందులో ఉన్న పంచదార శరీర ఉష్ణోగ్రతకు కరిగే వరకు మర్దనా చేయాలి. ❐

అరటిపండుతో హెయిర్ ప్యాక్

రెండు అరటిపండ్లు తీసుకుని వాటిని మెత్తగా చిదిపి అందులో రెండు టేబుల్‌స్పూన్ల తేనెని కలిపి ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి అరగంట తరువాత షాంపూతో స్నానం చేస్తే జుట్టు మెత్తగా మెరుస్తూ ఉంటుంది.

అరటిపండ్లతో జుట్టుకి మరొక ప్యాక్

ఆరు అరటిపండ్లు తీసుకుని అందులో రెండు గుడ్లు, అరకప్పు బీరు కలిసిన మిశ్రమాన్ని తలకు, జుట్టు కుదుళ్లకు పట్టేలా బాగా రాసుకుని అరగంట పాటు ఉంచుకుని తరువాత షాంపూతో స్నానం చేయాలి.

నిమ్మకాయ, టీ పొడులతో

వడగట్టిన ఒక గ్లాసు టీ డికాషన్‌లో ఒక నిమ్మకాయ రసాన్ని పిండాలి. షాంపూతో తలస్నానం చేశాక ఈ నీటితో చివరగా జుట్టుని కడగాలి.

తేనె, వెనిగర్‌లతో...

ఒక టేబుల్‌స్పూన్ తేనె ఒక లీటరు నీరు, టేబుల్‌స్పూన్ వెనిగర్‌లను తీసుకుని వీటి మిశ్రమంతో కూడా తలస్నానం అయ్యాక జుట్టుని కడిగితే జుట్టు మృదువుగా మారి మెరుస్తుంది. ఈ మిశ్రమం పొడి, సాధారణ జుట్టుకి మరింత అనువైనది.

చర్మం ముడతలు తగ్గేందుకు

ఒక గుడ్డుని, రెండు బాగా చిదిపిన అరటి పళ్లతో కలిపి మిశ్రమం తయారుచేయండి. దీనిని ముఖానికి,మెడకు రాయండి.

పదిహేను నిముషాల పాటు అలాగే వదిలేసి తరువాత మొదట పాలతోనూ, అనంతరం నీటితోనూ కడగాలి. దీనివల్ల చర్మం ముడతలు మాయమై మృదువుగా మెరుస్తుంటుంది.



23వ పాశురం

మారి మలై ముళంగల్ మన్నిక్కిడ
న్దుఱంగుమ్
శీరియశింగమఱివిత్తు త్తీ విళిత్తు
వేరిమయిర్ పొంగవెప్పాడుమ్
పేర్న్దుదఱి
మూరి నిమిర్న్దు ముళంగి ప్పఱప్పట్టు
పోదరుమాపోలే నీపూవై ప్పూవణ్ణా, ఉన్
కోయిల్ నిన్ఱింగనే పోందరుళి, కోప్పుడైయ
శీరియ శింగాసనత్తిరున్దు, యామ్‌వన్ద
కారియ మారాయ్ న్దరుళే లో రెమ్బావాయ్॥

ఇరవై మూడవ పాట
కొండ గుహాయందు నిదురించు

తిరుప్పావై

కొదమసింగం
రుద్రరూపము దాల్చి వడలు విరచి
భీకరంబుగ అఱచి కేశములు
నిగడపొడిచి
నిద్రమేల్కొంచి గుహవిడిచి వెడలినట్లు
తీవి, దర్పము, శౌర్యము పొంగునట్లు
లేచి రావలె శౌరి! నీవారాజసింగమట్లు
వచ్చి, జయము నిచ్చెడు
రత్న సింహాసనమున చేరి
అడగవలయును మా మంచి చెడ్డలన్ని
నీలిదేహము నిగనిగా
మెరయుచుండ
మేము నోచిన మానోము పంట
పండ



భావం: శౌర్యము గల సింహాం పర్వత గుహలో నిదురించుచున్నది. అది మేల్కొన్నది. అటు ఇటు చూచింది. పరిమళము గల వెంట్రుకలను నిగుడుగా దులుపుకొంది. బాగుగా సాగింది. గర్జించింది. వెలుపలికి రా. శ్రేష్టమైన మనోహరమైన సింహాసనముపై కూర్చో. మేము వచ్చిన పనిని తెలుసుకో. మాపై దయచూపు. ఫలం: అధికార ప్రాప్తి. ❐

కానుక

♦ ఫ్యాంట్లు, షర్టులు పొడుగుచేయ టానికి కుట్లువిప్పు తారు. ముడతలు పోవాలంటే వెనిగర్‌రాసి ఆరపెట్టండి. ఆరిన తర్వాత ఇస్త్రీచేస్తే మడతలు కనిపించవు.

♦ చీరలకు గంజి పెట్టేటపుడు రెండు చుక్కలు సెంట్ గంజిలో కలపండి. రాత్రి కుక్కర్ కడిగిన వెంటనే గ్యాస్కెట్ తీసి విడిగా తగిలిస్తే గ్యాస్కెట్ చాలా కాలం వస్తుంది.

♦ అటుకుల ఉప్మా, వేయించిన అటుకులు చేసేటప్పుడు సోంపుతో పోపు వేస్తే వాటి రుచి అద్భుతంగా ఉంటుంది. బీట్‌రూట్ కొనేటప్పుడు గట్టిగా, గుండ్రంగా ముదురు ఎరుపు రంగులో నునుపుగా ఉండేవి ఎంచుకోవాలి.

♦ పచ్చిబొప్పాయిని ఎండబెట్టి ధనియాలు, మిరియాలు పొడులుగా చేసి ఉప్పు చల్లి కొద్దిగా నిమ్మరసం పిండి తీసుకుంటే జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. ❐



అండాశయాల్లో సిస్ట్‌లు

స్త్రీలలో గర్భాశయం కిరువైపులా రెండు జతల అండాశయాలు ఆల్మండ్ ఆకారంలో ఉంటాయి. వీటినే ఓవరీస్ అంటారు. ఇవి 2,3 సెం.మి. ఉండి ప్రతినెల బహిష్టులు సక్రమంగా అయ్యేవారిలో 14-16 రోజుల మధ్య అండం విడుదల అవుతుంది. దీన్నే ఓవ్యులేటరీ పీరియడ్స్ అంటారు. అండం విడుదల సక్రమంగా వుంటేనే గర్భధారణ సకాలంలో కల్గుతుంది. అలాకాకుండా అండం విడుదల సక్రమంగా లేకపోయినట్లయితే దాన్ని అన్‌ఓవ్యులేటరీ పీరియడ్స్ అంటారు. దీనివల్ల చిన్న బఠానీసైజు నుండి దాదాపు 10-12 సెం.మి.వరకు సిస్ట్ రూపంలో అండాశయ ఫాలికిల్స్ రూపొందుతాయి. దీనికి ఎండోక్రైన్‌గ్రంధులు, హార్మోన్ల ఇంబాలెన్స్ కూడా దోహదం చేస్తాయి. నేడు చాలామంది యువతుల్లో అండాశయాల్లో సిస్ట్ ఏర్పడడం సాధారణమైంది. 8-10% మంది పాలీసిస్టిక్ ఓవేరియన్ సిస్ట్‌తో బాధపడడం వల్ల సకాలంలో గర్భధా రణ కాకపోవడం, గర్భధారణలో అనేక ఇబ్బందు లేర్పడడం జరుగుతుంది. దీన్నే పిసిఓయస్ లేదా పిసిఓడిగా వ్యవహరించే ఈ సమస్యనే స్టేన్ లెవంథల్ సిండ్రోమ్ అని కూడా అంటారు. స్త్రీలలో వంధ్యత్వం కల్గడానికి ఇది ముఖ్యకారణం అయితే చాలావరకు ఈ ఓవరీసిస్ట్‌లు దానంతట అవే 1--3 నెలల్లో తగ్గిపోతుంటాయి. ఇవి చాలా వరకు హానికల్గించవు. కేన్సర్‌గా మారవు కాని గర్భధారణలో జాప్యం కల్గించి అనేక అనారోగ్య సమస్యలకు హేతువుగా మారుతుంది.

కారణాలు: సరైన కారణం ఇతమిద్దంగా తెలియకపోయినప్పటికి అనువంశికంగా, ఆటోజోమల్ డామినెంట్ ట్రయిట్‌వల్ల వస్తుంది. హార్మోన్ల ఇంబాలెన్స్ వల్ల వస్తుంది. ముఖ్యంగా ఈస్ట్రోజెన్, టెస్టోస్టిర లెవల్స్ ఎక్కువై, ప్రొజెస్టిరాన్ హార్మోన్ లెవల్స్ తగ్గడం వల్ల వస్తుంది.

రకాలు: ముఖ్యంగా రెండు రకాల సిస్ట్‌లు ఏర్పడుతుంటాయి.

- ఫాలిక్యులాక్ సిస్ట్స్.- కార్పస్ ల్యూటియం సిస్ట్స్.

లక్షణాలు: 1.ఓవ్యులేషన్ సరిగా జరగకపోవడం వల్ల ఈస్ట్రోజెన్ ఎండోమెట్రియంపై ప్రభావం చూపడం వల్ల ఎండోమెట్రియం పొర మందమెక్కి ఇరెగ్యులర్‌గా, ఆలస్యంగా బహిష్టులు కావడం, అధికబహిష్టుస్రావం కావడం వుంటుంది.

- బరువు పెరగడం, ముఖం జిడ్డుగా ఉండి మొటిమలు రావడం.
-తలనొప్పి, తలవెంట్రుకలూడిపోయి పల్చగా కావడం.
- శరీరంలో ముఖం, ఛాతీ, గడ్డంపై అవాంఛిత రోమాలేర్పడడం వుంటుంది. దీన్నే హిర్సుటిజం అని అంటారు. ఇది రక్తం ఆండ్రోజెన్ శాతం బట్టి అవాంఛిత రోమాలపెరుగుదల ఉంటుంది.
- గర్భధారణ ఆలస్యం కావడం 3/4 మందిలో అబార్షన్ కావడం వుంటుంది.
- రక్తంలో షుగర్‌లెవల్స్ పెరుగుతాయి.
- డిప్రెషన్, ఫెర్టిలటా ప్రాబ్లమ్స్ ఏర్పడతాయి.
- గర్భధారణలో బి.పి పెరగడం, బిడ్డసైజ్ పెద్దదిగా ఉండి కాన్పుకష్టం కావడం లేదా నెలలు నిండకుండానే కాన్పు కావడం వుంటుంది.
- కొందరిలో పొత్తికడుపులో నొప్పి ఉంటుంది. ఒక్కోసారి సిస్ట్ దానంతట అదే పగిలిపోతాయి., శరీరంలో వాపులు, సడన్‌గా బి.పి.పెరగడం వుంటుంది. మరి కొందరిలో ఓవేరియన్ సిస్ట్స్ కాకుండా ఓవేరియన్ ట్యూమర్ కూడా ఉంటుంది. ఇది ప్రతి 2000 మందిలో ఒకరికి గర్భధారణలో ఈ సమస్యని ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సీరస్ సిస్టాడినోమా రకం ఎక్కువగా వస్తుంది. సిస్ట్స్ కాని, ఓవేరియన్ ట్యూమర్ కేన్సర్‌గా మారవు. దీనివల్ల ఇన్ఫెక్షన్, టార్షన్ వల్ల మెకానికల్‌డిస్ట్రెస్, మూత్రంరాకపోవడం, రక్తస్రావం (గర్భధారణలో, ప్రసవసమయంలో,తర్వాత) అవుతుంది. ఓవేరియన్ ట్యూమర్‌సైజ్, కాంప్లికేషన్స్‌ని బట్టి 14-18 వారాల్లో రక్తస్రావంతీవ్రత రోగి కండీషన్‌ని బట్టి ట్యూమర్‌ని ఆపరేషన్ ద్వారా సివేయాల్సి వుంటుంది. అబ్‌స్ట్రక్టెడ్ లేబర్, లేదా సిజేరియన్ ఆపరేషన్ లాప్రాటమీ ద్వారా ఓమేయన్ ట్యూమర్ తీసివేయాల్సి వుంటుంది. ఇది ఆలస్యంగా గర్భధారణ జరిగినపుడు, మెనోపాజ్ దశలో గర్భం ధరించినపుడు జరుగుతుంది.

కాంప్లికేషన్స్: హైపోథైరాయిడిజమ్ 0-60%), స్ట్రోక్ (36%), అబార్షహార్మోన్ల ఇంబాలెన్స్, కొలెస్ట్రాల్ ఎక్కువవడం, ఫంగల్ ఇన్ఫెక్షన్స్,క్రాండియాసిస్, (ట్రైకోమొనాస్), ఓవేరియన్, ఎండోమెట్రియల్ కేన్సర్, టైప్స్ డయాబెటిస్, కొరనరీ ఆర్టరీ డిసీజ్, సుఖవ్యాధులు. ఇన్సులిన్ సెన్సివిటీవల్ల ఎలర్జిస్ రావడం వుంటుంది. రక్తస్రావాలు, నెలలు నిండకుండాకాన్పు కావడం, కాన్పు కష్టం కావడం వుంటుంది.

వ్యాధి నిర్ధారణ: స్కానింగ్, ఎక్స్‌రే, ప్రెగ్నెన్సీ హార్మోన్ టెస్ట్, సిఎ-125 బ్లడ్‌టెస్ట్, ఎఫ్.ఎస్.హెచ్ హార్మోన్, ఎల్.హెచ్.కన్నా ఎక్కువగా ఉండడం లాప్రోస్కోపీ మూత్ర పరీక్షలు, కిడ్నీ ఫంక్షన్ టెస్ట్స్ ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చు.

చికిత్స: పిసిఓడి అనేది మెటబాలిక్ సిండ్రోమ్ కాబట్టి యుక్తవయస్సులోనే మార్పులు కన్పిస్తాయి. ముఖ్యంగా 20-30 సంవత్సరాల మధ్య ఇరెగ్యులర్‌గా బహిష్టులు అయ్యేవారు. స్థూలకాయంగా ఉండేవారు స్కానింగ్ ద్వారా ఎర్లీ స్టేజ్‌లోనే వీటిని గుర్తించడం మంచిది. ఇవి మొదటిసారి గర్భం ధరించిన వారిలో ఎక్కువగా ప్రభావితం చూపుతాయి. కాబట్టి ముందే అంటే గర్భం ధరించడానికి ముందే గర్భసంచి అండాశయాలు, ట్యూబ్ టెస్ట్ చేసుకోవడం మంచిది. - టైప్1 డయాబెటిస్ వున్నవారిలో పిసిఓన్ ఎక్కువుగా వచ్చే అవకాశముంది. కాబట్టి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. మెడికల్ న్యూట్రిషన్ థెరపీ చాలా ముఖ్యం. కార్బోహైడ్రేట్స్ రోజుకి170 గ్రా.. తక్కు వగా తీసుకోవాలి. ప్రోటీన్స్ ఎక్కువగా తీసుకోవాలి. నూనె వస్తువులు, స్వీట్స్, వేపుల్లు తగ్గించాలి. డైరీప్రొడక్ట్స్, క్రీమ్స్, వెన్న, మాంసం తగ్గించాలి.

తీసుకోకూడని పదార్థాలు: తీపి పదార్థాలు, జ్యూస్, చెరుకు రసం, పాస్తా, కేక్స్, కుకీస్, కూల్‌డ్రింక్స్, సోడా తీసుకోరాదు. బ్రకోలీ, కాలీఫ్లవర్, ఆకుకూరలు, గ్రీన్‌రెడ్‌పెప్పర్ అవకాడో, గ్రుడ్లు, అరటి, మొలకెత్తిన గింజలు, క్యారెట్, బీట్‌రూట్, ఆల్మండ్ గింజలు, నట్స్ బెర్రీస్, ఆపిల్ సిడర్ వెనిగర్, చిలకడ దుంపలు, పీచుపదార్థాలు, కొబ్బరినూనె, ఓమెగా3 ఫ్యాటీఆసిడ్స్ వున్న పదార్థాలు, చేపలు తీసుకోవడం మంచిది. ❐



డాక్టర్. కె.ఉమాదేవి,
తిరుపతి

పనీర్ గ్రేవీ

కావలసినవి

పనీర్-రెండొందల గ్రా.
ఉల్లిపాయలు, టమాటాలు-నాలుగు చొప్పున
అల్లం, వెల్లుల్లి ముద్ద -చెంచా
వేరుశనగలు-మూడు చెంచాలు
(వేయించి పొడిచేయాలి)
పచ్చిమిర్చి ముక్కలు-చెంచా
జీలకర్ర, ధనియాలపొడి-చెంచా చొప్పున
కొబ్బరిపాలు-కప్పు
ఉప్పు, కారం-రుచికి తగినంత
పసుపు-చిటికెడు
నూనె-మూడు చెంచాలు
కొత్తిమీర తరుగు-కొద్దిగా


తయారుచేసే విధానం

రెండు ఉల్లిపాయల్ని తరిగి మిక్సీలో మెత్తగా చేయాలి. మిగతా రెండింటినీ సన్నగా తరగాలి. టమాటాలను కడిగి ప్యూరీ తయారుచేయాలి. ఇప్పుడు మందపాటి అడుగున్న పాత్రలో నీళ్లు పోసి పొయ్యిమీద పెట్టాలి. అందులో ఉప్పు, పనీర్‌ముక్కలు వేసి ఉడికించాలి. చల్లారాక నీళ్లు వంపి పక్కనపెట్టాలి. బాణలిలో నూనె వేడిచేసి జీలకర్ర ఉల్లిపాయ ముక్కలు వేయించాలి. ఆ తరువాత ఉల్లిపాయ, అల్లంవెల్లుల్లి మిశ్రమం చేర్చాలి. రెండు నిమిషాలయ్యాక టమాట గుజ్జు కలపాలి. నూనె పైకి తేలాక ధనియాలపొడి, శనగపొడి, కొబ్బరిపాలు, పచ్చిమిర్చి ముక్కలు, అరకప్పు నీళ్లు వేసి మూతపెట్టాలి. గ్రేవీ తయారయ్యాక ఉడికించిన పనీర్ ముక్కలు వేయాలి. ఐదునిమషాలయ్యాక కొత్తిమీర చల్లి దించేస్తే సరిపోతుంది. ❐

ముత్యాల ముగ్గులు



కట్టమూరి సుభాషిణి,
19 చుక్కలు
19 వరుసలు






ఆలూరు చంద్రకళ,
హైదరాబాద్



17 చుక్కలు
3 వరుసలు
ఇటు అటు వదిలి
3 వరకు సరిచుక్కలు

విజయలక్ష్మి





19 చుక్కలు 11 వరకు
మధ్యచుక్కలు

అధరం అదరవాహో




దొండపళ్లు, లేత గులాబీ పూలు... ఇవి అతివల అధరాలకు కవులు చెప్పే పోలికలు. నిజానికి పెదాల రంగు ఇలా ఉండకపోయినా కాస్త అటూఇటూగా వాటి రంగును ఇలా వర్ణించేవారు.


కానీ, నేడు అధరాలను అలంకరించడానికి రకరకాల రంగుల్లో మెరిపించడానికి అనేక రకాల లిప్‌స్టిక్‌లు లభిస్తున్నాయి. పెదాల సహజరంగుల్లోనే కాకుండా ఊదా, గ్రీన్‌లాంటి రంగుల్లోనూ, మెరుపుల్లోనూ ఈ లిప్‌స్టిక్‌లు లభిస్తున్నాయి. అయితే లిప్‌స్టిక్‌లను కొనేముందు మంచి రంగుల ఎంపికలో తీసుకునే జాగ్రత్త కన్నా సరైన లిప్‌స్టిక్ ఎన్నుకోవడంలోనే ఎక్కువ జాగ్రత్త అవసరం.

◆ ఎప్పటికప్పుడు మార్కెట్లో లభించే కొత్తరకం షేడ్‌లను ప్రయత్నించేవారు కొనేముందు తెల్లటి టిష్యూ పేపర్‌మీద లిప్‌స్టిక్‌ను రాసి పరీక్షించాలి. కొన్ని రంగులు అనేక రకాల షేడ్స్ కలిగి ఉంటాయి. లిప్‌స్టిక్ మొత్తంగా ఒక రంగు కనిపిస్తే అది పెట్టుకున్న తర్వాత మరో రంగు కనిపిస్తుంది. ఉదా. మీకు గులాబీరంగు లిప్‌స్టిక్ తీసుకుని ఇలా పరీక్షిస్తే ఎరుపురంగు షేడ్ వచ్చిందనుకోండి లిప్‌స్టిక్ చాలా గాఢత కలిగి, మందంగా ఉందని అర్థం. అలాగే మీరు వేసే పొరలను బట్టి రకరకాల రంగుల్లో అది కనిపించ వచ్చు. అందుకే సరైన రంగును, షేడ్‌ను ఎంచు కోవడానికి తప్పనిసరిగా ఈ టిష్యూపేపర్ టెస్టు చేయండి. మీ శరీరరంగుకు సూటయ్యే లిప్‌స్టిక్ రంగును ఎంచుకోండి. మీ చర్మం, కళ్లు, జుట్టురంగు మొత్తంగా మీ వేషధారణకు అనువుగా మీ లిప్‌స్టిక్ రంగు ఉండాలి. ❐

రిపబ్లిక్ డే కోసం కొత్త సినిమా



బాలీవుడ్ సూపర్‌స్టార్ అమీర్‌ఖాన్ హీరోగానే కాకుండా నిర్మాతగా కూడ తనదైనశైలిలో చిత్రాలని రూపొందిస్తున్నారు.. తాజాగా స్టార్ ప్లస్‌తో కలిసి అమీర్‌ఖాన్ ప్రొడక్షన్ బ్యానర్‌పై ఆయన నిర్మించిన చిత్రం 'రూబరు రోషిణి'.. కాగా ఈచిత్రాన్ని ఈ ఏడాది గణతంత్ర దినోత్సం రోజున టివి ప్రియియర్లలో ద్వారా ప్రదర్శిస్తారు.. రిపబ్లిక్ డే సందర్భంగా ఇదే తాను ప్రేక్షకుల కోసం చేసిన ప్లాన్ అని అమీర్ స్పష్టం చేశారు..





ఇండస్ట్రీలో మాఫియా తయారైంది

రజనీకాంత్ హీరోగా నటించిన చిత్రం పేట. .సిమ్రాన్, త్రిష నాయికలు, కార్తీక్ సుబ్బరాజ్ దర్శకుడు. అశోక్ వల్లభనేని నిర్మాత. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో నిర్వహిం చారు.. కార్యక్రమంలో అంబికా కృష్ణ, జెమిని కిరణ్,వైవిఎస్ చౌదరి, , తుమ్మల ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. తుమ్మల విజయకుమార్ మాట్లాడుతూ సినిమా కళకు కులం, ప్రాంతం, మంత వంటివేఈమ ఉండనవి నిరూపించిన వ్యక్తి రజనీకాంత్‌గారు అని అన్నారు.. సినిమా బాగుంటే ఎవరూ ఆపలేరని, ఇవాళ ఎలా ఉందంటే థియేటర్ మాఫియా, మాఫియా డాన్ల కంటే దారుణంగా ఉందన్నారు. ముగ్గురు, నలుగురు వాళ్లు చేసే సినిమాలనుమాత్రమే విడుదల చేస్తున్నారన్నారు.. కొన్ని ఏరియాల్లో కేలవం ఒకటి రెండు సినిమాలకే థియేటర్లు కేటాయించారని, అదొక మాఫియా గా తయారైందన్నారు.. అలాంటిమాఫియా ఎండ్ అయ్యే పరిస్థితి వస్తుందన్నారు.. టెక్నీషియన్లను వాళ్లు బతకనివ్వటం లేదని అన్నారు. కొత్తవాళ్లను రానిచ్చే పరిస్థితి లేదన్నారు.. ఇదిమంచి పద్ధతి కాదన్నారు.. వాళ్ల సినిమాలుమాత్రమే ఆడాలనుకోవటం మంచిది కాదన్నారు.. కార్యక్రమంలో హీరో శ్రీకాంత్, అశోక్ వల్లభనేని, జెమిని కిరణ్, భాస్కరభట్ల, అంబికా కృష్ణ, సాయికిరణ్,.రామజోగయ్యశాస్త్రి, వైవిఎస్ చౌదరి, సంగీత దర్శకుడు అనిరుధ్, మేఘా ఆకాష్ తదితరులుమాట్లాడారు.

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ ఎన్టీఆర్ జీవిత కథ ఆధారంగా క్రిష్ దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నిర్మాణంలో ఎన్టీఆర్ బయోపిక్ పార్ట్స్‌లో మొదటి భాగం కథానాయకుడు ఈనెల 9న విడుదల కాబోతోంది.. కాగా చిత్ర బృందంతో పాటుబాలయ్య , విద్యాబాదన్ ఎన్టీఆర్ పుట్టి పెరిగిన



కీలక సన్నివేశాల కోసం నిమ్మకూరుకు

నిమ్మకూరుకు ఈనెల7వ తేదీన వెళ్లనున్నారు.. బాలయ్య, విద్యాబాలన్ మధ్య వచ్చే కొన్ని కీలక సన్నివేశాలను నిమ్మకూరులో షూట్‌చేయనున్నారు. అలాగే కథానాయకుడు ఖచ్చితంగా విజయంసాధిస్తుందని, నిమ్మకూరులోనే తమ చిత్రం మొదటి విజయోత్సవ యాత్రను ప్రారంభించాలని బాలయ్య నిర్ణయించారనితెలిసింది.. ఇక ఇప్పటికే కథానాయకుడు ప్రమోషన్స్‌నుచిత్ర బృందం వేగవంగం చేసింది.. కీరవాణి సంగీతం సమకూరు స్తున్న ఈ బయోపిక్‌లో రెండో పార్ట్ మహానాయకుడు ను ఫిబ్రవరి 7న విడుదల చేయనున్నారు. ఎన్‌బికె ఫిలిమ్స్, వారాహి ప్రొడక్షన్స్ , విబ్రి మీడియా సంయుక్తంగా ఈ బయోపిక్‌ను నిర్మిస్తున్నాయి.

టైటిల్ బాగా నచ్చింది



నవీన్ రాజ్ శంకరరావు, శశికాంత్, బందెల కరుణ శ్రావ్య, శృతి, హీరో హీరోయిన్లుగా పరిచయం అవుతున్న చిత్రం వనవాసం..భరత్‌కుమార్.పి నరేంద్ర దర్శకత్వంలో శ్రీభవాని శంకర ప్రొడక్షన్ నెం1గా సంజయ్‌కుమార్, బి నిర్మించిన ఈచిత్రం నిర్మాణా నంతర కార్యక్రమాలు పూర్తిచేసుకుని ప్రముఖ డైరెక్టర్ త్రివిక్రమ్ చేతులమీదుగా పోస్టర్, టైటిల్ లాంచ్‌ను విడుదల చేయించారు.. ఈసందర్భంగా త్రివిక్రమ్ మాట్లాడుతూ, తనకు టైటిల్ బాగా నచ్చిందన్నారు.. ఈ టైటిల్ లాగానే సినిమా కూడ బాగుంటుందని ఆశిస్తున్నా నని తెలిపారు.. భరత్ కుమార్ , పి.నరేంద్ర మాట్లాడుతూ, త్రివిక్రమ్ గారు మా సినిమా టైటిల్‌ను మెచ్చు కోవటం ఆనందంగా ఉందన్నారు. కొన్ని యదార్థ సంఘటల ఆధారంగా ఈసినిమాను తీయటం జరిగిందన్నారు. నిర్మాత సంజయ్‌కుమార్ బి. మాట్లాడుతూ, సినిమా మేము అనకున్న దానికంటే చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. త్వరలోనే ఈసినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నామని తెలిపారు..

డ్యూయల్ రోల్‌లో శర్వానంద్


వైవిధ్యమైన చిత్రాల్లో నటిస్తూ టాలెంటెడ్ హీరోగా పేరు తెచ్చుకున్నాడు శర్వానంద్.. ఇటీవల రొమాంటిక్ ఎంటర్‌టైనర్ పడి పడి లేచే మనసు తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. నిజానికి ఈసినిమాపై శర్వా భారీ ఆశలేపెట్టుకున్నాడని అంటున్నారు.. తన తదుపరి చిత్రంపై ఫుల్ కాన్సంట్రేషన్‌లో ఉన్నాడని అంటున్నారు.. స్వామి రారా ఫేం సుధీర్ వర్మ



దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నాడు శర్వా.. 1980 బ్యాక్‌డ్రాప్‌లో సాగే గ్యాంగ్‌స్టర డ్రామాగా తెరకెక్కుతున్న ఈచిత్రంలో శర్వా రెండు పాత్రల్లో నటించనున్నాడని తెలియ వచ్చింది.. అందులో ఒకటి యువకుడి పాత్రకాగా, మరొకటి వృద్ధుడుగా.. అని తెలిసింది.. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. హలో ఫేం కళ్యాణి ప్రియదర్శన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తోంది.. త్వరలోనే ఈచిత్రం ఫస్ట్‌లుక్, టీజర్‌ను విడుదల చేయనున్నారు.


స్పెషల్ ట్రీట్ ప్లాన్

రాయ్‌లక్ష్మి.. వరుసగా ఆఫర్లు దక్కించుకున్న బ్యూటీ.. లారెన్స్ కాంచన, రాయ్‌లక్ష్మి నటన అబ్బురపరచింది.. ఆ తర్వాత మెగా బాస్ చిరంజీవి రాయ్‌లక్ష్మిని పిలిచి రత్తాలుగా మార్చేశారు. ఇక టాలీవుడ్‌లో ఈ అమ్మడి జోరు ఏమంత కన్పించలేదు.. కానీ స్పెషల్ నంబర్లు స్పెషల్ క్యారెక్టర్లుతో సౌత్‌లో తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తోంది.. 2017లో బాలీవుడ్‌లో జూలీగా నటించింది..గత ఏడాది ఆసక్తికరమైన చిత్రాల్లో నటించింది.. గ్లామర్ ఎలివేషన్‌తో పాటు హారర్ టెర్రర్ కాన్సెప్ట్ ఉన్న చిత్రాల్లోనూ రాయ్‌లక్ష్మి నటిస్తోంది.. ప్రస్తుతం తమిళంలో నీయ2 సెట్స్‌పై ఉంది.. మమ్ముట్టి నటిస్తున్న ఒరు కూట్టందాన్ బ్లాగ్ అనే చిత్రంలో కూడ నటిస్తోంది.. అవి విడుదలకు టైం ఉండటంతో ఈలోగా అభిమానులకు సామాజిక మాధ్యమాల్లో స్పెషల్ ట్రీట్ ప్లాన్ చేసింది.. కొత్త సంవత్సరం సందర్భంగా కొత్త ఫొటోషూట్‌తో అభిమానులకు టచ్‌లోకి వచ్చింది.. రాక్ సాలిడ్ భవంతిలో రాక్స్ నడుమ లక్ష్మీరాయ్ ఇచ్చిన ఫోజు కుర్రకారు కంటిపై కునుకు పట్టనీయకుండా చేస్తోంది.ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లోనూ ఇది జోరుగా వైరల్ అవుతోంది.



యాత్ర ట్రైలర్ రిలీజ్ డేట్

ఈ ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రానున్న బయోపిక్‌ల్లో యాత్ర చిత్రం ఒకటి.. రాజకీ యవేత్త దివంగత వైఎస్ జీవిత చరిత్ర ఆధారంగా మహి.వి.రాఘవ్ తెరకెక్కిస్తున్న ఈచిత్రంలో మాలయాళ స్టార్ ముమ్మట్టి ప్రధానపాత్రలో నటిస్తున్నారు..




ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిం ది.. రేపు సాయంత్రం 5 గంటలకు ట్రైలర్ విడుదల కార్యక్రమం చేపట్టనున్నారు.. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు జగపతిబాబు వైఎస్ తండ్రి రాజారెడ్డి పాత్రలో కన్పిస్తారు.. శివమేక సమర్పణలో 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. వచ్చే ఏడాది ఫిబ్రవరి 8న తెలుగు, మలయాళం, తమిళ భాషల్లో విడుదల కానుందని తెలిపారు.



న్యూఈవెంట్ బ్యూటీ మేఘా ఆకాష్

ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'విశ్వాసం'



అజిత్ నటించిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'విశ్వాసం'.. విడుదలకు సిద్ధమైంది.. ఈచిత్రం స్టోరీ గురించి ఆసక్తిక రమైన సమాచారం తెలిసింది.. అజిత్ , నయనతార ప్రేమలో ఎలా పడ్డాడు.. అలాగే 12 ఏళ్ల తర్వాత మళ్లీ వారిద్దరు ఎలా కలిశారు.. వారి కూతుర్ని ప్రతినాయకుడు జగపతిబాబు నుంచి ఎలా కాపాడుకున్నారు అనేదే ఈసినిమా స్టోరీ అని తెలుస్తోంది.. శివ తెరకెక్కించిన ఈచిత్రాన్ని సత్యజ్యోతి ఫిలిమ్స్ నిర్మించింది.. సంక్రాంతి కానుకగా ఈనెల 10న విడుదల కానుంది..

మరో మూవీ కోలీవుడ్‌లో రీమేక్

తేజస్ కంచెర్ల, తేజ్ కూరపాటి, దినేష్ తేజ్, అభినవ్ మేడిశెట్టి , దీక్షా నగార్కర్ , ప్రియా వడ్లమాని , హేమల్ ప్రధాన పాత్రల్లో శ్రీహర్ష కొనుగంటి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం హుషారు.. లక్కీ మీడియా పతాకంపై బెక్కం వేణుగోపాల్ నిర్మించిన ఈచిత్రం ఇటీవలే విడుదలైంది.. యూత్‌ఫుల్ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కిన ఈచిత్రం తాజాగా కోలీ వుడ్‌లో రీమేక్ కానుంది.. తేనవత్తు ఫేం వివికార్తీక్ తెరకెక్కించనున్న ఈచిత్రాన్ని కాస్మోస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఫణేంద్ర కుమార్ నిర్మించ నున్నారు.. ఒరిజినల్ వెర్షన్‌కు సంగీతం అందించిన రధాన్ ఈ రీమేక్‌కు కూడ సంగీతం అందిస్తున్నారు..



ఆడియెన్స్ మాత్రమే నిర్ణేతలు



సినిమా ఇండస్ట్రీలో అవకాశం అందని ద్రాక్షలాంటిది.. కష్టంతోపాటు లక్ ఉండాలంటారు అందరూ.. కానీ చిత్రపురి ఫిల్మ్‌ఫెస్టివల్ లాలెంట్ ఉన్న యుతను ప్రోత్సహిస్తూ అడుగు ముందుకు వేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్ కాంటెస్ట్ ఫార్మాట్ ను తిరగరాసి చరిత్ర సృష్టించింది. ఆడియెన్స్‌పోల్స్, ఆడియన్స్ వాయిస్తే కొత్త ఫార్మాట్‌కు తెరతీసింది.. ప్రపంచ మొదటి ఫార్మాట్ ఆన్‌లైన్ ఓటింగ్, వ్యూయింగ్‌ను రూపొందించింది.. ఇక్కడ ఆడియెన్స్ మాత్రమే నిర్ణేతలు .. ఎవరికి నచ్చిన ఫిల్మ్‌కి వారు ఓటు వేయవచ్చు.. ఆడియన్స్‌ను నచ్చిన టాప్ 10 ఫిల్మ్‌లకు న్యాయనిర్ణేతలు బహుమతులు అందజేస్తారు.. ఈకార్యక్రమం 25 రోజులు దాకా ఉంటుంది.. ప్రపంచ వ్యాప్తంగా 103 ప్లస్ ఇండియాలోని 8 స్టేట్స్, 14 భాషల్లో ఈ షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్ కాంటెస్ట్‌లో పాల్గొనున్నాయి.. ప్రతిభ ఉన్న యువత తాము తీసిన షార్ట్స్ ఫిల్మ్స్‌ను డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.చైతన్యపురిఫిల్మ్‌ఫెస్టివల్‌ఇండియా.ఇన్‌కు లాగ్ ఇన్ అయి తాము తీసిన ఫిల్మ్స్‌ను నేరుగా వెబ్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. ఈసారి ప్రపంచ రికార్డు సృష్టించటం లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు చిత్రపురి ఫిల్మ్‌ఫెస్టివల్ ఫౌండర్ కార్తీక్ సుంకరి, ఇన్‌చార్జి మణికంఠ వారణాసి, ఇన్‌చార్జి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

సాహితి

వార్త, ఖమ్మం, సోమవారం జనవరి 7 2019



'ప్రతిజ్ఞ' రచయితను మరచిపోయామా!

పాఠశాలల్లో రోజూ ఉదయం ప్రార్థనా సమయంలో విద్యార్థులు - వందేమాతరంతో పాటు 'భారతదేశం నా మాతృభూమి భారతీయులందరూ నా సహోదరులూ..' అనే ప్రతిజ్ఞ చేసిన తర్వాత రోజూవారీ బోధనా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. కాని ఇంత గొప్ప దేశభక్తిని నింపే ప్రతిజ్ఞ అక్షర శిల్పి పేరు మాత్రం వెలుగులోకి రాలేదు. మన జాతీయగీతం జనగణమన, జాతీయ గేయం వందేమాతరం, సమైక్యతాగీతం సారే జహాసేఅచ్ఛా వంటి గీతాలు భారతదేశ నైసర్గిక స్వరూపాన్ని, ఉనికిని అద్భుతంగా వర్ణించాయి. అలాగే ప్రతిజ్ఞ కూడా మనదేశ భౌగోళిక స్వరూపంతో పాటు ప్రజల స్థితిగతులను వర్ణించింది. విద్యార్థులలో అత్యంత దేశభక్తిని నింపుతున్న ప్రతిజ్ఞను నాయకులు, విజ్ఞులు సత్వరమే గుర్తించలేక పోయారా! ఆ రచయిత ఎవరో ఉమ్మడి రాష్ట్రంలో కొన్ని శతాబ్దాల పాటు తెలుసుకునే ప్రయత్నం జరుగకపోవడం విస్మయానికి గురి చేసింది.

తెలంగాణ ప్రభుత్వం 2015లో ప్రతిజ్ఞ రచయిత పేరును పాఠ్యపుస్తకాల్లో ముద్రించింది. ఆ రచయిత పేరు పైడి మర్రివెంకట సుబ్బారావు. ఆయన నల్లగొండ జిల్లా అన్నేపర్తి అనే గ్రామంలో రాంబాయమ్మ, రామయ్య దంపతులకు 1916, జూన్ 10న జన్మించాడు. వీరి విద్యాభ్యాసం నల్లగొండ పట్టణంలోనే జరిగింది. జాతీయ ప్రతిజ్ఞ రాసిన పైడిమర్రి తెలంగాణ వాసి కావడం గర్వకారణం. ఎటువంటి గుర్తింపు లభించని వీరి కుటుంబీకులు నల్లగొండలోనే ఉంటున్నారు. పైడిమర్రి సతీమణి వెంకటరత్నమ్మ 2013లో అనారోగ్యంతో మరణించింది.

1987లో తన మనవరాలు 3వ తరగతి పాఠ్యపుస్తకంలో 'ప్రతిజ్ఞ' కంఠస్తం చేస్తుంటే విని ఆశ్చర్యపోయాడు. తను రాసిన దానిని నోట్‌బుక్‌లో వెతికి సరిచూసుకున్నాడు. తను రాసిన ప్రతిజ్ఞలోని పదాలను కొన్నింటిని సవరించి, యధాతథంగా అమలు చేస్తున్నట్లుగా గమనించి తన కుటుంబ సభ్యులకు తెలియజేశాడు. పైడిమర్రి నిరాడంబరుడు,నిగర్వి. ప్రచారం అంటే గిట్టని అసాధారణ వ్యక్తిత్వం గల సాదాసీదా తెలంగాణ మనిషి. జనగణమన, వందేమాతరం తర్వాత అంతే ఆదరణ కలిగిన ప్రతిజ్ఞ, ఎందరో భావి భారత నిర్మాతలుగా తీర్చిదిద్దుతున్న దేశభక్తి గీతం అయినా, ఆ రచయిత పేరును విస్తృత పరచడం వెనుక ఆంతర్యమేమిటో! లేదా ఆయన తెలంగాణలో పుట్టిన పాపమో, శాపమో తెలియరాలేదు.

2010-12లో నల్లగొండ కథలు రాసే క్రమంలో రచయిత ఎలికట్టె శంకర్‌రావు పైడిమర్రి ఇంటికి వెళ్లినపుడు ఆయన కుటుంబీకుల ద్వారా ప్రతిజ్ఞ గురించి తెలిసింది.

పైడిమర్రి అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో ప్రభుత్వ ఖజానా శాఖలో ప్రభుత్వోద్యోగిగా చేరి, ఉపకోశాధికారి (ఎస్.టి.వో)గా పనిచేశారు. ట్రెజరి శాఖలో విశాఖపట్నం, నెల్లూరు, నిజామాబాద్, ఖమ్మం జిల్లాలో పనిచేసి 1971లో నల్లగొండలో జిల్లా కోశాధికారి (డి.టి.వో)గా పదవీ విరమణ చేశారు. 1962 చైనా యుద్ధ సమయంలో వీరు విశాఖపట్టణంలో ఉపకోశాధికారిగా విధులు నిర్వహిస్తుండగా చైనా విద్యార్థులు, యువకులు దేశభక్తికి కారణం వారి పాఠ్యాంశాలలో దేశభక్తిని పెంపొందించే అంశాలను పరిశీలించారు. మన విద్యార్థులకు కూడా అలాంటి దేశభక్తి అవసరమని భావించి ప్రతిజ్ఞకు రూపకల్పన చేశాడు. తను రాసిన దానిని కవి మిత్రుడు, ప్రముఖ సాహితీవేత్త తెన్నేటి విశ్వనాథానికి చూపించి దానిపై చర్చించారు. ఆ ప్రతిజ్ఞను తెన్నేటి విశ్వనాథంగారు అప్పటి విద్యాశాఖామంత్రి, సాహితీవేత్త అయిన పి.వి.రాజుకు సమర్పించారు. పైడిమర్రి ప్రతిజ్ఞ ఖచ్చితంగా దేశభక్తిని చాటిచెబుతుందని ధీమాతో నాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డితో పి.వి.రాజు చర్చించారు.

1963లో ముఖ్యమంత్రి ప్రతిజ్ఞను ప్రతి పాఠ్యపుస్తకాల్లో చేర్చే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు. 1965 తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రతిజ్ఞను ఆంగ్లంలో ముద్రించి, ఆ తర్వాత మిగతా భారతీయ భాషలన్నింటిలోనూ తర్జుమా చేసి పాఠ్యపుస్తకాల్లో (సెకండరీస్థాయి) ముద్రించి దేశవ్యాప్తంగా జాతీయ ప్రతిజ్ఞగా అమలు చేశారు. కాని ఈ విషయం పైడిమర్రికి తెలియదు. కారణం రచయిత పేరు ముద్రించబడలేదు. 1987లో తన మనవరాలు 3వ తరగతి పాఠ్యపుస్తకంలో 'ప్రతిజ్ఞ' కంఠస్తం చేస్తుంటే విని ఆశ్చర్యపోయాడు. తను రాసిన దానిని నోట్‌బుక్‌లో వెతికి సరిచూసుకున్నాడు. తను రాసిన ప్రతిజ్ఞలోని పదాలను కొన్నింటిని సవరించి, యధాతథంగా అమలు చేస్తున్నట్లుగా గమనించి తన కుటుంబ సభ్యులకు తెలియజేశాడు. పైడిమర్రి నిరాడంబరుడు, నిగర్వి. ప్రచారం అంటే గిట్టని అసాధారణ వ్యక్తిత్వం గల సాదాసీదా తెలంగాణ మనిషి.



జనగణమన, వందేమాతరం తర్వాత అంతే ఆదరణ కలిగిన ప్రతిజ్ఞ, ఎందరో భావి భారత నిర్మాతలుగా తీర్చిదిద్దుతున్న దేశభక్తి గీతం అయినా, ఆ రచయిత పేరును విస్తృత పరచడం వెనుక ఆంతర్యమేమిటో! లేదా ఆయన తెలంగాణలో పుట్టిన పాపమో, శాపమో తెలియరాలేదు. 2010-12లో నల్లగొండ కథలు రాసే క్రమంలో రచయిత ఎలికట్టె శంకర్‌రావు పైడిమర్రి ఇంటికి వెళ్లినపుడు ఆయన కుటుంబీకుల ద్వారా ప్రతిజ్ఞ గురించి తెలిసింది. ఆ తర్వాత పత్రికలు, టివి ఛానళ్ల ద్వారా పైడిమర్రి పేరు బహిర్గతమైంది. ఆ రచయిత శంకర్రావు 'ప్రతిజ్ఞ పదశిల్పి పైడిమర్రి'గా పుస్తకరూపం చేశారు.

2012-13లో విశాఖపట్టణంలో ప్రతిజ్ఞకు అర్ధశతాబ్ది ఉత్సవాలు జరిపారట! ఎందుకంటే పైడిమర్రి 1963లో అక్కడే ఎస్టీవోగా పనిచేస్తున్నప్పుడే ప్రతిజ్ఞ రాశారు. కాని రచయిత పేరును గానీ, అతడు తెలంగాణ వాడనీగాని ప్రస్తావనే రాలేదు. గురజాడ దేశభక్తి గేయం 'దేశమును ప్రేమించుమన్నా..' కంటే సుబ్బారావు రాసిన 'భారతదేశం నా మాతృభూమి..' అనే ప్రతిజ్ఞ దేశభక్తిలో తక్కువేమీ కాదు. అందుకే భారత ప్రభుత్వం జీవవైవిధ్యంపై ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నదనడానికి ఇటీవల ప్రతిజ్ఞలోనూ 'జంతువుల పట్ల దయతో ఉంటాను' అనే వాక్యాన్ని చేర్చింది. కాని రచయిత పేరును పాఠ్యపుస్తకాల్లో ముద్రించకపోవడం రాష్ట్ర విద్యాశాఖకే విస్మయం కలిగించింది. పైడిమర్రి ఒకవేళ ఆంధ్రాలో పుట్టి ఉంటే ప్రభుత్వం బిరుదులు, సత్కారాలు ఇచ్చి జయంతి, వర్ధంతి ఉత్సవాలు ఘనంగా జరిపేదేమో!

పైడిమర్రి మంచి రచయిత. బహుభాషావేత్త. ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ, పారసీ, సంస్కృతం భాషలలో ప్రావీణ్యం ఉంది. ఆయన 18వ ఏటనే 'కాలభైరవుడు' (1936) నవల రాశారు. దేవదత్తుడు, తులసీదాసు, త్యాగరాజు వంటి పద్యకావ్యాలు, బ్రహ్మచర్యము, గృహస్థ జీవితము, స్త్రీధర్మము, తార, శ్రీమతి అనే నాటకాలు రాశారు. సింగపురీ నృకేసరి శతకం, బాల రామాయణం, వెంకటేశ్వర స్తుతి మొదలైన రచనలు మరికొన్ని అనువాద రచనలు కూడా చేశారు. అప్పటి గోలకొండ, సుజాత, ఆంధ్రపత్రిక, భారతి, నవజీవన్, ఆనందవాణి పత్రికలలో వీరి రచనలు ప్రచురితమైనవి. వీరి పద్యాలు గోలకొండ కవుల సంచికలలోను, కథలు (నౌకరి' ఉషస్సు కధాసంకలనంలో వచ్చింది.

నల్లగొండలో 1945-46లో జరిగిన ఆంధ్రసారస్వత పరిషత్తు సభలలో కీలక పాత్ర పోషించారు. పైడిమర్రి 1971లో పదవీ విరమణ పొందిన తర్వాత ఆం.ప్ర.గురుకుల పాఠశాల, సర్వేలలో కొంతకాలం స్వచ్ఛందంగా పనిచేశారు. 1977-1988 మధ్య నల్లగొండ పార్కులో ఉచిత హోమియో వైద్య సేవలందించారు. ఆయన 1988, ఆగస్టు 13న అకాల మరణం పొందారు. మనమంతా భారతీయులమని ఘనంగా చాటిచెప్పడానికి ఆస్కారమున్న అతి కొద్ది గీతాలలో ప్రతిజ్ఞ ఒకటి. పాఠ్యపుస్తకాలలో గత అయిదు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా ముద్రింపబడుతూ ఉన్నది. రచయిత పేరు మాత్రమే అముద్రితము.

దేశభక్తుడు, ప్రతిభాశీలి, సృజనశీలియైన సుబ్బారావుకు సరైన గుర్తింపు సకాలంలో రాకపోవడానికి మొదట పాఠ్యపుస్తక నిపుణుల కమిటీ, తర్వాత ఉమ్మడి రాష్ట్ర విద్యాశాఖ నిర్లక్ష్యమనే చెప్పాలి. రాష్ట్ర ఆవిర్భావం తర్వాతనైనా మేధావులు మేల్కొని పైడిమర్రి పేరు 'ప్రతిజ్ఞ' రచయితగా పాఠ్యపుస్తకాల్లో 2015లో చేర్చినందుకు యావత్తు తెలంగాణ గర్వించదగ్గ విషయం. పాఠశాల విద్యార్థులతో పాటు ప్రజలలో కూడా ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద భావాలు పెరగాలంటే వందేమాతరం, జనగణమనతో పాటు ప్రతిజ్ఞ కూడా ముఖ్య సందర్భాలలో ఆలపించేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలి. అలాగే విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే ప్రయత్నం చేసిన ప్రతిజ్ఞ పైడిమర్రి సుబ్బారావు జయంతి అయిన జూన్ 10 తేదీన 'భారత ఆత్మగౌరవ' లేదా 'దేశ ఐక్యతా దినోత్సవం'గా పాటించడం సముచితం. అదే పైడిమర్రికి తగిన గుర్తింపు ఇచ్చినట్లవుతుంది.

- గుమ్మడి లక్ష్మీనారాయణ

కడియాలు




ఆమె వెళ్లిపోతున్నప్పుడు
వెండి కడియాలను వెంట పోనీయలేదు
వచ్చినప్పుడు తెచ్చుకున్నవి కావని
శీతాకాలం రాత్రి దింపుడు కళ్లెం కాడ
చలికి గడ్డకట్టిన మణికట్టు నుంచి
ఇద్దరు ముగ్గురు బల్మీటికి
పట్టువట్టి పట్టుకారుతో తీస్తున్నరు
జీవితాన్ని రంగరించి రంగరించి
చేయించుకున్న చేతి కడియాలవి
ఒక సామాన్యంగా విడివడటం లేదు
కట్టెసరుకున్న ఆ నల్లని రెక్కల మీన
పున్నమి చంద్రుని సమానం మెరుస్తున్నయి
తనకు లోకం మీద బియ్యం సాలినవని
పాడె మీద పరిశుభ్రంగా నిద్రిస్తున్నది
వెంట నడిచి వచ్చిన బలగం
చివరి చూపుల జ్ఞాపకాలు అవుతున్నారు
అందరి కళ్లలోను దుఃఖమేఘం
చెవిలో ఆఖరి పిలుపు తరువాత
భూమ్మీంచి దేహం గాలిలో కలిసింది
బిడ్డలు కొడుకులు సమస్త కుటుంబం
కంటికి ఏడుధారలై కదిలిపోయింద్రు
చేతి కడియాలు చేతి కట్టే కళ్లద్దాలు
చూసినప్పుడల్లా తల్లిరూపం సాక్షారం
మరో పుట్టుకకోసం
పండుపండి చెట్టు నుండి రాలిపోయింది!

- అన్నవరం దేవేందర్

* * * * * * * * * *

సమాధులు ప్రశ్నిస్తున్నాయ్!



ఏ దేశం పావన గంగామ తల్లి
జీవత్వంతో పునీతమైందో?
ఏ వేదభూమి నదీనదాల
ధర్మ తత్వంతో ధార్మికత
పరిఢవిల్లిందో!?
ఏ ధర్మక్షేత్రం కర్మక్షేత్రమై
వేదమాత జ్ఞానభిక్ష అందుకుందో?
ఏ పుడమి తల్లి వాత్సల్య స్పర్శతో
చరాచర జగత్తు పులకరించి
పూర్ణత్వం సంతరించుకుందో
ఆ ధరణి వేదనాదధ్వనులు దిగ్ దిగంతాల
ప్రకంపించి, అక్షర అంతర్వాహినులై
అంతరాంతరాల ధర్మ, సత్యపీఠమై,
విశ్వజనీనమైందో..
ఆ నేల తల్లి నెర్రెలించ్చి
వెర్రి మొక్కలకు పురుడు పోస్తోంది
విషసంస్కృతి బీజా వాపనం నేలను పరచుకుంది
తల్లీ! నీ వాత్సల్యాల నేల
నెర్రెలిచ్చింది చూడమ్మా
వికృత కేళీ వికలత్వం విశృంఖలంగా
వికార వికటాట్టహాసం చేస్తోంది
విను తల్లీ!
తల్లి తనాన్ని చెల్లి తనాన్ని
అంగట్లో వేలం వేస్తున్నారు
ఇదెక్కడి నీచసంస్కృతి?
సమాజం మూగనోము పట్టింది
మృగయా విలాసం కట్టుతప్పింది
అయ్యో! అమ్మా!
ముక్కలైన గుండెను సానుభూతుల
చిగురు దారాలతో
కుట్టుకుంటున్నావా?
పుడమి తల్లి పురిటి బిడ్డలకీ దుస్థితికి
కారణం ఎవరు?
బాల్యానికి లేదా భరోసా?
ఈ కీచక సంతతి ఆహుతి అవుతుందా?
అమ్మా! వింటున్నావా?
నా సమాధి ప్రశ్నలు
మానవ సమాజానికి 'ఆత్మ'
అంతరించి పోయిందా?
పలాయన వాదం జీవన ప్రమాణమైందా?
నా పుట్టుక హక్కును కాలరాసే హక్కు
మీకెవరిచ్చారు? ఇదేనా న్యాయస్మృతి?
సత్యానికి ఉరివేయటమేనా
మీ సమాజ జనశృతి?

- బి.ఎస్.నారాయణ దుర్గాభట్

కరుణ రసాత్మక కవి కృష్ణశాస్త్రి

నవరసాల్లో కరుణ రసం చాలా గొప్పది. కరుణ కలగడం, కలిగించడం, కరుణ పొందడం ఇవన్నీ మానవ జీవనంలో భాగాలైనా, కరుణ రసాత్మక భావాన్ని వ్యక్తం చేయడం అందరికీ రాదు. అందరికీ చేతకాదు. 'కరుణ కలిగేది మానవహృదయం' అని రాసిన కవి, ప్రేక్షకుల - శ్రోతల, పాఠకుల హృదయాల్లో నేటికీ కరుణ కలిగించగల కవి దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి. ఆయన 1897లో జన్మించారు. ఆయన రాసిన కృష్ణపక్షం 1925లో అచ్చయింది. 1941లో ఆయన రాసిన రచన మొదటిసారిగా బ్రహ్మ సమాజానికి (రాజారామ్మోహన్‌రాయ్ దీన్ని స్థాపించారు. తెలుగు ప్రాంతాన దీన్ని కందుకూరి వీరేశలింగం పంతులు శాఖలను వ్యాప్తి చేశారు) ప్రార్థనా గీతం అయింది. స్వర్గీయ బిఎన్‌రెడ్డిగారి 'మల్లీశ్వరి' చిత్రం ద్వారా తెలుగు చిత్ర రంగ ప్రవేశం చేశారు. రెడ్డిగారు అప్పటికే వాహినీ స్టూడియో అధినేత. ఆ చిత్రంలో ప్రతిపాట ఇప్పటికీ హిట్ సాంగే. 'కోతి బావకు పెళ్లంట' 'పిలిచినా బిగువటరా', 'ఆకాశవీధిలో హాయిగా ఎగిరేవు' ఇత్యాది పాటలు రాసిన ఆయన కలం ప్రేక్షకుల్ని ఇప్పటికీ చిత్రం చివరిదాకా చూడబుద్ధి వేస్తుంది. విసుగనిపించి లేచి పోవాలనిపించదు. శ్రీకృష్ణ దేవరాయలు కాలాన ఈ కథ జరిగినట్లు ఒక కల్పన. మాటలు, పాటలు అన్నీ శాస్త్రిగారివే. చారిత్రాత్మక చిత్రాల పట్ల ప్రేక్షకులకు ఆసక్తి అభిమానం, ఇష్టం ఆనాడు ప్రేక్షకుల కుండటం, కమ్మని (ర)సాలూరి రాజేశ్వరరావు సంగీతం, శాస్త్రిగారి సాహిత్య శైలులు, బొమ్మరాజు (పారువాయి) భానుమతి గాత్రమాధుర్యం, పాత్రలకు తగ్గట్లుగా ఎన్టీఆర్, (నాగరాజు) శ్రీవత్స (శ్రీకృష్ణదేవయాలు) మొదలగువారి నటన సహజత్వానికి దగ్గరగా ఉండటాన చిత్రం ఎన్నిసార్లైనా చూడాలనిపించే కళాఖండం నేటికీ మిగిలిపోయింది. ఇప్పటికీ టివిలో వస్తున్నా కాసేపు అన్ని పనులూ మానుకుని చూద్దాం అనిపించడానికి కృష్ణశాస్త్రి పాటల రచనా కౌశలమే కారణం.

ఆ రోజుల్లో చిత్రాలకు పాటలు రాసే కవులూ ఎవరూ గ్రామీణ జీవితాన్ని గాని, జానపద రీతుల్ని గాని మరిచేవారు కాదు. జానపద గేయరచనల ద్వారా వారు వాటిని ప్రస్ఫుటంగా ద్యోతకం చేసేవారు. అలాగే కృష్ణశాస్త్రి కూడ. సందర్భానికి, సన్నివేశానికి అనుగుణంగా పాటలు రాసే అవకాశం వచ్చినప్పుడు ఆయన కూడా గ్రామీణ జీవితం ప్రతిబింబించేలా రాసేవారు. 'బంగారు పంజరం'లోని 'ప్రయాగ నరసింహశాస్త్రి' ఆలపించిన 'నోమీ నోమన్నలాలో, నోమన్నలాలో చందమామ చందమామ'. 'గట్టుకాడ ఎవరో' పాటలు ఇందుకుదాహరణలు. 'నీ పదములె చాలు రామా!' గేయం ఆయన రాసినదే. మనుషుల మధ్య ముఖ్యంగా భార్యాభర్తల మధ్య అనుకూల దాంపత్యం సాగాలన్నా, కొనసాగాలన్నా, ఎలాంటి తరతమ భేదాలుండరాదని చాటి చెపుతూ ఆయన రాసిన పాట 'మంచి రోజులొచ్చాయి' చిత్రంలోని 'నేలతో నీడ అన్నది' పాట. 'సంపూర్ణరామాయణం'లో శబరి పాత్ర చాలా చిన్నది. ఆమె మనోభావాలను, శ్రీరామభక్తికే అంకితమైన ఆమె పారవశత్వాన్ని శ్రీరామ ఆరాధనలో ఉన్న శ్రద్ధాసక్తులను, ప్రగాఢ విశ్వాసాన్ని నాలుగు నిమిషాల పాటలో ఎంత చక్కగా, తన రచనాశైలితో హృద్యంగా కృష్ణశాస్త్రి 'ఎందుకో పైర గాలి ఎగిసి ఎగిసి పడుతోంది' అంటూ రచించి, ముదుసలి శబరి వ్యక్తిత్వాన్ని వ్యక్తీకరించారు.

కృష్ణశాస్త్రి రాసిన పాటలన్నీ ఒక ఎత్తు. 'సుఖదుఃఖాలు' చిత్రంలో 'ఇది మల్లెల వేళయనీ' పాట ఒక్కటే ఒక ఎత్తు. ఆ చిత్రంలో ఆ పాటలో ఆయన వ్యక్తపరచిన కరుణరస భావాలు, ఆ చిత్రం చూచిన ప్రతి ఒక్కరి హృదయాన్ని హత్తుకున్నాయి. కంటతడి పెట్టించాయి. నేటికీ పెట్టిస్తాయి.

ఆ రోజుల్లో చిత్రాలకు పాటలు రాసే కవులూ ఎవరూ గ్రామీణ జీవితాన్ని గాని, జానపద రీతుల్ని గాని మరిచేవారు కాదు. జానపద గేయరచనల ద్వారా వారు వాటిని ప్రస్ఫుటంగా ద్యోతకం చేసేవారు. అలాగే కృష్ణశాస్త్రి కూడ. సందర్భానికీ, సన్నివేశానికి అనుగుణంగా పాటలు రాసే అవకాశం వచ్చినప్పుడు ఆయన కూడా గ్రామీణ జీవితం ప్రతిబింబించేలా రాసేవారు. 'బంగారు పంజరం'లోని 'ప్రయాగ నరసింహశాస్త్రి' ఆలపించిన 'నోమీ నోమన్నలాలో, నోమన్నలాలో చందమామ, చందమామ'. 'గట్టుకాడ ఎవరో' పాటలు ఇందుకుదాహరణలు. 'నీ పదములె చాలు రామా!' గేయం ఆయన రాసినదే. మనుషుల మధ్య ముఖ్యంగా భార్యాభర్తల మధ్య అనుకూల దాంపత్యం సాగాలన్నా, కొనసాగాలన్నా, ఎలాంటి తరతమ భేదాలుండరాదని చాటి చెపుతూ ఆయన రాసిన పాట 'మంచి రోజులొచ్చాయి' చిత్రంలోని 'నేలతో నీడ అన్నది' పాట. 'సంపూర్ణరామాయణం'లో శబరి పాత్ర చాలా చిన్నది. ఆమె మనోభావాలను, శ్రీరామభక్తికే అంకితమైన ఆమె పారవశత్వాన్ని శ్రీరామ ఆరాధనలో ఉన్న శ్రద్ధాసక్తులను, ప్రగాఢ విశ్వాసాన్ని నాలుగు నిమిషాల పాటలో ఎంత చక్కగా, తన రచనాశైలితో హృద్యంగా కృష్ణశాస్త్రి 'ఎందుకో పైర గాలి ఎగిసి ఎగిసి పడుతోంది' అంటూ రచించి, ముదుసలి శబరి వ్యక్తిత్వాన్ని వ్యక్తీకరించారు.



లలిత సంగీతానికనుగుణంగా గేయాలను రాయడంలో ఆయనకు ఆయనే సాటి. లలిత సంగీతం నేర్చుకునే వారు ఎవరైనా ఆయన గేయాలను తప్పక నేర్చుకునేవారు ఎవరైనా ఆయన గేయాలను తప్పక నేర్చుకుంటారు. ఆయన రాసిన గేయాలలో 'జయజయజయ ప్రియాభారత జనయిత్రీ దివ్యధాత్రి' గేయం 'బుల్లెట్' చిత్రంలో వాడుకోబడగా, మరో గేయం 'ఆకులో ఆకునై' మేఘసందేశం' చిత్రంలో ఉపయోగించారు. 'భాగ్యరేఖ'లోని (నీ ఉండేదా కొండపై) పాట, 'భక్తతుకారం'లోని (ఘనాఘనసుందరా', 'బంగారుపాప'లోని (తాధిమి తకధిమితోలు బొమ్మా) పాట, 'రాజమకుటం'లోని 'సడిసేయకో గాలి' వంటి పాటలు, 'ఉండమ్మా బొట్టుపెడతా'లోని ఎందుకీ సందెగాలి' వంటి పాటలు, 'రంగులరాట్నం'లోని పాట, 'పూజాఫలం'లోని పాటలు ఆయనను చిత్రరంగాన కొద్దికాలం గేయకవిగా నిలిపాయి. 'ఏకవీర'లోని ప్రతిరాత్రి వసంతరాత్రి పాట, 'మేఘసందేశం'లోని (ఆకాశదేశాన) పాట, 'సీతామాలక్ష్మి'లోని (మావిచిగురు తినగానే) పాట, 'ఉండమ్మా బొట్టుపెడతా'లోని 'అడుగడుగున గుడి ఉంది వంటి మొత్తం పాటలు ఆయన కలం ప్రతిభకు, పదునుకు కొన్ని మచ్చుతునకలు మాత్రమే

ఆయన ఆకాశవాణిలోనూ ఉద్యోగం చేశారు. ఆయన రాసిన కావ్యాలలో 'కృష్ణపక్షం', 'ప్రవాసం', 'ఊర్మశి', 'అభినవవేమన', మరెన్నో నాటికలు, దేశభక్తి గేయాలు, ప్రసంగాలు, నాటకాలు, ఖండికలు ఉన్నాయి. ఆయన అందుకున్న అవార్డులెన్నో. కానీ, ప్రేక్షకులు - శ్రోతలు -సాహిత్యాభిమానులు, పాఠకులు ఇచ్చే అవార్డులు నేటికీ ఆయనకు 'జ్ఞానపీఠం' కన్నా, 'కాళిదాసు సమ్మాన్' కన్నా మిన్న. 'దేవులపల్లి' ఇంటి పేరుతో నేడు ఎందరో ఉన్నారు. కానీ ఆ ఇంటిపేరు చెప్పగానే చప్పున ఎవరికైనా ముందుగా గుర్తొచ్చేదీ, ఆయన పాటల ద్వారా ఆయన్ని నేడూ మనం మన జ్ఞాపకాల దొంతరలో శాశ్వతస్థానం సంపాదించిందీ ఆయన సాహిత్యాభిలాష. ఆయన స్వర్గస్థులైంది 1982లో.

- డా.దేశిరాజు లక్ష్మీనరసింహారావు

రచనలకు ఆహ్వానం

ప్రాచీన, ఆధునిక సాహిత్యరీతులు, విశ్లేషణలు, పరిశోధనలు, విమర్శలు,కవితలు, సాహితీవేత్తల పరిచయాలు, సమకాలిక అంశాలు, ఇతర సాహితీ వ్యాసాలు 'సాహితి' శీర్షికకు పంపవచ్చు. రచనలు క్లుప్తంగా , వ్యావహారిక భాషలో ఉండాలి.

చిరునామా:ఎడిటర్, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

ఇ మెయిల్: features@vaartha.com

కమోడిటీ మార్కెట్లపైనే ఇన్వెస్టర్ల ఫోకస్!



ముంబై, జనవరి 6: 2018లో కమోడిటీ రంగం పూర్తిగా నిరాశపరిచిందనే చెప్పాలి. ఆయిల్, రాగి, కాఫీ, చక్కెర వంటి రంగాలు భారీ నష్టాలతో ఈ 2018 ముగించాయి. మరి ఈ కొత్త సంవత్సరంలో కమోడిటీస్ రంగం ఎలా ఉండబోతుంది. ముడి సరకు విషయంలో, దిగుమతులు, ఎగుమతుల వంటి వాటి గమనంపైనే కమోడిటీస్ రంగం భవిష్యత్తు ఆధారపడి ఉంటుందా? లేక కొత్త సంవత్సరంలో ఈ రంగం పెరుగుతుందా? రానున్న కొద్ది వారాల్లో అమెరికా చైనా వాణిజ్య వివాదాలు మళ్లీ తెరపైకి రానుంది. సూక్ష్మ ఆర్థిక రంగం స్థితిగతులు, ప్రపంచ బ్యాంకు యొక్క గ్లోబల్ ఎకనామిక్ రిపోర్ట్ వంటివి కమోడిటీస్‌పై ప్రభావం చూపనున్నాయని ఎనలిస్టులు భావిస్తున్నారు. గత సంవత్సరం ఆయిల్ రంగం పూరి_్తగా ఒడుదుడుకులకు లోనైంది. బ్రెంట్ క్రూడాయిల్ ధర పతనం, ఒపెక్ దేశాల ముడి చమురు ఉత్పత్తులపై స్వీయ నియంత్రణ, ఇరాన్ మీద అమెరికా ఆంక్షలు వంటివి ఆయిల్ పరిశ్రమను భయాందోళనలకు గురిచేశాయి. ఇక ఈ సంవత్సరం 2019 లో ఆయిల్ రంగం కొంత ఆశాజనకంగా కనిపిస్తుందని ఎనలిస్టులు భావిస్తున్నారు. ఒపెక్ దేశాల ప్రతి

నిధుల సమావేశం ఏప్రిల్ నెలలో జరగనుంది. అప్పటికి క్రూడాయిల్ ధరల మీద వాటికి నియంత్రణ రావొచ్చు. బ్రెంట్ క్రూడ్ బ్యారల్ 68డాలర్ల వరకూ రావొచ్చని ఆయిల్ విశ్లేషకులు భావిస్తున్నారు. గత ఏడాది కూడా బంగారం కొంత ఆశాజనకంగానే కనబడ్డా, అప్పుడప్పుడు స్వల్ప ఒడుదుడుకులకు లోనైంది. ఈక్విటీ మార్కెట్లు పూర్తి అస్థిరతతో ఉన్నప్పుడు ఇన్వెస్టర్ల చూపు బంగారంవైపే మళ్లుతుంది. దాంతో ఈ ఏడాది బంగారం ధరలు భారీగా మెరిసాయి. గ్లోబల్ మార్కెట్లలో కూడా బంగారం ధరలు కొంత పెరుగుతున్నాయి కాబట్టి ఈ రంగంలో పెట్టుబడులు పూర్తిగా సురక్షితమనే బ్రోకరేజ్ సంస్థలు భావిస్తున్నాయి. అమెరికా ఫెడ్ రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్లను పెంచకపోతే, బంగారం విషయంలో మరింత పురోగతి కనబడవచ్చు. గ్లోబల్ మారె ్కట్ల మందగమనం కూడా బంగారం మీద పెట్టుబడులు పెట్టడానికి మరో కారణం కావచ్చు. దేశీయంగా కూడా బంగారాకి గిరాకీ పెరగడం కూడా కలిసొచ్చే అంశమే. ప్రస్తుతం న్యూయార్క్ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 1290.82డాలర్లు కాగా, రానున్న రోజుల్లో ఇది 1350డాలర్లకు చేరుకోవచ్చని ఎనలిస్టులు భావిస్తున్నారు. అదేవిధంగా 2015 నుంచి రాగికి గిరాకి తగ్గింది. ప్రతి త్రైమాసికంలోనూ పతనం అవుతూ వస్తున్న షేర్లు ఈ రంగానివే. గ్లోబల్ వృద్ధిరేటు మందగించడం కూడా రాగికి కష్టాలు తెచ్చిపెట్టింది. అమెరికా, చైనా ట్రేడ్‌వార్ కూడా రాగి పరిశ్రమకు ప్రతికూలంగా మారింది. అయితే, ఈ సంవత్సరం మార్కెట్ల సూచిలు అందించే మద్దతుతో రాగి పరిశ్రమ నిలదొదక్కుకునే ఛాన్స్ ఉందంటున్నారు ఎనలిస్టులు. ఇప్పటికీ ఇన్వెస్టర్లు రాగి మీద పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపించడం ఇక్కడ విశేషం. లండన్ మెటల్ ఎక్ఛేంజీలో కాపర్ గత దశాబ్దకాలపు కనిష్టానికి ట్రేడ్‌అవుతోంది. కానీ, గత సంవత్సరం కాపర్ ఉత్పత్తులను పరిశీలిస్తే, ఈ రంగంలో విక్రయాలు మరింత పెరగొచ్చని ఎనలిస్టులు భావిస్తున్నారు. అంతర్జాతీయ కాపర్ స్టడీ గ్రూప్ సర్వే ప్రకారం 2018 సెప్టెంబర్ నాటికి దాదాపు 595,000టన్నుల కాపర్ సరఫరా జరిగింది. ఒకవేళ చైనా, అమెరికా ట్రేడ్‌వార్ ముగిసి, సయోధ్య ఏర్పడినా, లేదా కొంత సద్దుమణిగినా, కాపర్ పెరగడం ఖాయం అంటున్నారు బ్రోకరేజ్ నిపుణులు. 5,833డాలర్ల నుంచి 6,400డాలర్ల వరకూ పెరగొచ్చని వారి అంచనా. అమెరికా నుంచి అధికంగా ఎగుమతులు జరిగేవి సోయా ఉత్పత్తులే. అమెరికా నుంచి అధికంగా చైనాకు ఎగుమతి అయ్యే వాటిలో కూడా సోయాబీన్స్‌దే అగ్రస్థానం. గత సంవత్సరం అమెరికా చైనా ట్రేడ్‌వార్ వల్ల ఎక్కువగా నష్టపోయిందీ సోయా రంగమే. 2019లో యుఎస్, చైనాల మధ్య ఎగుమతులు, దిగుమతుల మీద సుంకాలు తగ్గితే కనుక సోయారంగం తిరిగి పెరుగుతుంది. రానున్న కొద్ది రోజుల్లో జరిగే అమెరికా, చైనా అధికారుల మధ్య చర్చల విషయంలో అమెరికన్ సోయా రైతులు ఎంతో ఆతృతగా ఉన్నారు. చర్చల సఫలమైతే, వారి సోయా ఎగుమతుల మీద సుంకాలు తొలగిపోతాయి. ఈ రెండు దేశాలే కాకుండా బ్రెజిల్ సోయా ఉత్పత్తుల ఎగుమతిదారులు కూడా అమెరికా చైనా చర్చల ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. ఏ మాత్రం సానుకూలత ఉన్నా సోయారంగం విజృంభిస్తుందని ఎనలిస్టులు అంచనా వేస్తున్నారు. అమెరికా ఆంక్షల నేపథ్యంలో చైనా నుంచి ఎగుమతి అయ్యే పోర్క్‌మీట్ రంగం తీవ్రంగా ప్రభావితం అయింది. ప్రపంచంలో ఉన్న పందుల్లో 50శాతం పందులు ఒక్క చైనాలోనే ఉన్నాయి. ఎగుమతులు లేక దాదాపు 400మిలియన్ల పందులు చైనాలో ఉండిపోయాయి. అమెరికాకు ఎగుమతులు నిలిచిపోవడంతో చైనాలో పందుల సంతతి పెరిగి వాటికి ఇప్పుడు ఆఫ్రికన్ స్వైన్ ఫ్లూ జబ్బులు చట్టుముడుతున్నాయి. దీంతో పోర్క్ ఎగుమతి దారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ఆఫ్రికన్ స్వైన్‌ఫ్లూ పందులకు ప్రాణాంతకంగా పరిణమించింది. ప్రస్తుతం చైనాలో దాదాపు 73,000పందులకు ఈ రోగం సోకినట్లు సమాచారం. ఒకవేళ అమెరికాతో చర్చలు విఫలమైనా, 2019 సంవత్సరంలో పోర్క్ ఎగుమతులను ఆసియా దేశాలకు మళ్లించాలని చైనా భావిస్తుంది. చికెన్‌కు దీటుగా పోర్క్ మీట్‌ను జపాన్, కొరియా వంటి ఆసియా దేశాలకు ఇతర మధ్యప్రాచ్య దేశాలకు తన ఎగుమతులను పెంచాలని చైనా భావిస్తోంది.

మార్కెట్లకు ఇక త్రైమాసిక ఫలితాలే దిక్సూచి!

ముంబై, జనవరి 6: దేశీయ స్టాక్ మార్కెట్లకు ఇక నుంచీ మూడవ త్రైమాసిక ఫలితాలు దిక్సూచిగా నిలవనున్నాయి. ఈ వారం ఐటి దిగ్గజాలతోపాటు పలు బ్యాంకులు కూడా పనితీరు వెల్లడించనున్నాయి. సాఫ్ట్‌వేర్ సేవలకు దేశంలోనే నంబర్‌వన్ పొజిషన్‌లో ఉన్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) ఈ నెల 10న ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక ఫలితాలు విడుదల చేయనుంది. ఇదే విధంగా ఐటి సేవల మరో దిగ్గజం ఇన్ఫోసిస్ 11న ఫలితాలను ప్రకటించనుంది. ముఖ్యంగా ఇన్ఫోసిస్ ఆదాయ అంచనాలు సెంటిమెంటుపై ప్రభావాన్ని చూపే అవకాశమున్నట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ సంవత్సరం మూడవ త్రైమాసిక ఫలితాలు ఐటి సేవల సంస్థ టాటా ఎలక్సీ మంగళవారం ప్రకటించనుండగా, ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ సంస్థ ఇండస్ ఇండ్ 9న బంధన్ బ్యాంకు 10న కర్ణాటక బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రా 11న పనితీరు వెల్లడించనున్నాయి. కాగా ఈ వారం నవంబర్ నెలకు పారిశ్రామికోత్పత్తి గణాంకాలు 11న విడుదల కానున్నాయి. అక్టోబర్‌లో ఐఐపి 8.1శాతం పెరిగింది. సోమ, మంగళవారాల్లో అమెరికా, చైనా మధ్య మంత్రివర్గ స్థాయిలో



వాణిజ్య వివాద పరిష్కారచర్చలు జరగనున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన ఈ రెండు దేశాల మధ్య ఏడాదికాలంగా వాణిజ్య యుద్ధాలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. దీంతో ప్రపంచ ఆర్థిక మందగమన సంకేతాలు కూడా వెలువడుతున్నాయి. దీంతో ఈ చర్చలకు అధిక ప్రాధాన్యమున్నట్లు నిపుణులు పేర్కొన్నారు. మరోపక్క డిసెంబరునెలకు అమెరికా వ్యవసాయేతర ఉపాధి వివరాలు, నవంబరు వాణిజ్య గణాంకాలు వెలువడనున్నాయి. ఈ దారిలోనే జపనీస్ కన్జ్యూమర్ కాన్ఫిడెన్స్, చైనా, యుఎస్‌ల ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా విడుదలకానున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు, విదేశీ మార్కెట్లలో నెలకొనే ట్రెండ్, డాలరుతో మారకంలో రూపాయి కదలికలు, విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు, దేశీయ ఫండ్స్ పెట్టుబడుల తీరు వంటి పలు ఇతర అంశాలు కూడా దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రెండ్‌ను నిర్దేశించనున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. గత వారం ఐఫోన్ల దిగ్గజం ఆపిల్, చైనాలో అమ్మకాలు తగ్గడంతో డిసెంబరు త్రైమాసికంలో గైడెన్స్‌లో కోత పెట్టింది. దీంతో అమెరికా స్టాక్ మార్కెట్లలో విక్రయాలు భారీగా జరిగాయి.

మహారాష్ట్రలో ఉల్లి రైతుల కడగండ్లు వర్ణనాతీతం

ముంబై, జనవరి 6: గత సంవత్సరం ఆఖరి మూడు నెలల్లో తీవ్ర ఇబ్బందులకు గురైన ఉల్లి ఉత్పత్తిదారుల కష్టాలు వారిని వెంటాడుతునే వున్నాయి. ముఖ్యంగా మహారాష్ట్రలో ఉల్లి రైతుల ఇబ్బందులు వర్ణనాతీతం. ఎంత డిస్కౌంట్ ఇచ్చినా, ఉల్లి నిల్వలు తరగటం లేదు. పై పెచ్చు గుట్టలు గుట్టలుగా పాత స్టాక్ మిగిలిపోతూనే వుంది. రాష్ట్రంలో అతి పెద్దదైనా నాసిక్ మార్కెట్ బై వన్ గెట్ వన్ పద్ధతిలో ఉల్లి ఉత్పత్తులను అమ్మేస్తున్నా కొనే నాదుడు కరువయ్యాడు. ఒక క్వింటాలు కొత్త పంట కొంటే, ఒక క్వింటాల్ పాత పంట ఇచ్చేయ్యడం ప్రారంభించాడు. ఈ బైవన్ గెట్ వన్ ఫ్రీ పద్ధతి అవలంబిస్తే పాత స్టాక్ అంతా అమ్ముడు పోగా కొత్తగా నిల్వలు పేరుకపోవని ప్రభుత్వం కూడా భావిస్తుంది. గతపంట ఇపుడు అమ్ముడుపోకపోతే మరేందుకు పనికి రాకుండా పోతుందని అందువల్ల క్వింటాళ్ 100 నుంచి 300వందల లోపు అమ్మేస్తున్నారని. ఒక క్వింటాల్ కొంటే మరోక క్వింటాల్ ఫ్రీగా ఇస్తున్నారని రైతులు చెబుతున్నారు. రీటైల్ మార్కెట్లో కిలో రూపాయికి తగ్గకుండా చూడాలన్నదే తమ మొదటి కర్తవ్యమని రైతులు అంటున్నారు. అగ్రికల్చర్ మార్కెట్ కమిటి చైర్మన్ మాట్లాడుతూ నిల్వలు విపరీతంగా పేరిగిపోయా



యని వాటిని అమ్మక పోతే రైతుల పరిస్థితి మరింత ధీనాతిదీనంగా మారిపోతుందని అన్నారు. అంతేకాకుండా పాత నిల్వల్ని తగ్గించుకోకపోతే కొత్తగా వచ్చిన పంట నిల్వచేసేందుకు చోటే దొరకదని, అందువల్లే గొడవ్‌లను ఖాళీ చేసేందుకు ఏదో రేటుకి తేగ నమ్మవలసివస్తుందని అని అన్నారు. మహారాష్ట్రలో పరిస్థితి ఇలాగా వుండగా, కర్ణాటక, మధ్యప్రదేశ్‌లో ఈ సంవత్సరం అనుకున్న దానికంటే ఎక్కువ ఉత్పత్తి అయ్యింది. మహారాష్ట్ర ప్రభుత్వం కిలో ఉల్లికి 2రూపాయల సబ్సిడీని ప్రకటించింది. ముఖ్యంగా నవంబర్ 1వతేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ఉల్లి రైతులు అమ్మిన సరుకంతా సబ్సిడీ రేటుతో ప్రభుత్వం కొనుగోలుచేసింది. దీని వల్ల 3లక్షల మంది ఉల్లి రైతులు కోంత వరకు తమ సరుకును అమ్ముకోగలిగారు. స్థానిక ప్రాంతీయ పత్రికలలో వచ్చిన కొన్ని వ్యాసాలు ఉల్లి రైతులను కూడా దెబ్బతీసింది. ఈ సంవత్సరం ఉల్లి దిగుబడి బాగా తగ్గిపోతుందని రైతులు తక్కువ పంట పండించడం వల్ల డిమాండ్ ఏర్పడి రేటు బాగా వస్తుందని మొదట్లో వ్యాసాలు రాశారు. దీంతోఆశపడ్డ ఉల్లి రైతులంతా తమ సరుకును నిల్వ ఉంచి ఆ తరువాత మంచి రేట్లకు అమ్ముకోవచ్చునని భావించారు. కానీ పరిస్థితి మాత్రం దీనికి విరుద్ధంగా తయారైంది. ఉల్లి పంట ఎక్కువ పండటమే కాక, నిల్వలు కూడా బాగా పెరిగిపోయాయి. దీంతో రేట్లు పేరగడం మాట దేవుడేరుగు, గిట్టుబాటు ధర లభించడం కూడా కష్టమైంది. సాధారణంగా సంవత్సరంలో 2సార్లు ఉల్లి మార్కెట్లో కి వస్తుంది. మొదటి పంట అక్టోబర్‌లోను, రెండవ పంట మార్చ్‌లో ను మారెట్లోకి వస్తుంది. మార్చిలో వచ్చే ఉల్లి చెడిపోకుండా కనీసం 6నెలల కాలం నిల్వ ఉండగలదు. అదే అక్టోబర్‌లో వచ్చే ఉల్లి ఏమాత్రం నిల్వ ఉండకుండా పాడైపోతూ వుంటుంది. ఈ రెండు పంటలు సకాలంలో అమ్ముకోకపోతే రైతు దెబ్బ తినడం కాయం. రైతులు ఆశించిన ధరలు ఏన్నడూ పెరగలేదు. కర్ణాటకలో మాత్రం మహారాష్ట్రతో పోల్చితే ఉల్లి రైతు పరిస్థితి కొంత మెరుగే. అక్కడ ప్రభుత్వం ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టి ఉల్లిని కోనుగోలు చేసింది. క్వింటాళ్లకు 200 చోప్పున సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకుంది. దీనివల్ల ఆశించిన 700 రూపాయల మద్దతు ధర లభించింది. ప్రతి రైతు వద్దనుంచి 75 క్వింటాళ్ల ఉల్లిని ప్రభుత్వమే కోనుగోలు చేసింది. దీని వల్ల అక్కడి రైతుల ఇబ్బందులు తీరాయి. కాని మహారాష్ట్రలో పరిస్థితి దీనికి భిన్నంగా వుంది.

బులియన్ ధరలు

	6 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32000	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	30120	30440
వెండి .999 (కేజీ)	39570	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31990	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	30110	30420
వెండి .999 (కేజీ)	39568	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10గ్రా)	31980	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజీ)	39572	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32010	32340
22 క్యారెట్లు (10గ్రా)	30130	30460
వెండి (కేజీ)	39567	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజీ)	39570	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10గ్రా)	31560	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజీ)	39570	41528

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	426	Hyderabad
నెక్ రేట్లు (7 - 1 - 2019) (రిటైల్ ధర రూ.5.00	NECC RATES (Retail Price Rs.5.00)	
విజయవాడ	453	Vijayawada
గోదావరి	453	Godavari
విశాఖపట్నం	458	Visakha
వరంగల్	441	Warangal
చిత్తూరు	448	Chittoor
చెన్నై	445	Chennai
ముంబయి	494	Mumbai
న్యూఢిల్లీ	460	New Delhi
కోల్‌కతా	492	Kolkata
బెంగళూరు	445	Bangalore
నమక్కల్	430	Namakkal

నెస్లే మాగీకి క్లీన్ చిట్

న్యూఢిల్లీ,జనవరి 5: తాము ఉత్పత్తి చేసే మాగీ ఎంత రుచికరమైందే కాక, క్షేమకరమైనదని దాంట్లో సీసం పాళ్లు ఎక్కువ శాతం లేవని ప్రజలకు తెలియజేస్తు నెస్లేఇండియా కంపెనీ వచ్చే వారం నుంచి వివిధ పత్రికల్లో పెద్ద ఎత్తున ప్రకటనలు జారీ చేయనున్నది. నిజానికి గత మూడెళ్ల కాలం నుంచి నెస్లే మాగీ మీద చేడు ప్రచారం జోరుగానే సాగుతున్నది. అయితే మైసూర్ లోని స్వి ఫ్టీ (సెంట్రల్ ఫుడ్ టెక్నాలాజికల్ ఇన్‌స్టిట్యూట్) నెస్లే మాగీ కి క్లీన్ చిట్ ఇవ్వడంతో కంపెని ప్రజల్లో ఉన్న అపోహాలన్ని పోగట్టడానికి నడుంకట్టింది. సుప్రీం కోర్టు గత గురువారం నాడు స్విఫ్టీ నివేదిక ఆదారంగా తుది తీర్పు చెప్పడంతో నెస్లే తన ప్రచారాన్ని ఉదృతం చేసేందుకు నిర్ణయించింది. 2015లో మ్యాగీని ఉత్పత్తిచేసే నెస్లే మీద మొదటిసారిగా ఆ మాగీలో సీసం పాళ్లు ఎక్కువగా వున్నాయని అది తినడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుందని ఆరోపణలు వచ్చాయి. దాంతో కేంద్ర ప్రభుత్వం ఆ కంపెనీ మీద దావా వేసింది. కంపెనీ ఉత్పత్తి చేసిన నమూనాలను మైసూర్‌లోని పరిశోధనా సంస్థకు పంపగా వాటిని పరీక్షించిన ఆ సంస్థ మాగీలో కలుషితమైన పదార్థాలు ఏవీ లేవని అవీ ప్రమాధకరమైనవి కాదని నివేధిక ఇచ్చింది. ఆ నివేదిక ఆదారంగా సుప్రీం కోర్టు తుది తీర్పును వెల్లడించింది. అయితే ప్రజలలో ఏర్పడిన ఆపోహలను తొలగిం చేందుకు అటు పత్రికల్లోనూ, ఇటు సోషల్ మీడియాలోనూ ప్రచారాన్ని ముమ్మరం చేయాలని నేస్లే కంపెని నిర్ణయం గైకోంది. స్విస్ దేశానికి చెందిన నెస్లే కంపెనీ ఉత్పత్తుల్లో అత్యధికంగా అమ్ముడుపోయే మాగీ మొత్తం మార్కెట్లో నిన్‌స్టాంట్ న్యూడిల్స్‌లో 60% వాటాను కలిగింది. దుష్ప్రచారంతో కొంత ఇబ్బందులను ఎదుర్కొన్న నెస్లే వాటిని అధికమించి తిరిగి మార్కెట్ షేర్ ను దక్కించుకోవాలని కంకణం కట్టుకుంది.



వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	92
డ్రెస్స్‌డ్	(Dressed)	114
విత్ స్కిన్	(with skin)	165
స్కిన్‌లెస్	(Skinless)	188

క్రెడిట్‌కార్డు వినియోగంలో జరజాగ్రత్త!



న్యూఢిల్లీ, జనవరి 6: క్రెడిట్ కార్డు, ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికీ అవరసమైంది. డెబిట్ కార్డు సరిగ్గా వాడతారో లేదో, తెలియదు కానీ, క్రెడిట్ కార్డును ప్రతీచోటా వాడేవాళ్లు ఉన్నారు. అయితే జాగ్రత్తగా, ఆర్థిక క్రమశిక్షనతో క్రెడిట్ కార్డు ఉందా?ఎలా వాడితే మీకు ఉపయోగకరం? క్రెడిట్ కార్డును వాడుతూ మంచి క్రెడిట్ స్కోర్ ఎలా పొందాలి? తెలుసుకుందాం. క్రెడిట్ లిమిట్ దాటకుండా చూడండి: మీ క్రెడిట్ లిమిట్ ఎంత అన్న విషయాన్ని మీకు గుర్తుంచుకోవాలి. ఒక వేళ మీ లిమిట్ కంటే ఎక్కువగా వాడారంటే జరిమానా చెల్లించాల్సి వస్తుంది. ఓవర్ లిమిట్ ఫీజు పేరుతో బ్యాంకు ఛార్జీలు వసూలు చేస్తుంది. మీరు ప్రతీ నెల ఖర్చు చేయాలనుకునే దానికన్నా 3 నుంచి 4రెట్లు ఎక్కువ లిమిట్ వచ్చే క్రెడిట్ కార్డులే తీసుకోండి. క్రెడిట్ కార్డును సమర్థవంతంగా వాడటం అంటే, మీ వినియోగం చాలా తక్కువగా ఉండాలన్న విషయం మర్చిపోవద్దు. క్రెడిట్ కార్డు ఫీజులు: క్రెడిట్ కార్డులో చాలా ఫీజులుంటాయి. వాటిపై అవగాహన పెంచుకోవాలి. జాయినింగ్, యాన్యువల్, లేట్ పేమెంట్, కాష్య అడ్వాన్స్, రివార్డ్స్ రిడింప్షన్ ఫీజులుంటాయి. జాయినింగ్, వార్షిక ఫీజులు రూ.250నుంచి 4500మధ్య ఉంటాయి. జాయినింగ్, వార్షిక ఫీజులు లేని కార్డుల్ని ఎంచుకోండి. క్రెడిట్ కార్డులు, రివార్డ్ పాయింట్స్: రివార్డ్ పాయింట్స్ కోసమే క్రెడిట్ కార్డు ఉపయోగించకూడదు. మీ అవసరాలకు మాత్రమే క్రెడిట్ కార్డు వాడండి. సమయానికి బిల్లులు చెల్లించండి. వాటి ద్వారా వచ్చే రివార్డ్ పాయింట్స్‌ని ఉపయోగించుకోవచ్చు. ఇక క్రెడిట్ కార్డులు ఉపయోగిస్తే కొన్ని బ్యాంకులు క్యాష్‌బ్యాక్స్ కూడా ఇస్తాయి. వాటిని మీకు తగినట్లు ఉపయోగించుకోండి. గడువు లోపు మొత్తం చెల్లించండి: క్రెడిట్ కార్డు వాడితే ఆ బిలుల చెల్లించేందుకు మీకు గ్రేస్ పీరియడ్ లభిస్తుంది. దీనికి వడ్డీ ఏమీ చెల్లించాల్సిన అవసరం లేదు. బ్యాంకుల్ని బట్టి 30నుంచి 60రోజుల గడువు దొరుకుతుంది. అయితే డ్యూడేట్ కన్నా ముందే మొత్తం బిల్లు చెల్లించడం మంచిది. మినిమమ్ పేమెంట్ చేస్తే చాలా అనుకోకూడదు. క్రెడిట్ కార్డుపై ఇఎంఐ సదుపాయం: ఫ్రిజ్, వాషింగ్ మెషిన్ లాంటివి కొన్నప్పుడు నో కాస్ట్ ఇఎంఐ కూడా లభిస్తుంది. అయితే ప్రాసెసింగ్ ఫీజ్, ఇంతర ఛార్జీల విషయంలో బ్యాంకులతో బేరమాడేందుకు మొహమాటపడొద్దు. మీరు ఇఎంఐపై తీసుకంఉటే, క్రెడిట్ లిమిట్‌లో అంతే డబ్బు బ్లాక్ అవుతుందన్న విషయం మర్చిపోవద్దు. క్యాష్‌బ్యాక్స్, డిస్కౌంట్స్, ఆఫర్స్ తెలివిగా ఎంపిక చేసుకోండి: చాలా క్రెడిట్ కార్డుల్లో మిమ్మల్ని బుట్టలో వేసుకునే ఆఫర్లుంటాయి. అయితే మీరు తాత్కాలిక ఆఫర్లు చూసుకోకుండా దీర్ఘకాల లాభాలను దృష్టిలో పెట్టుకోవాలి. ఎలక్ట్రానిక్స్, దుస్తులు, యుటిలిటీ బిల్స్, రెస్టారెంట్స్, ఫ్లైట్ టికెట్స్, ఇలా మీరు వేటికోసం ఎక్కువగా ఖర్చుచేస్తే, వాటిలో ఆఫర్లు ఇచ్చే క్రెడిట్ కార్డులే తీసుకోండి. మంచి క్రెడిట్ స్కోర్ పొందండి: మీరు గతంలో ఏవైనా లోన్స్ సకాలంలో చెలి ంచకపోతే మీ క్రెడిట్ రిపోర్టులో రామార్క్ ఉంటుంది. అలాంటి వారికి మళ్లీ లోన్లు, క్రెడిట్ కార్డులు రావడం కష్టం. మీ దగ్గర క్రెడిట్ కార్డు ఉంటే, వాటిని తెలివిగా వాడుకుంటూ, సకాలంలో బిల్లులు చెల్లిస్తే క్రెడిట్ స్కోర్ పెరుగుతుంది. మీ క్రెడిట్ స్కోర్ బాగుంటేనే భవిష్యత్తులో బ్యాంకులు మీకు లోన్లు ఇచ్చేందుకు ముందుకు వస్తాయి.

త్వరలో రుణరహిత కంపెనీగా జ్యోతీ లాబ్స్

కోల్‌కతా, జనవరి 6: స్టాక్ మార్కెట్లో జ్యోతి లేబరేటరీస్ పేరు వినని వారు వుండరు. ఉజాలా పేరుతో వస్త్రాల పరిశుభ్రతకు ఉపయోగించే డిటర్జెంట్లకు తోడుగా పౌడర్‌ను ప్రధానంగా ఉత్పత్తి చేస్తుంది. ఇది కాకుండా, పర్స నల్ కేర్, క్రిమిసంహారక మందులు, హేయిర్ కేర్ వస్తువులను ఈ కంపెనీ ఉత్పత్తి చేస్తుంది. ఆయా ఉత్పత్తులకు మంచి గిరాకీ వుంది. ఎఫ్ఎంసిజి రంగంలో సుప్రసిద్ధి చేందిన ఈ కంపెనీ బహుముఖంగా విస్తరించనున్నది. అందుకు తగిన ప్రతిపాధనను సిద్ధం చేసు కున్నది. తమ కంపెని వచ్చే సంవత్స రం ద్వితీయ త్రైమాసికంలో డెఫ్ట్‌ఫ్రీ (అప్పులు వడ్డీల భాదలేని కంపెనిగా) రూపొందుతుందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తెలియజేశారు. ఒక సారి డెఫ్ట్‌ఫ్రీగా మారితే త్వరలోనే మరో 4 కంపెనీలను ఉత్పత్తులను, బ్రాండ్‌లను కోనుగోలు చేస్తామని జ్యోతి లేబరేటరీస్ పేర్కొన్నది. ప్రస్తుతానికి ఈ కంపెనీ 190 కోట్లనుంచి 200 కోట్లు వరకు అప్పులు ఉన్నాయి.త్వరలోనే అవీ తీరి పోయి ఋణ రహిత కంపెనీగా అవతరిం చనున్నామని కంపెనీ డైరెక్టర్ చెప్పారు. జ్యోతీ లెబరేటరీస్ హేంకల్ ఇండియా ఉత్పత్తిచేసే బ్రాండ్లను కొనుగోలుచేసింది. దానికి మొత్తం 785 కోట్లు ఖర్చు అయ్యింది. తమ కంపెనీలో నిల్వ ఉన్న నగదు 385కోట్లతో పాటు ఆదనంగా మార్కెట్ నుంచి మిగతా మొత్తాలు సమకూర్చు కొని కంపెనీని విస్తరించింది. 2011లో జరిగిన



కంపెనీ విస్తరణతో పాటు మున్ముందు మరొక విస్తరణ వుంటుందని ప్రతి ఐదు ఆరు సంవత్స రాలకు ఒక కంపెనీని కోనుగోలు చేస్తామని కంపెనీ వర్గాలు స్పష్టం చేశారు. 2018 సెప్టెంబర్ నాటికి జ్యోతి లేబరేటరీస్ మొత్తం ఆదాయం 428కోట్లు కాగా, అందులో నికర లాభం 45కోట్లు. కంపెనీ ఆపరేటింగ్ ప్రాఫిట్ 16.5శాతం తాము తమ కంపెనీలో వీలీనం చేసుకోదలచిన ఇతర కంపెనీలతో చర్చలు మొదలు పెట్టినట్లు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ చెప్పారు. దక్షిణ భారతదేశానికి చెందిన, తూర్పు భారత దేశానికి చెందిన 4 కంపెనీలతో చర్చలు జరుపుతున్నామని తొందరలోనే వాటిని వీలీనం చేసుకునేందుకు అవకాశం వస్తుందని ఆయన చెప్పారు. రూ1000 కోట్ల పెట్టుబడితో ఈ విలీన కార్యక్రయం జరుగుతుందని అన్నారు. వస్త్రాలను తెల్లపరిచే ఉజాలా వైట్‌నర్‌గా ఏంతో పేరు గడించింది. ఇది కాకుండా ఈ కంపెనీ మార్గో సబ్బులు, మ్మాక్సో మస్కిటో రిఫరెన్స్, నీమ్ టూత పేస్టలను తయారుచేస్తున్నది. విస్తరణ కోసం కంపెనీలో నిల్వ ఉన్న నగదుతో పాటు కొంత ఋణాలు గ్రహిస్తామని చెప్పారు.

కోర్టు కేసులు దాఖలు చేయండి

పన్ను వసూళ్లు పెంచండి



న్యూఢిల్లీ, జనవరి 6: ప్రత్యక్షపన్నుల వసూళ్లలో నెలకొన్న మందగమనం ఆందోళనకర పరిణా మమని తక్షణమే అన్ని రాష్ట్రాల్లోని ఆదాయపు పన్నుశాఖ అధికారులు తమతమ కసరత్తులు ముమ్మరం చేయాలని, లక్ష్యనిర్ధేశిత సర్వేలు చేసి అవసరమైతే కోర్టుకేసులు దాఖలుచేయాలని ఉద్దేశ్యపూర్వకంగా పన్నులు ఎగవేస్తున్నవారిభరతం పట్టాలని సిబిడిటి ఛైర్మన్ సుశీల్‌చంద్ర ఆదేశాలు జారీచేసారు. ఐటి శాఖలోని అందరు ప్రిన్సిపల్‌చీఫ్ కమిషనర్లకు ఆయన లేఖలురాస్తూ ఆర్ధికసంవత్సరం కేవలం మూడునెలలు మాత్రమే ఉందని, ఈ కాలంలో పన్నువసూళ్ల మరింత వేగవంతం కావాలని కోరారు. వివిధ ఉపఖాతాలకింద వచ్చిన వసూళ్ల అత్యంత మందగమనంతో ఉన్నాయని, వృద్ధి మందగించిందని ఆయన గుర్తుచేసారు. ప్రస్తుత డిమాండ్ 1.1శాతం తక్కువగా ఉందని, అంతకుముందు సంవత్స రంలో 15.6శాతం నమోదయిందని అన్నారు. ఎక్కువ ప్రాంతాల్లో ప్రతికూలంగా ఉందని, నిరంతరం వచ్చే అసెస్‌మెంట్‌ప న్నుకూడా తగ్గిందని వెల్లడించారు. కేంద్ర ప్రత్యక్షపన్నులబోర్డు ఐటి శాఖకు విధివిధానాలురూపొందించి వాటి విధినిర్వహణపై పర్యవేక్షణచేస్తున్నది.

ప్రత్యక్షపన్నులపరంగా చంద్ర మాట్లాడుతూ డిసెంబరు నెలాఖరువరకూ వృద్ధి 13.6శాతంగా ఉందని,వాస్తవ లక్ష్యం 14.7శాతంగా ఉందని అన్నారు. స్థూల వసూళ్ల 14.1శాతం మెరుగుపడ్డాయని, అయితే ఇప్పటికీ లక్ష్యానికి తక్కువగానే ఉన్నాయన్నారు. బడ్జెట్ అంచనాలు 11,50 లక్షలకోట్లుగా ఉన్నట్లు వెల్లడించారు. ఇక పన్నువసూళ్లపరంగా జప్తుచేసిన ఆస్తుల రికవరీ కూడా మందగమనంగానే ఉంది. ఆశించినస్థాయిలో ఫలితాలు రావడంలేదని వెల్లడించారు. అంతేకాకుండా రాష్ట్రాలవారీగా, సర్కిళ్లవారీగా ప్రిన్సిపల్ చీఫ్‌కమిషనర్లు తమతమ ప్రాంతాల్లో వసూళ్లను మరింత కఠినతరంచేయకపోతే లక్ష్యాలు చేరుకోవడం కష్టం అవుతుందని సుశీల్‌చంద్ర హెచ్చరించారు.

నేడు, రేపు మళ్లీ బ్యాంకు ఉద్యోగుల సమ్మె

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త : ప్రభుత్వ రంగ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు మరోసారి సమ్మె బాట పట్టనున్నారు. ఈనెల 8, 9 తేదీల్లో సమ్మెకు సన్నాహాలు చేస్తున్నారు. వేతన సవరణ, ఉద్యోగ భద్రత, పెన్షన్ స్కీమ్ వంటి వివిధ డిమాండ్ల సాధన కోసం విధులను బహిష్కరించాల్సి ందిగా అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం (ఎఐబిఇఎ), భారత బ్యాంక్ ఉద్యోగుల సమాఖ్య (బిఇఎఫ్ఐ) పిలుపునిచ్చాయి. 10 కార్మిక సంఘాలు సానుకూలంగా స్పందించి రెండు రోజుల సమ్మెకు దిగుతున్నట్లు భారత బ్యాంకుల సంఘం (ఐబిఎ)కు నోటీసు ఇచ్చాయి బాంబే స్టాక్ ఎక్ఛ్సే ర్ (బిఎస్ఇ)కి అందచేసిన ఫైలింగ్‌లో ఐడిబిఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా స్పష్టం చేశాయి. ఉద్యోగులు చేపట్టనున్న రెండు రోజుల సమ్మెతో బ్యాకింగ్ కార్యకలాపాలు నిలిచిపోనున్నాయి. ప్రైవేటు బ్యాంకులు పనిచేసినా దేశంలో ఎక్కువ మంది ఖాతాదారులను కలిగి ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకుల సమ్మె అనేక లావాదేవీలపై తీవ్ర ప్రభావం చూపనుంది. కాగా డిమాండ్ల సాధనకు ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు, అధికారులు సమ్మె బాట పట్టడం రెండు నెలల వ్యవధిలో ఇది మూడోసారి. కమ పట్ల కేంద్రప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తోందని ఆరోపిస్తూ భారత్ బ్యాంక్ అధికారుల సంఘం (ఏఐబీఓసీ) గత నెల 21వ తేదీన ఒక రోజు సమ్మె చేసింది. అంతేకాకుండా బ్యాంక్ ఆఫ్ బరోడాలో విజయా బ్యాంక్, దేనా బ్యాంక్‌ల విలీనాన్ని వ్యతిరేకిస్తూ 26వ తేదీన ఉద్యోగులు, అధికారుల తమ తమ విధులను బహిష్కరించారు. విలీనాల వల్ల ఉద్యోగాలు పోవని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించిన తర్వాత ఉద్యోగ భద్రతపై అనుమానాలు తొలగినప్పటికీ, మిగిలిన డిమాండ్లపై ఉద్యోగులు పట్టుదలతో ఉన్నారు.

నేపాల్‌లో పెద్దనోట్లు చెలామణికి అనుమతించండి


ఆర్‌బిఐకి నేపాల్ రాష్ట్ర బ్యాంకు లేఖలు

ఖాట్మండు(నేపాల్), జనవరి 6: భారత్‌లో చెలామణిలో ఉన్న 200నోట్లు, 500 నోట్లు, రెండువేల రూపాయల నోట్లు నేపాల్‌లో కూడా చెల్లుబాటయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆ దేశ ప్రభుత్వం భారత రిజర్వు బ్యాంకును కోరింది. పెద్దనోట్ల రద్దుకు ముందే రూ.500, రూ.1000 బ్యాంకునోట్లు పరంగా ఆర్‌బిఐ ఫెమా నోటిఫికేషన్ జారీచేసి నేపాలీ పౌరులు రూ.25వేలవరకూ భారత కరెన్సీ నోట్లు తీసుకెళ్లవచ్చుని ప్రకటించింది. అంతేకాకుండా ఇపుడు కొత్తగా జారీచేసిన భారత కరెన్సీనోట్ల డినామినేషన్లు రూ.100కుపైబడిన వాటిని దేశంలో కూడా చెల్లుబాట య్యేటట్లు చర్యలు తీసుకోవాలని కోరింది. నేపాల్ రాష్ట్రబ్యాంకు (ఎన్‌ఆర్‌బి) ఈమేరకు శుక్రవారమే భారత రిజర్వుబ్యాంకుకులేఖరాస్తూ భారత్‌లోని



రూ.200, రూ.500,చ రూ.2000 నోట్లను అధికారికంగా నేపాల్‌లో కూడా చెల్లుబాటయ్యేటట్లు చూడాలని కోరింది. విదేశీమారకద్రవ్య క్రమబద్ధీకరణచట్టంపరిధిలో భారత్ బ్యాంకునోట్ల చెలామణికోసం నోటిఫికేషన్ జారీచేయాలని విజ్ఞప్తిచేసింది. ఆర్‌బిఐ ఇప్పటివరకూ రూ.100 అంతకు తక్కువగా ఉన్న డినామినేషన్‌నోట్లను మాత్రం నేపాల్‌లో చెల్లుబాటయ్యేటట్లు ఆదేశాలు జారీచేసింది. పెద్దనోట్ల రద్దుకు ముందు రూ.500, రూ.1000 నోట్లు 2016 నవంబరులో నేపాల్‌లో కూడా చెల్లుబాటయ్యేటట్లు నోటిఫికేషన్ జారీచేసింది. దీనితో నేపాల్‌పౌరులు 25వేలవరకూ భారత కరెన్సీని తీసుకెళ్లే వెసులుబాటు చిక్కింది. ఆతర్వాత రూ.500, రూ.1000 నోట్లు రద్దు చేసిన తర్వాత కొత్త బ్యాంకునోట్లు రూ.200, రూ.500, రూ.2000నోట్లు చెలామణిలోనికి వచ్చాయి. వీటిపై ఆర్‌బిఐ ఎలాంటి నోటిఫికేషన్ జారీచేయకపోవడంతో నేపాల్‌లో ఈనోట్లు అక్రమమని తేల్చింది. నేపాల్‌లో ఈనోట్లు చెలామణి భారతీయ రిజర్వుబ్యాంకు అనుమతులపైనే ఆధారపడి ఉంటుందని అంచనా. వాస్తవానికి భారత్‌లోని రద్దయిన నోట్లు 48 మిలియన్‌లవరకూ ఉన్నాయి. నేపాల్‌పరంగాచూస్తే మరింత ఎక్కువ ఉన్నట్లు చెపుతున్నారు. నేపాలీలకు అంతకుముందు ఈ నోట్లను 25వేలవరకూ అనుమతించేవారు.ఇపుడు ఫెమా నోటిఫికేషన్ రాకపోవడంతో వీటిపరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.

ఆధార్ సాయంతో రూ.90వేల కోట్ల ఆదా!



● ఆర్ధికమంత్రి అరుణ్‌జైట్లీ

న్యూఢిల్లీ, జనవరి 6: ఆధార్ సాయంతో ప్రభుత్వ ఖజానాకుగత ఏడాది మార్చినెలాఖరువరకూ రూ.90వేల కోట్లు ఆదాచేయగలిగినట్లు ఆర్ధిక మంత్రి అరుణ్‌జైట్లీ వెల్లడించారు. ఈ పొదుపు మొత్తాన్ని దేశవ్యాప్తంగా మూడు ప్రజాసంక్షేమ పథకాలకు వినియోగించగలమని ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలకు సైతం వినియోగించు కోగలమని మంత్రి వెల్లడించారు. ఆధార్ అమలు ఒక పెద్ద మార్పును తెచ్చిందని, ఈ మొత్తంతోనే ఇతర సంక్షేమపథకాల అమలుకు మరింత వీలుచిక్కిందని అన్నారు. ఆయుష్మాన్‌భారత్ వంటి ప్రతిష్టాత్మకపథకాలతో మిలియన్లకొద్దీ నిరుపేదలకు ఆసుపత్రి వైద్యం అందించగలుగుతున్నామన్నారు. ఆధార్‌ను వినియోగించడంద్వారా నకిలీ, అమలు లోలేని ఖాతాలను సులువుగా గుర్తించగలి గామన్నారు. ప్రపంచ బ్యాంకు అంచనాలప్రకారం డిజిటల్ డివిడెండ్ నివేదికను చూస్తే భారత్ రూ.77వేల కోట్లు ప్రతి ఏటా పొదుపు చేయగలుగుతుందని వెల్లడించారు. ఆధార్‌ద్వారా పొదుపుచేయడంవల్ల కీలక ఇతర పథకాలకు వినియోగించే అవకాశం చిక్కిందన్నారు. ఆయుష్మాన్‌భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన వంటివి ఒక్కొక్క కుటుంబానికి సాలీనా ఐదు లక్షల రూపాయలు బీమా సౌకర్యం కల్పిస్తున్నాయని, వీటివల్ల సుమారు 10.74 కోట్లమందికి లబ్ధిచేకూరుతుందని అన్నారు. ఇప్పటివరకూ ఏడులక్షలమంది నిరుపేద రోగులకు ఆసుపత్రి చికిత్స లు అందించగలిగామన్నారు. ఆధార్‌సాయంతో నేరుగా లబ్ధిబదిలీ, సబ్సిడీలు వంటివి రూ.1,69,868 కోట్ల రూపాయలు చేసామని అన్నారు. ఆధార్‌బిల్లును 2016లో ఆమోదించడం జరిగిందని, గడచిన 28 నెలల్లో 122కోట్ల ఆధార్ నెంబర్లను జారీచేసామని, 99శాతం వయోజనాభా 18 ఏళ్లకుపైబడిన అందరూ కవర్ అయ్యారాన్నరు. 22.80కోట్ల పహల్, ఉజ్జ్వల లబ్ధిదారులకు వంటగ్యాస్ సబ్సిడీలను నేరుగా లబ్ధిబదిలీకింద ఆధార్ లింక్ అయిన బ్యాంకు ఖాతాలకు చేరిందన్నారు. మొత్తం 58.24కోట్ల రేషన్ కార్డుదారులు 10.33 కోట్ల ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ కార్డుదారులు వేతన చెల్లింపులు డిబిటిద్వారానే నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ అవుతున్నాయన్నారు. మొత్తం 1.93 కోట్ల లబ్ధిదారులు సామాజిక ఆర్థికసాయం పథకాలను అందుకుంటున్నార న్నారు. ఆదాయపు పన్నుశాఖ సైతం 21కోట్ల పాన్‌కార్డుదారులను ఆధార్ నెంబర్లతో సీడింగ్‌చేసిందన్నారు. 2,579 కోట్ల ధృవీకరణలు ఇప్పటివరకూ జారీచేసినట్లు తెలి పారు. ప్రతిరోజై 2.7 కోట్ల ధృవీకరణలు చేస్తు న్నామని, ఆధార్‌కు పదికోట్ల లావాదేవీలు రోజు వారి చేసే సామర్థ్యం ఉందన్నారు. ఎక్కువ పథకాల్లో మొత్తం 63.52 కోట్ల బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానించామని, మొత్తం సబ్సిడీ లావాదేవీలు 425కోట్లమేర జరిగినట్లు వెల్లడించారు.

మార్కెట్ల నుంచి రూ.83వేల కోట్ల విత్‌డ్రా

న్యూఢిల్లీ, జనవరి 6: విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు గత ఏడాది మార్కెట్లనుంచి రూ.83వేల కోట్లు విత్‌డ్రాచేసినట్లు తేలింది. కేవలం ముడిచమురుధరలు, క్షీణించిన రూపాయి, ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్ల పెంపువల్లనే భారత్ మార్కెట్లనుంచి నిదులు బైటికివెళ్లిపోయాయి. అయితే గత ఏడాద ఇమార్కెట్లకు రూ.2 లక్షలకోట్లవరకూ నిధులు కుమ్మరించారు. 2019లో ఆర్ధిక అనుకూల పరిస్థితుల ఆధారంగానే పోర్టుఫోలియో నిధులు రావచ్చుని అంచనా. ఆర్ధికరికవరీ కనిపించినా, సుస్థిర ప్రభ్తువ ఏర్పాటు వంటివాటిపై ఆధారపడి విదేశీ నిదులు మార్కెట్లకు వస్తాయని చెపుతున్నారు. విదేశీపోర్టుఫోలియో ఇన్వెస్టర్లు నికరంగా 83,146 కోట్ల రూపాయలు భారత్ మార్కెట్లనుంచి గత ఏడాది విత్‌డ్రాచేసారు. ఈక్విటీ రంగంనుంచి 33,553 కోట్లు, డెట్ మార్కెట్లనుంచి 49,593 కోట్లు విత్‌డ్రాచేసినట్లు తేలింది.

భారత్ కేపిటల్‌మార్కెట్లకు గత ఏడాది కలిసిరాలేదని తెలుస్తోంది. 2002 తర్వాత అధ్వాన్నంగా విదేశీ నిధులు రావడం ఇదే ప్రథమం. అమెరికాలో వడ్డీరేట్లపెంపు పోర్టుఫోలియో నిధులు పునఃప్రక్షాళన రూపాయి పతనం, ముడిచమురుధరలు పెరగడం వంటివే ఎక్కువ నిధులు విత్‌డ్రాకు దారితీసినట్లు నిపుణులు చెపుతున్నారు. 2018కి



ముందు విదేశీపోర్టుఫోలియో ఇన్వెస్టర్లు భారత్ మార్కెట్లలో వరుసగా ఆరేళ్లపాటు పెట్టుబడులుపెట్టారు.

2017లో 51వేల కోట్లు, 2016లో 20,500 కోట్లు, 2015లో 17,800 కోట్లు, రూ.97వేల కోట్లు 2014లోను, 2013లో ఏకంగా రూ.1.13లక్షలకోట్లు, 2012లో రూ.1.28 లక్షలకోట్లు గరిష్టంగాపెట్టుబడులుపెట్టారు.

అంతకుముందు విదేశీపోర్టుఫోలియో ఇన్వెస్టర్లు మార్కెట్లనుంచి 2011లో నిధులు వెనక్కితీసుకున్నారు. అంతకుముందెఫ్‌పిఐలు 2008లో ఎక్కువ నిధులు వెనక్కితీసుకున్నారు. డే మార్కెట్లపరంగా విదేశీపోర్టుఫోలియో ఇన్వెస్టర్లు రూ.43,600 కోట్లు 2016లో పెట్టుబడులుపెట్టారు. 2017లో నికరంగా రూ.1.5లక్షలకోట్లు పెట్టినట్లు అంచనా.

2008 తర్వాత మొదటిసారిగా ప్రపంచ వ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు నగదు లభ్యతను సుమారు లక్ష కోట్ల డాలర్లవరకూ ఉపసంహరించారు. దీనివల్ల అమెరికా చైనాలమధ్య వాణిజ్యయుద్ధం, బ్రెగ్జిట్‌పరిణామాలు వంటివి మరింత ప్రభావితంచేసాయని, ఫలితంగా 2019లో కూడా కొంత అనిశ్చితి ఉండవచ్చని నిపుణులు చెపుతున్నారు. వీటికితోడు బ్యాంకుల స్థిరాస్థిప్రమాణాలు క్షీణించడం, రుణపరపతి మందగించడం, ఎ న్‌బిఎఫ్‌సిల సంక్షోభం, సార్వత్రిక ఎన్నికలపై అనిశ్చితి వంటివి స్థూలంగా విదేశీపోర్టుఫోలియో నిధులపై ప్రభావంచూపుతాయని అన్నారు.

టాప్ ఆరు కంపెనీల్లో 38వేల కోట్ల ఆవిరి

ముంబయి, జనవరి 6: సెన్సెక్స్‌లోని టాప్ పది బ్లూచిప్ కంపెనీల మార్కెట్ విలువలు గతవారంలో 38వేల కోట్లకుపైబడి నష్టపోయాయి. మొత్తం ఆరు కంపెనీల్లో మార్కెట్ విలువలు గణనీయంగాపడిపోయినట్లు సెన్సెక్స్ గణాంకాలు చెపుతున్నాయి. ఆరుకంపెనీల్లోను రూ.38,152.86 కోట్ల మార్కెట్ విలువలు ఆవిరి అయ్యాయి. అన్నింటికంటే రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా నష్టపోయింది. టిసిఎస్, రిల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హిందూస్థాన్ యూనిలీవర్, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి సంస్థలు నష్టాల్లో తేలాయి. ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ, కోటక్ మహీంద్ర బ్యాంకు, ఐసిఐసిఐబ్యాంకులు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ మార్కెట్ విలువలు 16,955.65 కోట్ల రూపాయలు క్షీణించి రూ.6,96,639.64 కోట్లకు చేరింది. హిందూస్థాన్ యూనిలీవర్ మార్కెట్ విలువలు 8626.12కోట్లు క్షీణించి రూ.3,85,361.63 కోట్లకు చేరాయి. టిసిఎస్ రూ.8198.96 కోట్లమేర క్షీణించి రూ.7,03,178.13 కోట్లకు పడిపోయింది. హెచ్‌డిఎఫ్‌సి విలువలపరంగా 1501.96 కోట్లకు క్షీణించి 3,38,933.58కోట్లకు చేరితే ఐటిసి విలువలు 1469.63 కోట్లు క్షీణించి 3,43,832.17కోట్లకు చేరింది. ఇక హెచ్‌డిఎఫ్‌సి మార్కెట్ విలువలు రూ.1400.54ఓట్లు క్షీణించి రూ.5,75,922.41కోట్లకు చేరింది. అందుకుభిన్నంగా ఐసిఐసిఐబ్యాంకు 2906.87 కోట్లు క్షీణించి 2,356,444.07 కోట్లకు చేరింది. ఎస్‌బిఐ విలువలు రూ.2722కోట్లు క్షీణించి రూ.2,65,506.48 కోట్లకు పెరిగింది. ఇన్ఫోసిస్ 1376.12కోట్లు పెరిగి 2,88.658.41కోట్లకు నమోదయింది. కోటక్ మహీంద్ర బ్యాంకు సైతం 391 కోట్లు పెరిగి రూ.2,37,787.86 కోట్లకు చేరినట్లు బిఎస్ఇ గణాంకాలు చెపుతున్నాయి. ఇక సెన్సెక్స్‌లో టాప్ పది ర్యాంకులపరంగాచూస్తే టిసిఎస్ మొదటిస్థానంలో ఉంటే ఆ తర్వాతస్థానిల్లో రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హిందూస్థాన్ యూనిలీవర్, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి, ఇన్ఫోసిస్,ఎస్‌బిఐ, కోటక్‌మీంద్రబ్యాంకు, ఐసిఐసిఐబ్యాంకులు నిలిచాయి. గతవారంలో సెన్సెక్స్ 381.62 పాయింట్లు క్షీణించిన సంగతి తెలిసిందే.

కూరగాయలు, పండ్లు విదేశాలకు ఎగుమతి

వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం నుండి త్వరలో తాజా కూరగాయలు, పండ్లను ఇతర దేశాలకు ఎగుమతి చేయడం జరు గుతుందని వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి సి పార్థసారధి వెల్లడించారు. హైదరాబాద్‌లోని కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయంలో శనివారం సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఉన్న సమీకృత ప్యాక్ హౌస్‌ను ఆధునీకరించాలని ఆదేశించారు. ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఈ ఏడాది ఇతర దేశాలకు మామిడి పండ్లు ప్లాంట్ కోరంటిన్ ధృవీకరణ ద్వారా ఏప్రిల్ నుండి ఎగుమతి చేయడానికి నిర్ణయించినట్లు చెప్పారు. ఇందుకు అనుగుణంగా సమీకృత ప్యాక్ హౌస్‌ను ఆధునీకరించేందుకు కా వాల్సిన సదుపాయాలు, ఆర్థిక సహకారాన్ని అం దిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రం నుండి ఇతర దేశాలకు పండ్లు, కూరగాయలు, పూలు ఎగుమతి చేయడానికి వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ ముఖ్యమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున ఎగుమతి చేయాలని, దానికి సంబంధించిన నియమ, నిబంధనలు పాటించాల్సి ందిగా సూచిం చారు. ఈ సమావేశంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ ఎల్ వెంకట్రామ్‌రెడ్డి, శంషాబాద్ అంతర్జాతీయ విమా నాశ్రయం సస్యరక్షణ అధికారి నీరజ్‌కుమార్‌సింగ్, అపేడ సంస్థకు చెందిన యు ధర్మారావు, ఆర్‌పి నాయుడు, తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ కె వనజలత, విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు ఏ భగవాన్, కో ఆర్డినేట్ సుధాకర్, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు బి బాబు తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లలో ప్రైవేటు హవా

● సిసిఐ వైఫల్యం ● వ్యాపారులతో కుమ్మక్కు ● నష్టపోతున్న రైతాంగం

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో పత్తి కొనుగోలు చేసే విషయమై సిసిఐ ఘోరంగా విఫలమవుతోంది. కమీషన్లకు ఆశపడి ప్రైవేటు వ్యాపారులతో కొందరు సిసిఐ అధికారులు కుమ్మక్కు అవుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. సిసిఐ అధికారులు తేమ పేరుతో వెనక్కి పంపుతూ ప్రైవేటు వ్యాపారులకు లాభాలు చేకూరేలా వ్యవహరిస్తున్నారు. ప్రైవేటు వ్యాపారులతో లాలూచీపడి కమీషన్లు తీసుకుంటున్నట్లు తెలియవచ్చింది. అందువల్లే సిసిఐ కేంద్రాల్లో పత్తి కొనుగోలు ఆశించిన స్థాయిలో జరగడం లేదని అంటున్నారు. దీంతో పత్తి కొనుగోళ్లలో ప్రైవేటు వ్యాపారులదే ఇష్టారాజ్యం కావడంతో తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. ఫలితంగా రైతులకు నష్టాలే మిగులుతున్నాయనే ఆవేదన వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో ఇప్పటి వరకూ మార్కెట్‌కు వచ్చిన పత్తిలో ప్రైవేట్ వ్యాపారులే అధికంగా కొనుగోలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల నుండి సిసిఐ కేవలం 8.10 లక్షల క్వింటాళ్ళను మాత్రమే కొనుగోలు చేసిందని అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి, సిసిఐ కంటే దాదాపు ఏడు రెట్లు అధికంగా ప్రైవేటు వ్యాపారులు పత్తిని కొనుగోలు చేయడం విశేషం. ?ఈనేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 46.20 క్వింటాళ్ల పత్తిని ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేశారు.

ఇది గత ఏడాది 13.20 లక్షల క్వింటాళ్లుగా ఉంది. ఈసారి దాదాపు 20 లక్షలకు పైగా రైతులు 44.95 లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేశారు. ఇటీవల పెథాయ్ తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షాలతో కొన్ని చోట్ల పత్తి తడిచి, రంగు మారడంతో సిసిఐ కొనుగోళ్లు చేపటటం లేదని అధికారులు చెబుతున్నారు. గత ఏడాది 241 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, పత్తి సాగు పెరిగినందున ఈ సారి జిన్నింగ్ మిల్లులతో కలిపి మొత్తం 342 సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అక్కడ కొనుగోళ్లు అంతంత మాత్రంగానే ఉన్నాయి. తేమ ఉందని, లేకుంటే నాణ్యత లేదని ఏదో ఒక వంకపెట్టి పత్తిని కొనుగోలు చేయకుండా ప్రైవేటు వ్యాపారులను ప్రోత్స హించేలా వ్యవహరిస్తున్నట్లు పలువురు రైతులు బహిరంగంగా చెబుతున్నారు. దీన్ని అవకాశంగా తీసుకుని వ్యాపారులు తక్కువ ధరలకు పత్తిని కొనుగోలు చేస్తున్నారు. వాస్తవానికి అక్టోబర్ నెలలో పత్తి మార్కెట్‌లోకి వచ్చినప్పుడు మంచి ధర పలికింది. అంతర్జాతీయ విపణిలో పత్తికి డిమాండ్ పెరగడంతో రాష్ట్రంలో కూడా రైతులకు మంచి ధరల లభించింది. కనీస మద్దతు ధర 5,450 రూపాయలు ఉన్నప్పటికీ క్వింటాకు గరిష్టంగా 5,600 రూపాయల వరకూ రైతులకు ధర వచ్చింది. అయితే మార్గదర్శకాలకు అనుగుణంగా లేవనే సాకుతో తక్కువ ధరలకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కనిష్టంగా ధర 4,000 రూపాయలు ఉండగా, గరిష్టంగా 4,900 రూపాయల వరకూ మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో క్వింటాకు 1000 రూపాయల నుండి 550 రూపాయల వరకూ రైతులు నష్టపోతున్నారు.

ఈ ఏడాది సాగు విస్తీర్ణం 1.08 కోట్ల ఎకరాలుకాగా కోటి ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. అత్యధికంగా 44.95 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. ఈ ఏడాది 36 లక్షల టన్నుల మేర పత్తి ఉత్పత్తి అవుతుందని వ్యవసాయ శాఖ అధికారవర్గాలు అంచనా వేశాయి. అయితే వర్షాభావ పరిస్థితులు, గులాబీ రంగు పురుగు, తెగుళ్లు, నకిలీ విత్తనాలు తదితర కారణాలతో 28 లక్షల టన్నులకు పడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం అవుతోంది. గత ఏడాది కూడా ఈవిధంగానే పత్తి దిగుబడిపై అధికారుల అంచనాలకు, వాస్తవంగా ఉత్పత్తి అయిన దానికి సంబంధం లేకుండా పోయింది. దాదాపు 15 లక్షల ఎకరాల్లోని పత్తిపై గులాబీ పురుగు దాడి చేసింది. ఇది రైతులను పెద్ద ఎత్తున నష్టపరచింది. దీనికి తగినట్లుగా కీలకమైన సెప్టెంబర్ నెలలో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా పలు ప్రాంతాల్లో పత్తి చేలు ఎండిపోయాయి.

ఖరీఫ్ ప్రారంభమైన జూన్ నెలలో సాధారణ వర్షపాతం నమోదు కాగా, జూలైలో మాత్రం 30 శాతం లోటు రికార్డయ్యింది. తిరిగి అగస్టు నెలలో సాధారణ వర్షపాతం నమోదవ్వగా, మళ్లీ సెప్టెంబర్ నెలలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రాష్ట్రం మొత్తం మీద సెప్టెంబర్ నెలలో 33 శాతం లోటు నమోదైంది.

రాష్ట్రంలోని 12 జిల్లాలో లోటు వర్షపాతం రికార్డయ్యింది. దీనికితోడు డ్రైస్పెల్స్ ఏర్పడడం, ఎండల తీవ్రతతో గులాబీ రంగు పురుగు ఉధృతమైంది, ఇది మరింతగా వ్యాపించి పత్తి కాయలను తొలిచివేయడంతో దిగుబడులు దారుణంగా పడిపోయే ప్రమాదం ఉత్పన్నమైంది. ఈనేపథ్యంలో ఎకరాకు పత్తి దిగుబడి సరాసరి 10 నుండి 12 క్వింటాళ్ల వరకూ దిగుబడి రావాల్సి ఉంది. కానీ పలు ప్రాంతాల్లో 7 నుండి 8 క్వింటాళ్లకు మించి పత్తి ఉత్పత్తి కావడం లేదని రైతాంగం ఆందోళన చెందుతోంది. గులాబీ పురుగు దాడి, వర్షాభావంతో ఈసారి 52 లక్షల బేల్స్ (ఒక్కో బేల్ 170 కిలోలు) పత్తి ఉత్పత్తి



వస్తుందని మార్కెటింగ్ శాఖ అంచనా వేసింది. ముందుగా అనుకున్న దానికంటే 4 లక్షల బేల్స్ వరకూ తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.

ఉత్పత్తి అంచనాలు, మార్కెట్‌లోకి వచ్చిన పత్తి చాలా తక్కువగా ఉందని లెక్కకడుతున్నారు. గత ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల టన్నుల పత్తి దిగుబడి అవుతుందని అంచనా వేయగా, చివరకు అది 25 లక్షల టన్నులకు పరిమితం అయ్యింది. దీని కారణంగానే గులాబీ రంగు పురుగు రాష్ట్రంలో పత్తి దిగుబడిని దెబ్బ తీసి రైతులను ఆర్థికంగా నష్టాల పాల్జేసింది. ఇప్పుడు సాగైన పత్తిలో అనుమతి లేని బీజీ-3 విత్తనం దాదాపు 16 నుండి 22 శాతం వరకూ ఉంటుందని అంచనా. దీనికి తగినట్లుగా మద్దతు ధరలకు కొనుగోలు చేయకపోవడంతో రైతులు భారీగా నష్టాలను చవిచూడాల్సి న దుస్థితి ఏర్పడింది.



మూసివేత దిశగా 69 భారతీయ బ్యాంకుల విదేశీ శాఖలు

న్యూఢిల్లీ, జనవరి 6: ప్రభుత్వరంగ బ్యాంకులు విదేశాల్లో కొనసాగిస్తున్న 69శాఖలను మూసివేయడం లేదా హేతుబద్ధీకరణచేయడమా అన్నది కొద్దినెలల్లోనే నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇటీవలికాలంలో భారతీయ బ్యాంకులనుంచి స్వల్పకాలిక రుణాలకు అనుమతి పొంది వాటిని విదేశీ బ్యాంకుశాఖల్లో సొమ్ముచేసుకుని ఆపై ఉద్దేశ్యపూర్వకంగా ఎగవేస్తున్న సంఘటనలతో ప్రభుత్వం, రిజర్వుబ్యాంకు, ప్రభుత్వ బ్యాంకులు సైతం అప్రమత్తం అయ్యాయి. ప్రతి ఏటా విదేశీ బ్యాంకుశాఖలపనితీరును మదింపుచేసి లాభదాయకతలేని శాఖలను మూసివేయడంలేదా ఇతర శాఖల్లో విలీనం చేయడం వంటివిచేసా ఈయి. మొత్తం 2016 విదేశీ ప్రభుత్వరంగ బ్యాంకుశాఖల క్రమబద్ధీకరణను గత ఏడాది ప్రభుత్వం చేపట్టింది. ఇపుడు చేయదలిచిన 69శాఖాల్లో 35 విదేశీ శాఖల ఆపరేషన్లు మూసివేయవచ్చన్న అంచనాలున్నాయి.

విదేశీ కార్యకలాపాలు గిట్టుబాటుకానిశాఖలను మొత్తం ఎత్తివేయాలని, ఒకేనగరంలో ఉన్న బహుళశాఖలన్నింటినీ సమీపంలోని శాఖలకు కలపడం లేదా క్రమబద్ధీకరించడంచేయాలనినిర్ణయించాయి. ప్రభుత్వరంగ బ్యాంకులకు అనుబంధ బ్యాంకులు, జాయింట్ వెంచర్ల, ఇతర ప్రతినిధి కార్యాలయాలు 2018 జనవరి 31వ తేదీనాటికి 165వరకూ విదేశీశాఖలు కలిగి ఉన్నాయి. దేశంలోని అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంకు ఎస్‌బిఐ 52శాఖలను వివిధ దేశాల్లో కలిగి ఉంది. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా 50శాఖలు, బ్యాంక్ ఆఫ్ ఇండియా 29శాఖలు కలిగి ఉన్నాయి. బ్రిటన్‌లో 32శాఖలు ప్రభుత్వరంగ బ్యాంకులు కలిగి ఉన్నాయి. హాంకాంగ్,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటివి 13శాఖలు సింగపూర్‌లో 12శాఖలు కలిగి ఉన్నాయి.

ఇక నష్టాలు ఎదుర్కొంటున్న శాఖల్లో 2016-17 ఆర్థికసంవత్సరానికి సంబంధించి భారతీయ స్టేట్‌బ్యాంకు ఎక్కువశాఖలున్నాయి. తొమ్మిదిశాఖలు నష్టాల్లోనే ఉన్నాయి. అలాగే బ్యాంక్ ఆఫ్ ఇండియా 8శాఖలు, బ్యాంక్ ఆఫ్ బరోడా ఏడుశాఖలు మొత్తంగా 41శాఖలు నష్టాల్లో ఉన్నట్లు తేల్చారు. ప్రభుత్వరంగ బ్యాంకుల మేదోమధనం తర్వాత విదేశీ ప్రభుత్వరంగశాఖలను క్రమబద్ధీకరించాలన్న అజెండా ముందుకువచ్చింది. అయితే ఏఏబ్యాంకుశాఖలు క్రమబద్ధీకరించాలన్న అంశంపై అజెండా పూర్తికాలేదు. ఇపుడు తాజాగా ప్రభుత్వరంగ బ్యాంకుల అధిపతులతో ప్రభుత్వం జరిపిన చర్చల్లోభాగంగా బ్యాంకింగ్ అధిపతులు విదేశాల్లోని బ్యాంకుశాఖలను క్రమబద్ధీకరించాలన్న నిర్ణయానికి వచ్చారు.

ఇతర ప్రపంచ బ్యాంకులతోపోలిస్తే భారతీయ విదేశీ బ్యాంకులు పోటీని అధిగమించలేకపోతున్నాయి. అన్ని ప్రభుత్వరంగ బ్యాంకులు అలహాబాద్‌బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరాబ్యాంకులతోకలిపి మొత్తం విదేశీ ఉనికి ఉన్నవాటిని క్రమబద్ధీకరించేందుకు పరస్పరం చర్చలుజరిపి సమగ్ర నివేదిక ఇవ్వాలన ఇప్రభుత్వం కోరింది. జ్యూయలరీ డిజైనర్ నీరవ్‌మోడీ పంజాబ్‌నేషనల్ బ్యాంకును సుమారు రూ.13వేల కోట్లకు టోపి పెట్టిన తర్వాత ప్రభుత్వరంగ బ్యాంకులపై ప్రభుత్వం దృష్టిసారించింది. కొందరు బ్యాంకు ఉద్యోగులు, అధికారుల సాయంతోనే విదేశీ బ్యాంకులనుంచి ఎల్‌ఓసిలు, ఎల్‌సిలపరంగా గ్యారంటీలను పొంది సొమ్ముచేసుకోవడంతో ఇపుడు కేంద్రం ఉన్న శాఖలను క్రమబద్ధీకరించే యోచనకు వచ్చింది.



అమిత్‌షా ర్యాలీకి 5 వేల కిలోల కిచిడి
ప్రపంచ రికార్డు నెలకొల్పిన వంటకం

న్యూఢిల్లీ, జనవరి 6: సార్వత్రిక ఎన్నికలకు తమ ఓటుబ్యాంకును మరింతపటిష్టం చేసుకునేదిశగా భారతీయ జనతాపార్టీ ముమ్మరంగా ముందుకు సాగుతోంది. ప్రముఖులను కలిసి బిజెపి ప్రగతినివివరించిన జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా భీమ్‌సంకల్ప్ ర్యాలీని నిర్వహించి దళిత ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నానికి శ్రీకారంచుట్టారు. ఢిల్లీలో భారీ ఎత్తున భీమ్ మహాసంగమ్ విజయ్‌సంకల్ప్‌ర్యాలీని నిర్వహిస్తోంది. అంతేకాకుండా ఈ ర్యాలీ సందర్భంగా ప్రముఖ చెఫ్ విష్ణు మనోహర్ 5వేల కిలోల కిచిడిని ఒకే పాత్రలో వండి ప్రపంచ రికార్డునుసైతం నెలకొల్పుతున్నారు. ఢిల్లీలోని రామలీలామైదాన్‌లో ఆదివారమే ఈ ర్యాలీ నిర్వహించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పాల్గొని బిజెపి ప్రభుత్వ ప్రగతిని వివరించారు. అన్నింటికంటే ఈ ర్యాలీసందర్భంగా విష్ణుమనోహర్ అనే చెఫ్ ఒకే పాత్రలో ఐదువేల కిలోల కిచిడిని వండి రికార్డుసృష్టిస్తున్నారు. గతంలో 2017లో కూడా మూడువేల కిలోల చికెన్‌ను నాగ్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో వండి గిన్నిస్‌రికార్డు సొంతంచేసుకున్నారు. దళిత కుటుంబాలనుంచే బియ్యం, ఇతర వంటసామగ్రిని సేకరించారు. అమిత్‌షా దళిత రాలీ, బహిరంగసభకు హాజరయ్యేవారికి ఈ కిచిడిని వండి వడ్డిస్తారు. అంతేకాకుండా బిజెపి ఢిల్లీచీఫ్ మనోజ్ తివారి ఆధ్వర్యంలోని 70 బైకర్లు ఇంటింటికీ తిరిగి వంటసామగ్రిని సేకరించారని అంచనా. బిజెపి మీడియా కన్వీనర్ అశోక్‌గఓయెల్ పదివేల కిలోల బియ్యం, ఇతర పప్పుదినుసులను సేకరించామని మూడులక్షల దళిత కుటుంబాలనుంచి ఈ సాయం అందించినట్లు వెల్లడించారు. వాటిలో టమోటాలు, వెల్లుల్లి, ఉల్లి, ఉప్పు వంటి వాటిని పార్టీ ఏర్పాటుచేసిందని చెప్పారు.

బంగారు గనుల్లో తవ్వకాలు 30 మంది మృతి

కుందుజ్(ఆఫ్గనిస్తాన్)జనవరి 6: బంగారు గనిలోజరిగిన పేలుడులో కనీసం 30 మంది చనిపోయినట్లు తేలింది. ఈశాన్య ఆఫ్గనిస్తాన్ ప్రాంతంలో ఉన్న బంగారుగనుల్లో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఇప్పటికే ఆఫ్గనిస్థాన్‌లో తాలిబన్ యుద్ధంతో సతమతం అవుతున్న దేశంలో ఈసంఘటన మరోవిషాదాన్ని నింపింది. మరో ఏడుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. కోహిస్తాన్ జిల్లాలోని మబదాక్షషన్ ప్రాదేశిక ప్రాంతంలోజరిగిన మరోసంఘటనకు వీరంతా తీవ్రగాయాలపాలయ్యారు. గ్రామస్తు 60మీటర్ల లోతున ఒక నదీప్రాంతంలో బంగారం కోసం తవ్వకాలు జరిపారు. వారంతా ఒక ఆయుధంలాంటి షాఫ్ట్ ఎవిరిగిపడటంతో ఆ గుంత ప్రహారీ మొత్తం లోపలికి కూలిపోయింది. దీనితో మొత్తం అందరూ గుంతలో కూరుకుపోయినట్లు చెపుతున్నారు. అయితే ఈ గని తవ్వే కార్మికులు వృత్తినిపుణులు కాదని వెల్లడించారు. కొందరు గ్రామస్తులు సైతం ఈ గనితవ్వకాల్లో పాల్గొన్నారని, ఇది కొన్ని దశాబ్దాలకాలంగా నడుస్తోందని, వీటిపైనా, కార్మికులపైనా ప్రభుత్వ నియంత్రణ లేదని గవర్నర్‌ప్రతినిది నజారీ వెల్లడించారు. ఈ ప్రాంతంకోసం ఒక రక్షణ బృందాన్ని పంపించామని, అయితేగ్రామస్తులు అప్పటికే గనిలోపలినుంచి మృతదేహాలను వెలికి తీయడం ప్రారంభించారని వెల్లడించారు. బదక్షషన్‌ఆఫ్గనిస్తాన్‌కుఈశాన్యంగా తజకిస్తాన్, చైనా,పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉంది. ఈ ప్రాంతం మొత్తం కొండచరియలు విరిగిపడుతూ ఉంటాయి. ప్రత్యేకించి మంచు సీజన్‌లో మరింతగా ఈప్రాంతాన్ని మంచు కమ్మేస్తుంది.

సిఎం కంటే కుమారుడే కుబేరుడు!
బీహార్ కేబినెట్‌లో అందరూ సంపన్నులే



పాట్నా, జనవరి 6: బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఆధ్వర్యంలోని మంత్రివర్గంలో కరోడ్‌పతిలే ఎక్కువ మంది ఉన్నారు. ముఖ్యమంత్రి నితీష్‌కంటే ఆయన కుమారుడు ఏడురెట్లు ఎక్కువ సంపద కలిగి ఉన్నారంటే ఆశ్చర్యం లేదు. 2011నుంచి ప్రారంభించిన ప్రజాప్రతినిదుల వార్షిక ఆస్తుల వెల్లడి కార్యక్రమం కింద సిఎం నితీష్ తన ఆస్తులు కేవలం రూ.56 లక్షలు మాత్రమే ఉన్నట్లు ప్రకటించారు. కుమార్ దత్తపు త్రుడు రూ.4కోట్లకుపైబడి ఆస్తులు కలిగి ఉన్నట్లు తేలింది. మొత్తం 28 మంది మంత్రులలో పశుసంవర్ధకశాఖ మంత్రి పశుపతికుమార్‌ప రస్, పట్టణాభివృద్ధి మంత్రి సురేష్‌శర్మ, జలవనరులమంత్రి రాజీవ్‌రంజన్‌సింగ్ వంటివారు కుబేరులుగా నిలిచారు. వీరి సంపద సుమారు ఏడుకోట్లకుపైబడి ఉంది. డిక్లరేషన్ ఆధారంగా చూస్తే బీహార్‌ముఖ్యమంత్రి బ్యాంకు డిపాజిట్లు రూ.42 వేలు మూడు ఖాతాల్లో ఉన్నాయి. అలాగే ఆయనకు నగదు 40,039 రూపాయలున్నట్లు వెల్లడించారు. 2015 మోడల్‌ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారు, హ్యుండై గ్రాండ్‌కార్ ఉంది. మొత్తం 51 తులాల బంగారం, ఐదు కిలోల వెండి పాత్రలున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రికి రెండు ఉంగరాలు 20 గ్రాముల బరువుకలిగినవి ఉన్నాయి. అలాగే విలువైన రాళ్ల కలిగిన వెండి ఉంగరం కూడా ఉంది. ఆయన మొత్తం ఆస్తులు 16,18,947 రూపాయలుగా వెల్లడించారు. కంప్యూటర్,ట్రెడ్‌మిల్, ఒటిజికూడా ఉంది. బీహార్‌సిఎం ద్వారకలో ఒక సొంత ఫ్లాట్ ఉంది. ఆ ఫ్లాట్ విలువ 40 లక్షలుగా వెల్లడించారు. అయితే ప్రస్తుత విలువలప్రకారం ఇది ఎంతమాత్రం వాస్తవం కాదని చెపుతున్నారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే కుమార్ కొడుకు నిశాంత్ వ్యవసాయ, వారసత్వంనుంచి సంక్రమించిన భూములు, ఇళ్లు పొందారు. కళ్యాణబిఘాలో ఆయనకు ఎక్కువ ఉన్నాయి.అలాగే పాట్నాజిల్లాలోని భక్తియార్‌పూర్, నలందాజిల్లాలోని కల్యాణ్‌బిగాలోనే ఎక్కువ ఉన్నాయి. ఆయనకు భూములు,ఇల్లు వంటివి సుమారు 2.67 కోట్లవరకూ ఉన్నాయి. చరాస్తులు రూపంలో రూ.1.30 కోట్లవిలువైనవి ఉన్నాయి. ఇతరత్రా ఉపముఖ్యమంత్రి సుశీల్‌మోడీకి డిపాజిట్లు 55,28,759 రూపాయలుగా ఉందని వెల్లడించారు. మోడీ భార్య వర్సిటీ టీచర్ ఆమెకు డిపాజిట్లు 87,58,940రూపాయలుగా ఉంది. మొత్తం మోడీ చరాస్తులు 1.04 కోట్లుగా వ్లెలడించారు. 2008 మోడల్‌స ఇఫ్ట్‌కారుంది. మోడీ భార్య చరాస్తులు 1,51,40,558 రూపాయలని వెల్లడించారు. మొత్తం ఇద్దరికీ స్థిరాస్తులు రూ.34,71 లక్షలు చొప్పున ఉన్నాయి. పట్టణాభివృద్ధి మంత్రి సురేష్ శర్మ కేబినెట్‌సహచరుల్లోనే సంపన్నుడు రూ.9.74కోట్లుగా సంపద ప్రకటించారు. చరాస్తులు 68,80,649 రూపాయలుగా ఉన్నాయి. ఆయన భార్యకు 31,71,711రూపాయలు, స్థిరాస్తులు 4,42,10,000లుగా ఉన్నట్లు వెల్లడించారు. ఆయనభార్యకుసైతం 4,35,60,000 విలువైన ఇళ్లు ఉన్నాయి. ఇక రాజీవ్‌రంజన "సింగ్ అలియాస్ లల్లన్‌సింగ్ రెండో సంపన్న మంత్రిగా ఉన్నారు. జలవనరులు ప్రణాళిక మంత్రిగా ఉన్న ఆయన స్థిరాస్తులు 8.4కోట్లుగా ఉన్నాయి. అప్పులు 63 లక్షలున్నాయి. సింగ్ ఆయన సతీమణి సొంత ఆస్తులు 1,06,29,299రూపాయలుగాను, 21,42,744 రూపాయలుగా ఉన్నాయి. ఇక కేంద్ర మంత్రి రామ్‌విలాస్‌పాశ్వాన్ తమ్ముడు పశుపతికుమార్ పరస్‌కు పశుసంవర్ధకశాఖ మంత్రిగా ఉన్నారు. అయితే ఆయన స్థిరాస్తులను వెల్లడించలేదు. పరాస్‌కు చరాస్తులు 1,32,33,727 కోట్లుగా ఉన్నాయి. ఆయన భార్య రిటైర్డ్ టీచర్ బ్యాంకు డిపాజిట్లు 2,55,50,234రూపాయలున్నట్లు వెల్లడించారు.

శబరిమల హింసాకాండపై నివేదిక కోరిన కేంద్రం

తిరువనంతపురం, జనవరి 6: శబరిమలలో జరుగుతున్న హింసాత్మక సంఘటనలపైకేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని నివేదిక కోరింది. అయ్యప్ప దేవాలయంలోనికి పదినుంచి 50 ఏళ్లలోపు వయసున్న మహిళలను అనుమతించే విషయంలో సుప్రీం కోర్టు తీర్పును అమలుచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై పెద్ద ఎత్తున ఆందోళన, నిరసనప్రదర్శనలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. రానురాను బంద్, హర్తాళ్‌లు హింసాత్మకంగా మారి సిపిఎం, బిజెపి నాయకుల ఇళ్లపై దాడులకుసైతం తెగబడుతున్నట్లు తేలింది. కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఈ హింసాకాండపై నివేదిక కోరింది. శబరిమలలో నెలకొన్న ప్రస్తుత వాతావరణం స్థితిగతులపై సమగ్ర నివేదిక అందచేయాలని ఆదేశాలు జారీచేసింది.గవర్నర్ పి.సథాశివమ్‌ముందురోజే కేంద్రహోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి రాష్ట్రంలోని శాంతిభద్రతలపరిస్థితిని వివరించారు. అందకుముందురోజే గవర్నర్ రాష్ట్రప్రభుత్వంనుంచి నివేదికలు కోరారు. పోలీసులు సిపిఎం, బిజెపి వివాదాలను కట్టడిచేయడంలో విఫలం అయ్యారన్న వాదనను కేరళ ముఖ్యమంత్రి కొట్టివేసారు. పోలీసులపరంగా ఎలాంటి వైఫల్యం లేదని, వారెంతో సమన్వయంతో వ్యవహరించారని, ఆర్‌ఎస్‌ఎస్ ఈ హింసకు కారణమని విమర్శించారు. ప్రభుత్వంఎంతమాత్రం సంఘ్‌పరివార్‌ను కేరళలో హింసాత్మక వాతావరణాన్ని రెచ్చగొట్టేందుకు అనుమతించబోదని వెల్లడించారు.

ఆకాశవాణి మూగబోతోంది!
కొన్ని ప్రసార కార్యాలయాల మూసివేత

న్యూఢిల్లీ, జనవరి 6: నిర్వహణ వ్యయం భారీగాపెరుగుతుండటంతో దశాబ్దాలతరబడి సేవలందించిన ప్రభుత్వరంగంలోని ఆకాశవాణి మూగబోతోంది. మూసివేయాలని ప్రసారభారతి ఉత్తర్వులుజారీచేసింది. ఐదునగరాల్లో ఉన్న శిక్షణా కేంద్రాలను సైతం మూసివేస్తోంది. ప్రసారాల హేతుబద్ధీకరణ, నిర్వహణ వ్యయం తగ్గింపులోభాగంగానే ప్రభుత్వరంగంలోని ఆలిండియా రేడియో (ఎయిర్)జాతీయ ఛానల్‌ను మూసివేయాలని ప్రసారభారతి నిర్ణయించింది. ఉన్నతాధికారులతో పలుదఫాలుగా చర్చలు సంప్రదింపులు జరిపిన తర్వాత ఈనిర్ణయాన్ని గత నెల 24వ తేదీ ఆకాశవాణి డైరెక్టరేట్‌కు తెలిపింది. దీనితో రేడియో డైరెక్టర్‌జనరల్ గురువారం ఉత్తర్వులుజారీచేసారు. వీటిని వెంటనే అమలుచేయాలని ఆలిండియా రేడియోకు ఆదేశాలుజారీచేసారు. అలాగే అకాడమీస్ ఆఫ్‌బ్రాడ్‌కాస్టింగ్ అండ్ మల్టీమీడియాను కూడా మూసివేయాలని ప్రసారభారతినిర్ణయించింది. ఇదేకోవలో అహ్మదాబాద్, హైదరాబాద్, లక్నో,షిల్లాంగ్, తిరువనంతపురం నగరాల్లోని ప్రాంతీయ శిక్షనా అకాడమీలను రద్దుచేయనున్నది. ఇది తక్షణమే అమలులోనికి రానుంది. తోడాపూర్, నాగపూర్‌సహా ఇతర నగరాల్లోని సిబ్బందిని ఇతర ప్రాంతాల కార్యాలయాల్లో సర్దుబాటుచేస్తోంది. మూసివేతపై ఎఐఆర్ ఉన్నతాధికారి ఒకరు మాట్లాడుతూ జాతీయ ఛానెల్‌కు సంబంధించిన ట్రాన్స్‌మీటర్లు బలహీనంగా ఉండటంవల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.



కోకోకోలా లాటరీ పేరుతో రూ.71లక్షల మోసం

జనగామ,జనవరి 6: లాటరీ తగిలిందని మీకు ఆరుకోట్లు కోకోకోలా లాటరీ వచ్చిందని ఆదాయపు పన్ను క్లియరెన్స్‌కోసం కొంత చెల్లిస్తే ఆసొమ్ము వచ్చేస్తుందని చెపితే ఓ అమాయకుడు రూ.71 లక్షలు సమర్పించుకుని తీరా అది మోసం అని తెలిసి బావురుమన్నాడు. తెలంగాణలోని జనగామ జిల్లాలో ఈఘటన చోటుచేసుకుంది. అప్పులు తెచ్చిమరీ కేటుగాళ్లకు 71 లక్షలు చెల్లించుకున్నాడు. ప్రస్తుతం భరత్ అనే యువకుడు అప్పులోళ్ల భయానికి అజ్ఞాతంలో నివసిస్తున్నాడు. పోలీసులు వెల్లడించిన వివరాలను చూస్తే కోకోకోలా కంపెనీ క్విజ్‌పోటీల్లో రూ.6 కోట్లు గెలుచుకున్నట్లు ఆతని మొబైల్‌ఫోన్‌కు 2018 ప్రారంభంలో ఓసందేశం వచ్చింది. దీన్ని నమ్మినభరత్ వారితో మాటలు కలిపాడు. ముందుగా లావాదేవీలుజరుపుతున్నట్లు నమ్మించిన కేటుగాళ్లు ఐటి క్లియరెన్స్ పేరుచెప్పి దఫదఫాలుగా లక్షల్లో డబ్బులు గుంజారు. ఈ సొమ్ముకోసం భరత్ అప్పులమీద అప్పులుచేసాడు. రూ.71 లక్షలు వారు ఇచ్చిన ఖాతాల్లో వేసిన తర్వాత ఆతనికి విషయం మొత్తం తెలిసొచ్చింది. ఆపై అప్పులు ఇచ్చినవారు నిలదీస్తుండటంతో ఇల్లొదిలివెళ్లిపోయాడు. భరత్‌కు లక్షల్లో అప్పిచ్చిన సమీపబంధువు ఒకరు తనకు సొమ్ము తిరిగిరాదేమోనన్న బెంగతో మృతిచెందాడు. భరత్ తండ్రి ఇచ్చినఫిర్యాదుతో పోలీసులు రంగంలోనికి దిగి దర్యాప్తుచేస్తున్నారు. ఇలాటి మాయలోళ్ల లాటరీల బారినపడవద్దని, కల్లబొల్లి సందేశాలకు మోసపోవద్దని పదేపదే హెచ్చరికలు జారీచేస్తున్నా ఇలాంటిగ్రామీణులకు ఎక్కువ పంపిస్తూ అందినకాడికిదోచుకుంటున్నారు.

పాక్‌కు 14 బిలియన్‌డాలర్ల గల్ఫ్‌దేశాల సాయం
పాకిస్థాన్‌లో పర్యటించిన యుఎఇ యువరాజు

ఇస్లామాబాద్, జనవరి 6: అబుదాబి యువరారాజు పాకిస్తాన్‌పర్యటనకు వచ్చారు. ప్రధాన మంత్రి ఇమ్రాన్‌ఖాన్‌తో ఆర్థికసాయంపై విస్తృతస్థాయి చర్చలుజరిపారు. యువరారాజు షేక్ మహ్మద్ బిన్ జాయేద్ బిన్ సుల్తాన్ అల్ నెహ్యాన్ ఆదివారం పాక్ రాజధాని ఇస్లామాబాద్‌లో నగదు సంక్షోభంలో కూరుకునిపోయిన పాకిస్తాన్ ఆర్థికపరిస్థితిపై దేశ ప్రధాని ఇమ్రాన్‌తో ఆరాతీసారు. విదేశీ మారకద్రవ్యనిల్వలు పెంచుకోనిపక్షంలో ప్రభుత్వ ఆర్థిక విధానాలు ఎంతమాత్రంమెరుగుపడే స్థితిలేదని ఇమ్రాన్, యువరాజు చర్చల్లో ప్రస్తావనకు వచ్చిందని సమాచారం. పాకిస్తాన్ తీవ్రస్థాయి ఆర్థికసంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నది. మిత్రదేశాలను ఆర్థికసాయంకోసం విజ్ఞప్తులు చేస్తోంది. వాటిలో సౌదీ అరేబియా, చైనా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలనుంచి ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తోంది. ఒకరోజుపర్యటనకు పాకిస్తాన్ వచ్చిన సౌదీ యువరాజు 12ఏళ్ల తర్వాత పాకిస్తాన్‌లో కాలు పెట్టారు. ఆయనకు భారీ ఎత్తున స్వాగతం పలికారు. రావల్పిండిలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లో ఇమ్రాన్ ఆయనకు ఎదురేగి స్వాగతం పలికారు. ఎర్రతివాచీ స్వాగతంతోపాటు ఆయనకు సాయుధ దళాలు గౌరవవందనం చేసాయి. అత్యున్నతస్థాయి ప్రతినిధిబృందం పాకిస్తానీ వైపు ఇరువురుపక్షాన సమావేశాలు జరిగాయి. పాకిస్తాన్ విదేశాంగశాఖ మాట్లాడుతూ రెండుదేశాలమధ్య తాజా సంబంధాల పునరుద్ధరణకు ఇటీవలి సంప్రదింపులు నాయకత్వస్థాయిలో జరిగిన చర్చలు మరింత బలోపేతం అయ్యేందుకు ఈపర్యటన దోహదంచేసిందని వెల్లడించింది. ఇమ్రాన్ ఖాన్ ఆగస్టులోప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌ను రెండుపర్యాయాలు పర్యటించారు. అంతేకాకుండా దేశం ఎదుర్కొందున్న విదేశీ కరెన్సీ సంక్షోభంనుంచి గట్టెక్కించేందుకు ఆర్థికసాయాన్ని కూడా ప్రతిపాదించారు. 6.2 బిలియన్ డాలర్ల ఆర్థికప్యాకేజిపై రెండువైపులా నియమనిబంధనలను ఖరారుచేసారు. యువరాజు తన పర్యటనలోనే ఈ ప్యాకేజిని ప్రకటిస్తారని అంచనా. ఇస్లామాబాద్‌లో ప్రభుత్వం ప్రస్తుతం ఎదుర్కొంటున్న చెల్లింపుల సంక్షోభంనుంచి బైటపడే అవకాశం ఉంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఇచ్చేసాయం కూడా సౌదీ అరేబియా ఇచ్చే ప్యాకేజికి సమానంగా ఉందని పాక్ నిపుణులు చెపుతున్నారు. పాకిస్తాన్ మొత్తం7.9బిలియన్ డాలర్లను చమురు, గ్యాస్ దిగుమతులుద్వారా ఆదాచేస్తోంది. మొత్తం వార్షిక దిగుమతి బిల్లు సుమారు 12నుంచి 13 బిలియన్ డాలర్లవరకూ ఉంది. అంతరాజతీయ ఇస్లామిక్ వాణిజ్య ఆర్థికసంస్థనుంచి 1.5 బిలియన్ డాలర్లు,యుఎఇ, సౌదీ అరేబియాలనుంచి 3.2 బిలియన్ డాలర్ల చెల్లింపుల వాయిదా వంటివి కూడా ఈ ప్యాకేజిలో భాగంగా ఉన్నాయి. మొత్తం యుఎఇ, సౌదీ అరేబియాలనుంచి పాకిస్తాన్‌కు 13.9నుంచి 14బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనా. రెండుదేశాలనుంచి మూడు బిలియన్ డాలర్ల నగదు డిపాజిట్లుకూడా ఉండవచ్చని అంచనా. పాకిస్తాన్ అబుదాబి సంయుక్త వెంచర్‌కింద ఆరుబిలియన్ డాలర్ల విలువైన ఖలీఫా పాయింట్‌వద్ద చమురుశుద్ధి కేంద్రం పార్కో ఏర్పాటుచేస్తోంది. సౌదీ అరేబియా ప్రభుత్వం తరపున గ్వదర్ చమురునగరం వద్ద పెట్రోకెమికల్‌కాంప్లెక్స్‌ను కూడా నిర్మిస్తారు. చెల్లింపులను వాయిదా వేయడం కానీ, ఎల్‌ఎన్‌జి ధరలను తగ్గించేందుకుసైతం ఖతార్‌తో పాకిస్తాన్‌ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నది. గత నెలలోనే యుఎఇ మూడు బిలియన్ డాలర్లు సాయం ఇస్తామని ప్రకటించింది.

కుంభమేళాకు 4300 కోట్ల నిధులు
భక్తులకు బీమా కవరేజి
యుపి ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు



లక్నో(యుపి)జనవరి 6: కుంభ్‌మేళాకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.4300 కోట్లు నిధులు కేటాయించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనంకోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఏర్పాట్లుచేసింది. ఈనెల 15వ తేదీనుంచి యుపిలో కుంభ్‌మేళా ప్రారంభం అవుతున్నది. రాష్ట్ర ఎక్సైజ్ మద్యనిషేధశాఖ మంత్రిజైప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ ప్రయాగరాజ్‌లో జరిగే ఈకుంభమేళా ప్రపంచ వ్యాప్తంగా ప్రాముఖ్యత సంతరించుకుంటుందని అన్నారు. సుమారు 20 లక్షలమందికిపైగాభక్తులు రావచ్చని, కుంభ్‌మేళాతో ఆధ్యాత్మిక పర్యాటకరంగాన్ని వృద్ధిచేసేలక్ష్యంతోకూడా యుపి ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వచ్చే యాత్రీకులకోసం హైఎండ్ టెక్నాలజీతో వసతి ఏర్పాట్లుచేసామన్నారు. టెంట్‌సిటీ ఏర్పాటుతో ప్రపంచ దేశాలను ఆకర్షించినట్లు వెల్లడించారు. రవాణా కనెక్టివిటీని పెంపొందించామని, మేళా ఏరియాకోసం 40వేల లెడ్‌బల్బులను ఏర్పాటుచేసామని రహదారులు మొత్తం మార్గదర్శకాలతో ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. తమిళనాడు ఫిక్కీ నిర్వహించిన సదస్సులో మంత్రి పాల్గొని ప్రయాగరాజ్‌లో జరిగే కుంభ్‌మేళా విశేషాలను వివరించారు. యునెస్కో సుస్థిర సాంస్కృతిక వారసత్వ సంపదను పరిరక్షించేదిశగా కుంభ్‌మేళా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా కుంభ్‌మేళాకు వచ్చే భక్తులకు యుపి ప్రభుత్వం బీమాసౌకర్యం కల్పిస్తోంది. తమ ప్రభుత్వం భక్తుల జీవితాలకు ప్రాణాలకు అత్యధికప్రాధాన్యతనిస్తుందని, తాను ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన ఎన్నో కుంభ్‌మేళాలను చూసానని చెపుతూ ఈసారి ఏ ఒక్క భక్తుడు కనీసం చిన్నపాటి గాయం కూడా లేకుండా బయటపడేవిధంగా ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. అందరూ వారి వారి కుటుంబాలతోసహా హాజరుకావచ్చని డిప్యూటి ముఖ్యమంత్రి కేశవ్‌మౌర్య వెల్లడించారు. కుంభ్‌మేళాకు ప్రముఖులను ఆహ్వానిస్తూ డిప్యూటి సీఎం మధ్యప్రదేశ్‌కు వచ్చారు. ఆనందిబెన్ పటేల్, మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్‌లను కూడా ఆహ్వానించారు. కొత్త ఎంపి ముఖ్యమంత్రి కమల్‌నాథ్‌ను వ్యక్తిగతంగా కలిసికుంభ్‌మేళాకు రావాలని ఆహ్వానించారు. అధ్యక్షుడు రాహుల్, యుపిఎఛైర్‌పర్సన్‌సోనియాగాంధీలకుసైతం యుపి ప్రభుత్వం ఆహ్వానాలు పంపించింది.

సార్వత్రిక సమ్మెలో రైతుల భాగస్వామ్యం
8,9 తేదీల్లో దేశవ్యాప్తంగా 2 రోజుల సమ్మె



న్యూఢిల్లీ, జనవరి 6: దేశవ్యాప్తంగా ఈనెల 8,9తేదీల్లో కేంద్రట్రేడ్‌యూనియన్లు జరుపుతున్న సమ్మెలో రైతులు కూడా పాల్గొంటున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న రైతు సంఘాలు వామపక్ష రైతు సమాఖ్యల ఆధ్వర్యంలోపనిచేస్తున్న రైతు సంఘాలన్నీ రెండురోజుల జాతీయ సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించాయి. నరే ంద్రమోడీ ప్రభుత్వం కార్మికుల అణిచివేత ధోరణిని అవలంభిస్తోందని, ఎఐకెఎస్, భూమి అధికార్ ఆందోళన్ గ్రామీణ్ హర్తాళ్‌ను పాటిస్తుందని, రైలురోకో, రోడ్డురోకో వంటి వాటిని ఈనెల 8,9తేదీల్లో నిర్వహించనున్నట్లు ప్రకటించాయి. గ్రామీణ ప్రజల్లో నెలకొన్న నిరాశనిస్ప్రహలను పారదోలేందుకు ఎలాంటిచర్యలు తీసుకోని మోడీ ్రభుత్వంపై తీవ్ర నిరసన ప్రకటిస్తున్నాయి. అంతేకాకుండాగ్రామీణ రైతుల భూములను కార్పొరేట్లనుంచి పరిరక్షించేందుకు సైతం చర్యలు తీసుకుంటున్నాయి. రైతులుసైతం ఈ ఆందోళనకు మద్దతునిస్తున్నట్లు సిపిఎం ఆధ్వర్యంలోని అఃలభారత కిసాన్‌సభ ప్రధాన కార్యదర్శి హన్నన్ మోల్లా వెల్లడించారు. సిపిఐకి చెందిన రైతువిభాగం ప్రతినిధి అతుల్‌కుమార్ అంజాన్ మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులు, సామాన్య మానవులుసైతం మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తున్నాయని, రైతులు కూడా వారిలో చేరుతున్నట్లుప్రకటించారు. దేశవ్యాప్తంగా జరిగే నిరసన ప్రదర్శనల్లో ఆందోళనల్లో రైతులు పాల్గొంటారని వెల్లడించారు. గత ఏడాది నవంబరు 29,30 తేదీల్లో పార్లమెంటువద్దకు భారీ మార్చ్‌నిర్వహించామని, మోడీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లకాలంలో బిజెపి చేసిన హామీలను విస్మరించిందని, సిఐటియు ప్రధానకార్యదర్శి తపన్‌సేన్‌వెల్లడించారు. అలాగే ట్రేడ్‌యూనియన్ చట్టం 1926ను ఏకపక్షంగా సవరణలు చేసిందని, నకిలీని అరికట్టాలని, పారదర్శకతపేరుతో సవరణలుతెచ్చి కార్మికులను నిర్లక్ష్యంచేస్తోందని సేన్ ఆరోపించారు. వాస్తవానికి ప్రభుత్వం చెపుతున్న రాఫెల్‌డీల్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ఒప్పందం కాదని, ప్రభుత్వరంగంలోని హిందుస్థాన్‌ఏరోనాటిక్స్‌ను పక్కనపెట్టి మొత్తం డీల్‌ను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారని నాయకులు ఆరోపించారు. ఈ ప్రభుత్వం ఇదేవిధమైన మరో రెండు డీల్స్ చేస్తోందని, ఎఫ్-16 ఫైటర్ యుద్ధవిమానాలు లఖీడ్ మార్టిన్‌కార్పొరేషన్‌తోను, నావికా ఫ్రిగేట్స్‌ను రష్యానుంచి కొనుగోలుచేయనున్నదని సేన్‌ఆరోపించారు. అలాగే దేశీయ ఉత్పత్తిని విస్మరించి విదేశాల్లో తయారీ అయిన రైల్ లోకోమోటివ్ కోచ్‌లను కొనుగోలుచేయడాన్ని తపన్‌సేన్ విమర్శించారు.





Career

విద్య-ఉపాధి-వికాసం

ఆటోమొబైల్ రంగంలో అవకాశాలు



మనం కాలు బయట పెట్టాలంటే బైకో, ఆటోనో, కారో లేదా దూర ప్రయాణాలకు బస్సు లేదా ట్రైన్ ను ఉపయోగిస్తాం. ఈ మధ్యకాలంలో వీటి వాడకం బాగా పెరిగింది. అది పెరిగినట్లే దానిలో ఉద్యోగావకాశాలు కూడా పెరుగుతుంది. కొత్తకొత్త ఆవిష్కరణలతో ఎప్పటికప్పుడు డిమాండ్ పెరుగుతుంది. అందుకే నిరంతరం ఉద్యోగాల కల్పనకు ఇది ప్రధాన వేదికగా మారింది. 2022 నాటికి ఈ రంగంలో దాదాపు 15 లక్షల ఉద్యోగాలు వస్తాయని ఇటీవల సర్వేలో వెల్లడైంది. విద్యుత్‌వాహనాలు , సెల్ఫ్‌డ్రైవింగ్ కార్ల వంటి వాటికి గిరాకీ పెరగబోతుందని తేలింది. దీంతో సంబంధిత సాంకేతిక పరిజ్ఞానంలలో అర్హతలు కలిగిన వారికి అవకాశాలు అందబోతున్నాయి. నిరంతరం కొత్తదనానికి స్వాగతం పలికే ఆటోమొబైల్ రంగంలో ఉపాధి అవకాశాలకు లోటు లేదు. ఆటోసేల్స్ ట్రైయినర్, అప్లికేషన్ ఇంజినీర్ మెనేజర్, మ్యాట్‌ల్యాబ్ ఎక్స్‌పర్ట్ తదితర ఎన్నోరకాల ఉద్యోగాలు వస్తున్నాయి. దీంతోపాటు పారి శ్రామిక తయారీ రంగంలో కూడా భారీగానే ఉద్యోగాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను.రోబోటిక్స్, ఐటి నిపుణులకు కూడా గిరాకీ పెరిగింది. భారీగా పెరుగుతున్న ఇంధన ధరలు, కొరత కాలుష్యం లాంటి కారణాల వల్ల కార్లు, ఇతర వాహన తయారీ సంస్థలు విద్యుత్ వాహనాల వైపు దృష్టిసారిస్తున్నాయి. అలాగే ప్రమాదాల నివారణకు సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు, తయారుచేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి.



ఈ నేపథ్యంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కునక్నవారికి ఆటోమొబైల్ ఆహ్వానం పలుకుతోంది.

ఉద్యోగాలు:

కార్లు,ట్రక్‌లు, మోటర్ సైకిళ్లు, స్కూటర్లు మొదలైన ఆటోమొబైల్స్ డిజైనింగ్, అభివృద్ధి, తయారీ, టెస్టింగ్, మరమ్మత్తు సర్వీసింగ్ లాంటి సేవలను ఆటోమొబైల్ ఇంజినీర్లు అందిస్తుంటారు. ఆటోమొబైల్ ఇంజినీర్‌లో ఉద్యోగాలు, మూడురకాలుగా ఉంటాయి.రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇంజినీర్స్ ప్రొడక్ట్/డిజైన్ ఇంజినీర్స్, మానుఫాక్చరింగ్ ఇంజినీర్స్.

డిజైన ఇంజినీర్లు ఆటోమొబైల్స్‌కి సంబంధించిన డిజైనింగ్, టెస్ట్ింగ్‌లాంటి అంశాలను పర్యవేక్షిస్తారు. ప్రతీపార్ట్ వినియోగదారుడు కోరుకున్న రీతిలో పనిచేసేలా చూడటం వీరి నిర్వర్తించాల్సిన కర్తవ్యం.

మానుఫాక్చరింగ్ ఇంజినీర్ల ఆటోమొబైల్స్‌కి సంబంధించిన అన్ని విభాగాల తయారీ, అసెంబ్లింగ్ పనులను నిర్వర్తిస్తారు. పరికరాల డిజైన్, లేఅవుట్, మెష్నిరేట్స్, పరికరాల పనితీరు, రక్షణ సంబందించిన వాటిని కూడాచూస్తారు.

డెవలప్‌మెంట్ ఇంజినీర్లు అన్ని వ్యవస్థలతో సమన్వయంగా పనిచేస్తూ, వినియోగదారులు అవసరాలకు తగ్గట్లుగా వాహనం పరికరాలు సిద్ధమయ్యేలా చూస్తారు.

ఆటోమొబైల్ పరిశ్రమ సర్వీస్ సెంటర్లు, ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్లు, ఇన్సూరెన్స్ కంపెనీలు, మోటార్ వెహికిల్ డిపార్ట్‌మెంట్లు మొదలైనవాటిలో అవకాశాలను కల్పిస్తోంది.

ఆఫీసర్ అకౌంట్స్:

ఈ హోదాలో ఫైనాన్షియల్, పోర్టబిలిటీ స్టేట్‌మెంట్లు, ఎంఐఎస్ నివేదికలు సిద్ధం చేయాల్సుంటుంది. కస్టలైంట్లు, బ్యాంకర్లు, చట్టబద్ధమైన ఆడిటర్లతో సమన్వయం చేయాల్సి ఉంటుంది.

సేల్స్ ఎగ్జిక్యూటివ్స్:

కార్పొరేట్ సేల్స్, రీటెయిల్ సేల్స్‌పై ఆసక్తి ఉన్నవారు ఈ పోస్టుల్లో చేరవచ్చు. మేనేజ్‌మెంట్ ట్రైనీ: ఇందులో చేరినవారు కొత్త బిజినెస్ కాన్సెప్టులపై పనిచేయాల్సి ఉంటుంది. కార్పొరేట్ కమ్యూనికేషన్ : కార్పొరేట్ కమ్యూనికేటర్స్, పిఆర్ ఎగ్జిక్యూటివ్స్ చేసేవిధుల్లో స్ట్రాటజిక్ కమ్యూనికేషన్స్ ఉపాయాల నుంచి ఉద్యోగావకాశాల నోటిఫికేషన్ల వరకూ ఉంటాయి.

ఉపాధిగా మలచుకోవాలంటే

మాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టుల్లో మంచిపట్టున్న వారు ఆటోమొబైల్ ఇంజినీరింగ్‌ను కెరియర్‌గా మలచుకోవచ్చు. దేశంలోనిపలు సంస్థలు ఈ విభాగంలో బిఇ/ బిటెక్ / ఎంఇ/ ఎంటెక్ కోర్సులను అందిస్తున్నాయి. పదోతరగతి తర్వాత ఆటోమొబైల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా చేసినవారు పిజి డిప్లొమా చదవచ్చు. కొన్ని కాలేజీలు 50% మార్కు లతో ఆటోమొబైల్ డిప్లొమా ఉత్తీర్ణులైనవారికి ఇంజినీరింగ్ డిగ్రీలో ప్రవేశం కల్పిస్తున్నాయి. ఆటోమొబైల్ ఇంజినీరింగ్ లో బిఇ/ బిటెక్ కోర్సులో ప్రవేశానికి ఫిజిక్స్,మాథ్స్, కెమి స్ట్రీ సబ్జెక్టులతో ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. ఆటోమొబైల ఇంజినీరింగ్ కోర్సులో చేరాలంటే వివిధ స్థాయిల్లో నిర్వ హించే ప్రవేశపరీక్షల్లో అర్హత సాధించాల్సి ఉంటుంది. గ్రాడ్యుయేట్ లెవల్ కోర్సులకు అఖిల భారత స్థాయిలో నిర్వహించే జెఇఇమెయిన్స్, అడ్వాన్స్‌డ్, బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అడి మ్షన్ టెస్ట్, యూనివర్సి టీ ఆఫ్ ఢిల్లీ కంబైన్డ్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన లాంటి ప్రవేశపరీక్షల్లో ఏదో ఒకదానిలో అర్హత పొందాలి. భారత యూనివర్సిటీ ఎంటెక్ ఎట్రన్స్ ఎగ్జామ్, గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజి నీరింగ్, జెఎన్‌టియూ ఎంటెక్ ఎంట్రన్స్ ఎగ్జా మ్, వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెకానలజీ ఇంజినీరింగ్ ఎంట్రన్స్ లాంటి పరీక్షల్లో అర్హత సాధించడం ద్వారా పిజి స్థాయి కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు.

విద్యుత్‌వాహనాలు:

మార్కెట్లో క్రమంగా ఎలక్ట్రిక్ వాహనాల జోరు పెరుగుతోంది.అందుకనుగుణంగా ఈరంగంలో శిక్షణ సదుపాయాలు కూడా వృద్ధి చెందుతున్నాయి. ఎక్కువగా ఇవి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి.

విద్యుత్‌వాహనాల సర్టిఫికేషన్ కోర్సు:

నీతి అయోగ్ ఎల క్ట్రిక్ వెహికల్ మొబిలిటీ విజన్ 2030 స్కిల్ పార్టనర్‌గా ఉన్నో దియ్‌గురు నిర్వహించే ఆన్‌లైన్ కోర్సు ఇది. కాలపరిమితి నెలరోజులు. ఆన్‌లైన్ వీడియో లు , టెక్ట్స్ ఇతర విధానాల ద్వారా బోధన ఉంటుంది. ప్రాథమిక సాంకేతిక విద్యార్హత లేనివారైనా, ఆటోమోటివ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానిక్స్ వారుకూడా ఈ కోర్సు చేయవచ్చు. www.diyguru.org

విద్యుత్‌వాహనం టెక్నాలజీ సర్టిఫికెట్ ప్రోగ్రాం, అడ్వాన్స్‌డ్ ఎనర్జీ స్టోరేజ్ , ఆటోమోటీవ్ సిస్టమ్, ఎలక్ట్రిక్ అండ్ హైబ్రిడ్ వాహనం టెక్నాలజీ కోర్సులు కూడా ఆన్‌లైన్‌లో దొరుకుతాయి. ఆటోమోటివ్ కంపోనెంట్స్, జనరల్ మెయిన్ టేనెన్స్‌పై అవగాహన ఉన్నవారికి ఈకోర్సు ఉపకరిస్తుంది.

బిఇ/బిటెక్ ఆటోమొబైల్ ఇంజినీరింగ్

తెలుగు రా ష్ట్రాల్లో జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీకి అనుబంధంగాఉన్న కాలేజీల్లో నాలుగేళ్ల ఈ కోర్సు అందుబాటులో ఉంది. ఈ కోర్సు అందించే ఇతర సంస్థలు. మణిపాల్ యూపనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, మణిపాల్,మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, చెన్నై, ఎన్‌సిఎంఎస్ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కొచ్చి, ఎస్‌ఆర్ఎం యూనివర్సిటీ చెన్నై స్నసింబయాసిస్ స్కిల్స్ అండ్ ఓపెన్ యూనివర్సిటీ, సత్యభామ యూనివర్సిటీ, పిఎస్‌జి కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ.

ఎంఇ /ఎంటెక్ ఆటోమొబైల్ ఇంజినీరింగ్: ఇది మణిపాల్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఉంది.

ఎంఇ/ ఎంటెక్ ఆటోమోటివ్ ఇంజినీరింగ్ :

పిఎస్‌జి కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ, కోయంబత్తూరు. సర్టిఫికెట్ డిప్లొమా కోర్సులు: హిందుస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ, చెన్నైలో డిప్లొమా ఇన్ ఆటోమొబైల్ ఇంజినీరింగ్ కోర్సు ఉంది. సింబయాసిస్ స్కిల్స్ అండ్ ఓపెన్ యూనివర్సిటీ బిటెక్ ఆటోమొబైల్ ఇంజినీరింగ్ తోపాటు 1. సర్టిఫికెట్ ప్రోగ్రాంఇన్ టెస్ట్ టెక్నీషియన్ 2. డిప్లొమా ఇన్ ఆటోమోటివ్ ఎలక్ట్రానిక్స్ **అర్హత:** ఇంటర్‌లేదా ఐటిఐ లేదా మెకానిక్ / ఆటో / ఎలక్ట్రికల్ విభాగాల్లో డిప్లొమా ఉత్తీర్ణత. **కాలపరిమితి:** సంవత్సరం. 3. సర్టిఫికెట్ ఇన్ ఆటోమోటివ్ సర్వీస్ టెక్నీషియన్ **అర్హత:** పదోతరగతి / ఐటిఐ ఉత్తీర్ణత. **కాలపరిమితి:** ఆరునెలలు. కోర్సులను కూడా అందిస్తుంది. చైన్నైలోని ఎస్‌ఆర్ఎం యూనివర్సిటీలో బీటెక్ ఆటోమొబైల్ ఇంజినీరింగ్ (స్పెషలైజేషన్ ఇన్ ఆటోమోటివ్ ఎలక్ట్రానిక్స్), ఎంటెక్ ఆటోమోటివ్ హైబ్రిడ్ సిస్టమ్స్ ఇంజినీరింగ్‌కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయి.

కాలం చాలా విలువైనది



మేనేజ్‌మెంట్‌కు అందుబాటులో ఉన్న వనరులలో కాలం అత్యంతకీలకమయినది. మిగిలిన వనరులకు విలువకట్టడం తేలిక.కాలానికి విలువ కట్టడం కష్టం అందువల్ల జయాపజయాలు కాలాన్ని అజమాయిషీ చేయడంపై ఆధారపడి ఉంటాయి. కాలాన్ని వెనక్కు తీసుకుపోలేం. జరిగిపోయిన కాలం తిరిగిరాదు. కాలం స్థిరంగా ఉండదు. కాలం కదుల్తూ ఉంటుం ది. దానిని ఆప డం మన వల్ల కాదు కదా ఎవరి వల్లా కాదు. కాలం తోపాటు మనమూ కదులుతూ దానికి అనుగుణంగా మారుతూ ఉండాలి. కాలం కదిలే వేగం మన అవసరాలను ఎదుర్కొంటూ బాధపడతారు. కాలాన్ని సద్వినియోగం లోనికి రానీయని ప్రక్రియలలో కొన్ని సారూప్యతలు కనిపిస్తాయి. వాటిని గర్తించి నివారణ చర్యలు చేపడితే కాలం విలువ పెరుగుతుంది. కాలం ఒక సమస్యకాదు. మనకు మనమే పెద్ద సమస్య. మన సమస్యే కాలం సృష్టించే సమస్యగా కనిపిస్తుంది. బాహ్య పరిస్థితుల ప్రభావం కొంచెం. మన వైఖరి ప్రభావం ఎక్కువ. కాని మన బాహ్య పరిస్థితులను మాత్రం గుర్తిస్తాం. మన లోపాలను కనుమరుగు చేసుకుంటాం. కాలాన్ని సద్వినియోగం చేసుకునే వ్యూహాలను వ్యక్తిగతంగా అన్వేషించాలి. మనకు మనం విలువను సంతరించుకోవాలంటే కాలానికి అత్యధిక విలువను ఇవ్వాలి. వ్యక్తిత్వ లోపాలను గుర్తించి వాటి నివారణకు కృషి చేస్తే మన విలువ పెరుగుతుంది. పర్యవసానంగా కాలం విలువ కూడా పెరుగుతుంది. జీవిత లక్ష్యాలన్ని నిర్ణయించుకునే సందర్భాలలో అసంకల్పితంగా కాలానికి విలువ కడతాం. కాలానికి సంబంధించిన అవసరాలను ఎవరికి వారే నిర్ణయించుకుంటారు. అందువల్ల మన లక్ష్యాలను చేరుకునే కార్యప్రణాళిక మన అలవాట్లను రూపొందిస్తుంది. అలవాట్లు కాలం విలువను నిర్ణయిస్తాయి. ప్రతీఒక్కరి అవసరాల మేరకు కాలం అందుబాటులో ఉంటుంది. అందువల్ల వైఖరిలో మార్పువస్తే తప్పకాలం విలువలో మార్పురాదు. ఎవరికి వారు తమవైఖరులను సూక్ష్మంగా పరిశీలిస్తే కాలం విలువ స్పష్టంగా కనిపిస్తుంది. కాలానికి అత్యధిక విలువ రావాలంటే వైఖరిలో గుణాత్మకమయిన మార్పులను తీసుకురావాలి. ముఖ్యంగా అభిప్రాయాలు, నమ్మకాలు చిన్నతనంలోనే స్థిరపడి పోతాయి. పరిసరాలు, సమాజం, పెంపకం ప్రభావం చిన్నతనంలో కాలం విలువను స్థిరీకరిస్తాయి. కాలానికి ఎక్కువ విలువ రాబట్టాలంటే కాలాన్ని మనం ఎట్లా ఉపయోగించుకోదల్చామో నిర్ణయించుకోవాలి. అందువల్ల అమూల్యమయిన కాలానికి అత్యధిక విలువను గడించాలంటే మనలో విప్లవాత్మకమయిన మార్పులు రావాలి.

సాంఘిక శాస్త్రం బోధనోపకంణాలు

డిఎస్సి ప్రత్యేకం

1. బోధనకు సహాయపడేది బోధనపకరణం .
2. అనుభవ పూర్వక అభ్యసనమును ప్రతిపాదించిన విద్యావేత్త - జాన్ డ్యూయి.
3. ప్రముఖ విద్యావేత్త జాన్ ఆమోస్ - కోమినియస్ సాంఘీక శాస్త్ర బో ధనలో ఉపకర ణాల విని యో గాన్ని ప్రతి పాదిం చినవా రిలోఅగ్ర గణ్యుడు
4. అలాగే పిల్లల మనస్తత్వం, అభిరుచులు పరిగణనలోకితీసుకొని ఫ్రోబెల్ ,స్కిన్నర్ మొదలైన విద్యాతత్వవేత్తలు బోదనోపకరణాలఉపయోగితను, వాటి లక్షణం ,ఉపయోగితా విధానం లభ్యను బట్టి వర్గీకరణ చేసారు.
5. స్కిన్నర్ గారి ఆలోచన ప్రకారం విద్యార్థులలో ఆశించిన ప్రవర్తన మార్పులు, అభ్యసన ఫలితాలు పొందడానికి జ్ఞానేంద్రియాలు,కర్మేంద్రియాలకు (sensational organs and limbs) పనిని కల్పించాలని ,దానిద్వారా జ్ఞానాత్మక, భావాత్మక సృజనాత్మకమైన ప్రగతి పొందావచ్చని తెలిపారు.
6. ఈ క్రింద పేర్కొన్న పట్టికలో అభ్యసన -బోధనోపకరణాలుజానేంద్రియాలకు సంబంధించిన ఆధారాలు చూడవచ్చు క్రోబిన్ (dr.coubin)గారి పరిశోధన ఆధారంగా)



క్ర.సంఖ్య	శాతం	జ్ఞానేంద్రియాలు
1.	1.0%	రుచిద్వారా (నాలుక)
2.	1.5%	స్పర్శద్వారా (చర్మం)
3.	3.5%	వాసన చూడటం (ముక్కు)
4.	11.0%	వినడం ద్వారా (చెవి)
5.	83.0%	చూడటం ద్వారా (కన్ను)

అంటే చూడడం ద్వారా ఎక్కువ జ్ఞానాన్ని ఆర్జించువచ్చు .

అంతే కాకుండా మనం పొందిన జ్ఞానం మన ,స్మృతి (memory) ఎంత ఫలితాన్ని ఇసుందోకూడా వివరించారు. విద్యార్థులకు అధ్యాపకుడు అందించిన సమాచారం ప్రాధాన్యత క్రమాన్ని కూడా ఇవ్వడం జరిగింది.(dr.coubin alalysis)

ఎ) చదవడం ద్వారా స్మృతి - 10%
బి) వినడం ద్వారా స్మృతి - 20%
సి) చూడడం ద్వారా స్మృతి - 30%డి) వినడం,చూడడంఏకకాలంద్వారా స్మృతి 50%ఇ) స్వతహాగా వివరించడం ద్వారా స్మృతి - 70%ఎఫ్) వివరిస్తూ పనిని చేయడం ద్వారా స్మృతి - 90%

కోబిన్ ప్రకారం జ్ఞానేంద్రియాల ద్వారా జ్ఞానేంద్రియాల ద్వారా జ్ఞానాన్ని అర్జి

1. స్పర్శ
2. చూడటం - 83% - 1
3. వినడం - 11% -2
4. వాసన - 3.5 -3
5. రుచి - 1% - 5.

-విఐజె

హాస్య చతురతని పెంచుకోండిలా..



హాస్య చతురత మన లక్ష్యాన్ని సాఫీగా చేరుకునేట్లుగా చేస్తుంది. మీకు అలాంటి హాస్య చతురత ఉంటే మీరు విజయ గమ్యాన్ని త్వరగా చేరుకుంటారు. ఒకవేళ మీకు అలాంటి హాస్య చతురత లేకపోతే వెంటనే దానిని పెంచుకునే ప్రయత్నం చేయండి. హాస్య చతురత ఎప్పుడూ మిమ్మల్ని అందరూ ఇష్టపడేటట్లు చేస్తుంది. ఈ హాస్య చతురత మీ గమ్యసాధనలో వైఫల్యాలను మరిచిపోయేటట్లు చేస్తుంది. ఓ ప్రముఖ దర్శకులు లక్షలు ఖర్చు పెట్టి ఓ గొప్ప సినిమా తీశారు. అది బాక్సాఫీసు దగ్గర బోల్తా కొట్టింది. కాని దానికి ప్రభుత్వ నంది అవార్డ్ వచ్చింది. అప్పుడు విలేఖరులు ఆయనను కామెంట్ అడగగా ఏముంది. ఇల్లు కాలిపోతే ఓ వెయ్యిరూపాయాలు పారితోషికం వచ్చింది. అన్నాడు హాస్యంగా. ఆ తరువాత అదే దర్శకుడు మళ్లీ పుంజుకొని అనేక హిట్ సినిమాలు అందించాడు. హాస్య చతురతకి ఇది ఒక మచ్చుతునక. అలాగే మృత్యుశయ్య మీదున్న ఓ వ్యక్తికి నెలరోజులపాటు హాస్యపు చిత్రాలు, నవ్వించే సాహిత్యాన్ని అందించారు. ఫలితంగా డాక్టర్లు సైతం బతకడని తేల్చి చెపి ్పన ఆ వ్యక్తి బతికి తిరిగి జనజీవనంలో కలిసిపోయాడు. ఇదంతా ఇలా జరిగింది. అతడిలో ప్రతికూల భావోద్వేగాలుసమసి పోయి సంతోషం, నవ్వు, సుఖం లాంటి అనుకూల భావోద్వేగాల ప్రభావం పనిచేసి అతడిని మామూలు మనిషిని చేశాయి. కాబట్టిహాస్య చతురత గల వాడు జీవితంలో తగిలే దెబ్బలను తేలికగా తీసుకొని తిరిగి గమ్య సాధన కోసం పాటుపడుతుంటాడు. జీవితంలో తగిలే దెబ్బలకు ఏడ్చి మొత్తుకొనిడీలా పడిపోయేవారు పైవారిని చూసి నేర్చుకోవల్సింది చాలా ఉంది. హాస్య చతురత పెంపొందించుకోమన్నారు కదాని ఇతరులను అవహేళన చేసే జోకులు వేయకూడదు. కావాలంటే మన మీద మనమే జోకులు వేసుకుంటే ఎవరినీ నిందించినట్లుగా ఉండదు. మీరు మాట్లాడే హాస ్యపు మాట అవతల వారిని గిలిగింతలు పెట్టి నవ్వుకేనేటట్లు ఉండాలి. అప్పుడే మీరు జీవితంలో విజయం సాధిస్తారు.

ప్రాజెక్టు సైంటిస్టులు...

చెన్నైలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ పరిధిలో పనిచేస్తున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెవియాలజి (ఎన్ఐఇ) లో వివిధ



విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. **మొత్తం పోస్టులు-26 విభాగాల వారిగా ఖాళీలు:** ప్రాజెక్టు సైంటిస్ట్‌సి-1 ప్రాజెక్టు సైంటిస్ట్ బి-4, ప్రాజెక్టు సీనియర్ నర్స్-2, ప్రాజెక్టుటెక్నికల్ అసిస్టెంట్ (పబ్లిక్ హెల్త్ నర్సింగ్)-1 ప్రాజెక్టు టెక్నీషియన్ (గ్రేడ్-3) -2 ప్రాజెక్టు టెక్నికల్ అసిస్టెంట్-2 ప్రాజెక్టు టెక్నీషియన్-1 ప్రాజెక్టు స్టాఫ్ నర్స్-1 సీనియర్ ప్రాజెక్టు రిసెర్చ్ ఫెలో-1 ప్రజెక్టు టెక్నికల్ ఆఫీసర్ -2 ప్రాజెక్టు అప్పర్ డివిజన్ క్లర్క్-1 ప్రాజెక్టు సెక్షన్ ఆఫీసర్-1 ప్రాజెక్టు అడ్మిన్ కమ అకౌంట్స్ అసిస్టెంట్-1 ప్రాజెక్టు డాటా ఎంట్రీ ఆపరేటర్-2 ప్రిజెక్టు ఫీల్డ్ అటెండెంట్ (ఎంటిఎస్)-1 ప్రాజెక్టు మల్టీ టాస్కింగ్ స్టాఫ్ (ల్యాబ్)-3 **అర్హత:** సంస్థ నిబంధనల ప్రకారం. **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో **ఇంటర్వ్యూ తేదీ:** జనవరి 9-11,18-29 వరకు. **వెబ్‌సైట్:** www.nie.gov.in.

న్యాక్‌లో ఉపాధి శిక్షణ

హైదరాబాద్‌లోనినేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్(న్యాక్) గ్రామీణ నిరుద్యోగయువతకు కింద కోర్సుల్లోఉచితంగా శిక్షణ కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి ఆహ్వానిస్తున్నది.-**కోర్సులు:** ఎలక్ట్రికల్, హైజ్‌వైరింగ్ **అర్హత:** 10వతరగతి ఉత్తీర్ణత. ప్లంబింగ్, శానిటేషన్/ వెల్డింగ్, పెయింటింగ్, డెకరేషన్ -10వతరగతి చదివితే సరిపోతుంది. ఉత్తీర్ణతతో సంబంధం లేదు. ల్యాంగ్ సర్వేయర్-ఇంటర్/ఐటిఐ స్టోర్ కీపర్ -ఏదైనా డిగ్రీ కోర్సు **వివరాలు:** మూడునెలలు ఉచిత శిక్షణ భోజన వసతి. యూనిఫాం, బుక్స్ సేఫ్టీ హెల్మెట్, షూస్ అన్నీ వారే ఇస్తారు. శిక్షణ పూర్తయిన తర్వాత న్యాక్ సర్టిఫికెట్, ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పిస్తారు. ఈ కోర్సుల్లో ప్రవేశానికి గ్రామీణ యువత 18-35 ఏండ్ల మధ్య ఉండాలి. **ప్రవేశానికి కావల్సిన పత్రాలు:** ఆధార్‌కార్డ్, రేషన్‌కార్డ్, స్టడీ సర్టిఫికెట్లు, కులధ్రువీకరణ పత్రం జిరాక్స్‌లతో పాటు ఆరు పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు. పంపాల్సిన **చిరునామా:**న్యాక్, హైటెక్స్, కొండాపూర్, హైదరాబాద్ -84.

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email: vaarthacareer@gmail.co

కార్పొరేట్ వైపు సూపర్ వైద్యులు మొగ్గు!

◆పేదలకు అందని సూపర్ స్పెషాలిటీ వైద్యం
◆ రూ. లక్షల్లో భత్యం ఇవ్వలేని సర్కారు !

ప్రభాతవార్త, విశాఖపట్నం: భవిష్యత్తులో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందని ద్రాక్షగా మారే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఆ విద్యార్హత గల వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరేందుకు ఇష్టపడకపోవడమే ఇందుకు కారణం. ప్రైవేటు ఆసుపత్రుల్లో నెలకు లక్షలాది రూపాయల జీతాలు ఆర్జించే వీరు ప్రభుత్వం ఇచ్చే అరకొర జీతాలకు వీరు ఇష్టపడటం లేదు. దీంతో రాన్రాను ప్రభుత్వ ఆసుపత్రుల్లో వీరి నియామకం కష్టంగా మారనుంది. అలాగని సూపర్ స్పెషాలిటీ వైద్యులకు ఎక్కువ జీతాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్దంగా లేదు. అవి నిబంధనలకు విరుద్దమంటూ మెడికల్ ఎడ్యుకేషన్ డైరక్టరు స్థాయి అధికారులు చెబుతున్నారు. మరి అలాంటప్పుడు ఆయా విభాగాల్లో స్పెషాలిటీ వైద్యుల నియామకం, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే సంబంధిత రోగుల పరిస్థితి ఏంటన్నది ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది వైద్య కళాశాలలకు అనుబంధంగా టీచింగ్ ఆసుప త్రులు ఉన్నాయి. వీటన్నింటిలోనూ సూపర్ స్పెషాలిటీ వైద్యం రోగులకు అందుతోంది. గతంలో సూపర్ స్పెషాలిటీ వైద్యులంతా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరేందుకు ఉవ్విళ్లూరే వారు. కాని ప్రస్తుత పరిస్థితులు మారాయి. ప్రభుత్వ జీతాలకు ఐదారు రెట్లు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఇస్తుండటంతో వీరంతా ప్రభుత్వ ఉద్యోగాలంటేనే వెనకడుగు వేస్తున్నారు. న్యూరోసర్జరీ, న్యూరాలజీ, గ్యాస్ట్రో ఎంటిరాలజీ, మెడికల్ గ్యాస్ట్రో ఎ ంటిరాలజీ, మెడికల్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, ఎండోక్రైనాలజీ, కార్డియాలజీ తదితర విభాగాల్లో సూపర్ స్పెషాలిటీ వైద్యుల సేవలు ఎ ంతో అవసరం. ఆయా విభాగాల్లో ప్రస్తుతం ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్ని స్తున్నప్పటికీ వైద్యులు మాత్రం విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో వైద్యరంగానికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోంది. ఆసుపత్రుల్లో పరికరాల సమకూర్చడం మొదలు కొని వైద్య సిబ్బంది నియామకం వరకూ జోరుగా సాగుతోంది. వైద్యారోగ్యశాఖ ప్రిన్సి పల్ సెక్రటరీ పూనం మాలకొండయ్య ఇటీవలకా లంలో తీసుకుంటున్న నిర్ణయాలు రోగులకు వరంగా మారుతున్నాయి. రెండు రోజుల క్రితం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో రాష్ట్రవా ్యప్తంగా ఖాళీగా ఉన్న 1600 వైద్యుల పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే 900 నర్సి ంగ్ పోస్టులను కూడా నింపుతున్నట్టు పేర్కొన్నారు. వైద్యుల పో స్టుల్లో 91, నర్సి ంగ్‌లో దాదాపు 150 పోస్టులు జిల్లాకు కేటాయించినట్లు విశాఖపట్నం డిఎంఅండ్‌హెచ్ఒ తిరుపతిరావు తెలిపారు. ఈ పోస్టుల భర్తీ వలన గ్రామీణ ప్రాంతాల్లోని రోగులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. సకాలంలో వైద్యసేవలు అందే అవకాశం ఉంది. చినగదిలి మండలంలోని విమ్స్ ఆసుపత్రిపై కూడా వరాల జల్లు కురిపించారు. నగరంలోని విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) పై పలు అనుమానాలు నెలకొన్నాయి. దానిని ప్రైవేటు పరం చేసేస్తారంటూ ఊహాగానాలు వ్యాపించాయి. దీంతో స్థానికంగా ఆందోళనలు పెద్దఎత్తున చెలరేగాయి. అయితే ఈ ఆరోపణలను పటాపంచలు చేస్తూ గత ఏడాది నవంబరు 30వ తేదీన పెద్దఎత్తున పోస్టులు కేటాయిస్తూ జీవోను విడుదల చేశారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలు మేరకు విమ్స్‌ను 400 మంచాలతో కూడిన సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు నడుం బిగించారు. ఆమె తీసుకున్న చర్యలు వలన న్యూరోసర్జరీ, న్యూరాలీ, గ్యాస్ట్రో ఎంటిరాలజీ, మెడికల్ గ్యాస్ట్రో ఎ ంటిరాలజీ, మెడికల్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, ఎండోక్రైనాలజీ, కార్డియాలజీ తదితర విభాగాల ద్వారా సూపర్ స్పెషాలిటీ వైద్యం స్థానికులతో పాటు విజయనగరం, శ్రీకాకుళం, ఛత్తీస్‌ఘడ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన వారూ కూడా పొందుతున్నారు. రాష్ట్రాలకు చెందిన ప్రజలకు కూడా వైద్యసహాయం అందనుంది. అయితే వచ్చిన చిక్కల్లా ఆయా పోస్టులు ఎంతవరకూ భర్తీ అవుతాయనేది ప్రశ్నార్థకం. ప్రభుత్వ సర్వీసు వలన వైద్యులకు ఒక ఉపయోగం ఉంది. నిత్యం వందలాది మంది రోగులకు చికిత్స అందించడం ద్వారా వారి వైద్య నైపుణ్యాన్ని పెంచుకోవడంతో పాటు, అత్యంత వేగంగా ప్రజల్లో గుర్తింపు పొందే అవకాశం ఉంది. అయితే ఇటీవల కాలంలో ప్రజలంతా కార్పొరేటు ఆసుపత్రుల వైపు పరుగులు తీస్తున్నారు. ఆరోగ్యశ్రీ లేదా ఎన్టీఆర్ వైద్యసేవ అమలవుతున్న దగ్గర నుంచి పేదవారు కార్పొరేట్ గుమ్మాలు ఎక్కడానికి అలవాటు పడ్డారు. దీంతో ఉద్యోగం ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎక్కడ చేసినా ఒక్కటే అనే భావనలో వీరు ఉన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులు ఇచ్చే లక్షలాది రూపాయల జీతాలకు ఆశపడి అటువైపే అడుగులు వేస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల నియామకం కష్టంగా మారుతున్నట్లు సంబంధిత అధికారులే చెబుతు న్నారు. విమ్స్ ఆసుపత్రికి డైరక్టరు, మెడికల్ సూపరింటెండెంట్ పోస్టులతో పాటు 20 ప్రొఫసర్లు, 26 అసోసియేట్ ప్రొఫసర్లు, 68 అసిస్టెంట్ ప్రొఫసర్లు, 102 సీనియర్ రెసిడెంట్ పోస్టులు కేటాయించినప్పటికీ అవి ఎంతవరకూ భర్తీ అవుతాయన్నది ప్రశ్నార్థకమే. సూపర్ స్పెషాలిటీ వైద్యులకు ప్రత్యేకంగా జీతాలను నిర్ణయించినప్పుడే సమస్య పరిష్కారం అవుతుం దనీ, లేదంటే పరిస్థితి ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ప్రభుత్వ వైద్యులు అంటు న్నారు. ఆయా కోర్సు లు రద్దయే ప్రమాదం లేకపోలేదని పలువురు వ్యాఖ్యాని స్తున్నారు. కోర్సు లు రద్దయితే సూపర్ స్పెషాలిటీ కోర్సు లు లేక రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రాభవం కోల్పోయే ప్రమాదం ఉందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఇకనైనా ప్రభుత్వం ఈ విషయంలో తలదూర్చి జరగబో యే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని సూపర్ స్పెషాలిటీ వైద్యుల నియామకంపై సరైన నిర్ణ యాలు తీసుకోవాలని వైద్యులు కోరుతున్నారు.

ఆకట్టుకుంటున్న నవ్యాంధ్ర

పుస్తక సంబరాలు



పుస్తక మహోత్సవంలో మండలి డిప్యూటీ స్పీకర్ బుద్ధ ప్రసాద్,రాజమోహనగాంధీ,ఉషాగాంధీ తదితరులు

నందిగామ,జనవరి6,ప్రభాతవార్త: పుస్తకాన్ని చూస్తే చాలు మనస్సు ఉరకలు వేస్తుంది.ఏలాగైనా ఆ పుస్తకాన్ని హస్త గతం చేసుకోవాలి.వీలయితే చకచకగా చదివేసి విషయాన్ని అందటరికి చెప్పాలనే ఆరాటం పెరుగుతుంది.అటువంటి లక్షల సంఖ్యలో పుస్తకాలన్ని ఒక చోట చేరి రమ్మని కవ్విస్తుంటే,ఆ ఉత్సహం ఉత్స వమవుతుం ది.అప్పుడప్పుడే తడబడే అడుగులువేస్తూ చదవ రాకున్నా పఠనం చేసే చిట్టిచిట్టి కవితలు పఠనంచేసే చిన్నారుల నుంచి ఊతకర్ర సహాయంతో నడిచే తలనెరిసిన పెద్దల రాకతో సందడిసందడిగా సాగుతుంది 30వ విజయవాడ పుస్తకమహోత్స వం(నవ్యాంధ్ర పుస్తక సంబరాలు).ఎందరివో గుండెచప్పుళ్ళు అక్కడ అక్షరాల్లో నిక్షిప్తమయి,ఆపై పుస్తకాల్లో బందీలయి దర్శనమిస్తాయి.ముచ్చటగొలిపిస్తాయి.చదవ మాట ఏలా వున్నా ఏలాగయినా కొని సొంతచేసుకోవాలనే ఆకాంక్షను కలిగిస్తాయి.ఈ సంవత్స రాంభంలో మొదలయిన ఈ పుస్తక మహోత్స వం ఈ నెల11వ తేది వరకు కొనసాగుతుంది.ఒక్కటికాదు రెండు విజయవాడ స్వరాజ్‌మైదానంలో దాదాపు 290పుస్తక నిలయాలు ఈ మహోత్స వంలో కన్పిస్తాయి.అంతర్జాతీయ సాహిత్యం నుంచి దేశీయసాహిత్యం నిండిన పుస్తకాలు ఇక్కడ ఉంటాయి.లౌకిక,అలౌకికంశాలను సృజించిన పుస్తకాలు,విద్యార్థులకు అవసరమయిన నిఘంటువులు,పాఠ్యంశాలకు జతగా పలు విషయాలను తెలుసుకోవటానికి సహకరించే సిద్దాంత వ్యాసాల సంపుటాలు. కవిత్వం,పురాణాలు,చరిత్రాంశాలు అన్నిఅంటే అన్ని రకాలు పుస్తకాలు ఇక్కడ కన్పిస్తాయి.ఇక్కడ విప్లవాగ్నిరగించే,అభ్యుదయగీతాలను పండించే,మెదడును చలింపచేసే,స్త్రీవాదాన్ని విన్పించే రచనలు ఎక్కువగా పుస్తక నిలయాల్లో కన్పిస్తాయి.వాటిని రచించిన అక్షర సుయోధునులు కన్పిస్తారు.విద్యార్ది యువతరానికి అవసరమయిన విజ్ఞాన సర్వస్వాలు లాంటి పుస్తకాలకు చిరునామాగా తెలుగు అకాడమీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం,నేషనల్ బుక్ ట్రస్టు ఆఫ్ ఇండియా, ద్రవిడయార్ విశ్వవిద్యాలయం నిలిచాయి.వివిధ రకాల సాహితీ ప్రియులను ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ ముద్రణాలయం,ఆంధ్ర ప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ,నవ్యాంధ్ర రచయితల సంఘం స్టాల్స్ ఆకట్టుకుంటున్నాయి.ఎపి రాష్ట్ర పోలీసు శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ సమాచార కేంద్రంగా ఉంది.మంచి పుస్తకాలు ఇక్కడున్నాయి.12ఏళ్ళ మార్తురి సంజన రచించిన "ఏరేగడినెలలు" నుంచి ఇతిహాస ప్రబంధాలుఇక్కడ లభిస్తాయి.శ్రీశ్రీ సాహిత్య మంతటిని నిధిగా సమకూర్చిన పుస్తకనిలయం,ఈ తరం కవులకు,రచయితలకు వేదికగా నిలుస్తున్న విశాలాంధ్ర,మైత్రీ, ప్రజాశక్తి .వివిధ. విరసం వంటి అభ్యుదయ,చైతన్యపూరిత సాహిత్యాంశాలతో కూడిన పుస్తక ప్రదర్శననిలయాలు ఇక్కడ దర్శనమిస్తాయి.అంతకు మించి మనస్సు ల తత్వాలను తెలుసుకోవటానికి వీలయిన వాతావరణం ఇక్కడ కన్పిస్తుంది.

ఇక వైఎస్సార్సీ వీధి నాటకాలు షురూ!

- గ్రామాల్లో సంక్రాంతి తరువాత ప్రారంభం
- ప్రభుత్వ వైఫల్యాలే లక్ష్యంగా ప్రచారం
- రంగంలోకి సినీనటులు పృథ్వీరాజ్, కృష్ణుడు తదితర సినీనటులు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సి నేతలు పృథ్వీరాజ్, వినాయకుడు ఫేమ్ కృష్ణుడు

ప్రభాతవార్త, విశాఖపట్నం: అధికార తెలుగుదేశం పార్టీ వైఫల్యాలు, దోపిడీ విధానాలు, అవినీతి అక్రమాలపై ప్రజలకు వివరించడానికి వీలుగా సంక్రాంతి పండుగ అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో వీధి నాటకాలను నిర్వహించనున్నట్టు సినీనటులు, వైఎస్ఆర్‌సీపీ నేతలు పృథ్వీరాజ్, వినాయకుడు ఫేమ్ కృష్ణుడు స్పష్టం చేశారు. నగర వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నాలుగున్నర ఏళ్ళ టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. 2014 నాటి ఎన్నికల మానిఫెస్టోను తెలుగుదేశం తుంగలోకి తొక్కిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు సులభతరంగా అర్ధమయ్యే రీతిలో రాష్ట్ర వ్యాప్తంగా వీధి నాటకాలను నిర్వహించేందుకు తాము నిర్ణయించుకున్నామన్నారు. ఈనెల 9న వైసీపీ అధినేత జగన్ ప్రజా సంకల్ప యాత్ర పూర్తి చేస్తారని అనంతరం ఆయనతో చర్చించి సంక్రాంతి పండుగ దాటిన తరువాత తేదీ నిర్ణయిస్తామన్నారు. 25 సంవత్సరాల క్రితం వరకూ గ్రామీణుల్లో చైతన్యం తీసుకువచ్చే వాటిలో వీధి నాటకాలకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదనా న్నరు. దీన్నిదృష్టిలో ఉంచుకొని తామీ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ నాటకాల్లో సినీ, టీవీ ఆర్టిస్టులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఈమేరకు తాము అందరితో చర్చిస్తున్నామన్నారు. వారి నుంచి తమకు సానుకూల నిర్ణయాలు వస్తున్నాయన్నారు. సినీ దర్శకులు దివంగత నేత దాసరి నారాయణరావు తనయుడు సినీ నటుడు రవికుమార్, పోసాని కృష్ణమురళి, టీవీ ఆర్టిస్టు సందీప్, అధిక సంఖ్యలో మహిళా ఆర్టిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు. ఇచ్చిన ఎన్నికల హామీల్లో ఒక్క హామీనీ నిర్వహించకపోగా ప్రశ్నించిన వారిపై ఎదురుదాడులకు సిద్ధపడుతున్నారన్నారు. అందుకు ఉదాహరణే కాకినాడ ఘటన అని వ్యాఖ్యానించారు. అడిగేవారు ఎవ్వరైనా ముఖ్యమంత్రి సంయమనంతో వ్యవహించి సమాధానం చెపాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఫినిష్ చేస్తానంటూ వివాదస్పద వ్యాఖ్యలు చేస్తూ నియంతలా వ్యవహరించడం దారుణమన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదన్నారు. రైతులకు భరోసా లేదన్నారు. రైతురుణ మాఫీ బూటకమన్నారు. పేదలకు వైద్యం, విద్య అందని ద్రాక్షలా మారిందన్నారు. దివంగత నేత వైయస్ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలోని పేదలు కష్టం తెలియకుండా ఉండేవారన్నారు. కేవలం 5లక్షల 60 వేల ఓట్ల తేడాతో అధికారం చేపట్టిన తెలుగుదేశం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ దివాళా తీయించిందన్నారు. వచ్చేది జగన్ నేతృత్వంలోని రాజన్న ప్రభుత్వమన్నారు. నిబద్దత కలిగిన నేత వైయస్ జగన్ అని అభివర్ణించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అధికార పార్టీకి చుక్కలు చూపించేందుకు సర్వశక్తులు ఒడ్డి పోరాడుతున్నామన్నారు. తమతో కలిసి ముందుకు వచ్చేందుకు సినీ పరిశ్రమంలోని అధికులు సిద్ధంగా ఉన్నారన్నారు. తాము పదవులు ఆశించి పార్టీలోకి రాలేదన్నారు. జగన ముఖ్యమంత్రిగా చూడాలన్నదే తమ లక్ష్యమన్నారు. డిజిటల్ విప్లవం ద్వారానే ప్రజా చైతన్యం వస్తుందని దీని ్న నమ్మి తాము డిజిటల్ ప్రచారానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా పార్టీని బలోపేతం చేసేందుకు ‘ అన్నకోసం అనే వెబ్‌సైట్ ప్రారంభించామన్నారు. దీని ద్వారా పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ పార్టీ సానుభూతు పరులను పెంచుకుంటున్నామన్నారు. జనసేన, టీడీపీ మైండ్ గేమ్ ఆడుతున్నాయన్నారు. వైసీపీపై మంత్రి కళా వెంకట్రావు వ్యాఖ్యలు అభ్యంతరకరమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయనకు బుద్ధి చెప్పేందుకు వైసీపీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారన్నారు. రాజకీయాల్లో 40ఏళ్ళ సీనియార్టీ అంటూ ప్రచారం చేసుకుంటున్న చంద్రబాబు 40 ఏళ్ళ యువకుడు జగన్మోహన్‌రెడ్డిని చూసి భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన ఘనత ఎన్టీఆర్, వైయస్ఆర్ లదేనన్నారు. పార్టీని హైజాగ్ చేసిన చంద్రబాబుకు నిజాయితీ, నిబద్దత లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి పీలేరు రాజకీయలను మానుకోవాలన్నారు. 2009లో ప్రజారాజ్యం అనుబంధ సంస్థ యువరాజ్యం అధ్యక్షుడిగా ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తనకు రాజకీయ అనుభవం లేదనడం విడ్డూరంగా ఉందన్నారు. సందర్శకులకు అపాయింట్ మెంట్ ఇవ్వలేని పవన్ రాజకీయాల్లో ఎలా మనగలుగుతారని ఆయన ప్రశ్నించారు. ఎంత బిజీ షెడ్యూల్లో ఉన్నా ఆ నాడు నందమూరి తారక రామారావు వందల మంది సందర్శకులను పరామర్శించిన తరువాతనే షూటింగ్‌లకు హాజరయ్యేవారని అది ఆయనకు ప్రజల పట్ల ఉన్న శ్రద్ధకు నిదర్శనమన్నారు. ఆ మహానటుడుతో పోల్చుకొని ఏ నటుడూ మనజాలరని వారు వ్యాఖ్యానించారు.

బూజుపట్టిన చంద్రన్న కానుక!

□ నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు
□ఇదేనా చంద్రన్న కానుక అంటున్న కాలనీవాసులు



నాసిరకం చంద్రన్న కానుకపై ఆందోళన వ్యక్తం చేస్తున్న మహిళలు

సంతనూతలపాడు,జనవరి 6,ప్రభాతవార్త:ప్రభుత్వం చంద్రన్న సంక్రాంతి కానుక నిమిత్తం కార్డు దారులకు అందించిన బెల్లం వగైరా సరుకులు బూజు,వాసన,పురుగులు పట్టడంతో లబోదిబోమంటున్నారు. ప్రకాశంజిల్లా సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట పరిధిలో గల విరాట్‌నగర్,గణపతినగర్,శ్రామికనగర్, కాలనీ వాసులు పేర్నమిట్టలోని హనుమంతరావు రేషన్ డిపోలో చంద్రన్న సంక్రాంతి కానుకను తీసుకున్నారు. ఇంటికి వచ్చిన తరువాత సరుకులను చూసుకొని లబోదిబోమన్నారు. బెల్లం బూజు పట్టడం,నూనె వాసనరావడం కందిపప్పు,బియ్యాలకు పురుగులు పట్టాయని పలువురు మహిళలు పేర్కొన్నారు. ఆదివారం గణపతినగర్‌లో ఆయా కాలనీల మహిళలు చంద్రన్న సంక్రాంతి కానుకను చూపించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇదేమి పండుగ కానుకలు అంటూ వారు ఆందోళన వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగకు ప్రభుత్వం నిల్వ ఉన్న సరుకులను పంపిణీ చేయడంపట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీకి చెందిన మహిళలు పావులూరి సుజాత,ఎం.గోవిందమ్మ, కె.ఖాదరమ్మ , ఏల్చూరి అనంతలక్ష్మి,కుమ్మలగిరి లక్ష్మి, కె.ఆదిలక్ష్మిలు దీనిపై నిరసన వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి కార్డుదారులకు నాణ్యతతో కూడిన చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేసి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

బిజెపి, వైఎస్సార్సీ కుట్రలు చేస్తున్నాయి

◆ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే కన్నా ఇంటి ముందు ధర్నా
◆రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి నక్కా ఆనంద్‌బాబు

అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి: జు ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, రాష్ట్రంలోని బిజెపి నేతలు, వైకాపా నేతలతో కలసి కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు. ఆదివారం అనంతపురంలో జరిగిన విలేఖరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇక్కట్ల పాలు చేయాలన్న ఉద్దేశ్యంతో కోడికత్తి వివాదాన్ని ఎన్ఐఏకు అప్పగించారన్నారు. కేసుల నుండి వైకాపా నేతలను బయటపడేసేందుకే రాష్ట్ర హైకోర్టును విభజించారని విమర్శించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మినారాయణ ఎన్నో నేరాలు, దురాగతాలు చేశారని విమర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో కన్నా ఇంటి ముందు టిడిపి నాయకులు ధర్నా చేశారని, సిఎంను విమర్శించినందుకే ధర్నా చేసినట్లు ఆయన వివరించారు. టిడిపి వారు హత్యాయత్నం చేసేందుకే కన్నా లక్ష్మినారాయణ ఇంటి ముందు ధర్నా చేశారని ఆరోపించడం సమంజసం కాదన్నారు. వైసిపి నేత విజయసాయిరెడ్డిని కేసుల విషయంలో ఢిల్లీ పెద్దలతో మధ్యవర్తిత్వం వహించేందుకు రాజ్యసభ సభ్యుడిని చేశారని ఆయన విమర్శించారు. ఈసమావేశంలో ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, ఎమ్మెల్సీ శమంతకమణి, యువనాయకుడు పరిటాల శ్రీరామ్, తెదేపా నాయకుడు ఎంఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రెడ్లపై ప్రభుత్వం వివక్ష చూపుతోంది

❖జాతీయస్థాయిలో రూ.10 వేల కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
❖రెడ్డి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి

అనంతపురంటౌన్, జనవరి 6 ప్రభాతవార్త: రెడ్లపై ప్రభుత్వం వివక్షత చూపుతోందని రెడ్డి కులస్తులు ఉద్యోగాల్లో తక్కువగా వున్నారని వారికి పదోన్నతులు కల్పించడంలో కూడా ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని రిజర్వేషన్లు లేని రాజ్యాంగం ఏర్పడినప్పుడే తమకు న్యాయం జరుగుతుందని రెడ్డి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం అనంతపురం జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో రెడ్డి సమరభేరి బహిరంగసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెడ్డి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డితో పాటు రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి వైవి శివారెడ్డి, ఎంపి జె.సి దివాకర్‌రెడ్డి తనయుడు జె.సి పవన్‌కుమార్‌రెడ్డి, వైకాపా నాయకురాలు కనుముక్కల సానె ఉమాదేవి, ప్రధానకార్యదర్శి ప్రతాప్‌రెడ్డిలు హాజరయ్యారు. ముందుగా యోగివేమన, కాశిరెడ్డినాయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి జాతీయ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో 124 మంది రెడ్డి ఎమ్మెల్యే వున్నారని, తెలంగాణలో 39 మంది, ఎపిలో 39 మంది రెడ్డి ఎమ్మెల్యేలు వున్నారన్నారు. ఒక్క భారతదేశమే కాకుండా ఇతర దేశాల్లో కూడా రెడ్లు ప్రజాప్రతినిధులుగా వెలుగొందడం గర్వకారణమన్నారు. ఎంతో మంది రెడ్డి కులస్తులు డాక్టర్లు, ఇంజనీర్లుగా ఇతర దేశాల్లో విధులు నిర్వహిస్తున్నారని, ఇది మా జాతికే గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో మంది రెడ్డి కులస్తులు ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. రెడ్డి కులస్తులంతే త్యాగానికి, దాన ధర్మాలకు మారుపేరుగా నిలిచారన్నారు. ఒక గ్రామంలో రెడ్డి ఇంటికి వెళితే వంద మందికి భోజనం పెట్టే గుణం రెడ్డి మహిళకు వుందన్నారు. 60 సంవత్సరాలుగా విద్య, వైద్యరంగాల్లో రిజర్వేషన్లు లేకపోవడంతో రెడ్డికులస్తులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వర్షాలు లేక పంటలు పండక రెడ్డి కులస్తులు బెంగుళూరు తదితర ప్రాంతాలకు వలస వెళుతున్నారన్నారు. 10 వేల కోట్లతో జాతీయ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, ఎపిలో వెయ్యి కోట్ల చట్టబద్దతో కార్పోరేషన్ ఏర్పాటు చేసి రెడ్డి కులస్తులను అదుకోవాలన్నారు,. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు కేవలం పది సంవత్సరాలు మాత్రమే రిజర్వేషన్లు కల్పించాలని అయితే పాలకులు ఓట్ల కోసం రిజర్వేషన్లను పొడిగిస్తున్నారన్నారు. రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి వైవి శివారెడ్డి మాట్లాడుతూ రెడ్డి కులస్తుల్లో ఎంతో మంది పేదవారు వున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందన్నారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారని దీనివల్ల రెడ్డి కులస్తులకు ఎంతో లబ్ధి చేకూరిందన్నారు. రెడ్డి ఒక మాట ఇస్తే ప్రాణం పోయేవరకు ఆ మాటపై కట్టుబడి వుంటారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఒసి అభ్యర్థులకు వందకు 90 మార్కులు వచ్చినా ఉద్యోగాలు లభించవని మిగిలిన కులాలకు 40 మార్కులు వచ్చినా ఉద్యోగాలు దక్కుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కులసంఘం నాయకుల మాల బ్రహ్మానందరెడ్డి, రామకృష్ణారెడ్డి, నాయిని నరసింహారెడ్డి, బోనా నాగేశ్వర్‌రెడ్డి, రంగంపేట గోపాల్‌రెడ్డి, వైకాపా నాయకురాలు శ్రీదేవి, రాయలసీమ రెడ్ల సంఘం నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, బుర్రా జయవర్ధన్‌రెడ్డి, తెలంగాణ నాయకురాలు కిరణ్మయిరెడ్డి, జాహ్నవిరెడ్డి, రెడ్డి కులస్తులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమం కోసం కృషి చేస్తా : జె.సి పవన్‌కుమార్‌రెడ్డి

రెడ్ల సంక్షేమం కోసం తాను కృషి చేస్తానని ఎంపి జె.సి దివాకర్‌రెడ్డి తనయుడు, రాష్ట్ర ఒలంపిక్ ప్రధాన కార్యదర్శి జె.సి పవన్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.

రెడ్డి సమరభేరి సక్సెస్:

అనంతపురం ఆర్ట్స్ కళాశాల మైదానంలో రెడ్డి సమరభేరి సభ సక్సెస్ అయింది. జిల్లాలోని వివిధ నియోజకవర్గాలు, మండల, గ్రామాల నుండి రెడ్డి కులస్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. వేలాది సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేసినందుకు రాష్ట్ర కార్యదర్శి నరేష్‌కుమార్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కామటం శేషాద్రిరెడ్డిలు అభినందనలు తెలిపారు. ముఖ్యంగా కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. బోల్‌బేబిబోల్‌బేబి విజేత, ప్రకృతిరెడ్డి ఆలపించిన పాటలు అందరిని అలరించాయి.

అసెంబ్లీకి వెళ్లకపోవడం జగన్ చేతకాని తనం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి

మడకశిర టౌన్, (అనంతపురం),జనవరి 6 ప్రభాతవార్త: అసెంబ్లీకి వెళ్లకపోవడం జగన్ చేతకాని తనమేనని పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఆదివారం గుడిబండ మండలం శంకరగల్ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విలేకరులతో మాట్లా డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జగన్ పాదయాత్ర చేసి ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపాలి, అయితే వారు అమ్ముడుపోతారన్న భయంతోనే వారిని కూడా వెంటబెట్టుకుని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బయట ఉంటే అమ్ముడుపోరా అని వ్యంగ్యంగా అన్నారు. రాహూల్‌గాంధీ ప్రత్యేక హోదా ఇవ్వకపోతే ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టనని శబదం చేసిన జగన్ ప్రత్యేక హోదాపై ఢొంకతిరుగుడిగా ప్రత్యేక హోదా ఇచ్చేవారికి మద్దతు ఇస్తాననడం హాస్యాస్పదం అన్నారు. ఏళ్ల నుండి వస్తున్న సంప్రాదాయాలను కాపాడుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందని కొన్ని కోట్ల సంఖ్యలో అయ్యప్ప భక్తులు ఉన్నారని కలిసికట్టుగా మాట్లాడుకుని సమస్యలు పరిష్కరించుకోవాలే తప్ప రెచ్చగొట్టేవిధంగా బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. రాష్ట్రంలో 175 ఎమ్మెల్యేలు, 25 ఎంపిల స్థానాల్లో నిలబడడానికి కాంగ్రెస్ పార్టీ సిదంగా ఉందన్నారు. తెలంగాణ ఎన్నికల మాదిరిగా పొత్తుల గురించి ఆలస్యం చేయకుండా మరో రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్, దొడ్డయ్య, పట్టణ అధ్యక్షుడు నాగేంద్ర, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

అల్లుమియ్యపాలెంలో వన్యప్రాణులు పట్టివేత

❖దుప్పిని స్వాధీనపర్చుకున్న అటవీశాఖాధికారులు

కోటవురట్ల (విశాఖపట్నం) జనవరి 6,ప్రభాతవార్త: మండలంలో రామచంద్రపురం పంచాయతీ పరిధిలో అల్లుమియ్యపాలెం గ్రామంలో వన్యప్రాణులును అటవిశాఖ అధికారులు శనివారం రాత్రి పట్టుకున్నారు. దీనికి సంభందించి వివరాలు ఇలా వున్నాయి. అజ్ఞాత వ్యక్తి సమాచారం మేరకు డిఎఫ్ఓ శేఖర్‌బాబు, పారెస్ట్ రేంజర్ బి.వి.రమణ,సెక్షన్ అఫీసర్ కోటేశ్వరరావు అల్లుమియ్యపాలెంలో గుడివాడ గ్రామానికి చెందిన శ్రీపతిరాజు మామిడితోటలో పెంచుతున్న ఐదు కనుజులు,మూడు కొండగొర్రెలు, చుక్కల దుప్పిని స్వాధీనం చేసుకున్నారు. దీనిపై వన్యప్రాణుల సంరక్షణ చట్టం క్రింద కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు డిఎఫ్ఓ శేఖర్‌బాబు తెలిపారు. అల్లుమియ్యపాలెం, పందూరు, రామచంద్రపురం గ్రామపెద్దలు, వన్యప్రాణ సంక్షరణ సమితి సభ్యులు సమక్షంలో ఉన్నతాధికారుల అదేశాల మేరకు పాయకరావుపేట రిజర్వుఫారెస్ట్ కంపార్ట్‌మెంట్ 1167 వద్ద వన్యప్రాణులను వదిలిపెట్టడం జరిగిందని పారెస్ట్ రేంజర్ బి.వి.రమణ,సెక్షన్ అఫీసర్ కోటేశ్వరరావు తెలిపారు. వన్యప్రాణుల జీవనానికి భంగం కల్గించకూడదని హెచ్చరిస్తూ సమీప గ్రామాల్లో దండోరా వేయించడం జరిగిందన్నారు.



ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్న వన్యప్రాణులు

'అనంత'ను హార్టీకల్చర్ హాబ్ చేసేందుకు సిఎం కృషి



రామగిరి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సాంఘిక శాఖ, స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రులు ఆనంద్‌బాబు, పరిటాల సునీతమ్మ

● రాష్ట్ర మంత్రులు నక్కా ఆనంద్‌బాబు, పరిటాల సునీతమ్మ

రాప్తాడు, జనవరి 6 ప్రభాతవార్త : కరువు జిల్లాగా పేరొం దిన అనంతపురం జిల్లాలో నిర్ణీత సమయంలో వర్షాలు కురవక పంటలు పండక తీవ్ర దుర్భిక్ష పరిస్థితులతో కొట్టుమిట్టాడుతోందని.. సాంప్రదాయ పంటలకు స్వస్తి పలికి ఉద్యాన పంటల వైపు దృష్టి సారించేలా జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందస్తు ప్రణాళికలు రూపొం దిస్తున్నారని రాష్ట్ర సాంఘిక శాఖ, స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రులు నక్కా ఆనంద్‌బాబు, పరిటాల సునీతమ్మలు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రామగిరి మండల కేంద్రంలో ఆదివారం మంత్రులు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గిరిజన యువజన శిక్షణ కేంద్రాన్ని రూ.3 కోట్లతో నిర్మించిన భవనాన్ని మంత్రి నక్కా అనందబాబు ప్రారంభించారు. దీంతోపాటు రామగిరిలో సీసీ రోడ్లు, అదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలకు సీసీ రోడ్లు, పీర్ల చావిడి నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. అరో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఐదో రోజున భూ గర్భజలాలు సహా జలవనరుల నిర్వహణ, పచ్చదనం, పునరుత్పాదక విద్యుత్, కాలుష్య నియంత్రణ, వాతావరణ మార్పులు, పర్యావరణహిత కార్యక్రమాలు, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, విద్యారంగం, వైద్య, అరోగ్యం, సూక్ష్మ పోషకాల వినియోగంతో మానవుల అరోగ్యం చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనందబాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఏపీ జీవనాడి అని ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటికే 64శాతం పనులు పూర్తీచేశామన్నారు. రాష్ట్రంలో 62 ప్రాజెక్టులు చేపట్టామని వీటిలో 23 ప్రాజెక్టులు పూర్తీచేశామని మిగతా పురోగతి దశలో ఉన్నాయన్నారు. సంక్షేమ అభివృద్ధికి సీఎం చంద్రబాబు దాదాపు వంద పథకాలు అమలు చేశారన్నారు. ఇందులో జగజ్జీవన్ జ్యోతి పథకం ద్వారా ప్రతి ఏటా 13.77 లక్షల మంది ఎస్సీలకు, 4.38 లక్షల మంది ఎస్టీలు లబ్దిపొందుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి ఎస్సీలకు దాదాపు రూ. 194 కోట్లు, రూ.54 కోట్లు ఎస్టీలు నిధులు వెచ్చిస్తున్నా మన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే, మంత్రి పరిటాల సునీత రాష్ట్రంలోని పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో అమల్లో ముందు వరుసలో ఉన్నారన్నారు. అమెకు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అండగా నిలవాలని ప్రజలను కోరారు. పరిటాల సునీత మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ ద్వారా జిల్లాలోని చెరువులన్నింటినీ కృష్ణా జలాలతో నింపుతూ రైతన్న కళ్లల్లో అనందం చూసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వివిధ సంక్షేమ పథకాలు అందజేయడంతోపాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నా మన్నారు.

జిల్లాలోనే రాప్తాడు నియోజకవర్గాన్ని అదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తనవంతు శాయశక్తులా కృషిచేస్తానన్నారు. సీఎం నుంచి అన్ని శాఖల మంత్రులు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి అత్యధిక నిధులు మంజూరు చేశారన్నారు. పరిటాల రవి కలల ప్రాజెక్టుకు రూ. 804 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. ప్రత్యేక జీఓ ద్వారా పరిటాల సాగునీటి పథకంగా నామకరణం చేస్తామన్నారు. జిల్లా ప్రజలు సీఎంకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేసీ ఢిల్లీరావు, డీఆర్‌డీఏ పీడీ వెం కటేశ్వర్లు, డ్వామా పీడీ జ్యోతిబసు, ఐసీడీఎస్ పీడీ చిన్మ యదేవి, డివిజన్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆశీస్సులందుకున్నా: తిరుమలలో సినీనటుడు సునీల్



తిరుమల, జనవరి6 ప్రభాతవార్త, ప్రతినిధి: సినీ రంగంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న హాస్య, సినీ నటుడు సునీల్ ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆయన ఆలయంలోనికి చేరుకుని స్వామివారి ఆశీస్సు లందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకలు మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చిన నటుడు సునీల్‌ను చూసేందుకు, ఆయనతో సెల్ఫీలు దిగేందుకు, ఆటోగ్రాఫ్ తీసుకునేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు. చివరకు మీడియాకు కూడా సునీల్ దూరంగా వున్నారు.

16న తిరుమలలో పార్వేట ఉత్సవం

◆ ఆర్జితసేవలు రద్దు



తిరుమల, జనవరి6 ప్రభాతవార్త: తిరుమలలో ఈనెల 16వ తేదీ బుధవారం పార్వేట ఉత్సవం జరగనుంది. సంక్రాంతి పండుగ మరుసటి రోజు శ్రీనివాసుడు వేటకు వెళ్లడం ఆనవాయితీ. ఈ ఆనవాయితీని టిటిడి పాటిస్తూ కనుమ పండుగరోజు ఆలయానికి కొంత దూరంలో వున్న పార్వేట మండపంకు వెళ్ళి అక్కడ వేటకు వెళతారు. అదే నేపథ్యంలో 16వ తేదీ గోదాకల్యాణం జరగనుంది. గోదా పరిణయోత్సవం సందర్భంగా ఉదయం 9 గంటలకు ఆండాళ్ అమ్మవారి మాలలను పెద్దజియ్యం గారు మఠం నుంచి ఆలయ నాలుగు మాఢవీధులలో ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకెళ్ళి స్వామివారికి సమర్పిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1గంటకు మలయప్పస్వామి, శ్రీకృష్ణస్వామి పార్వేట మండపంకు చేరుకుంటారు. అక్కడ ఆస్థానం, పార్వేట కార్యక్రమాలు అనంతరం స్వామి వారు తిరిగి ఆలయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా 16వతేదీ ఆలయంలో నిర్వహించే తోమాల, అర్చన, సహస్రకళశాభిషేకం, కల్యాణోత్సవం, బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దు చేసింది.

శ్రీవారి ప్రత్యేక దర్శనాలు

- జనవరి 8, 22న వృద్ధులు, దివ్యాంగులు
- 9,23న చంటిపిల్లలకు శ్రీవారి ప్రత్యేక దర్శనం

తిరుమల, జనవరి6 ప్రభాతవార్త: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని ప్రశాంతంగా, సాఫీగా దర్శనం చేసుకునేందుకు వృద్ధులు, దివ్యాంగులు, చంటి పిల్లల తల్లిదండ్రులకు టిటిడి ప్రత్యేక సదుపాయం కల్పించిన విషయం విదితమే. ఈనెలలో 8వతేదీ మంగళవారం, 22వతేదీ మంగళవారం రెండురోజులు వృద్ధులు, దివ్యాంగులు భక్తులకు, 9,23 వ తేదీల్లో ఐదేళ్ళ లోపు చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనం కల్పిస్తోంది. మొత్తం 4 వేల మందికి ఈ అవకాశం కల్పిస్తోంది. ఉదయం 10 గంటలకు స్లాట్‌కు వెయ్యి మందికి, మధ్యాహ్నం 2 గంటల స్లాట్‌కు 2 వేల టోకెన్లు, సాయంత్రం 3గంటల స్లాట్‌కు వెయ్యి మందికి టోకెన్లు జారీచేస్తారు. ఆదార్‌కార్డుతో ఈ దర్శనం ఉచితంగా కల్పిస్తోంది. సాధారణ రోజుల్లో ఏడాదిలోపు చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనం కల్పిస్తే ఈ ప్రత్యేక రోజుల్లో ఐదేళ్లలోపు చంటిపిల్లలు తల్లిదండ్రులు 9, 23 తేదీల్లో సుపథం మార్గం ద్వారా స్వామివారిని దర్శించుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ఇప్పటికే ప్రతిరోజూ 1400 మందికి వృద్ధులు, దివ్యాం గులకు ఉదయం, మధ్యాహ్నం వేళలలో, ఐదేళ్లలోపు వయస్సున్న చంటిబిడ్డల తల్లిదండ్రులకు సుపథం మార్గంలో దర్శనం కల్పిస్తున్న విషయం విదితమే.

మోడీకి, ప్రజలకు మధ్యే రానున్న ఎన్నికలు

● ఆదివాసీ జాతీయ చైర్మన్ కిశోర్ చంద్రదేవ్

ప్రభాతవార్త ప్రతినిధి, విజయనగరం : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రదానమంత్రి మోడీకి ప్రజలకు మధ్య జరుగుతాయే తప్ప పార్టీల మధ్య జరగవని కేంద్ర మాజీ మంత్రి, జాతీయ ఆదివాసీ చైర్మన్ వైరిచర్ల కిశోర చంద్ర సూర్యనారాయణదేవ్ అభిప్రాయపడ్డారు. ఆదివారం జిల్లాలో పార్వతీపురంలో ఆయన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ ప్రదానమంత్రి మోడీ భారతదేశ రాజకీయ వ్యవస్థతో పాటు ఆర్థిక, సామాజిక వ్యవస్థలన్నింటినీ సర్వనాశనం చేశారని ఆయన ఉద్ఘోటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలను ఎత్తిపొడిచారు. మోడీ అధికారంలోకి వచ్చాక యువతకు, అన్ని వర్గాలకు లక్షలాది ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి నేడు పూర్తిగా నిరుద్యోగ వ్యవస్థ చేశారని ఆరోపించారు. బిజెపి అధికారంలోకి వస్తే ధరలు అరికట్టేందుకు దోహదపడతాయని గత ఎన్నికల్లో మోడీ ప్రచారం చేశారన్నారు. అయితే ప్రస్తుతం భారతదేశంలో ప్రజలందరూ ధరల కోసం రోడ్డెక్కుతున్నారన్నారు. అంతేకాకుండా పెద్దనోట్ల రద్దు నల్లధనాన్ని పూర్తిగా అరికట్టి ప్రజలకు ఒక్కొక్కరు ఖాతాలో పది నుంచి 15 లక్షలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కనీసం ధన్‌జన్ ఖాతాల్లో సైతం పది పైసలు కూడా డిపాజిట్ చేయలేదని ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాల్సిన అవసరం అసన్నమైందన్నారు. రానున్న ఎన్నికల్లో భారతదేశంలో



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కిశోర్ చంద్రదేవ్

కాంగ్రెస్‌పార్టీకి సంపూర్ణ మద్దతు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికలే ఇందుకు తార్కాణమని చెప్పుకొచ్చారు. ఎఐసిసి అధ్యక్షులు రాహుల్‌గాంధీకి అయ్యే ఉద్దేశ్యం లేదని కేవలం భారతదేశాన్ని అన్ని రంగాల్లో సర్వనాశనం చేసే బిజెపి ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించేయడమే ధ్యేయంగా పని చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ రోజురోజుకు బలపడుతున్నారని రానున్న ఎన్నికల్లో పొత్తుల విషయం ఎఐసిసి చూస్తుందని అలాంటి విషయాలు తాను మాట్లాడకూడదన్నారు. ఏదిఏమైన రానున్న ఎన్నికల్లో ప్రజలు కేంద్రంలో మోడీకి బుద్ధిచెప్పడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తాను అరుకు పార్లమెంటరీ నియోజకవర్గంలో ప్రతీ గ్రామాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా పోరాడతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు యడ్ల ఆదిరాజు, స్థానిక నాయకులు మాజీ ఎస్.బి.ఐ డైరెక్టర్ జల్లు నాని, నియోజకవర్గ ఇన్‌చార్జి గొర్లె మాధవ పాల్గొన్నారు.

పోలవరం సందర్శనకు ప్రతి ఆదివారం విద్యార్థులకు రెండు బస్సులు

- జన్మభూమి 5 కె రన్‌కు విశేష స్పందన
- అధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు
- జెండా ఊపి పరుగు ప్రారంభించిన మంత్రి అయ్యన్న

నర్సీపట్నం (విశాఖపట్నం), జనవరి 6 ప్రభాతవార్త : ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల ప్రజలందరికీ అవగాహన కల్గించేందుకే జన్మభూమి 5కే పరుగు చేపట్టామని రాష్ట్ర ఆర్‌అండ్‌బీశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం అబీద్‌సెంటర్ వద్ద గల ఎన్టీఆర్ స్టేడియం నుంచి జన్మభూమి 5 కె రన్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల బాల బాలికలు పెద్ద సంఖ్యలో వచ్చి పరుగులో పాల్గొన్నారు. వాకర్స్‌క్లబ్ సభ్యులు, క్రీడాకారులు, అధికారులు, ఉద్యోగులు పరుగులో కదం కలిపారు. ఈ సందర్భంగా మంత్రి అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ ఊరు మనకేమిచ్చింది అనుకోకుండా మన ఊరికి ఏమి చేశాం అనే స్ఫూర్తిని కల్గించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి -మాఊరు కార్య క్రమం రూపొందించారని తెలిపారు. లోటుబడ్జెట్‌లో ఉండి కూడా దేశంలో ఎక్కడా లేనంతగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రతిఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. జన్మభూమిలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి వివిధ రంగాలలో చేపట్టవలసిన పాలన చర్చించి ప్రణాళికలను రూపొందించటం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల అర్హులను గుర్తించి వారికి రేషన్‌కార్డులు, పింఛన్లు, గృహాలు మొదలైన సంక్షేమ పథకాలను అందించటం జరుగుతుందన్నారు. దార్శనికులైన చంద్రబాబునాయుడు మనకే కాకుండా భావితరాల వారికి ఉపయోగపడే విధంగా తెలుగు వారి చిరకాల స్వప్నాలను సాకారం చేసే దిశగా పోలవరం ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారన్నారు. ఎన్నో ప్రపంచ రికార్డులను నెలకొల్పుతున్న మెగా బహుళార్థ సాధన ప్రాజెక్ట్ పోలవరం నిర్మాణాన్ని చూసేందుకు ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారని చెప్పారు. నర్సీపట్నం నుంచి విద్యార్థులను పోలవరం తీసుకువెళ్లేందుకు ప్రతి



5కె రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి అయ్యన్న పాత్రుడు

ఆదివారం రెండు బస్సులను ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణంలోని విద్యాసంస్థలు ఈ అవకాశాన్ని వినియోగించవలసిందిగా ఆయన కోరారు. 5 కె రన్ పరుగులో ప్రభుత్వ సంస్థల విద్యార్థులు విజయం సాధించారని తెలియజేస్తూ మైదానాలు, ఆటపాటలలో స్వేచ్ఛ పెంచటమే అందుకు కారణంగా ఆయన పేర్కొన్నారు. 5 కె రన్‌లో గెలిచిన బాల బాలికలకు 11న విశాఖపట్నంలో జరిగే జన్మభూమి కార్య క్రమంలో బహుమతి ప్రధానం చేస్తామని వెల్లడించారు. ఈ కార్య క్రమంలో ఆర్డీవో విశ్వేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి బి.వి.రమణ, తహశీల్దార్ వి.వి.రమణ, ఎంపిడివో జయమాధవి, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, ఎంఈవో సాయిశైలజ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

25 ఎంపి సీట్లను గెలిపించండి: మంత్రి లోకేష్

చిత్తూరు (నారాయణవనం, పిచ్చాటూరు), జనవరి 6 ప్రభాతవార్త : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 25 ఎంపి స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కోరారు. చిత్తూరు జిల్లా సత్యవేడు నియోజకవర్గం పరిధిలోని పిచ్చాటూరు మండల కేంద్రంలో ఆదివారం జన్మభూమి-మాఊరు గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2014వ సంవత్సరంలో రాష్ట్ర విభజన వల్ల ఏర్పడిన 16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో పాటు విభజన హామీలను కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అమలు చేయకుండా మోసం చేసిందని మండిపడ్డారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని నాలుగేళ్లు మభ్యపెట్టి తర్వాత మొండి చెయ్యి చూపించిందని తెలిపారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం వున్నా రాష్ట్ర ప్రయోజనాలకు కాపాడుకునేందకు ఎంపిల బలం అవసరమని ఆ మేరకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. లోటు బడ్జెట్‌లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశల వారిగా అమలు పరుస్తున్నారన్నారు. రైతులకు ఇప్పటి వరకు 24వేల కోట్ల రూపాయలను మాఫీ చేశామన్నారు. మిగిలిన మొత్తాన్ని కూడా మరో మూడు, నాలుగు దశల్లో జమ చేస్తామన్నారు. మహిళా సంఘాల సభ్యులకు పావలా వడ్డీ రుణాలు, రైతులకు వడ్డీలేని రుణాలు, వృద్దులకు 1000, వికలాంగులకు 1500 రూపాయాల పింఛన్‌ను బయోమెట్రిక్ ద్వారా సక్రమైన పద్దతిలో లబ్ధిదారులకు చేరవేస్తున్న ఘనత సిఎం చంద్రబాబుకి దక్కుతుందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో వున్నప్పటికి దేశంలోనే ఎపిని సంక్షేమం, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ప్రత్యేక హోదాకు బదులు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని ప్రకటించిన ప్రధాని మోడీ, అమిత్‌షాలు హామీని విస్మరించి అన్యాయం చేశారన్నారు. విభజన చట్టంలోని 14 హామీలను కూడా నెరవేర్చడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అడుగడుగునా అన్యాయం చేస్తున్నప్పటికీ ప్రతిపక్షంలో వున్న వైఎస్.జగన్ మాత్రం ప్రధాని మోడీని విమర్శించరని తెలిపారు. పాదయాత్ర పేరుతో జగన్ చంద్రబాబును తిట్టడానికే తన సమయాన్ని కేటాయిస్తున్నారన్నారు. జగన్ తనపై వున్న కేసుల మాఫీ కోసం కేంద్రంతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నట్టు చెప్పారు. ఇప్పటికే జగన్ కేసులను విచారిస్తున్న న్యాయమూర్తిని కేంద్రం బదిలీ చేయడం ద్వారా కేసు విచారణ మరి కొన్నేళ్ల పాటు కొనసాగేలా ప్లాన్ చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మతాలు, కులాల మద్య చిచ్చు పెడుతోందన్నారు. తెలుగు జాతిపై కేంద్రం చేస్తున్న కక్ష సాధింపునకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 25మంది టిడిపి ఎంపిలను గెలిపిస్తే తెలుగుజాతి సత్తాను చూపిద్దామన్నారు. పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నిర్మించాల్సి వుందని, అయితే కేంద్ర ప్రభుత్వం అందించాల్సిన నిధుల్లో కేవలం 1500 కోట్ల రూపాయాలను మాత్రమే అందించి చేతులు దులుపుకుందన్నారు. కానీ ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్టును నిర్మించే భాధ్యతను రాష్ట్రమే తీసుకొని నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేస్తోందని తెలిపారు.



పిచ్చాటూరులో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ప్రసంగిస్తున్న మంత్రి నారా లోకేష్

ఇప్పటికే 68 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో గోదావరి జిల్లాలతో పాటు రాయలసీమ జిల్లాలకు కూడా నీళ్ల అందిస్తామన్నారు. భూగర్భ జలాలను పెంపొందించడం కోసం 16.29 కోట్లతో ఆరు లక్షల పంట గుంటలను తవ్వించామన్నారు. మరుగుదొడ్లు, సిమెంట్ రోడ్ల నిర్మాణాల్లో దేశంలోనే నెంబర్ వన్ స్థానాన్ని సాధించామన్నారు. ఆర్థిక వనరులు సహకరించనప్పటికి సిమెంట్ రోడ్లు, తారురోడ్లు, వాటర్ గ్రిడ్ ద్వారా శాశ్వత తాగునీటి నివారణకు సుమారు 2600కోట్ల రూపాయాలను మంజూరు చేశామని, త్వరలోనే ఈ పనులను కూడా చేపట్టడతామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందించే రూ. 200 పింఛన్‌ను వెయ్యి రూపాయలకు పెంచామని, అర్హులైన లబ్ధిదారులకు ఫించన్లు, గ్యాస్ కనెక్షన్, హౌసింగ్, బ్యాంకు రుణాలను అందిస్తున్నామని తెలిపారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రద్యుమ్న, టిడిపి జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, సత్యవేడు ఎమ్మెల్యే తలారి ఆదిత్య, ఎమ్మెల్సీ దొరబాబు, జడ్పీ ఛైర్మన్ గీర్వాణి చంద్ర ప్రకాష్, వైస్ ఛైర్మన్ సుందరామిరెడ్డి, ఇంకా నాయకులు గాలి భానుప్రకాష్, డాక్టర్ కొండూరు అశోకరాజు, మాజీ ఎమ్మెల్యే ఆర్.హేమలత, పిచ్చాటూరు ఎంపిపి మధుబాల పద్మనాభంరాజు, మండల టిడిపి కన్వీనర్లు ఇళంగోవన్‌రెడ్డి, పి.గిరిబాబు, చలపతి నాయుడు, బాలాజీరెడ్డి, మస్తాన్, తిరునీలకంఠన్, సతీష్‌నాయుడు, అధికారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

నీకు తల తిరుగుతోందా, మంత్రితో మాట్లాడే మాటలేనా?

◆ నరసాపురంలో తిరగబడిన మహిళపై మంత్రి ఆగ్రహం



నరసాపురంలో మంత్రి అఖిల ప్రియతో ఓ మహిళ వాగ్వాదం

రుద్రవరం, జనవరి 6, ప్రభాతవార్త : నీకు తల తిరుగుతుందా, మంత్రితో మాట్లాడే మాటలా అని మంత్రి భూమా అఖలప్రియ ఓ మహిళపై మండి పడ్డారు. ఆదివారం కర్నూలు జిల్లా రు ద్రవరం మండలంలోని నరసాపురం గ్రామంలో రాష్ట్ర పర్యాటక తెలుగుభాష సాంస్కృతికశాఖ మంత్రి భూమా అఖలప్రియ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా ఒక మహిళ మంత్రిపై తిరగబడింది. వివరాల్లోకి వెళితే... నరసాపురం గ్రామంలో ఉదయం 8గంటల నుంచి మంత్రి అఖలప్రియ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను సమస్యలు ఏవైనా ఉన్నాయా, రేషన్‌కార్డు, ఎన్‌టిఆర్ పక్కాగృహం నిర్మించుకున్నారా, పెన్షన్లు వస్తున్నాయా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయా, తదితర విషయాలను అడుగుతూ మధ్యాహ్నం వరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని ఒక ఇంటివద్దకు గ్రామ నాయకుడు శ్రీనివాసులు వద్దంటున్నా వెళ్లి మంత్రి ఏవైనా సమస్యలున్నాయా అని గ్రామానికి చెందిన లక్ష్మిని అడిగారు. ఆ మహిళ సమస్యలున్నాయని, వాటిని తీర్చడానికి మా నాయకుడు ఉన్నారని తెలియజేసింది. నివ్వెరపోయిన మంత్రి ఎవరు మీ నాయకుడు ఎవరు అని మహిళను అడిగింది. గంగుల కుటుంబీకులు మా నాయకులని చెప్పడంతో వెంటనే మంత్రి గంగుల కుటుంబీకులు సమస్యలు ఎలా తీరుస్తారని అడుగగా, నీవు ఎలావచ్చి సమస్యలు తీరుస్తున్నావో, అలాగే వారు వచ్చి సమస్యలు అడిగి తీరుస్తారని ఎదురు సమాదానం చెప్పడంతో మంత్రికి ఆవేశం వచ్చింది. వెంటనే నీకు తల తిరుగుతుందా, మంత్రితో మాట్లాడే మాటాలా అని ఆవేశానికి లోనయ్యారు. వెంటనే ఆ మహిళ నా ఇంటివద్దకువచ్చి ఆవేశపడుతున్నావని సమాధానం చెప్పడంతో మంత్రి చేసేదేమిలేక, కార్యకర్తలు సర్దిచెప్పడంతో వెనుదిరిగి వెళ్లారు. వెంటనే సంబందిత అధికారులకు ఆ ఇంటికి సంక్షేమ పథకాలు అందించవద్దని, ఎదురు తిరిగిన మహిళ తన ఇంటి వద్దకు రావాలని మంత్రి ఆదేశించినట్లు సమాచారం. అనంతరం మంత్రి యథాప్రకారం ఇంటింటి ప్రచారం నిర్వహించి తిరిగి మధ్యాహ్నం గ్రామంలో నిర్వహించిన జన్మభూమికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమలలో భూగర్భ కేబుళ్లు

తిరుమల, జనవరి6 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలనుంచి తిరుమలకు వచ్చిన భక్తులకు ఆలయమాఢవీధుల్లో కనిపిస్తున్న కేబుళ్ళు కొంత ఇబ్బందికరంగా మారింది. అంతేగాక ఈ కేబుళ్ళు వల్ల అత్యవసర సమయంలో వాహనాలరాకపోకలకు అవాంతరాలు కలుగుతున్నాయి. ఈ కారణంగా తిరుమలలో శ్రీవారి ఆలయ మాఢవీధుల్లో అడ్డంకిగా వున్న ఎస్వీబిసి, రేడియో బ్రాడ్‌కాస్టింగ్, సిసిటివి వైర్లు బయటకు కనిపించకుండా చూడాలని టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్ అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ ఆదేశాలతో ఆలయ మాఢవీధుల్లో భూగర్భకేబుల్ వ్యవస్థ చేపట్టేందుకు నిర్ణయించారు. ఈ పనులు ప్రారంభించేందుకు టిటిడి ఇంజనీరింగ్,ఎలక్ట్రికల్ విభాగం అధికారులు సన్నద్ధమవుతున్నారు. మొత్తం 2 కిలోమీటరుల దూరం వరకు మాఢవీధులు విస్తరించివున్నాయి. ఇక్కడ కేబుళ్ళతో కొంత ఇబ్బం దికరంగా మారడంతో వాటిని భూగర్భంలోనే తీసుకురావాలని యోచించింది. ముఖ్యంగా శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో వాహన సేవలు జరిగేందుకు, ఇతరత్రా ఉత్సవాల సమయంలో, ప్రముఖ పర్వదినాల్లో వాహనసేవలు నిర్వహించేటపుడు ఈ కేబుళ్ళు కొంత అడ్డంకిగా మారాయి. వీటివల్ల రానున్నరోజుల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ముందస్తుగా టిటిడి ఈ అధునాతన విధానాన్ని అవలంభించేందుకు సిద్ధమైంది. ఈ పనులన్నీ ఫిబ్రవరి మొదటి వారంలోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకు అవసరమైన బడ్జెట్ కూడా టిటిడి విడుదల చేసింది.

టిటిడి స్థానిక ఆలయాల ఆర్జితసేవా టిక్కెట్లు ఆన్‌లైన్


◆ భక్తులకు మరింత సులభం

తిరుమల, జనవరి6 ప్రభాతవార్త: ఆలయాలకు పెట్టినిల్లు చిత్తూరు జిల్లా. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయం తరువాత తిరుపతి పరిసరాల్లో టిటిడి అనుబంధ ఆలయాలు అంతేపవిత్రతను సంతరించుకున్నాయి. ఈ ఆలయాల్లో అన్నిసేవలను టిటిడి భక్తులకు మరింత సులభం చేసేందుకు వీలుగా ఆర్జితసేవా టిక్కెట్లను ఆన్‌లైన్ విధానం తీసుకువచ్చింది. తెల్లవారుజామున సుప్రభాతంసేవ నుంచి రాత్రి జరిగే ఏకాంతసేవ వరకు అన్నిసేవలను ఆన్‌లైన్‌లో వుంచింది. తిరుపతి శ్రీగోవిందరాజస్వామి ఆలయం, తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీనివాస మంగాపురం కల్యాణవేంటేశ్వరస్వామి ఆలయం, అప్పళాయగుంట ప్రసన్నవేంకటేశ్వరస్వామి ఆలయం, నాగలాపురం వేద నారాయణస్వామి ఆలయం తదితర ఆలయాలను టిటిడి నిర్వహిస్తోంది. ఈ ఆలయాల్లో ఆర్జిత సేవా టిక్కెట్లను భక్తులకు ఆన్‌లైన్‌లో వుంచింది. యాభైశాతం వరకు ఆన్‌లైన్ చేయడంతో సులభంగా భక్తులు ఆయా ప్రాంతాల నుంచి బుక్‌చేసుకుని ఆయా రోజుల్లో సులభంగా దర్శించుకునేలా సదుపాయం కల్పించింది. ఇప్పటికే తిరుమల శ్రీవారి ఆలయంలో అన్ని ఆర్జితసేవా టిక్కెట్లను మూడు నెలల ముందుగానే ఆన్‌లైన్‌లో వుంచింది. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో వుంచి భక్తులకు కొంత సులభం చేసింది.

పొట్టకూటికి వెళ్లి ఇద్దరు మృత్యువాత

- అదుపుతప్పిన బైకు
- లోయలో పడినవ్యాపారులు

రావికమతంప్రూడుగుల (విశాఖపట్నం), జనవరి 6, ప్రభాతవార్త : మోపెడ్ తో సహా లోయలో పడి కొత్తకోట గ్రామానికి చెందిన ఇద్దరు అపరాలు వ్యాపారాలు ఆదివారం మృతి చెందారు. పాడేరు మండలం ఐనాడ పంచాయితీ వాలాబు వద్ద జరిగిన ప్రమాదంలో గండేపల్లి తాతారావు (49), చిత్రాడ దేముళ్ళు(47) మృతిచెందారు. కొత్తకోట గ్రామానికి చెందిన సుమారు 10 మంది వ్యాపారులు జీవనొపాధికై ప్రతిరోజు చీడికాడ, చోడవరం, పాడేరు మండలాలకు పరిసర ప్రాంతాలకు వెలుతుంటారు. ఆదివారం కూడా వ్యాపారులంతా కలిసి కోనాం సమీపంలోని ఈదులపాలెం వెళ్ళారు. అపరాలు కొనేవ్యాపారి ఇంటికి వెళ్ళగా ఆ వ్యాపారి లేకపోవడంతో దేముళ్ళు తాతారావు మోపెడ్‌పై ఆటోను వెంబడించేందుకు బయలుదేరారు. వాలాబువద్ద మోపెడ్ అదుపు తప్పి లోయలోపడింది. దీంతో మోపెడ్‌పై ఉన్న దేముళ్ళు తాతారావుకు తీవ్ర గాయాల య్యాయి. మిగతా వ్యాపారులు అతికష్టంపై వారిద్దరినిపైకి తీసి మాడు గుల ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి మృతిచెందినట్టు చెప్పారు. మృతదేహాలను పోస్టుమార్టకు చోడవరం తరలించారు.



దేముళ్ళు, తాతారావు

కొత్తకోటలో విషాధ ఛాయలు : కోనాం సమీపంలోని వాలాబు వద్ద లోయలో పడి మృతిచెందిన ఇద్దరూ కూడా కొత్తకోట గ్రామానికిచెందిన వారు. మృతులు 5 వార్డులో గల తెలకలవీధిలో నివసిస్తున్నారు. దేముళ్ళుకు భార్య, ఇద్దరు కుమారులు, తాతారావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పిల్లల్నిపట్టుకుని భార్య, బంధువులు విలపించడం పలువురిని కలచివేసింది.

పంచాయతీ ఎన్నికల్లో సందేహాల నివృత్తి కోసం

ఫోన్ నెం.040 2980 2895

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త: గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి, ఫిర్యాదులు నమోదు చేసుకోవడానికి ప్రత్యేకంగా గ్రివెన్స్/కంప్లైంట్ సెల్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి అశోక్ కుమార్ తెలిపారు. ఎసి గార్డ్స్‌లోకి రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఈ సెల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సెల్ ఆఫీసు సమయాలలో పాటు అదనంగా రాత్రి 9గంటల నుంచి ఉదయం 9గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఫిర్యాదుల కోసం 040 29802895 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చునని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులకు తగు చర్య నిమిత్తం తెలియజేస్తారని ఆయన తెలిపారు.

హాజ్ కోటా ఖరారు

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రానికి హాజ్ కోటా ఖరారైంది. హాజ్ కమిటీ ఆఫ్ ఇండియా-2019కు తెలంగాణ రాష్ట్ర హాజ్ యాత్రికుల కోటాను నిర్ధారిస్తూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రం నుండి 4,169 మంది హాజ్ యాత్రకు వెళ్లడానికి అవకాశం కల్పించారని తెలంగాణ హాజ్ కమిటీ ఛైర్మన్ మహ్మద్ మసిఉల్లాఖాన్, ప్రత్యేక అధికారి షకూర్ వెల్లడించారు. ఇందులో 70 ఏళ్లకు పైబడినవారు 484 మంది ఉన్నారన్నారు. వారిని లాటరీ లేకుండా హాజ్ యాత్రకు తీసుకెళ్లేందుకు ఎంపిక చేస్తామన్నారు. ఇప్పటి వరకూ హాజ్ యాత్రకు వెళ్లడానికి 13,368 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. త్వరలో లాటరీ పద్ధతిలో హాజ్ యాత్రికులను ఎంపిక చేయనున్నట్లు వారు వెల్లడించారు.

టెన్త్‌క్లాస్ ఎస్సీ విద్యార్థులకు సమోసా, టీ

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త: ఇక నుండి సంక్షేమ వసతిగృహాల్లో సమోసా, టీ, దిల్‌పసంద్‌లు కూడా కనపడనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల మెనూలో వీటిని చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే పలు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్న ప్రభుత్వం వాటిని కూడా విద్యార్థులకు అందించనుంది. దీనికి సంబంధించి సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ఒక ప్రణాళికను కూడా రూపొందించారు. 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో విద్యార్థులు ఎక్కువ సేపు చదువుకునేలా అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో రాత్రి 11 గంటల వరకూ స్టడీ అవర్స్‌ను కొనసాగించాలని నిర్ణయించారు. ఇందుకుగాను విద్యార్థులను మరింత ప్రోత్సహించేందుకు సాంఘిక సంక్షేమ శాఖ అదనంగా స్నాక్స్ ఇవ్వాలని నిర్ణయించింది. వసతి గృహ విద్యార్థులకు ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స, రాత్రి భోజనం అందిస్తున్నారు. మధ్యాహ్నం మాత్రం సంబంధిత పాఠశాలలో భోజనం అందిస్తున్నారు. అయితే 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక బడ్జెట్‌ను సాంఘిక సంక్షేమ శాఖ విడుదల చేసింది. ఒక్కో విద్యార్థిపై రోజుకు 15 రూపాయల చొప్పున 100 రోజుల పాటు ఖర్చు చేయనుంది. సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 715 సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయి. ఇందులో 10వ తరగతి చదువుతున్న వారు 22 వేల మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. వీరందరిని ప్రోత్సహించేందుకు సమోస, టీ, దిల్ పసంద్‌ను ఇవ్వడం ద్వారా మరింత ఎక్కువ సేపు చదివేలా చేయాలన్నది సాంఘిక సంక్షేమ శాఖ ఉద్దేశం.

బినామీ డీలర్ మాయాజాలం

ఇ-పాస్ యంత్రాన్నే బైపాస్ చేస్తున్న ఘనులు



రేషన్ డీలర్ దుకాణం

గద్వాల, జనవరి 6, ప్రభాతవార్త: శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు అన్న చందంగా రేషన్ డీలర్ల వైఖరి ఉంది. అక్రమాలను చెక్ పెట్టేందుకు ప్రవేశపెట్టిన బయో మెట్రిక్ ఈ-పాస్ యంత్రాన్ని సైతం బైపాస్ చేసే ఘనులు గద్వాల జిల్లా కేంద్రంలో పుట్టుకొచ్చారు. ప్రస్తుత బయోమెట్రిక్ విధానం ద్వారా సాధారణంగా ఒక రేషన్ షాపు నడవాలంటే తప్పనిసరిగా డీలర్ ఉండాల్సిందే. బయోమెట్రిక్ యంత్రంలో తన వేలిముద్రతో ఆన్‌లైన్ ద్వారా లాగిన్ కావల్సి ఉంటుంది. ఇంతటి టెక్నాలజీనే తలదన్నేస్తున్నారు ఇక్కడి డీలర్లు. ఒకే వ్యక్తి నాలుగేసి షాపులను నడిపించేస్తున్నాడు. ఇదేమని ఆశ్చర్యపోతున్నారా..? అవునండి ఇది నిజమే.. పట్టణంలోని ఒక డీలర్ చేస్తున్న మాయాజాలం ఇది. తనకు ఉన్న రేషన్ దుకాణంతోపాటు మరో మూడు రేషన్ దుకాణాలను సైతం నడిపిస్తున్నాడు. అధికారుల అండదండలో లేక డీలర్ చాకచక్యమో తెలియదుకాని.. టెక్నాలజీనే బురిడీ కొట్టించేస్తున్నారు. ఈ వ్యవహారమంతా పలువురు డీలర్లకు తెలిసినా నిమ్మకుండిపోవడంపట్ల పలు అనుమానాలకు తావిస్తున్నది.

నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

ఒక్కొక్క అంశంపై కఠిన నిర్ణయాలు తీసుకుంటూ పాలనపై తనదైన ముద్ర వేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తేనె తుట్టను కదల్చడానికి రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. గతంలో సబ్సిడీ సరుకుల పంపిణీ ఇష్టారాజ్యంగా కొనసాగుతూ వచ్చింది. కొందరు అధికారులు, డీలర్లు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడ్డారు. నేరుగా బియ్యం రేషన్ షాపులకు రాకుండానే బ్లాక్ మార్కెట్‌కు తరలిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. రూ.కోట్లు విలువైన పేదల బియ్యం గద్దల పాలయ్యాయి. వీటిని అరికట్టేందుకే ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి రేషన్ షాపుల్లో బయో మెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టిన క్రమంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసినట్లయింది. ప్రతి చౌకధర దుకాణాల్లో బయో మెట్రిక్ మిషన్లు, ఇతర సామాగ్రిని సమకూర్చి పకడ్బందీగా రేషన్ పంపిణీ నిర్వహిస్తున్నారు. డీలర్ కాకుండా ఇతరులతో షాపులను నడిపించేవారు, ఇష్టమొచ్చినపుడు రేషన్ షాపులు తెరిచేవారు.. తూకాలలో తీవ్ర మోసాలు జరిగేవి. బయోమెట్రిక్ విధానం అమలుతో వీటన్నింటికి చెక్‌పడినట్లయింది.

అధికారుల అండదండలతోనే?

బయోముట్రిక్ విధానానే బురిడీ కొట్టించేంత సాహసం డీలర్లు చేస్తున్నారంటే దీనికి అధికారుల సహకారం తప్పకుండా ఉంటుందని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి చిన్న విషయాన్ని బూతద్దంలో చూసే అధికారులకు ఇంత పెద్ద అక్రమాలు కనిపించడంలేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. టెక్నికల్ మార్ఫింగ్ చేసేవారి ద్వారా వేలిముద్రలు మార్చుకున్నారని తెలుస్తుది. ఇందుకై భారీ మొత్తంలో మామూళ్లు ఇచ్చి.. తంతు నడిపిస్తున్నట్లు తెలుస్తుంది. డీలర్ల వేలి ముద్రలనే మార్ఫింగ్ చేస్తున్నారంటే.. ఇక ప్రజల వేలిముద్రలను మార్ఫింగ్ చేయలేరా అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి.. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అక్రమార్కుల చేతులకు కళ్లెం వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కలెక్టరే స్పందించాలి

బయో మెట్రిక్‌లో రేషన్ డీలర్ల వేలిముద్రల మారి ్ఫంగ్ గురించి తహశీల్దార్ జ్యోతిని ప్రభాతవార్త వివరణ కోరగా.. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నేను బిజీగా ఉన్నాను.. మీరు అయితే వార్త రాయండి.. ఈ విషయంపై కలెక్టరే స్పందించాల్సి ఉంటుందని వివరించారు.

మార్ఫింగ్ మాట వాస్తవమే

బయో మెట్రిక్ వేలిముద్రల మార్ఫింగ్ గురించి డీఎస్ఓ చంద్రశేఖర్‌రెడ్డిని ప్రభాతవార్త వివరణ కోరగా.. వేలిముద్రల మార్ఫింగ్ మాట వాస్తవమే. కాని దీనిపై ఇంత వరకు ఎవరూ ఎలాంటి ఫిర్యాదులు చేయలేదు. ఈ విషయమై చర్యలు తీసుకోవడం ఆర్డీఓ, తహశీల్దార్ల పరిధిలో ఉంటుంది.

నేటి నుండే పల్లె పోరుకు నామినేషన్లు

- ప్రారంభమైన ఎన్నికల సంగ్రామం
- ఏకగ్రీవాలపై నాయకుల మంతనాలు

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 6, ప్రభాతవార్త: పల్లె ప్రగతిలో పంచాయితీల పాలన అత్యంత ప్రాముఖ్యాన్ని పోషిస్తుందనడంలో ఏలాంటి సందేహం లేదు. పల్లె ప్రగతిలో పురోభివృద్ధి సాధించి నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందనే నానుడి సైతం ఉన్నది. తెలంగాణలో శాసన సభ సమరం ముగిసిన నెల రోజుల అనంతరం పల్లె పోరు సోమవారం నుండి ప్రారంభం కాబోతున్నది. మూడు విడుతలుగా మంచిర్యాల జిల్లాలో పల్లె పోరుకు ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మొదటి విడతగా బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, కాసిపేట, నెన్నెల, తాండూర్ మరియు వేమనపల్లి ఏడు మండలాలలో ఉన్న 111 గ్రామపంచాయతీలకు నామి నేషన్ల స్వీకరణను అధికారులు చేపట్ట నున్నారు. దీంతో శాసన సమరంలో గెలుపును సొంతం చేసుకున్న టీఆర్ఎస్ పార్టీ అదినాయకులు పల్లె పోరులో సైతం అదే ఒరవడిని కొనసాగించాలని సూచిండంతో, అయా నియోజకవర్గాలలోని ఎమ్మెల్యేలు గెలుపు గుర్రాల కోసం కసరత్తు చేస్నున్నారు. మొదట బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్‌లోని ఏడు మండలాలలో ఎన్నికల సమరం కొనసాగుతున్న తరుణంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అయా గ్రామపంచాయితీలో గెలుపు కోసం కసరత్తు చేస్తున్నారు.

పల్లె పట్టు కోసం ప్రయత్నిస్తున్న యువత

రాజకీయ ప్రస్థానం పల్లెల్లోనే అధిక ప్రాముఖ్యాన్ని సంతరించుకుంటుందనడంలో ఏలాంటి సందేహం లేదనడానికి ప్రస్తుతం పల్లెల్లో చోటు చేసుకుంటున్న సంఘటనలే నిదర్శనం. పల్లెల్లో ఎన్నికల సందడి మొదలు కావడంతో సర్పంచిగా, వార్డు సభ్యులుగా ఎన్నికల బరిలో దిగాలనుకుంటున్న యువత నాయకుల వద్ద మంతనాలు కొనసాగిస్తున్నారని అయా గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు. మరో వైపు గ్రామ పంచాయితీ ఎన్నికలు పార్టీ రహితంగా జరుగనున్న నేపద్యంలో అభ్యర్థుల ఎంపికి తెలంగాణ రాష్ట్ర సమితి (తెరాస), కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ (బిజెపి)లకు తల నొప్పిగా మార నున్నది. అయా పంచాయితీలలో అధిక సంఖ్యలో పోటీలో ఉండడమే ప్రధాన కారణంగా పార్టీన నాయకులు పేర్కొంటున్నారు. మరో వైపు నూతనంగా యువత పల్లె పోరు బరిలో నిలవాలనే ఉద్దేశ్యంతో అయా గ్రామాలలో యువతను ఏకం చేసే పనిలో నిమగ్నమయ్యారు.

తొలిపోరుపై సర్వత్రా నెలకొన్న ఉత్కంఠ

నవంబర్‌లో శాసన సభ ఎన్నికలు జరిగినప్పటికి కొత్తగా ఎన్నికైనా శాసన సభ అభ్యర్థులు కొలువు తీరక ముందే పంచాయితీ పోరు కొనసాగుతుండడంతో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో మంత్రులుగా కొనసాగిన ఇంద్రకర్ రెడ్డి, జోగు రామన్నలు పంచాయితీ ఎన్నికలను ప్రతిష్టాత్మకం కానున్నాయ, మిగతా అభ్యర్థులకు సవాల్‌గా మారనున్నాయి. అంతే కాకుండా నూతనంగా కొన్ని గ్రామ పంచాయితీలు ఏర్పాటు కావడంతో పోరు మరింత రసవత్తరంగా కొనసాగే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా ఉమ్మడి జిల్లాలో యాబై శాతం కంటే ఎక్కువ సంఖ్యలో స్థానాలను ఈ సారి మహిళలకు కేటాయిండంతో అయా పంచాయితీలలో పోటీ చేయాలనుకున్న వారు వారి సతీమణులను బరిలోకి దింపాలనే యోచన చేస్తున్నారు.

జిల్లాలో పట్టు కోల్పోయిన కాంగ్రెస్ చేదు ఫలితాలతో మల్లగుల్లాలు

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో పది శాసన సభ స్థానాలు ఉండగా గెలుపు సాధిస్తామనే ధీమాతో ఉన్న స్థానాలలో సైతం ఓటమి పాలు కావడంతో జిల్లాలో పట్టును కోల్పోయి చేదు ఫలితాలను చవి చూసింది. దీంతో ప్రస్తుతం పంచాయితీ పోరులో నైనా చేదు ఫలితాలను పునావృతం కాకుండా ఉండడం కోసం అదిష్టానం జిల్లాల వారిగి డిసిసి అధ్యక్షులను ఎన్నుకోవాలని ఆదేశాలను జారీ చేయడం జరిగింది. ఆసిఫాబాద్ మినహీ తొమ్మిది స్థానాలలో ఓటమి పాలైనా నాయకులు శాసన సమరంలో పెట్టిన ఖర్చుల నుండి కోలుకోలేక ముందే పల్లె సమరం మొదలు కావాడంతో ముందుకు రావడానికి అంతగా ఆసక్తిని చూపలేక పోతున్నారు. మంచిర్యాల జిల్లాలో మూడు నియోజకవర్గాలు ఉండగా కనీసం ఒక స్థానంలోనైనా విజయం సాధిస్తుందనుకున్న తరుణంలో టీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగ పడ్డ మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద రెడ్డి హస్తం వీడి కారెక్కడంతో గెలుపు ఖాయమని భావించిన ప్రేంసాగర్ రావు ఓటమి పాలు కాక తప్పలేదు. బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్‌లో మొదటి దఫా జరుగుతున్న పోరులో కాంగ్రెస్ అభ్యర్థులను ఖాయం చేయడానికి సతం నాయకులు ముందుకు రాకపోయే పరిస్థితులు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికి మొదటి సారిగా బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్‌లో జరిగే ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అధికారులు 40 కే ంద్రాలను ఏర్పాటు చేశారు.

ఆత్మవిశ్వాసంతో ఉండండి.. సర్కారు తోడుంటుంది

- కాంగ్రెసోళ్లు నోటి కాడి బుక్కను ఎత్తగొట్టారు
- మాజీ మంత్రి హారీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : కెసిఆర్ రెండో సారి సిఎంగా బాధ్యతలు చేపట్టడం కాంట్రాక్టు ఆధ్యాపకులకు పాలిట వరం లాంటిదని మాజీ మంత్రి తన్నీరు హారీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం తెలంగాణ ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు ఆధ్యాపకుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. టిఆర్ఎస్ సర్కారు కాంట్రాక్టు ఆధ్యాపకులకు బాసటగా నిలవడంతో పాటు భద్రత కల్పిస్తుందన్నారు. నాటి ఉద్యమంలో నేటీ ప్రభుత్వంతో కాంట్రాక్టు ఆధ్యాపకులతో ఆత్మీయ బంధం ఉందన్నారు. కాంట్రాక్టు ఆధ్యాపకుల సమస్యలను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. కాంట్రాక్టు ఆధ్యాపకులను టిఆర్ఎస్ సర్కారు క్రమబద్దీకరణ చేయడానికి చర్యలు తీసుకుంటుండగా కాం గ్రెస్ నాయకులు కోర్టుకు వెళ్లి నోటి కాడి బుక్కను ఎత్తగొట్టారని ఆరోపించారు.

కోర్టులో ఉన్న కేసులను తర్వలోనే పరిష్కరించి కాంట్రాక్టు ఆధ్యాపకులు అకాంక్షను నెరవేరుస్తామన్నారు. ఆత్మవిశ్వాసంతో ఉండండి టిఆర్ఎస్ సర్కారు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, తెలంగాణ ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు ఆధ్యాపకుల అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదరు ్శలు కనకచంద్రం, ఆర్.శేఖర్, జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదరు ్శలు రవి, నగేష్, నాయకులు నంట శ్రీనివాస్‌రెడ్డిడ్డి, నాగేందర్, సిద్దారెడ్డి, కాశీనాథ్, రాజేంద్ర ప్రసాద్, గంగాధర్, రఘురాం, వనజ, రమాదేవి, జర్నలిస్టు సంఘం నాయకులు రంగాచారి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు ఆధ్యాపకుల అసోసియేషన్ కృతజ్ఞత సభలో మాట్లాడుతున్న మాజీమంత్రి హారీష్‌రావు

టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన జూదగాళ్లు

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త: నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పేకాట ఆడుతున్న గ్యాంబ్లర్లు పట్టుబడ్డారు. ఉత్తర మండ ల పరిధిలో ఓ వ్యక్తి రహస్యంగా నిర్వహిస్తున్న ఈ స్థావరంపై శనివారం రాత్రి దాడి నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ సందర్భంగా నిర్వాహకుడితో పాటు 12 మంది గ్యాంబ్లర్లను అరెస్టు చేయడంతో పాటు లక్షా 87 వేఏల 600 రూపాయలను ఇంకొన్ని వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు దీనికి సంబంధించిన వివరాలను ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఉత్తర మండల పరిధిలో గల బొల్లారంలోని కల్సిగూడలో మూడు ముక్కలాట స్థావరం వుందన్న సమాచారం మేరకు ఈ దాడులు జరిగాయి. స్థానికుడైన పాడేరు ధర్మేష్ (50) అనే చిరు వ్యాపారి సులభంగా డబ్బులు సంపాదించేందుకు ఈ స్థావరాన్ని ఆరు నెలల క్రితం ఏర్పాటు చేశాడు. తనకు నమ్మకంగా వుండే పేకాటరాయుళ్లను ఇక్కడకు రప్పించి మూడు ముక్కలాటను ఆడించేవాడు. ఇందుకుగానూ ప్రతీ వ్యక్తి వద్ద ఇతను 500 రూపాయలు వసూలు చేసేవాడు. తన ఇంట్లోనే కొంత భాగాన్ని ధర్మేష్ ఇందుకోసం వినియోగించేవాడు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేయగా నిర్వాహకుడు ధర్మేష్‌తో పాటు గ్యాంబ్లింగ్‌లో ఆడుతున్న మేడ్చల్ నివాసి విష్ణు ప్రసాద్(35) , అల్వాల్‌కు చెందిన అనూష్ (30), తిరుపతి (43) సంపత్ (35), అల్వాల్‌లోని లోతుకుంటకు చెందిన సంపత్‌రావు (35), సత్యనారాయణ (49), విశ్వేశ్వర్ రావు (44), కుషాయిగూడకు చెందిన సునీల్ (43), బొల్లారం నివాసి ఉమాకాంత్ (34), ప్రశాంత్ (32), నిర్వాహకుడి సోదరుడు సందీప్ (26)లు దొరికిపోయారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి లక్షా 87 వేల 600 రూపాయల నగదుతో పాటు పేక ముక్కలు, 13 సెల్ ఫోన్లు, మూడు ముక్కలాటలో ఎవరికి ఎన్ని పాయింట్లు వచ్చాయో రాసేందుకు వాడే షీట్‌ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ గ్యాంబర్లను తదుపరి విచారణ కోసం బొల్లారం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఉత్తర మండల టాస్ ్కఫోర్స్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు నేతృత్వంలో ఈ దాడులు జరిగాయి.

కేంద్రంపై కెటిఆర్ చేసిన విమర్శలు సత్యదూరం

- కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వంపై టిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ చేసిన విమర్శలు సత్యదూరం అని బిజెపి ఎంపి బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడి ప్రభుత్వం నీతి, నిజాయి తీలతో కొనసాగుతుందన్నారు. టీం ఇండియా కాన్సెప్ట్‌తో అన్ని రాష్ట్రాల సిఎంలతో కలిసి ముందుకు సాగుతున్నారన్నారు. బిజెపి యేతర ప్రభుత్వాలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, కక్ష సాధింపు చ్యలకు పాల్పడుతుందని కేంద్రంపై అహంకార పూరిత దోరణిలో ఆరోపణలు చేస్తున్నారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి అనుకూలంగా ఉంటాయని గ్రహించే మోడి ప్రభుత్వంపై నింద వేయడం ద్వారా ఓటర్లను తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రభుత్వానికి పైసా ఇవ్వలేదనడం సరికాదు. రెండు లక్షల కోట్లను అనేక గ్రాంట్ల రూపంలో ఇవ్వడం జరిగింది. 11 సాగునీటి ప్రాజెక్టులు, 24గంటల విద్యుత్ సరఫరాకు ఉత్తర, దక్షిణ పవర్ గ్రిడ్‌లను అనుసంధానం చేయడానికి యాదాద్రి పవర్ ప్రాజెక్టుకు 50వేల కోట్లు కేటాయించారన్నారు. ఎన్‌టిపిసి నుంచి నాలుగువేల మెగావాట్లు మహబూబ్‌నగర్‌లో వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టును కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు.

తెలంగాణలో 24గంటల కరెంటు కేంద్రం పుణ్యమేనన్నారు. రాష్ట్రంలో 2400 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండగా, 5600 కిలోమీటర్లు కేంద్రం పెంచిందన్నారు. దీని కోసం రూ.60 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఎయిమ్స్‌ను ప్రకటించినట్లు తెలిపారు. రామగుండంలో ఎరువుల పరిశ్రమను తిరిగి తెరిపిస్తున్నామని తెలిపారు. వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్కును, కరీంనగర్-నిజామాబాద్ రైల్వే లైన్‌లను పూర్తిచేసింది కేంద్రం కాదా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రానికి 2.10లక్షల ఇళ్లను మంజూరీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రం ప్రభుత్వం అలసత్వం వల్ల ప్రధాని సడక్ యోజన కింద రూ.1700 కోట్ల నిధులు వెనక్కి వెళ్లిపోయే పరిస్థితి ఉందని, ఈవిషయంలో ప్రభుత్వం స్పందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను మంజూరు చేయకపోవడం వల్ల కేంద్రం నుంచి రెండు వేల కోట్లు రాకుండా పోయాయి. బయ్యారం స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి కేంద్రం సిద్దంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకుంటుందన్నారు. కేంద్రం నుంచి అత్యధిక నిధులను సాధించి రాష్ట్ర ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేసిన నిధులు, ప్రాజెక్టులు, పథకాలపై ఈ బుక్‌ను ప్రింట్ చేసి గ్రామగ్రామన పంపిణీ చేస్తామన్నారు.

శబరిమల విషయంలో కమ్యునిస్టు ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందన్నారు. సుప్రింకోర్టు తీర్పును ఎవరూ వ్యతిరేకించడం లేదన్నారు. ప్రభుత్వమే బలవంతంగా ఇద్దరు మహిళలను ఆలయంలోకి పంపింద న్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో కమ్యునిస్టు ప్రభుత్వానికి ఎదురుదెబ్బలు తప్పవన్నారు. కమ్యునిస్టులు తమ ఉనికిని కాపాడుకోవడానికి శబరిమలలో హింసను ప్రేరేపిస్తు న్నారన్నారు.



ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమాజీ మంత్రి బండారు దత్తాత్రేయ

నాయకుల బుల్లెట్ ప్రూఫ్ వాహనాల ఖర్చు రూ.1.34 కోట్లు

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్రంలో అన్ని పార్టీలకు చెందిన ముఖ్య రాజకీయ నాయకులకు పోలీసు శాఖ సమకూర్చిన 33 బుల్లెట్ వాహనాల ఖర్చు కోటీ 34 లక్షల రూపాయలుగా తేలింది. అప్పట్లో అపధర్మ సిఎంగా వున్న కెసిఆర్, స్పీకర్ మధుసూదనా చారితో పాటు మజ్లిస్ నేత అక్బరుద్దీన్ ఓవైసి, అప్పటి మంత్రి మహేందర్ రెడ్డి సహా అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ముఖ్య నాయకులకు పోలీసు శాఖ 33 బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను సమకూర్చింది. ఇందులో కాంగ్రెస్ నాయకులు, షబ్బీర్ అలి, జానారెడ్డిలు తొమ్మిది లక్షల రూపాయలు చెల్లించాలని ఇంటెలిజెన్స్ విభాగం వారికి తాఖీదులు జారీ చేయడం తెలిసిందే. దీంతో ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు సమకూర్చిన అంశం తెరపైకి వచ్చి ంది. దీనిపై పోలీసు శాఖ లెక్కలు తీయగా మొత్తం 33 బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు ఆయా పార్టీల ముఖ్య నాయకులకు సమకూర్చినట్లు తేలింది. ఇందుకుగానూ ఆయా నాయకులు పోలీసు శాఖకు కోటీ 34 లక్షల రూపాయలు బకాయి పడగా వీటిని వెంటనే చెల్లించాలని వారికి నోటీసులు పంపింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తీవ్రవాదులు, ఉగ్రవాదుల నుంచి ప్రాణహాని వున్న నాయకులకు అప్పట్లో పోలీసు శాఖ బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు సమకూర్చడం విదితమే.

ఓటరు ఆలోచనల మేరకు పార్టీ మారాలి

కాంగ్రెస్ నేత దామోదర

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త: ఓటరు ఆలోచన మారిందనీ, దీనికి అనుగుణంగా పార్టీ ఆలోచనా ధోరణి మారాల్సిన అవసరం ఉందని సీనియర్ కాంగ్రెస్ నేత దామోదర రాజనర్సింహ్మా అభిప్రాయపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి అనేక కారణాలు తోడయ్యాయని పేర్కొన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ అధికార దుర్వినియోగంతో పాటు ఈసీ వ్యవహరించిన తీరుపై అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈసీ తీసుకున్న నిర్ణయాలన్నీ టీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం విపరీతంగా ఉందనీ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో కూడా పార్టీ వైఫల్యం చెందిందని తెలిపారు. గత నాలుగున్నరేళ్ల పాలనలో టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అంశాలలో వైఫల్యం చెందిందనీ, దీనిని ప్రజల్లోకి తీసుకు వెళ్లఏక పోయామని అంగీకరించారు.

37 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం

- రూ.6291 కోట్లను రైతుల ఖాతాలో జమ చేశాం
- జిల్లా మేనేజర్ల సమీక్షా సమావేశంలో కమిషనర్ అకున్ సబర్వాల్

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త: తెలంగాణ చరిత్రంలోనే ఈ యేడాది ఖరీఫ్‌లో అంచనాలకు మించి అత్యధికంగా 7.25లక్షల మంది రైతుల నుంచి 37లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగలు చేశామని, ఇందుకు సంబంధించి రూ.6291కోట్ల రూపాయాలను నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని పౌరసరఫరాల శాఖ కమిషనర్ అకున్ సబర్వాల్ తెలిపారు. ఆదివారం పౌరసరఫాల భవన్‌లో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

రానున్న రోజుల్లో కూడా తెలంగాణ రాష్ట్రంలో భారీ ఎత్తున ధాన్యం దిగుబడి అవుతున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు, కనీస మద్దతు ధర చెల్లింపుల్లో రైతులకు ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా ఇప్పటి నుంచి ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మిల్లర్ల నుంచి సిఎంఆర్‌ను త్వరితగతిన తీసుకోవాలని ఆదేశించారు.

మిల్లర్లకు చెల్లించే బకాయిలు, ప్రధానంగా మిల్లింగ్ చార్జీల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇదే సమయంలో బియ్యం ఎగవేత దారులపై కఠినంగా వ్యవహ రించాలన్నారు. ఉద్దేశ పూర్వకంగా అధికారులు ఎవరైనా తప్పుచేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. సంస్థలో కింద స్థాయి ఉన్నత స్థాయి వరకు ప్రతి ఒక్కరు మరింత బాధ్యాతాయుతంగా పనిచేయాలన్నారు.

ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పౌరసరఫరాల శాఖ అధికారులతో మరింత సమన్వయంతో పనిచేయాలన్నారు. గోదాముల్లో నిరుపయోగంగా ఉన్న సరుకులను తక్షణమే టెండర్ ద్వారా విక్రయించాలన్నారు. అదేవిధంగా బియ్యం నిల్వల కోసం తీసుకునే గోదాముల లీజు ధరల విషయంలో పారదర్శకంగా వ్యవహారించాలన్నారు.



ఆదివారం పౌర సరఫరాల భవన్‌లో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న కమిషనర్ అకున్ సబర్వాల్

విఎస్టీ ఎన్నికల్లో పెద్దిరెడ్డి గ్రూప్‌ను గెలిపిస్తే చారిత్రక అగ్రిమెంట్ చేస్తా: పెద్దిరెడ్డి



విఎస్టీ కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు పెద్దిరెడ్డి

కవాడిగూడ, జనవరి 6, ప్రభాతవార్త: విఎస్టీ కంపెనీ యూనియన్ ఎన్నికల్లో పెద్దిరెడ్డి గ్రూప్‌ను గెలిపిసే చారిత్రక అగ్రిమెంట్ చేస్తానని యూనియన్ అధ్యక్షులు ఇ.పెద్దిరెడ్డి కార్మికులకు హామీ ఇచ్చారు. హైదరాబాద్ జిల్లా టిడిపి కార్యాలయంలో ఆదివారం జరిగిన విఎస్టీ పెద్దిరెడ్డి గ్రూప్ కార్మికుల సమావేశంలో పెద్దిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగ పర్యాయాలు గెలిచిన నాయిని గ్రూపు కార్మికుల ప్రయోజనాలను పట్టించుకోకుండా తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. నిజాయితీగా పనిచేసే విఎస్టీ కార్మికులు బాధపడే పరిస్థితిని కల్పించిందన్నారు. ఆత్మసాక్షిగా పనిచేసే కార్మికులు ఈ సారి జరిగే విఎస్టీ యూనియన్ ఎన్నికల్లో మార్పును కోరుకుంటున్నారన్నారు. మార్పు జరగకపోతే ప్రమాదకర పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదముందని, పరిశ్రమ మనుగడే ప్రశ్నార్థకం కానుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కార్మికుల ప్రయోజనాలకోసం పాటుపడతానని, నచ్చితే ఓటువేయండని, నచ్చకపోతే తిరస్కరించండని తేల్చి చెప్పారు. ఏదేమైనా కార్మికులు తమ విలువైన ఓటును ఆత్మసాక్షిగా వేసి చారిత్రాత్మక తీర్పు ఇవ్వాలని కోరారు. యూనియన్ ఎన్నికల్లో విజయం సాధిస్తే కంపెనీలో పనిచేసి చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇప్పించేందుకు కృషిచేస్తానన్నారు. అదే విధంగా రిటైర్డ్ అయిన ఉద్యోగుల పిల్లలకు కంపెనీ నూతన ఉద్యోగాల్లో మొదటి ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పారు. నాలుగు సార్లు గెలిచిన నాయిని గ్రూపు ఇవేమీ చేయకుండా యాజమాన్యానికి ఒత్తాసు పలికిందని విమర్శించారు. విఎస్టీలో పనిచేసే ప్రతి కార్మికునికి పైసా ఖర్చు లేకుండా ఆరోగ్య సౌకర్యాలు అందిస్తామన్నారు. సంఘం మాజీ ఆఫీస్ బేరర్స్ వెంకట్‌రెడ్డి, ఆర్.సత్యనారాయణ, క్రెడిట్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, నాయకులు కుడిది రాజు, వెంకటేశ్వర్లు, లచ్చయ్య, జ్ఞానేశ్వర్, నూర్‌ఖాన్, గంగాధర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

టిఎస్ఎన్‌జిఓల సంఘం అధ్యక్షుడికి అన్నపూర్ణ శుభాకాంక్షలు



టిఎస్ ఎన్‌జిఓ సంఘం అధ్యక్షుడిని కల్సిశుభాకాంక్షలు తెలిపిన తెలంగాణా రాష్ట్ర దేవాదాయ శాఖ ఈ.ఓ ల సంఘం అధ్యక్షురాలు ఎస్.అన్నపూర్ణ తదితరులు

తబేగంపేట జనవరి 6.ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉన్న టీ ఎన్ జీ ఓల కు సహాయ సహకారాలు అందించేందుకు కృషిచేయాలని,ప్రతి ఒక్కరి సమస్యలలో పాలు పంచుకుంటూ ముందుకు సాగాలని, ఈ క్రమంలో వారికి దేవుని ఆశీస్సులు అందజేయాలని,తెలంగాణా రాష్ట్ర దేవాదాయ శాఖ ఈఓ ల సంఘం అధ్యక్షురాలు ఎస్.అన్నపూర్ణ అన్నారు. టీ ఎన్ జీ ఓల సంఘం అధ్యక్షులు కారం రవీందర్ రెడ్డి, కార్యదర్శి రాజేందర్ లను అన్నపూర్ణ మర్యాద పూర్వకంగా కల్సి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి, రాజేందర్‌లకు శాలువా,బొకేలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.

పార్లమెంటు ఎన్నికలలో పొత్తులు ఉండాల్సిందే : జగ్గారెడ్డి



హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త: వచ్చే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పొత్తులు కుదుర్చుకుంటే మేలు కలుగుతుందని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి అభిప్రాయపడ్డారు. పొత్తులపై పార్టీ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం ఆయన గాంధీభవన్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మెదక్ సీటు అవకాశం ఇస్తే తన భార్య నిర్మలకు ఇవ్వాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. తన భార్యకు అవకాశం ఇస్తే గెలిపించుకుని వస్తానని ధీమా వ్యక్తం చేశారు.

పొత్తులతో లాభం ఉండదు: డికె అరుణ

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త : పార్లమెంటు ఎన్నికలలో పొత్తులతో లాభం ఉండదని సీనియర్ కాంగ్రెస్ నేత డీకే అరుణ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న పాలమూరు జిల్లాలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికలలో ఓటమిని చూస్తే ఏదో జరిగిందన్న అనుమానం కలుగుతో ందని వ్యాఖ్యానించారు. ఆదివారం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో అరుణ తన నివాసంలో సమావేశం నిర్వహించారు. పార్టీ ప్రక్షాళనపై హైకమాండ్ ఎప్పుడు నిర్ణయం తీసుకుంటుందో చూడాలన్నారు. పొత్తుల వల్ల అన్ని జిల్లాలలో లాభం ఉండదని ముందుగానే చెప్పామనీ, గత అసెంబ్లీ ఎన్నికలలో కేవలం పొత్తుల వల్లనే ఓడిపోయామనీ కాదనీ, చాలా కారణాలు ఉన్నాయని అరుణ తెలిపారు.

రాజ్యాధికారానికి బిసిలను దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

కవాడిగూడ, జనవరి 6, ప్రభాతవార్త: బిసిలను రాజ్యాధికారానికి దూరం చేసేందుకు టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. తిరిగి అధికారంలోకి రాగానే కెసిఆర్ బిసి రిజర్వేషన్లు తగ్గించి బిసి ఉద్యమాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బిసి రిజర్వేషన్లు యదావిధిగా కొనసాగించాలని లేనట్లయితే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. గ్రామ పంచాయితీ, ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు 34 శాతానికి తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఇదిరాపార్కు వద్ద ధర్నా జరిపారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, తెలంగాణ జనసమితి అధికార ప్రతినిధి ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వరావులు ధర్నాలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

గాంధీభవన్‌లో ముష్టిఘాతాలు

సర్వే సత్యనారాయణపై సస్పెన్షన్ వేటు

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త: సీనియర్ కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణపై ఆ పార్టీ అధిష్ఠానం వేటు వేసింది. మల్కాజ్‌గిరి పార్లమెంటరీ నియోజకవర్గంపై సమీక్షా సమావేశంలో భాగంగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ఆర్‌సి కుంతియా, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలతో పాటు పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్‌పై దాడికి దిగారనే ఆరోపణలపై కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సర్వేను సస్పెండ్ చేసింది. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సర్వే సత్యనారాయణ కంటోనె ్మంట్ స్థానం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. పార్లమెంటు ఎన్నికలకు సన్నద్ధమయ్యే దిశగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గాంధీభవన్‌లో గత మూడు రోజులుగా పార్లమెంటు నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం ఏఐసిసి కార్యదర్శి బోసురాజు ఇంచార్జ్‌గా ఉన్న హైదరాబాద్, సికింద్రాబాద్, చేవెళ్ల, మెదక్, మల్కాజ్‌గిరి పార్లమెంటు నియోజకవర్గాల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో టీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్, ఏఐసిసి ఇంచార్జి ప్రధాన కార్యదర్శి కుంతియా, ఏఐసిసి కార్యదర్శులు బోసురాజు, సలీం అహ్మద్, టీ పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పొన్నం ప్రభాకర్‌తో పాటు ఆయా నియోజకవర్గాలలో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులు పాల్గొన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంటు నియోజకవర్గ సమీక్ష సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ అధిష్ఠానం గెలుపు కోసం సరైన వ్యూహాలు రూపొందించడంలో విఫలమైందని వ్యాఖ్యానించారు. మహా కూటమి మిత్రపక్ష పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు, పొత్తుల కూర్పు వంటి వ్యవహారాలను చక్కదిద్దడానికి రెండు నెలల సమయం వృధా చేశారని పేర్కొన్నారు. దీంతో పాటు ఎన్నికలలో పార్టీ ఓటమి పాలు కావడానికి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ కుంతియా, టీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కారణమంటూ వ్యక్తిగత విమర్శలకు దిగారు. కుంతియా ఎన్నికలను సీరియస్‌గా తీసుకోలేదనీ ఆరోపించారు. ఎన్నికల సమయంలో తాను స్వయంగా కుంతియాతో పార్టీ పరిస్థితి, నియోజకవర్గం విషయాలపై మాట్లాడేందుకు ప్రయత్నించగా కుంతియా కనీసం తన ఫోన్ కాల్ కూడా స్వీకరించలేదని పేర్కొన్నారు. ఒక దశలో సర్వే తీవ్ర ఆగ్రహంతో పార్టీ అభ్యర్థులకు టికెట్లు ఇవ్వడానికి వారి వద్ద నుంచి భారీ మొత్తంలో ముడుపులు తీసుకున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ సమయంలో పిసిసి ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్ జోక్యం చేసుకుంటూ ఏదైనా ఉంటే పార్టీ పరంగా మాట్లాడుకోవాలనీ, ఇలా వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదని సర్వేను వారించే ప్రయత్నం చేశారు.

సమావేశంలో సంబంధం లేని అంశాలు మాట్లాడుతూ సర్వే నేతలను నిందిస్తున్నారని ఇది సరికాదని పేర్కొనడంతో కిషన్ తనను అడ్డుకున్నారని తీవ్ర ఆగ్రహంతో నేను మాట్లాడుతుంటే మధ్యలో రావడానికి నువ్వెవరు అంటూ అసభ్య పదజాలం ఉపయోగిస్తూ ఆయనపైకి వాటర్ బాటిల్ విసిరేశారు. దీంతో వీరిద్దరి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇద్దరూ సమావేశంలోనే మిగతా నేతల సమక్షంలో ఒకరిపై మరొకరు చేయి వేసుకునే వరకు పరిస్థితి వెళ్లినట్లు సమాచారం. సర్వే తనపై చేసిన దాడిలతో తన చొక్కా సైతం చినిగిందని కిషన్ ఆ తరువాత మీడియా ప్రతినిధులకు వెల్లడించారు. ఈదశలో నిజామాబాద్‌కు చెందిన నేత మహేశ్ కలుగజేసు కుంటూ కిషన్‌పై దాడికి పాల్పడటం సరికాదని వారించడంతో సర్వే ఆయనపై కూడా అసభ్య పదజాలంతో దూషించడంతో మరోమారు సర్వే, మహేశ్ మధ్య ఘర్షణ చోటు చేసుకున్నట్లు తెలిసింది. అనేక సార్లు సర్వే సత్యనారాయణకు పార్టీలో ప్రాధాన్యత ఇచ్చి పదవులు ఇచ్చినా, ఆయన పార్టీ అధిష్టానం పట్ల వ్యవహరించిన తీరుపై సమావేశంలో వ్యక్తం చేసింది. దీంతో టీ పీసీసీ ప్రధాన కార్యదర్శులు కిషన్, మహేశ్ పార్టీ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేయడంతో అధిష్టానం ఆదేశాల మేరకు సర్వే సత్యనారాయణపై కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది.



ఆదివారం గాంధీభవన్‌లో సర్వే సత్యనారాయణతో వాదులాడుతున్న దృశ్యం

నిజాలు మాట్లాడితే దాడి చేయించారు : సర్వే

ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో పార్టీ ఓటమికి కారణాలు చెబుతుంటే అది నచ్చని వారు తనపై కొందరిని ఉసిగొలిపారని ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ విమర్శించారు. మల్కాజ్‌గిరి పార్లమెంటు సమీక్షా సమావేశంలో రసాభాస అనంతరం సర్వే మీడియాతో మాట్లాడుతూ పార్టీలో ఏం జరుగుతుందో అధిష్ఠానానికి తెలియజేస్తానన్నారు. పార్టీ ఘోరంగా ఓడిపోయి కార్యకర్తల్లో నైతిక స్థైర్యం దెబ్బతింటుంటే ఉత్తమ్ కుమార్ రెడ్డి, కుంతియా తమాషా చూస్తున్నారని విమర్శించారు. పార్టీ ఓటమికి కారణమైన వారే సమీక్ష చేస్తారా అని మండిపడ్డారు. ఎన్నికల్లో అభ్యర్థులకు డబ్బు కూడా ఇవ్వలేదనీ, ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీలో రౌడీ మూకలు ఉన్నాయనీ, పార్టీ అధికారంలోకి రాకపోవడానికి కారణాలు చెబుతుంటే నచ్చని వారు తనపై దాడి చేయించారని ఆరోపించారు. ఉత్తమ్, కుంతియాపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరతానని చెప్పారు. సోమవారం మరికొన్ని వివరాలు ప్రకటిస్తానని వెల్లడించారు.

వాటర్ బాటిల్‌తో దాడి చేశారు : బొల్లు కిషన్

మల్కాజ్‌గిరి సమీక్ష సమావేశంలో సర్వే సత్యనారాయణ మాట తీరు సరిగా లేదని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్ ఆరోపించారు. కుంతియాను ఉద్దేశించి అసభ్య పదజాలంతో దూషించారని విమర్శించారు. పార్టీ విషయాలే మాట్లాడాలని ఆయనకు సూచించినందుకు తనపై వాటర్ బాటిల్‌తో దాడికి పాల్పడ్డాడనీ, తనతో పాటు మహేశ్‌పైనా దాడికి పాల్పడ్డారని విమర్శించారు.

వ్యవసాయాధికారుల పనితీరు దేశానికే ఆదర్శం

మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త; తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయశాఖ అధికారుల పనితీరు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని మాజీమంత్రి హరిష్‌రావు పేర్కొన్నారు. వ్యవసాయ అధికారుల సంఘం డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆదివారం మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపి గుత్తా సుఖేందర్‌రెడ్డితో కలసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనతో ప్రారంభమైన రైతుబీమా చెక్కులు రైతులకు ఆత్మవిశ్వాసాన్ని పెంచాయని అన్నారు. దేశం మొత్తం తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను కాపీకొడుతున్నారని, అది మన రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. గతంలో ఊర్లకు వెళ్తే తిట్టని వారు లేరని, కానీ గత నాలుగేళ్లుగా టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలతో ప్రజలు అధికార పార్టీ ప్రతినిధులకు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వాల వైఫల్యం కారణంగా అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకునా న్నరని, దీనిలో భాగంగా రాష్ట్రంలో ఎల్లప్పుడూ నిరసనలే కనిపించేవని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ వినూత్నమైన పద్ధతులతో రైతుల్లో గుణాత్మకమార్పులు వస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో రైతులు ఎరువుల కొరకు ఇబ్బందులు పడుకూడదని మండలానికి ఓ గోదాం కట్టి ఎరువుల కొరత లేకుండా చేశామని అభిప్రాయపడ్డారు. స్వామినాథన్‌ను తిట్టిపోసిన ఘనత కాంగ్రెస్‌నేతలదని, అందుకే వారికి పరాజయాలు ఎదురైనాయని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో 17 ఎంపి సీట్లు గెలిచి మనకు రావాల్సిన నిధుల కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో వ్యవసాయశాఖ ప్రత్యేకస్థానం సంపాదించడంలో కీలక భాగస్వామ్యం వ్యవసాయశాఖ అధికారులదేనని, రైతుబిడ్డగా రైతులకు సేవచేసే అవకాశం ఇచ్చినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో 42 లక్షల ఎకరాల కొత్తయకట్టు అందుబాటులోకి వస్తుందని, 1.50 లక్షల కోట్ల పంట అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. గుతసుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ..నాలుగున్నర ఏళ్లలో ఎవరూ ఊహించని విధంగా ఎన్నో కార్యక్రమలు చేసిచూపించామని, విద్యుత్ ఉండదన్న రాష్ట్రంలో ప్రస్తుతం 24 గంటల కరెంట్‌తో రాష్ట్రం వెలుగులు విరజిమ్ముతుందన్నారు. రెతుబంధు పథకం కింద రూ.6వేల కోట్లు పంచినా ఎక్కడా అవినీతి లేకుండా రైతులకు పంచిన ఘనత వ్యవసాయశాఖ అధికారులదేనని కొనియాడారు.



ఆదివారం మాజీమంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపి గుత్తా సుఖేందర్‌రెడ్డితో కలసి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న హరీష్‌రావు

ఆ సంఘాలకు ఎలాంటి గుర్తింపు లేదు

అభిమానం ఉంటే టిఆర్ఎస్, అనుబంధ సంఘాలతో కలిసి పనిచేయండి: కెటిఆర్

హైదరాబాద్, జనవరి 6 ప్రభాతవార్త: తన పేరు మీద ఏర్పాటు చేస్తున్న వివిధ సంఘాలు, యువసేలు, అభిమాన సంఘాలకు తన వైపు నుంచి ఎలాంటి మద్దతు లేదని తెలంగాణ రాష్ట్ర సమితి కార్యానిర్వాహక అధ్యక్షులు కె.తారకరామారావు స్పష్టం చేశారు. కెటిఆర్, యువసేన, కెటిఆర్ సేవాదళ్, కెటిఆర్ అభిమాన సంఘం వంటి పేర్లతో పలువురు సంఘాలను ఏర్పాటు చేసినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి వాటిని తాను ఏమాత్రం ఆమదించబోనని ఆయన తెలిపారు. తనపైన, పార్టీపైన అభిమానంతో ఏర్పాటు చేసే సంఘాలను సైతం తన ఆమోదం లేదని తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో తన పేరుతో ఏర్పాటు చేసిన సంఘాలను వెంటనే రద్దు చేసుకోవాలన్నారు. దీంతో పాటు ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో కెటిఆర్, యువసేన, కెటిఆర్ అభిమాన సంఘం వంటి వివిధ పేర్లతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారు సైతం వెంటనే ఆపేయాలని కోరారు.

భద్రతా సిబ్బంది శిక్షణకు మొబైల్ ట్రైనింగ్‌వ్యాన్

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త: భద్రతా సిబ్బందికి అన్ని విధాలుగా శిక్షణ ఇచ్చేందుకు మెట్రోరైలు భవన్ ప్రాంగాణంలో మొబైల్ ట్రైనింగ్‌వ్యాన్‌ను ఆదివారం మెట్రోఎండీ ఎన్‌విఎస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ వ్యాన్‌లో స్టేషన్లలో, మెట్రో ఇతర పరివాహక ప్రాంతాలలో పనిచేస్తున్న భద్రతా సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. దేశంలోనే మొట్టమొదటి సారి భద్రతా సిబ్బందికి ఉద్యోగ శిక్షణ కోసం దీన్ని ఏర్పాటు చేయడం ట్రాన్స్ఫర్మల్ లీప్ అన్ని మెట్రోఎండీ అభివర్ణించారు. ఈసందర్భంగా మెట్రోఎండి మాట్లాడుతూ... మెట్రోస్టేషన్లలో పనిచేస్తున్న అన్నివిభాగాల్లోని భద్రతా సిబ్బందికి ఎమ్ ట్రైనర్ వాన్ ద్వారా కాలానుగుణంగా రక్షణా శిక్షణను నిర్వహించడానికి టివిసెట్స్, సిసికెమెరా, అగ్నిప్రమాదాలు వంటి విపత్తులు ఎదుర్కొవడానికి ఎలక్ట్రికల్ గాడ్జెట్లు, వీటితో పాటు ప్రత్యేకంగా భద్రతా సిబ్బందికి అవగాహన కల్పించడానికి హెచ్‌ఎమ్‌ఆర్ కమిషనర్ ఎ బాలకృష్ణలు అందుబాటులో ఉంచమని తెలిపారు. ఆడియో-వీడియో ఫిల్మ్, పిపిటి పోస్టర్లు, బోర్డులు, హ్యాండ్‌బుక్స్ తదితరాలు కూడా ఈ శిక్షణలో తెలుపుతారు. ఈ వ్యాన్‌లో శిక్షణను ఇవ్వడం మొత్తం నేషనల్ కమాండ్‌లో కంట్రోల్‌కు అనుసంధానమై ఉంటుంది. అదే విధంగా హార్డ్‌డిస్కు జీపిఆర్ఎస్ తాజా టెక్నాలజీ ద్వారా ఎనేబుల్ చేయబడిందని, తద్వార రక్షణ వ్యవస్థను కంట్రోల్ చేసే పరిస్థితి ఉంటుందని తెలిపారు. మెట్రోస్టేషన్లలో పనిచేస్తున్న పోలీస్, భద్రతా సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. హైదరాబాద్ మెట్రోస్టేషన్లలో సుమారు 900 మంది భద్రతా సిబ్బంది మూడు షిఫ్టులలో విధులు నిర్వర్తిస్తున్నారని, ఇప్పటి వరకు ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పనిచేశారని ఆయన కొనియాడారు. రాబోయే రోజుల్లో కూడా మెట్రోస్టేషన్లు, అనుభంద ప్రాంతాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రత్యేక చొరవతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు డివిఎస్ రాజు, లక్ష్మణ్, ఆనంద్‌మోహన్, విష్ణువర్ధన్‌రెడ్డి, బిఎన్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



మెట్రోభవన్‌లో భద్రతా సిబ్బంది శిక్షణ కొరకు మొబైల్ ట్రైనింగ్ వ్యాన్‌ను ప్రారంభిస్తున్న మెట్రోఎండి ఎన్‌విఎస్‌రెడ్డి

కార్మిక వ్యతిరేక చర్యలను ఖండిస్తూ

రైల్ నిలయం వద్ద నేడు నిరసన

సికింద్రాబాద్ (మెట్టుగూడ), జనవరి 6 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ కార్మికుల వ్యతిరేక చర్యలకు నిరసనగా సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ అద్వర్యంలో సికింద్రాబాద్ రైల్ నిలయం వద్ద భారీ భహిరంగ సభ నిర్వహించనున్నట్లు సంఘ్ జోనల్ మీడియా కో- అర్డినేటర్ రవిశంకర్ ముక్తేవి ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్నాహ్నాం ఒంటి గంటకు రైల్ నిలయం వద్ద నిర్వహించనున్నట్లు అయన వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సౌత్ సెంట్రల్ ఎంప్లాయిస్ సంఘ్, ఎన్ఎఫ్ఐఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య, సెంట్రల్ అఫీస్ నాయకులు ఈ సభలో ప్రసంగిస్తారన్నారు. అధిక సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు పాల్గొని సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మహబూబ్‌నగర్-మునీరాబాద్ రైలు మార్గం పనులు వేగవంతం

ప్రగతి పథంలో మహబూబ్‌నగర్-మునీరాబాద్ కొత్త రైలు మార్గం ప్రాజెక్టు అభివృద్ధికి మార్గం

సికింద్రాబాద్ (మెట్టుగూడ), జనవరి 6 ప్రభాతవార్త : కోట్లాది రూపాయల వ్యయంతో చేపడుతున్న మహబూబ్‌నగర్-మునీరాబాద్ మధ్య నిర్మిస్తున్న రైలు మార్గం ప్రాజెక్టు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. మహబూబ్ నగర్- మునీరాబాద్ మధ్య రూ. 1723 కోట్ల వ్యయంతో 247 కి.మీ మేరకు రైల్వే మార్గ నిర్మాణం 1997-98 సంవత్సరంలో మంజూరైంది. అందులో 66 కి.మీ నడివిగల మార్గం దక్షిణ మధ్య రైల్వే పరిధిలో తెలంగాణ ప్రాంతానికి చెందినది, మిగిలిన రైలు మార్గం నైరుతి రైల్వే పరిధిలో ఉన్న కర్నాటక రాష్ట్రానికి చెందినది రూ.372.09 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన దేవరకద్ర- కృష్ణ మధ్య 66 కి.మీ నడివిగల కీలకమైన కొత్త రైలు మార్గం నిర్మాణం పనులు వేగంగా కొనసాగుతున్నాయి. దేవర కద్ర-జక్లేర్(29కి.మీ) కొత్త రైలు మార్గం పూర్తి కావడంతో 2017 మార్చి 23న రైల్వే మంత్రి ఈ మార్గంలో నడిచే రైలుకు జెండా ఊపి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. 2014-15 అర్థిక సంవత్సరం నుంచి 2018 నవంబర్ వరకు రూ.499 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 2018-19 అర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో రూ. 175 కోట్ల నిధులు కేటాయించారు. జక్లేర్ కృష్ణ మధ్య రైలు మార్గం పనులు పురోగమనంలో ఉన్నాయి. ఈ రైలు మార్గ నిర్మాణానికి 866 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రస్తుతానికి 734 ఎకరాల భూమిని సేకరించి రైల్వేకి స్వాదీనం చేసింది. ఈ ప్రాజెక్టు ప్రధాన మంత్రి పర్యవేక్షణ బృందం(పిఎంజి)లో చేర్చబడి పనుల పురోగతి ఎప్పటికప్పుడు సమీక్ష చేయబడుతుంది. జక్లేయర్- కృష్ణ మధ్య మిగిలిన కొత్త రైలు మార్గ నిర్మాణం అత్యంత వేగంగా 2019-20 కల్లా పూర్తి చేయలని లక్ష్యంగా పనుల్లో వేగం పెంచారు.

ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు

మహబూబ్‌నగర్ జిల్లా మరియూ కర్నాటకలోని రాయచూర్‌లో నిర్మితమయ్యే కొత్త మార్గం నిరాణ్మం సంపూర్ణమైతే మహబూబ్‌నగర్ జిల్లా మరియూ కర్నాటకలోని రాయచూర్ జిల్లాల్లో వెనుకబడిన ప్రాంతాల ప్రజల సామాజిక- అర్థిక అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుంది. మహబూబ్‌నగర్ జిల్లాలో (88.87 శాతం) పెద్ద సంఖ్య లో ఉన్న గ్రామీణ ప్రజానికాలనికి రైలు సేవలు మరియూ సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా ఈ ప్రాంత ప్రజలకు రైల్వే అనుసంధానం ఏర్పడుతుంది. మహబూబ్‌నగర్- మునీరాబాద్‌ల కొత్త రైలు మార్గంతో హైదరాబాద్ నుంచి హూబ్లి మరియూ గోవాలకు మధ్య దూరం ప్రస్తుతం అందుబాటులో ఉన్న మార్గంతో పోలీస్తే సుమారు 102 కి.మీ దూరం గణనీయంగా తగ్గుతుంది.

ప్రాజెక్టు ముఖ్యంశాలు

1. మహబూబ్‌నగర్-మునీరాబాద్‌ల (247కి.మీ) మధ్య కొత్త రైలు మార్గం అంచనా వ యయం రూ.1723 కోట్లు
2. 2018-19 సంవత్సరానికి బడ్జెట్ కేటాయింపు రూ.157 కోట్లు
3. కృష్ణ- దేవరకద్ర (66కి.మీ) మధ్య కొత్త రైలు మార్గం అంచనా వ్యయం రూ.372 కోట్లు
4. ఇందులో భాగంగా మూడు పెద్ద వంతెనలు,82 చిన్న వంతెనలు, 05 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, 27 రోడ్ అండర్ బ్రిడ్జిల నిర్మాణం
5. మహబూబ్‌నగర్ -దేవర కద్ర- జిక్లేర్ మధ్య కొత్త రైళ్ల ప్రవేశపెట్టడం వల్ల దేవరకద్ర -జక్లేయర్ మార్గంలో రైలు సౌకర్యంలేని ప్రాంతాలు అభివృద్ధి పథంలో పురోగమిస్తాయని గర్వంగా చెప్పవచ్చు.
6. బహబూబ్‌నగర్ -మునీరాబాద్‌ల మధ్య కొత్త రైల్వే మార్గం పూర్తి అయితే హైదరాబాద్-హుబ్లీ, గోవాల మధ్య గణణీయంగా 102 కిమీల దూరం తగ్గుతుంది. జక్లేర్- కృష్ణ మధ్య కూడ కొత్త రైలు మార్గం పనులు పురోగతిలో ఉన్నాయని దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సిహెచ్.రాకేష్ పేర్కొన్నారు.



కొనసాగుతున్న రైల్వే బిడ్జి పనులు

ఆసీస్ ఆలౌట్..
భారత్ భారీ ఆధిక్యం



సిడ్నీ: నాలుగు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న చివరి టెస్టులో భారత బౌలర్లు విజృం భించారు. ముఖ్య ంగా మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ధాటికి ఆసీస్ 300 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో భారత్‌కు 322 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. ఫలితంగా ఆతిథ్య జట్టు ఫాలోఆన్ ప్రమాదంలో పడిపో యింది. వర్షం కార ణంగా నాలుగో రోజు ఆట ఆలస్యంగా ప్రార ంభమైంది. ఓవర్లనైట్ స్కోరు 23 6-6తో ఆట కొనసాగించిన ఆసీస్.. ఆదిలోనే వికెట్ కోల్పోయింది. 25 పరుగులు చేసిన కమ్మిన్స్‌ను షమీ పెవిలియన్‌కు పంపాడు. తర్వాత ఆసీస్ టెయిలెండర్లు కాసేపు పోరాటం చేశారు. ఓవర్ నైట్ బ్యాట్‌మెన్ హ్యాండ్స్‌కోంబ్(37)తో పాటు, స్టార్క్(29 నాటౌట్), హాజెల్‌వుడ్(21) రాణించడంతో ఆసీస్ గౌరవప్రద స్కోరు చేసింది. భారత బౌలర్లలో కుల్దీప్ ఐదు వికెట్లతో సత్తా చాటాడు. అతడికిది రెండో ఐదు వికెట్ల ప్రదర్శన. మిగిలిన బౌలర్లలో షమీ, జడేజా రెండు బూమ్రా ఒక వికెట్ పడగొట్టారు. ఆటకు నాలుగు సెషన్ల ఆట మాత్రమే సాధ్యమయ్యే అవకాశం ఉండడంతో భారత కెప్టెన్ కోహ్లీ.. ఆసీస్‌ను ఫాలోఆన్ ఆడించాలని నిర్ణయించుకున్నాడు. దీంతో ఆతిథ్య జట్టు బ్యాటింగ్‌కు దిగింది. ప్రస్తుతం ఆసీస్ రెండు ఓవర్లలో వికెట్ నష్టపోకుండా నాలుగు పరుగులు చేసింది. ఖవాజా 4, హ్యారీస్ ఖాతా తెరకుండా క్రీజులో ఉన్నారు. భారత్ మొదటి ఇన్నింగ్స్ స్కోరుకు ఆసీస్ 318 పరుగులు వెనుకబడి ఉంది.

గులాబీ టోపీలతో
కోహ్లీ సేన

సీడ్నీ,జనవరి6:ఆసీస్ మాజీ పేసర్ మెక్‌గ్రాత్‌కు చెందిన ఫౌండేషన్‌కు భారత క్రికెటర్లు తమవంతు సహకా రం అందిం చారు. బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన, చికిత్స కోసం తోడ్పడుతున్న 'ది మెక్‌గ్రాత్ ఫౌండేషన్' కు తమ సంతకాలతో కూడిన ంపింక్ టోపీలను వారంతా అందించారు. అటు ఆసీస్ ఆటగాళ్లు కూడా ఇలాగే మద్దతు పలికారు. వీటిని వేలం వేసి వచ్చిన నిధులు ఫౌండేషన్‌కు అందిస్తారు. మెక్‌గ్రాత్ భార్య జేన్ క్యాన్సర్‌తో బాధపడి 2008లో మరణించింది. దీంతో



వ దేళ్లుగా నూతన ఏడాది ఆరం భంలో సీడ్నీలో జరిగే టెస్టును పింక్ టెస్టుగా జరుపు తూ నిధుల సేకరణ చేపడుతున్నారు. తొలి రోజు బ్యాటింగ్‌లో కోహ్లీ తన గ్లోవ్స్, బ్యాట్ లోగో.. హ్యాండిల్‌ను కూడా గులాబీ రంగుతో మార్చాడు.

పంత్..మరో గిల్‌క్రిస్ట్:
రిషబ్ పంత్‌ను మరో గిల్‌క్రిస్ట్ అని ఆసీస్ మాజీ కెప్టెన్ పాంటింగ్ కొనియాడాడు.' పంత్ సహజ నైపుణ్యం కలిగిన ఆటగాడు. మేం కామెంటీ బాక్స్‌లో ఉన్నప్పుడు అతడిని మరో గిల్‌క్రిస్ట్‌గానే పేర్కొంటాం. భవిష్యత్‌లో ధోనీకన్నా ఎక్కువ శతకాలు చేస్తాడు.' అని పాంటింగ్ తెలిపాడు.

ఫైనల్లో నిఖత్ జరీన్

విజయనగర(కర్ణాటక): తెలంగాణ అమ్మాయి నిఖత్ జరీన్ జాతీయ మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో సత్తాచాటింది. నిజామాబాద్‌కు చెందిన నిఖత్ 57 కిలోల విభాగం లో ఫైనల్ చేరింది. నిఖత్ సెమీఫైనల్లో వన్‌లాయ్ దౌతీని ఓడించి కామన్వెల్త్ క్రీడల చాంపియన్ పింకీ జాంగ్రాతో టైటిల్ ఫైట్‌కు సిద్ధమైంది.



రోహిత్, రితిక, సమైరా!



హైదరాబాద్: టీమిండియా క్రికెటర్ రోహిత్ శర్మ కుమార్తెకు పేరు పెట్టేశారు. తన ముద్దుల కూతురికి 'సమైరా' అని నామకరణం చేసినట్లు రోహిత్ ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా రోహిత్, రితిక సమైరా ఉన్న ఫొటోను షేర్ చేశాడు. రోహిత్ గతవారం తండ్రయిన సంగతి తెలిసిందే.. దీంతో శర్మ స్వదేశానికి వెళ్లడంతో ఆసీస్‌తో జరుగుతున్న నాలుగో టెస్టుకు దూరమయ్యాడు. రెండు రోజుల రోహిత్ తన కూతురి తోలి ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నాడు. అయితే రోహిత్ కూడా టెనిన్స్ క్రీడాకారిణి సానియా మీర్జాను అనుసరించాడు. ఇంతవరకు శర్మ తన కూతురు ముఖాన్ని ప్రపంచానికి పరిచయం చేయలేదు. కూతురి కోసం ముంబయి వెళ్లిన రోహిత్ ఈ నెల 8న జట్టులోకి చేరుకుంటాడని బీసీసీఐ తెలిపింది. ఈనెల 12 నుంచి ప్రారంభం కాబోయే వన్డే సిరీస్‌కు మ ంగళవారం నుంచి టీమిండియా ఆటగాళ్ల సన్నద్ధం కానున్నారు.

ఎఎఫ్‌సి కప్‌లో థాయ్‌లాండ్‌తో నేడు ఢీ



అబుదాబి: ఆసియా ఫుట్‌బాల్(ఏ ఎఫ్‌సీ) కప్‌లో భాగంగా ఆదివారం జరిగే గ్రూప్ మ్యాచ్‌లో థాయ్‌లా ండ్‌తో భారత్ తలపడునుంది. ఇప్పటివరకూ రెండు జట్లు 24 సార్లు తలపడగా భారత్ 5 మ్యాచ్‌ల్లో మాత్రమే నెగ్గింది. థాయ్‌లిండ్ 12 సార్లు గెలుపొందగా, మిగిలిన 7 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. గత రికార్డులు ఎలా ఉన్నా ఈసారి సత్తా చాటుతామని భారత్ కెప్టెన్ సునీల్ ఛెత్రి ఆశాభావం వ్యక్తం చేశాడు.

ఏపి 9వ సీనియర్ ఉమెన్ హాకీ చాంపియన్ షిప్
2019 విజేతగా విశాఖపట్నం జట్టు

భీమవరం- ప్రభాతవార్త: ఏపి 9వ సీనియర్ ఉమెన్ హాకీ ఛాంపియన్ షిప్ - 2019 విజేతగా విశాఖపట్నం నిలవగా తూర్పుగోదావరి ద్వితీయ, కడప తృతీయ స్థానాల్లో నిలిచాయి. హాకీ వెస్ట్‌గోదావరి ఆధ్వర్యంలో జీవిఐటీ విద్యా సంస్థలో హోరా హోరీగా నాలుగు రోజులుగా జరిగిన టోర్నమెంట ఆదివారం ముగిసింది. అత్యంత ఉత్కంఠతో సాగిన ఫైనల్స్‌లో విశాఖ తూర్పుగోదావరిపై 2-1 పాయింట్ల తేడాతో విజయాన్ని కైవసం చేసుకుంది. అంతకు ముందు తృతీయ స్థానం కోసం సాగిన పోటా పోటీ మ్యాచ్‌లో కడప పశ్చిమగోదావరిపై 3-1 తేడాతో గెలుపొందింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన విజయవాడ ఆర్టీసీ జోన్ చైర్మన్ మెంటే పార్ధసారధి విన్నర్స్, రన్నర్స్, తృతీయ స్థానం పొందిన టీమ్‌లకు టోర్నీ కప్‌లను మెడల్స్‌ను అందజేసి శుభాకాంక్షలు తెలిపార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి మంచి టెక్నిక్స్‌తో ఆడి మంచి ఆట తీరును కనపరిచారని ప్రశంసించారు. మరో అతిధి హాకీ ఎపి డైరెక్టర్ ఎం.నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ ఇదే టోర్నీలో ఆల్ రౌండ్ ప్రతిభ కనపర్చిన ప్లేయర్స్‌ను ఎపి స్టేట్ టీమ్‌కు సెలెక్ట్ చేశామని వీరు కేరళలో జరిగే జూనియర్ నేషనల్స్‌లో, హార్యానాలో జరిగే సీనియర్ నేషనల్స్‌లో ఎపీకు ప్రాతినిధ్యం వహిస్తారని వీరికి తిరపతి కాకినాడల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు. హాకీ వెస్ట్‌గోదావరి అధ్యక్షులు ఆరేటి ప్రకాష్ మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో రెండు టోర్నమెంట్స్‌ను నిర్వహించి జీవిఐటీ యాజమాన్యానికి, టోర్నీకి తోడ్పాటు నందించిన సూర్యమిత్ర ఎగ్జిమ్స్‌కు ఎల్‌హెచ్ టౌన్‌హాల్, అశ్విని పిషరీస్, ఎస్‌టీఆర్ గ్రూపు, సుంకర అనిల్, వైద్య సదుపాయాలు కల్పించిన తుందుర్రు పిహెచ్‌సీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాకీ ఆంధ్రప్రదేశ్ ర్యాష్ట ఉపాధ్యక్షులు గ్రంధి సురేష్; హాకీ వెస్టు గోదావరి ఉపాధ్యక్షులు సరిపడికల రామరావు, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు ఎన్‌విఆర్. దాస్, టౌన్‌హాల్ ఉపాధ్యక్షులు కామన నాగేశ్వరావు తదితరులు మాట్లాడగా, హాకీ వెస్ట్ గోదావరి ఆర్గనైజింగ్ కార్యదర్శి అల్లు అప్పారావు, ట్రజరర్ చిక్కాల హరిమోహన్, జీవీఐటీ విద్యా సంస్థల జాయింట్ సెక్రటరీ ఆరేటి కాశీ విశ్వేశ్వరరావు, డైరెక్టర్ వైవీఎస్. అప్పారావు, కోశాధికారి గ్రంధి స్వప్న, వివిధ జిల్లాల క్రీడాకారులు జట్టు మేనేజర్లు, కోచ్‌లు క్రీడాభిమానులు పాల్గొన్నారు.



తూర్పుగోదావరిజిల్లా జట్టు



మూడవ స్థానంలో నిలిచిన కడప జట్టు



విన్నర్స్‌గా నిలిచిన విశాఖపట్నం జట్టు

మౌలిక సదుపాయాలపైనే
దృష్టి సారించిన ఏపి ప్రభుత్వం

- ప్రతి గ్రామానికి సిసిరోడ్లు, ఉద్యానవనాలు
- 2024నాటికి ప్రతి ఒక్కరికి 70లీటర్ల తాగునీరు.
- గ్రీన్ అంబాసిడర్లుగా 30వేల మంది కార్మికులు

అమరావతి,జనవరి6,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలతోపాటు ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి చేస్తూ ప్రజల జీవన,ప్రమాణాల పెంపుందించేందుకు ఏపి ప్రభుత్వం గడిచిన నాలుగున్నరేళ్ళుగా పెద్దపీట వేసింది.గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని ప్రతి నిరుపేదలకు కూడు,గూడు, గుడ్డలతోపాటు రోడ్లు,తాగునీరు వీధిదీపాలు రోడ్డు నిర్మాణాలపైనే దృష్టిసారించింది. అలాగే నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసి విద్యుత్ ఉత్పత్తిని పెంపొందించి పరిశ్రమలను అభివృద్ధి నిమిత్తం గణనీయంగా విద్యుత్ ఉత్పత్తిని ప్రభుత్వం ఉత్పత్తి చేస్తోంది.చంద్రన్న క్రాంతి పథకంలో భాగంగా నెలాఖరుకు రాష్ట్రవ్యాప్తంగా 27.52లక్షల ఎల్ఈడి దీపాలను ఏర్పాటుచేసి, ఏడాదికి రూ.1138కోట్ల విలువజేసే 1,881మిలి యన్ యూనిట్ల విద్యుత్ ఆదా చేయాలనేది లక్ష్యం.అయితే ఇప్పటివరకు 21.21లక్షల దీపాలు ఏర్పాటుచేసింది.ఎల్ఈడి దీపాలన్నీ సీసీఎంఎస్‌కు అనుసంధానం చేసేందుకు ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రంలో ఎల్ఈడి బల్బులు ఏపినే ఏర్పాటుచేసింది.దీంతో ఎల్ఈడి బలు ్బలు ఏర్పాటులో రాష్ట్రానికి ప్రథమస్థానం దక్కింది.నాణ్య మైన విద్యుత్ సరఫరా కూడా క్రమేకి ఏపిలో పెరిగి 24గంటలూ విద్యుత్ సరఫరాకు నోచుకుంటుంది. గ్రామసీమలకు పట్టుకొమ్మలైన గ్రామపంచాయితీలను మెరుగుపర్చడానికి ఇప్పటికి రూ.203కోట్లు ఖరు ్చతో 2071పంచాయితీ భవనాలు నిర్మించగా మరో 996నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయి. అంగన్‌వాడీలకు రూ.170కోట్లతో 5,565భవనాలు నిర్మాణాలు పూర్తిచేశారు. 4,212పురోగతిలో ఉన్నాయి. అలాగే వివిధ కారణాల చేత నిర్మాణానికి నోచుకోని మరో 15వేల భవనాలు నిర్మించడానికి చర్యలు తీసుకున్నారు.అలాగే డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసి వారు ఆర్థిక పరిపుష్టిగా ఉండేందుకు మండల స్థాయిలో మహిళా సంఘాలు సమావేశంలు నిర్వహించుకునేందుకు రూ.42కోట్లతో 375స్త్రీశక్తి భవనాలు నిర్మించగా,35భవనాలు నిర్మాణంలో ఉన్నాయి.2014నుంచి 2252స్మశానాలను స్వర్గపురులుగా అభివృద్ధి చేసినట్లు ప్రభుత్వం వివరించిం ది.విభజన తర్వాత 201-15 నుంచి 35.64లక్షల మరుగుదొడ్లు కొత్తగా నిరి ్మంచి,రాష్ట్రా న్ని ఓడిఎఫ్‌గా ప్రకటించడంతో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ అవార్డు కూడా దక్కింది.గత నాలుగున్నరే ళ్ళుగా ఓడిఎఫ్‌పై అన్ని వర్గాలవారిని భాగస్వామ్యులను చేయడం వలనే మరుగుదొడ్ల నిర్మాణం సకాలంలో పూర్తిచేసిన ఘనత ఏపికే దక్కింది.ముఖ్యంగా కాలుష్య నివారణతోపాటు అందరికి ఆరోగ్యం దృష్ట్యా పర్యావరణ పరిరక్షణకొర కు ప్రతి మండలంలో కనీసం ఒక ఉద్యానవనాన్ని అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించగా ఇప్పటివరకు రూ.3.24 కోట్లతో 93ఊళ్ళలో పనులు పూర్తిచేశారు.రాష్ట్ర విభజన అనంతరం తర్వాత 23,942కిమీ మేర రోడ్లకు ఇరువైపులా చెట్లు నాటి వాటిని పర్యవేక్షిస్తున్నారు.అలాగే పశుసంపదను పెంచి పశువులను కాపాడి తద్వారా ప్రజలు లబ్ధిపొందడానికి పశువుల షెడ్లు నిర్మించేందుకు ప్రారంభించిన గోకులం పథకం క్రింద 129గోకులాలు నిర్మించగా,మరో 327గోకులాలు,24,069మినీ గోకులాల పనులు వేగవంతంచేశారు.జలవనరుల అభివృద్ధికి నీరు వృధా కాకుండా రాష్ట్రంలో రూ.1,6 46కోట్ల వ్యయంతో 6.10లక్షల పంటకుంట లు నిర్మాణం పూర్తిచేశారు.నీటిపారుగల చెరువుల పునరుజ్జీవన పనులు 45,288పూర్తయ్యాయి. 42,458చెక్‌డ్యామ్‌లు, 31,046ఊట చెరువులును ప్రభుత్వం అభివృద్ధికి కంకణం కట్టుకొని గతంలో ఏన్నడూ ఏ ప్రభుత్వం నిర్మించని చెరువులు నిర్మాణం చేపట్టారు.అలాగే 2019నాటికి 55శాతం గ్రామాల్లో ఒక్కొక్కరికి రోజులు 55లీటర్ల తాగునీరు సరఫరా చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. 70లీటర్ల తాగునీటిని సరఫరా చేస్తామని ప్రభుత్వం ప్రకటించి చర్యలు చేపట్టింది.ఈనేపథ్యంలో ఏపి తాగునీటి సరఫరా కార్పొరేషన్ ఏర్పాటుచేసి రూ.22,000కోట్ల వ్యయంతో బృహత్తర ప్రణాళికను రూపొందించి అమలు చేయడానికి సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు.10స్టార్ రేటింగ్ విధానం ప్రవేశపెట్టడంతో సంబంధిత అధికారులు తూచా తప్పక విధిగా అమలుచేయక తప్పడం లేదు.అలాగే రోడ్డు నిర్మాణాల నిమిత్తం రూ.5,694కోట్లతో 23,553 కిమీ సిసీ రోడ్లను నిర్మించారు.వచ్చే రెండెళ్ళలో మరో 18వేల కిమీ రోడ్లును నిర్మించనున్నారు.2020నాటికి జనవాసాల్లో 13,621బిటి రోడ్లు 21,199కిమీ అంతర్గత రోడ్లు నిర్మించనున్నారు.ఇక చెత్తనుంచి సంపద తయారుచేయడానికి ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 7,813చెత్త సంపద కేంద్రాలను ఏర్పాటుచేసి రూ.280కోట్లు ఖర్చు చేశారు.రాష్ట్రంలో 9వేల పంచాయితీ కేంద్రాల్లో 30వేలమంది పారిశుద్ధ్య కార్మికులను గ్రీన్ అంబాసిడర్లుగా నియామకం చేసి వారికి ఉపాధి కల్పించనున్నారు.

ఏపిలో భారీగా విమానాశ్రయాలు

- రేపు ఓర్వకల్లు విమానాశ్రయం ప్రారంభించనున్న సిఎం చంద్రబాబు

విజయవాడ, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి: విమానయానరంగంలో పెట్టుబడులకు 2022 నాటికల్లా ఆంధ్రప్రదేశ్ తొలిగమ్యస్థానంగా మారనుందని, ఇందుకోసం పెద్ద ఎత్తున ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దీంతో రాష్ట్రంలో 2022 కల్లా గణనీయమైన ఆర్థికాభివృద్ధితోపాటు ఉద్యోగాల కల్పన, ప్రజలకు ఆదాయం సమకూరనుందన్నారు. వనరులు సమృద్ధిగా వున్న రాయలసీమ ప్రాంతం, విమానాశ్రయాలను అభివృద్ధి చేయడం ద్వారా పరిశ్రమలు, ఆర్థికాభివృద్ధికి గమ్యస్థానంగా మారడం ఖాయమని సిఎం స్పష్టం చేశారు. ఓర్వకల్లు (కర్నూలు) విమానాశ్రయ ప్రారంభాన్ని ఆ దిశగా వేస్తున్న భారీ ముందడుగుగా సిఎం అభివర్ణించారు. చంద్రబాబు ఈనెల 8న ఓర్వకల్లు విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన అధికారులతో టెలీకాన్ఫరెన్సు నిర్వహించారు. విమానాయాన రంగంలో ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా 2022 కల్లా రాష్ట్రం నుండి ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ గమ్యస్థానాలకు నమ్మకమైన, నిరాటంకమైన వైమానిక అనుసంధానతను పెంచాలని సిఎం సూచించారు. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరకోస్తా జిల్లాల్లో పెద్ద ఎత్తున ఆర్థికాభివృద్ధి, ఉపాధి కల్పనలో విమానయాన రంగానిది కీలకపాత్ర అన్నారు. విమానాశ్రయాలు అభివృద్ధికి కేంద్రాలుగా పనిచేస్తా యన్నారు. రాష్ట్రమంతటా ఎయిర్ కనెక్టివిటీని పెంచడం ద్వారా తయారీ, పర్యాటకం, వ్యాపారాలు, ఇతర వాణిజ్య కార్యాకలాపాలు వృద్ధిచెందుతాయన్నారు. నిరుపేదలకు ఆఫలాలు అందిస్తామన్నారు. ఓర్వకల్లు విమానాశ్రయం రాయలసీమకు జీవనాడిగా మారుతుందన్నారు. ఈ ప్రాంతంలోవున్న విలువైన ఖనిజాలు, ఇతర సహజవనరులు పుష్కలంగా వుండడంతో ఖచ్చితంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షిస్తుందన్నారు. కర్నూలు వాసులకు ప్రయాణసమయం గణనీయంగా తగ్గుతుందన్నారు. నెల్లూరు జిల్లా దగదర్తిలో , విజయనగరం జిల్లా భోగాపురంలో, గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఓర్వకల్లు (కర్నూలు) విమానాశ్రయ ప్రారంభాన్ని ఆ దిశగా వేస్తున్న భారీ ముందడుగుగా సిఎం అభివర్ణించారు. చంద్రబాబు ఈనెల 8న ఓర్వకల్లు విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన అధికారులతో టెలీకాన్ఫరెన్సు నిర్వహించారు. విమానాయాన రంగంలో ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా 2022 కల్లా రాష్ట్రం నుండి ప్రాంతీయ, కుప్పంలో చిన్నవిమానాశ్రయం అభివృ ద్ధి చేస్తున్నామన్నారు. జిల్లా కేంద్రాల్లో హెలీప్యాడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. 1010 ఎకరాల్లో రు.110 కోట్లతో ఓర్వకల్లు విమానాశ్రయం గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయంగా ఏర్పాటు చేసామన్నారు. ఈ విమానాశ్రయం 3సి కేటగిరిలో వుందని, ఎటిఆర్72 బాంబార్డియర్‌క్యూ400 వంటి భారీ కార్గో విమానాలను నిర్వహించే సామర్థ్యం వుందన్నారు. 2000 మీటర్ల రన్‌వేతో పాటు విమానాల పార్కింగ్‌కు 4 యాప్రాన్‌లుండేలా 18 నెలల్లో దీన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.

బిజెపియేతర రాష్ట్రాలనేతలపై కేసులుపెట్టి బెదిరిస్తున్నారు

- బిఎస్పీ,ఎస్పీలు పొత్తులు పెట్టుకుంటే సిబిఐ కేసులా?
- కేరళలో మతద్వేషాలను రెచ్చగొడుతున్నారు..
- కేంద్రంపై ధ్వజమెత్తిన ఏపి సిఎం చంద్ర బాబు

అమరావతి,జనవరి6,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : బిజేపేతర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి గురించి గానీ ఏదైనా సమస్యను గురించి గానీ కేంద్రాన్ని ప్రశ్నిస్తే కేసులుపెట్టి బెదిరిస్తున్నారని ఈనేపథ ్యంలో ఇటీవల ఎన్నికల నేపథ్యంలో బిఎస్పీ,ఎస్పీనేతలు మాయావతి, అఖిలేష్‌యాదవ్‌లు ఎన్నికల్లో పొత్తులు పెట్టుకొగా వారిపై సీబిఐ దాడులకు పాల్పడుతున్నారని కేరళాలో మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబబు నాయుడు కేంద్రంపై ఆరోపించారు.ఆదివారం ఆయన జన ్మభూమి-మావూరు కార్యక్రమ ంలో భాగంగా కలెక్టర్లు,నోడల్ ఆఫీసర్లు,ప్రజాప్రతినిధులతో టెలీకాన్ఫ రెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన టెలీకాన్ఫరెన్స్‌లో బిజేపేతర రాష్ట్రప్రభుత్వాల్లో పరిపాలన సవ్యంగా జరుగుతుంటే బిజేపి నేతలు అభివృద్ధికి సహకరించడం కానీ సమాజ శ్రేయస్సు కొరకు పనిచేయరని పనిచేయమంటే కేసులు పెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు.దేశంలో దుష్టరాజకీయాలను ప్రొత్సహిస్తున్నారని అధికారంకోసం ఎవరితోనైనా లాలూచీ పడతారని కేవలం మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపిస్తూ అధికారుల ంతా జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు.అఖిలేష్ యాదవ్,మాయావతు లు పొత్తుపెట్టుకొన్న మరుసటిరోజే కేసు పెట్టారని బాబు స్పష్టంచేశారు.బిజేపి పార్టీ ఎంతసేపు బిజేపేతర రాష్ట్రాల్లో అధికారం చేజిక్కి ంచుకునేందుకు కుతంత్ర రాజకీయాలకు పాల్పడుతూ సంబంధిత రా ష్ట్రాల్లో ఉన్న పార్టీల్లో చిచ్చులు రేపి తమ రాజకీయ లబ్ధికోసం శాంతిభద్రతలకు సైతం విఘాతం కల్పిస్తున్నారని ఆయన ఆరోపిం చారు.బిజేపి పార్టీ నేతలకు సిద్ధాంతాలు,పరువు ప్రతిష్టల్లేవని కేవలం అధికార దాహంతో ఎంతటి పనికైనా పాల్పడతారని ఆయన విమర్శిం చారు.లాలూచీ రాజకీయాలకు పాల్పడుతూ ప్రత్యర్ధి పార్టీలను రెచ్చగొట్టడం వారిని లొంగదీసుకునేందుకు కేంద్ర సంస్థలతో దాడులు చేయిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాల్లో కారుచిచ్చులేపి ఉద్రిక్తలకు లోనుచేసి విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఈనేపద్యంలో మతద్వేషాలను రెచ్చగొట్టి బిజేపి కార్యకర్తలతో బాంబు దాడులు చేయించి అల్లర్లు సృష్టించి ప్రశాంతమైన రాష్ట్రంలో ఉద్రిక్తతలు పెంచారని ఆయన ఆరోపించారు.ఇక ఏపి విషయంలో కేంద్రం నిధులు ఇవ్వడంలేదని రాష్ట్ర విభజన అంశాలను గాలికొదిలేసి ప్రత్యేకహోదాను మరిచి ఏపిలో రాజకీయాలు చేస్తున్నారని కేంద్రం పాల్పడుతున్న కుతం త్రాలను అధిగమించి అభివృద్ధి,సంక్షేమాన్ని అమ లుచేస్తున్నామని ధర్మం తమవైపే ఉందని అన్నీ అనుకూలిస్తున్నాయని అభివృద్ధిలో,సంక్షేమ ంపథకాల అమల్లో జాతీయ,అంతర్జాతీయ అవార్డులు దక్కడం అందరి కృషేనని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం రా ష్ట్రంలో అమలుజరుగుతున్న జన్మభూమి మావూరు కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులంతా ఆదివారం శెలవుదినమైన కార్యక్రమంలో పాల్గొన్నారని వారికి సంక్రాంతి పండుగ సందర్భంగా మరోరోజు అదనంగా శెలవు ఇస్తామని జన్మభూమి నాలుగురోజుల కార్యక్రమంలో 30లక్షలమంది ప్రజలు పాల్గొన్నారని రోజు రోజుకు మంచి స్పందన లభిస్తుందని అంతర్జాతీయ ప్రముఖులంతా రాష్ట్రానికి వస్తున్నారని ప్రపంచం దృష్టి ఏపిపై ఉందని తాము చేపట్టే కార్యక్రమాలన్ని దేశానికే మార్గదర్శకం అని జన్మభూమితోనే సమస్యలు పరిష్కారమై అభివృద్ధి పరుగులు తీయడంతోపాటు అధికారులు ప్రజలయొద్దకు వెళ్ళి పాలన అందిస్తూ ప్రభుత్వ పాలనపై పారదర్శకతతో పరిపాలన సాగించే విధంగా అధికారులు చర్యలు తీసుకున్నట్లు బాబు పేర్కొన్నారు.

రొయ్య గజగజ: రైతులు గిలగిల

- మొదటి పంటకు వైరస్
- పెట్టుబడులు మింగేసిన చలిగాలులు

ఏలూరు-ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో ఆక్వారంగానికి తలమానికగా నిలిచే పశ్చిమలో వనమైరొయ్య మొదటి పంటకు చలిగాలులుతో వైరస్ శోకి రైతుకు తీరని నష్టం వాటిల్లింది.జిల్లాలో 1.5లక్షల ఎకరాల్లో వనామి సాగు చేస్తున్నారు. అక్టోబరు నెల వరకూ రొయ్యకు గడ్డుకాలంగా చెబుతారు. వర్షాలవల్ల సాగు నిలవదు.వైరస్ ప్రభావం తీవ్రంగా ఉంటుంది.ఇబ్రూతో వనామీ నిలవదు. దీంతో రైతులు జూన్‌నుంచి నవంబరు మధ్యలో వనామికి దూరంగా ఉంటారు. ఎక్కువ మంది రైతులు చేపసాగును పాక్షికంగా ఎంచుకుంటారు.ఈసీజన్‌లో రేటుబావున్నా సరుకు మాత్రంకాయదు. అందువల్లే రైతులు రూప్చ ంద్, తెల్లచేపను పెంచి నవంబరు డిశంబరు జనవరి మధ్య అమ్మేస్తున్నారు.ఈ కారణంగానే ఈమూడు నెలలు చేపరేటుకూడా నిలవటంలేదు. చెరువులను ఆరబెట్టి తగిన జాగ్రత్తలతో టాంకులను సిద్ధంచేసుకుని శాస్త్రియ పద్ధతుల్లో సాగును అమలుచేస్తున్నారు. అదేవిధంగా ఈఏడాదికూడా నవం బరు,డిశంబర్ నెలల్లో రొయ్యపి ల్లను వేసారు.పెథాయ్ తుపాను వచ్చాక వాతావరణంలో విపరీతం గా మార్పులు సంభవించా యి.గతంలో ఎన్నడూలేని విధంగా చలిగాలులు పెరిగాయి.గోదావరి జిల్లాల్లో ఇంతవ రకూ తెలియని వణుకుపట్టుకుంది. ఈ పెనుమార్పు వనామిని కమ్మేసింది. 25రోజుల పిల్లనుంచి 55 రోజుల పిల్లవరకూ చనిపోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. 35 పైసలుపెట్టి కొన్నపిల్ల30 రోజులు తిరగకుండానే చచ్చిపోవటంతో రైతుకు ఏదీపాలుపోని పరిస్థితి ఎదురైంది. మొదటి పంటకే లక్షలు చలిపులి నోటిన పడటంతో దిక్కుతోచని దుస్థితి ఎదురైంది.ఈ నష్టం జిల్లా ఆర్థిక రంగంపై పడనుంది. జిల్లాలో వరి పంట తరువాత రెండో ఆర్థిక దిగ్గజం రొయ్యే.అలాంటిది మొదటి పంట దాదాపుగా తుడిచేయటంతో ఈ ప్రభావం మిగతా రంగాలపై పడుతుంది. చాలామంది రైతులకు 25రోజుల పిల్లే చచ్చిపోవటంతో తేరుకోలేని పరిస్థితి ఏర్పడింది.జిల్లాలో ఏటా దాదాపుగా ఉప్పునీటి రొయ్య 24 వేల టన్నులు మంచినీటి రొయ్యలు (వనామి) 1.04 లక్షల టన్నులు ఎగుమతిచేస్తుండగా దీనిపై రూ 9వేల కోట్లు ఆదాయం పస్తోంది.వేలాది మందికి ఉపాధి లభిస్తోంది.అలాంటి ప్రదాన రంగాన్ని ఆదిలోనే చలిపులి మింగేయటంతో రొయ్యరైతు దిక్కుతోచని స్థితిలో కొటుమిట్టాడుతున్నాడు.



వైరస్‌తో చెట్టుతిన్న వనామిరొయ్యలు పట్టుబడి

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.